8/4-83

బుద్ధపురాణము

ACC. NO- 2434

కృతికర్త:
పెన్మెత్స రాజంరాజు

శ్రీ వాసుదేవాశ్రమము
చోడవరము.

1983

సర్వహక్కులు
కృతికర్తవి

మూల్యము
రు. 20-00 లు.

Acc. No. 2434

ప్రథమముద్రణము.

వేయిప్రతులు.

ప్రాప్తిస్థానము
శ్రీ వాసుదేవాశ్రమము
చోడవరము.
గుండేపల్లి, ఇ. డి. యస్. ఒ.
(వయా) తాడేపల్లిగూడెం,
పశ్చిమగోదావరిజిల్లా.
1 9 8 2

బుద్ధపురాణ ముద్రణాకీం

ఆర్థిక సహాయమొనర్చిన భక్తావతంసులు

		రు
శ్రీ పెన్మెత్స వెంకటరాజుగారు		3000
హిందీ లెక్చరర్, డి. యన్. ఆర్. కాలేజి; (భీమవరం)		
కీ॥ శే॥ వేగేశ్న రాజంరాజుగారి జ్ఞాపకార్థము		
శ్రీ వేగిరాజు వెంకటరామరాజుగారు	(కాళిపాడు)	500
శ్రీ అల్లూరి మూర్తిరాజుగారు	(సఖినేటిపల్లి)	300
శ్రీ గోకరాజు సుబ్బరాజుగారు	(జువ్వలపాలెం)	200
శ్రీ స్వామి సచ్చిదానందగిరిగారు	(వీరపాలెం)	234
శ్రీ వేగేశన సత్యనారాయరాజుగారు	(వెలివేరు)	116
శ్రీ భూపతిరాజు సత్యనారాయణరాజుగారు	(వీరంపాలెం)	100
శ్రీ శిటవర్తి శేషగిరిరావుగారు	(వీరంపాలెం)	100
శ్రీ పెన్మెత్స బంగార్రాజుగారు	(వీరంపాలెం)	100
శ్రీ రెడ్డి వెంకటకృష్ణారెడ్డిగారు	(వీరంపాలెం)	100
శ్రీ ముప్పిడి వెంకటరెడ్డిగారు	(బంగారుగూడెం)	100
శ్రీ కోడూరి చిన్నబ్బాయి (అనే వెంకటరత్నంగారు)	(బంగారుగూడెం)	50
ఆకివీడు తాలూకా ప్రాతళ్ళమెరక గ్రామస్థులు		311
శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు	(ప్రాతళ్ళమెరక)	100

శ్రీ జంపన సత్యనారాయణరాజుగారు (చింటి) (పోతళ్ళమెరక)	100
శ్రీ పెన్మెత్స నరసింహరాజుగారు (మోగల్లు)	100
శ్రీ చేకూరి వెంకట్రాజుగారు (తండ్రి భాస్కరరాజుగారు) (కోరుకొల్లు)	100
శ్రీ మంతెన సత్యనారాయణరాజుగారు (ప్రోతళ్ళమెరక)	50
శ్రీ పెరుమాళ్ళ వెంకటేశ్వర్లుగారు (ఉనికిలిశివారు లక్ష్మీనారాయణపురం)	100
శ్రీ వేగేశన సత్యనారాయణరాజుగారు (వడ్లవానిపాలెం)	50
శ్రీ ఉషా టెక్స్‌టైల్స్ వారు (అత్తిలి)	116
శ్రీ గన్నమని రామారావుగారు (చోడవరం)	100
శ్రీమతి భూపతిరాజు వెంకటసుబ్బమ్మగారు (వీరపాలెం)	116
శ్రీమతి గాదిరాజు రుక్మిణి (రాజమండ్రి)	100
శ్రీ లక్ష్మీనారాయణపురం గవరపాలెం మహిళామండలి	50
శ్రీమతి వేగేశన సీతమ్మగారు (వెలివేరు)	50
శ్రీమతి వేగేశన రామసీతమ్మగారు (వెలివేరు)	50
శ్రీమతి కొత్తపల్లి విజయలక్ష్మిగారు (పాలకోడేరు)	50
శ్రీమతి వేగేశన సంఘమిత్ర (చోడవరం)	50
శ్రీమతి పెన్మెత్స రామాయమ్మగారు (చోడవరం)	50
మతి పెన్మెత్స సూర్యకాంతమ్మగారు (సత్యవాడ)	75
మతి వత్సవాయి అనసూయమ్మగారు (సత్యవాడ)	25

ఒక పర్యాలోచనము.

బుద్ధుని సంస్మరణము.

"బుద్ధం శరణం గచ్ఛామి - సంఘం శరణం గచ్ఛామి ధర్మం శరణం గచ్ఛామి" మహా గంభీరంగా వినబడుతున్నాయి. కనురెప్ప వేయకుండా చూస్తున్నాను. దడదడ చప్పుడు వినబడింది - పట్టుకోండి అన్న క్రూరమైన కంఠం వినబడింది. "ఆగు" అన్న దుష్టమైన ఆదేశం వినబడింది

వెంటనే లైట్లు వెలిగాయి. ఎడమవైపునుండి ఒక గంభీరమైన విగ్రహం నెమ్మదిగా ముందుకువచ్చి నిలబడినది. వెనుకనుండి బుద్ధం శరణం గచ్ఛామి ... అన్న స్వరాలు ఆదేపనిగా వినబడుతున్నాయి. మనిషి వదనం మెరిసిపోతున్నది. తల జుట్టు అందంగా గమ్మత్తుగా అల్లబడింది. తలవెనుకభాగాన గుండ్రని ఆకారంలో తేజస్సు ప్రకాశిస్తున్నది. కాషాయవస్త్రం ధరించియున్నాడు. కుడిచేతిని అభయ ముద్రలో పెట్టి ప్రసన్నంగా నవ్వుతున్నాడు. ఆదివ్యమైన విగ్రహాన్ని అలాగే చూస్తుండిపోయాను.

హఠాత్తుగా భయంకరమైన శబ్దం వినబడింది. ఎఱ్ఱని వెలుతురులు గజగజా వణికిపోయాయి. నీలిరంగుల మధ్య తెల్లని వెలుగులు మెరిశాయి. ఆదృశ్యం చూడగానే భయం వేసింది. ఆ భయంలోనే ఒక క్రూరమైన విగ్రహం మహా

ఘోరంగా అరుస్తూ ఆ దివ్య విగ్రహాన్ని సమీపించింది. ఆ కాళ్ళని ఆ కంపాన్ని చూడగానే నేల కంపిస్తుంది. రక్తవర్ణపు రంగులో కాంతులు మరింత భయాన్ని కల్గించాయి. వాడు వికటంగా పెద్దగా అరచినట్లు నవ్వాడు. గుండెలు కొట్టుకున్నాయి. భయంతో చూస్తున్నాను.

కాని చేతిలో పెద్ద కత్తి ఉంది. అది రక్తంతో తడిసిఉంది. వాని మెడలో ఏదో దండ ఉంది. బాగా చూస్తే అవి బొటన వ్రేళ్ళలాగ కనిపించాయి. వాడుత్త అడవి మనిషిలా ఉన్నాడు. దెయ్యంలా ఉన్నాడు. రాకాసిలా ఉన్నాడు. వాడు ఆ దివ్య విగ్రహాన్ని సమీపించి కత్తి ఎత్తి కొట్టబోయాడు!

ఆ దివ్య విగ్రహం ఒక్కమారు కనురెప్పలు ఎత్తి అతని వైపు అలా చూసాడు. అభయ హస్తాన్నెత్తి అతనివైపు త్రిప్పాడు ఆ హస్తం నుండి ఏదో తేజస్సు వెలువడి అతని హృదయాన్ని తాకింది.

ఎరుపు రంగు పోయింది. తెల్లని వెలుగు వచ్చింది. దాంతో వాడు ఆ దివ్య విగ్రహంముందు మోకరిల్లాడు. ఆ దివ్యవిగ్రహంలో అదే ప్రశాంతత కనిపించింది. 'హమ్మయ్య' అని హాయిగా నిట్టూర్చాను.

ఆ దివ్య విగ్రహం బుద్ధభగవానుడు. ఆ క్రూరుడు అంగుళీ మాలుడు

బుద్ధపురాణానికి భూమిక వ్రాయమని [illegible] కోరినప్పుడు వెంటనే ఈ చిన్ననాటి సంఘటన జ్ఞాప[illegible] [illegible]ది పన్నెండు సంవత్సరాలప్పటి మాట! అప్పుడు వినాయక చవితికి చందాలు వేసుకొని వీధిలోనివారు రాత్రి ప్రదర్శనలు యేర్పాటు చేసేవారు. ఇప్పటిలా కాక అప్పటి ప్రదర్శనలు చాలా ప్రమాణపూరితంగా సభ్య సమాజం చూడ తగ్గవిగా ఉండేవి. ఈవీడూ ప్రదర్శనలు చాలా చోట్ల ఏర్పాటుచేశారు. అయితే వినాయకునివంటి అజన్మ బ్రహ్మచారికి రికార్డు డ్యాన్సులు చూపించటంలో ఏమి ఔచిత్యం కనబడిందో నిర్వాహకులకు అప్పుడుమాత్రం మంచి ప్రదర్శనలు చూపించే వారు. చక్కని చిక్కని పాటలు వినిపించేవారు. ప్రఖ్యాత నాటక సంఘాలచేత ఇలాంటి ప్రదర్శనలు ఇప్పించేవారు

"అంగుళీమాలా" నాటకాన్ని అత్యద్భుతంగా ప్రదర్శించిన ఆ నాటక సంఘాన్ని అప్పుడు కలకత్తానుంచి పిలిపించారు. ఎంత అద్భుతంగా నటించారంటే ఆ బుద్ధుని స్వరూపం యిప్పటికీ కన్నులకుకట్టినట్లుగానే ఉంది. ఇప్పటికీ ఆ నాటకంనుండి ప్రేరణ లభిస్తుంది. అనాటకం చూసిన తర్వాతే నామనసులో ఏదో అలజడి మొలకెత్తింది. అదినేడు అధ్యాత్మికంగా మారిపోయింది.

బుద్ధుని జీవితం నాకే కాదు ఎంతోమంది అధ్యాత్మిక సాధకులకు దోహదకారి అయినట్లు మనం గ్రహించవచ్చును.

శ్రీ వివేకానందునకు ముందుగా బుద్ధుని స్వరూపమే గోచరించినదట!

బుద్ధునిలా మరేయితర అవతారంగాని, విశిష్టవ్యక్తి గాని ఆధ్యాత్మిక సాధకులకు ప్రేరేపకుడు కాలేకపోయాడు. క్రీస్తు మనకు కనబడేది సాధనాంతరం మాత్రమే. శ్రీరామ కృష్ణపరమహంస సాధనలు రహస్యంగా కొనసాగాయి. వివేకానందుడు సాధనలు చేసినట్లు కనపడినా అవి సాధకులకు దోహదకారులు కాకుండా ఉన్నాయి.

కాని బుద్ధుడు మాత్రం ఆరంభ సాధకుని మొదలు సిద్ధి పొందే సాధకుని వరకూ ప్రేరేపకుడయ్యాడు. లౌకిక పురుషులు సైతం బుద్ధుని జీవితం చదివి తమ లౌకిక జీవనపు అసారత్వాన్ని గ్రహించి అలౌకికంవైపు దృష్టి మరలిస్తారు. బుద్ధుని జీవితం నాటికి నేటికి ఎప్పటికీ సాధకులందరికీ మార్గదర్శకమై నిలుస్తుంది.

ఇతర మహాత్ములున్నారు. దశావతారాలున్నాయి అవి ఇంతిలా ప్రాపంచిక మానవుని ప్రేరేపించవు, అవి సాధనలో ఉన్నవారికి ఉపదేశాలందిస్తాయేమోకాని బుద్ధుని జీవితంలా మామూలు మనిషికికూడా ప్రేరణ కల్గించలేవు.

కృష్ణ చరిత్ర, రామ చరిత్ర వీటినుండి ఆధ్యాత్మికతా విషయాలు గ్రహించాలంటే విశిష్ట వ్యాఖ్యానాలవసర మౌతాయి. వారి స్థూల జీవితాలను అనుకరించి సాధకుడు

ఆధ్యాత్మిక పథగామి కాలేదు కాని బుద్ధుని జీవితాన్ని ఉన్నదున్నట్లు అనుసరించినా ఆ సాధకునికి అధ్యాత్మిక పురోగతి సాధ్యమౌతుంది.

బుద్ధుడు నిజంగా తనకే ఆదర్శం కాక సాధకులందరికీ ఆదర్శప్రాయుడై చిరఖ్యాతి నార్జించియున్నాడు.

"బుద్ధపురాణం" కవి భూమికను వ్రాయమని కోరి నప్పుడు ముందు ప్రామాణిక గ్రంధాలను చూసి వాటినుండి కొటేషన్సు గ్రహించి వ్రాద్దామనుకున్నాను. అది సరి అయినది కాదేమోనన్పించింది. ఈపురాణాన్ని రచించింది ఒకఆధ్యాత్మిక హృదయం. ఆధ్యాత్మిక జీవితాన్నే గడిపే కవి రచితమైన ఈపద్య కావ్యానికి తదనుగుణమైన ముందుమాటలు చదువరులకు ప్రయోజనకరంగా ఉంటుందనిపించింది. ఒక అధ్యాత్మిక జీవి రచించిన భూమికయే ఇది అందుకే భూమికనంతా ఆధ్యాత్మిక మయము చేయదలచుకొన్నాను. చారిత్రక విషయాలు స్థూలంగా పేర్కొంటూ బుద్ధ చరిత్రయిచ్చే ఆధ్యాత్మిక సందేశాన్ని తెలియజేయుటకై ప్రయత్నిస్తాను.

కవి యివ్వగోరిన సందేశం.

""విరిసెను దిక్తటంబు లతివేలముగా మధు పుష్ప సంతతిన్
కురిసెను పాదపంబు లనుకూల సమీర కర ప్రబోధతో
మురిసెను ప్రాణికోటి పరిపూర్ణ సుధాంశుని లీల నిందిరా
వరుడల శాక్యరాట్కుల వివర్ధనుడై ప్రభవించు వేళలన్""

(1ప. 117 పద్యం)

ఈ ప్రభవించు కాలంకోసం మనం దాదాపు 2500 సంవత్సరాలు వెనక్కి వెళ్ళవలసి ఉంటుంది. నాటికి దేశంలో వైదికమార్గం సంకుచితమైపోయింది. సాంఘిక సమతా జీవనానికి వెలసిన వర్ణవ్యవస్థ జాతి కులాభిమానాలకు దారితీసింది. బ్రాహ్మణవర్గం ఆధిపత్యతతో సంఘాన్ని శాసించటం ఆరంభించారు. వైదిక కర్మకాండలు పెరిగిపోయాయి. బ్రాహ్మణ పురోహితులు కర్మల పేరుతో సంపదలకు దాసులైపోయారు

వైదిక మతోద్దేశం మానవ వికాసం ఆత్మవికాసం అది పేరుకుకూడ కనపడకుండాపోయింది పైగా ప్రజల్లో నైతికత నశించింది ధార్మిక సంస్కృతి నశించింది. నాటి జనాన్ని ముందుగా నీతివర్తనులుగా ధర్మప్రవర్తనులుగా తీర్చి దిద్దవలసిన అవసరం ఏర్పడింది.

ధర్మానికి హానికల్గినప్పుడెల్ల అధర్మాన్ని శిక్షించి, ధర్మాన్ని పునః స్థాపించటానికై ఎవరో ఒక మహనీయు డుద్భవిస్తూనే ఉంటాడు. అలాంటివారుద్భవించిన దగ్గరనుండి మరల వికాస తత్త్వాలు ప్రసరింప నారంభిస్తాయి.

హిమాలయాలక్రింద నేటి నేపాళంలో ఉన్న కపిలవస్తు రాజ్యాధిపతి శుద్ధోదనునికి అతనిభార్య మాయాదేవికి జనించిన సిద్ధార్థుడు, ఈ మహనీయ కార్యాన్ని నిర్వర్తించవచ్చినవాడు. శాక్యవంశంలో పుట్టిన సిద్ధార్థుడు లోకాన్ని ఎలా ఆనందమయం చేయ బోతున్నాడో కవి ఇక్కడ ముందే ఊహించి స్పష్ట

పరుస్తున్నాడు. మృదు మధుర సుందర సుకోమల పుష్పాలు చల్లని పిల్లవాయువులు పూర్ణ చంద్రుని నిర్మల రోచిస్సులు. ఇవన్నీ మనస్సుయొక్క ప్రశాంతతకు దోహదం చేస్తాయి. బుద్ధుని జననం సకల లోకాలను ఆనంద మగ్నులను చేయ వచ్చినదని కవి చెప్పకయే చెప్పుచున్నాడు. పుష్పాలు, వాయువులు, వెన్నెలలు, ఇవి సర్వ వ్యాపకాలు. సర్వత్రా ఉండేవి, పరిమితులకు లోబడేవి కావు. బుద్ధుడిచ్చే శాంతి సైతం కేవలం శాక్య వంశానికే, కపిలవస్తు నగరానికే, భారత దేశానికే పరిమితంకాదు సుమా! అది ప్రపంచమంతా వెలుగులు విరజిమ్ముతుంది. ఆసియాఖండ జ్యోతి అయిన బుద్ధ సందేశం ఖండ ఖండాంతరాలను జాగృతులను చేస్తుందని కవియొక్క విశాల భావం యిందు సువ్యక్తమౌతుంది. నేడు బుద్ధుని ధర్మం సర్వత్ర వ్యాపించియున్న సంగతి మనమెరిగియే యున్నాం కదా!

సాధకునిలో బోధ (బుద్ధుడు) జనించినాడు. అతని మనసులోని సర్వ మలినాలు నశించి నిర్మల వాతావరణం నెలకొంటుంది. ఎటు దృష్టి తిప్పినా సాధకునిలో ప్రశాంత వాతావరణమే గోచరిస్తుంది. బోధకు ముందు సాధకుని చిత్తం వైదిక మతంలా కకావికలమై అస్తవ్యస్తమై ఉంటుంది. అయితే అది తీవ్రతరమైనప్పుడు, వైరాగ్యరూపమైన బోధ జనిస్తుంది. ఆబోధయే అతని సంకల్పాల సంచలనాలను నిర్దాక్షిణ్యంతో నిశితంగా ఖండించివేస్తుంది. బుద్ధుడు ముందు ముందు అదేపని చేస్తాడు.

"జన్మ దుఃఖమయము జరయు దుఃఖమయమ్మొ
రుజయు దుఃఖమయము లోకమందు
కోరినట్టి వస్తుకోటిని కోల్పోయి
దుఃఖపడుట కాంచుదము సతమ్ము. (5.శ్లో.10)

దుఃఖ తతిని పెంచ దొరగునదే తృష్ణ
తృష్ణనణగ ద్రొక్క తీరవలయు
తృష్ణయణగెనేని దివ్యమౌనిర్వాణ
పథము దొరుకు నెట్టివారికైన" (5. శ్లో 11)

ఆత్మ వికాసాన్ని కాంక్షించు ప్రతిసాధకుడు ముందుగా పై విచారాన్ని చేయవలసియుంటుంది. ద్వైతం, అద్వైతం, విశిష్టాద్వైతం. ఏమార్గ మవలంబించినా శైవం, వైష్ణవం, శాక్తేయం, కాపాలికం - ఏమతం అనుసరించినా, అన్నిటికీ విచారణ అవసరమౌతుంది. ఈవిచారణను త్రోసిపుచ్చిననాడు ఏదీకూడ ఆత్మవికాసానికి దారి చూపలేదు.

బుద్ధుడు జనించినప్పుడే దైవజ్ఞులతడు గొప్ప చక్రవర్తి ఔతాడని చెబుతారు. మరి చక్రవర్తి కాబోయేవారిలాంటి వైరాగ్య విచారణ చేస్తారా? చేయరు బుద్ధుడు సైతం చేయలేదు; ఒక విధంగా విచారణ చేయటానికి అతనికి అవకాశం లభించలేదు.

"అమ్మ యటంచు ముద్దుకొడు కల్లన పల్కగనేర్చి మెల్లగా
గుమ్మము దాటువేళ కనుగొన్న ననిత్రి చలించి అక్కరూ
పమ్మెదలో నటించ ననివార్య దయార్ద్ర మనోజ్ఞ నేత్రప
ద్మమ్ములు చెమ్మగిల్ల సుకుమార కుమారుని యెత్తిముద్దిడున్" (2,శ్లో. 9.)

ఇది బాల్యంలోని కార్యక్రమం

"వేద పురాణకావ్యముల విస్తృత సారమెరింగి శాస్త్రమ
ర్యాదల నాకళించు కొని రమ్యవినోద కళా జగత్తులో
భేదములన్ గ్రహించి పరపీడిత మార్గములన్ త్యజించుచున్
మోదము గూర్చె శాక్యనృప ముఖ్యుని పుత్రు దపూర్వవైఖరిన్"
(2.లో, 17)

ఇది టీనేజ్, కౌమారంలోని పరిశ్రమ.

"తోడి నృపకుమారు లాడంబరంబుతో
తిరుగు చొక్కప్రొద్దు తురగములను
తోలు వేర్పు చూప తొడగిన పోటీకి
సిద్ధపడెను శాక్య సింహుడెలమి"
"ప్రాలేయ శైల కానన
పాళిని విహరించు శాక్య పతి పుత్రుడు శ్వే
చ్ఛాలలిత సహజ ప్రకృతిం
దేలుచు మృగయా వినోద దీక్షం జనుచున్" (2లో. 24,25)

"రాగమయ ప్రధానమున రాగవిహీనుడుగా మెలంగుచున్
భోగమయంబులైన పితృ పుంగవునంటి పురంబునందెదో
లాగ మనశ్శరీర సుఖలంపట మొల్లక మోక్షమార్గ సం
యోగ రహస్యముల్ నెదు యోజనతో నరిపుచ్చుకాలమున్"
(2. 56)

ఇది క్రీడలలో మరచిన కాలం

బుద్ధుడు సిద్ధార్థనామంతో జన్మించినదాదిగా యౌవన ప్రాయం వఱకు ఇలా నిరంతరం - కాలయాపనలోనే గడిపే

వాడు. శుద్ధోదన రాజే కుమారుని యిలాంటి స్థితిలో పెట్టి యుంటాడు.

ఇది సహజమేకదా! కుమారులకిది ఎంత సహజమో తండ్రులకు కూడ అంతే సహజం. సామాన్యులైతే ఇలాంటి గానుగెద్దు జీవితంలోనె తమజీవితాలను సమాధిచేసుకొంటారు. కాని మహనీయులు కావలసినవారిలో ఏదో ఒక క్షణం ఏదో ఒకదృశ్యం ఆలోచనా భావంవచ్చి వారి జీవితాలను అనూహ్య పథాలను పట్టిస్తాయి. వారెంత లౌకిక జీవితంలో నిమగ్నులై ఉన్నా అంతరాంతరాలలో అస్పందనలు గోచరిస్తూనేఉంటాయి సిద్ధార్థుడు చక్రవర్తి అవుతాడని ఏకచ్ఛత్రాధిపతి ఔతాడని దైవజ్ఞులు చెప్పారు. అయితే సన్యసించే అవకాశం కూడ కలదని చెబుతారు. లేక లేక పుట్టిన కొడుకు, తన వారసత్వం స్వీకరించక సన్యాసి కావటం ఏ తండ్రిమాత్రం సహిస్తాడు! శుద్ధోదనుడు అందుకే ముందునుండే సర్వ జాగ్రత్తలూగైకొని కుమారుడు ఎల్లప్పుడూ సంతోషంగాను ఉత్సాహంతోను ఉండుటకై యత్నించాడు.

యౌవనం అంకురిస్తున్నప్పుడు మానవ హృదయంలో ఏదో వెలితి కనబడుతుంది. సామాన్యుల దృష్టి కామం — భోగం, అవెలితిని పూరించునని భావిస్తుంది. అందుకే వారు అప్రయత్నాలలో పడిపోయి, చివరికి మునిగిపోతారు. సిద్ధార్థునికిసైతం ఆవెలితి దృగ్గోచరం కాసాగింది.

"ప్రతి దినంబు హృదయ పద్మమం దేది యో
ధావసుధను చిలికి జీవితమును
సార్ధకంబుసేయ జాలు మార్గమెరుంగ
చింతనం బొనర్చు శ్రీ ఘనుండు" (2. 57)

"బంధుగులు ప్రాణ మిత్రులు
విందులు వేడు కలటంచు విహరించగ నా
నందించక శుద్ధోదన
నందనుడే కాంత సీమ నాలోకించున్" (2. 60)

"నీవెరుంగని ధర్మముల్ లేవటంచు
తెలిసియుండియు తండ్రినై పలుకుచుంటి
ధర చతుర్విధ పురుషార్ధ దాయకమ్ము
అఖిల బుధ నుతమగు గృహస్థాశ్రమమ్ము" (2, 73)

సామాన్యుల ఆకాంక్షలకు మహనీయుల అభీష్టాలకు ఇదే తేడా. సామాన్యుల కోరికలెప్పుడూ స్వార్ధ ప్రయోజన పరిమితులకు దాటి వెళ్ళవు. అన్నీ తనకు, తన దేహ సుఖానికి, తన భార్యా బిడ్డలకు తన కుటుంబానికి మాత్రమే కావాలని కోరుకుంటాడు సామాన్యుడు. అందుకే అతని జీవితం పశుపక్ష్యాదుల్లా తినటం - త్రాగటం - పిల్లలను కనటం చావటంతో సమాప్తమైపోయింది.

కాని, మహనీయులెంత స్వార్ధపూరితమైన జీవనంలో చిక్కుకున్నా వారి అంతరంగం మాత్రము స్వార్ధపుహద్దులను దాటి పయనిస్తుంది. లోక పరిధులను అధిగమించి ఆలోచిస్తుంది. తన భోగం, తన సుఖం మాత్రమే సార్ధక జీవన

ధ్యేయం కాదని తోస్తుంది. ఎదలో ఎక్కడో సర్వసంగ పరిత్యాగం, మహావైరాగ్యం సర్వజీవగతమైన సుఖాభిలాష లుంటాయి. ఇలాంటి బీజాలున్నవారే దేశంకోసం ప్రాణా లర్పిస్తారు. భగత్‌సింగులా, అల్లూరిలా వీరోచితంగా దేశం కోసం పోరాడుతారు. ప్రపంచ మానవ సుఖంకోసం నూతన మార్గాలను తొక్కుతారు వివేకానందునిలా.

సిద్ధార్థుని మనసుకూడ ఈమార్గంలోనే ఆలోచించ సాగింది. అతని వదనంలోని ఉదాసీనతను శుద్ధోదనుడు గమనించాడు. భయం వేసింది. సన్యసిస్తాడేమోనని!

ఈలోకంలో మనిషి ఇతరమైన అన్నిటికీ దోహదం చేస్తాడుకాని, ఆధ్యాత్మికతకు వెళ్ళేవారికి ఎందుకు సహాయ సహకారాలందించడో అర్థంకాదు. శుద్ధోదనుడు తనకుమారుడు లౌకికప్రాయుడుగానే మిగిలిపోవటానికి అందరి తల్లిదండ్రుల్లా ప్రణాళికలు ఆలోచించాడు. పుత్రుని ఎలాఅయిన ఇంటి వాడుగానే ఉంచుటకై అన్ని యుక్తులూ ప్రయోగించాడు. సంసారంపై మమతను త్యజించని మానవులు అధ్యాత్మికతను విని విచారిస్తారు. "అయ్యో! ఈసంసారంలో మా జీవితమంతా వ్యర్థమైపోయినదే" అని అనుకొంటారు. అలా అనుకొని సరైన మార్గాన్ని అనుసరిస్తే బాగానే ఉంటుంది. కాని అలాచేయరు. పైగా తమ సంసార మార్గం. ఆధ్యాత్మికంగా సరైన దెలా అవుతుందోననే చూస్తారు. ఈ సంసారాన్ని ఆధ్యాత్మికత ప్రయోజనానికి అనుగుణంగా సమర్థించాలని చూస్తారు.

అలాంటివారికి గృహస్థాశ్రమాన్ని గురించి చెప్పిన గొప్పలు కనబడతాయి. గృహస్థాశ్రమం సర్వ అశ్రమాలకు ఆశ్రయభూతమైనదని చెప్పబడిన గొప్పమాటలు గ్రహిస్తారు. అంతటి ఉత్తమాశ్రమంలోనే కదా తామున్నామని మురిసిపోయి సన్యాసంకంటె సంసారం మేలు, ఇహపరాలు రెండూ దీని ద్వార సాధించవచ్చుని మురిసిపోతారు. అంతటితో వారి తపన తగ్గిపోతుంది. సంసారంలో మేము అధ్యాత్మికతని సాధిస్తున్నాము. జనకమహారాజులా అంటూ, అధ్యాత్మిక మార్గావలంబులను ఎద్దేవా చేసారు. వీరంతా జనక చక్రవర్తులైనట్లా? జనకుని భార్యపేరేమో రామాయణం చెప్పదు. అసలతడు సంసార లంపటంలో చిక్కుకున్నాడా! పేరుకు గృహస్థే కాని, ఆతని జీవనమంతా సన్యాస జీవితమేకదా! అయినా జనకునితో తమ్ము పోల్చుకొని తృప్తిపడి ఇతరులను కూడ "ఇంటివాడవుకమ్మని" బోధిస్తూ దానికి గృహస్థాశ్రమం ఎంతో ఉత్తమమైనదంటూ సమర్థించి సన్యాస జీవితాన్ని ఎందుకూ పనికిరానిదిగా భావిస్తారు.

శుద్ధోధనుడుకూడ ఈ ప్రయోగం చేశాడు.

" నీవెరుంగని ధర్మముల్ లేవటంచు
తెలిసియుండియు తండ్రినై పలుకుచుంటి
ధర చతుర్విధ పురుషార్థ దాయకమ్ము
అఖిల బుధనుతమగు గృహస్థాశ్రమమ్ము" (2–73)

సామాన్య ధర్మాన్ని విశేష ధర్మం కొట్టి పారవేస్తుంది. అయితే ఇలాంటి యుక్తులు ఎన్నేవారు విశేష ధర్మాన్నికూడ సామాన్య ధర్మంగానే గణించి తమ ప్రయోజనం నెరవేర్చుకో చూస్తారు. సిద్ధార్థుని ధర్మజ్ఞుడని పొగడి గృహస్థ జీవనం కూడ అధర్మాలలోదేకదా! అంటాడు. పైగా విజ్ఞులు సైతం దాన్ని మెచ్చుకొన్నారంటాడు. ఉత్తమ సంస్కారం గలవానికి యుక్తమైన వాదం నచ్చుతుంది. సిద్ధార్థునికి సన్యాసం విశేష ధర్మం అని తోచలేదు. అదీ సామాన్య ధర్మమే అనుకొన్నాడు. అలాంటప్పుడు విజ్ఞులు పొగడే గృహస్థ ధర్మాన్నే ఎందుకు స్వీకరించకూడదు అనుకున్నాడు.

ఇలాంటి సందిగ్ధమైన స్థితిలో సరైన గురువుగాని శ్రేయోభిలాషిగాని తటస్థపడితే తప్ప, సామాన్య ఆరంభ జిజ్ఞాసువులకు పురోగమనముండదు. అటువంటి గురువెవరైన తటస్థపడి సన్యాసంపై మనసు అంతగా మరలితే దానిని స్వీకరించు సర్వాన్ని నిర్లక్ష్యంతో త్యజించివేసి సన్యాసం స్వీకరించు. అదే పరమ పురుషార్థం అవుతుంది. కాని అంటి గురువు లభించుట కష్టం.

సిద్ధార్థునికి ఇలాంటి ఉద్బోధ నిచ్చేవారు ఎవ్వరూ కనపడలేదు. మరి చేసేది లేక వివాహబంధానికి తానుగ లోబడిపోయాడు. అందమైన సతీ సాంగత్యంలో పడిపోయి సత్ సాంగత్యాన్ని విస్మరించాడు.

"సుందర భర్మహర్మ్య పరిశుద్ధ తలంబుల పూవుఁదోటలం
దెందటొ సేవ కాంగనలహీన ధృతిన్ గొలువన్ యశోధరా
సుందరితో చరించుఫల్గుయ నూనున కన్య జనాళి వేదనా
క్రందన చూడ రాని గతి కట్టిది జేసె నరేంద్రుడెంతయున్"
(2-112)

లోకమందు ఇలాంటి తండ్రులే ఎక్కువకదా!

"ఇది దివసం బిది వారము
గద నెల యిది యేడ టన్న కాలనియమమే
మది నెన్నక సిద్ధార్థుఁడు
సుదతీమణితోడ గడపుచుండెను దినముల్. (2-118)

మనిషి జీవితం ఇంతటితో ఫుల్‌స్టాప్. అంతవరకు ఎంతో ఉత్సాహంతో ఎంతో కార్యశీలత కావాలన్న ఆశయం ఉంటుంది పెండ్లయిందో తనమాట మరచి పోతాడు. తనఆశయాలు మరచి పోతాడు. తన ఉత్సాహం కోల్పోతాడు. కేవలం సతీలలామ కోసం తనకుతాను అర్పించుకుంటాడు. భగవంతునికై చేయవలసిన సమర్పణ, ఒక మాంసలమైన దేహం కోసం చేస్తాడు. అందుకే మనిషి తానుగా చనిపోయి కేవలం పోషకుడుగా మిగిలిపోతాడు. ఏమి ఆలోచించినా ఏమిచేసినా ఎన్నెన్ని ప్రణాళికలు రూపొందించినా అన్నీ భార్యాబిడ్డలకోసమే చేస్తాడు తద్వారా తానేదో ఘన కార్యం సాధించినట్లు భావిస్తాడు. తానేదో ఉత్తమత్వాన్ని సాధించానన్న మాయలో పడిపోతాడు.

3)

ఇది సామాన్యుని సంగతి సామాన్యుడు మాయవశుడు కాని మహనీయులు మాయావశులు కారు. మాయాతీతులు. మాయను ఆడించే వారేకాని మాయచేతిలో ఆటబొమ్మలు కారు. సిద్ధార్థుడు కేవలం సామాన్యమానవునిలా సిద్ధార్థునిగానే మిగిలపోవుటకు రాలేదు. అతడు బుద్ధుడై లోకులకు బుద్ధి గరప వచ్చినవాడు.

"వచ్చిన సంధ్యయే తిరిగి వచ్చిన రీతి నిరంత భోగ్యమై
ముచ్చటగూర్చు పోడుములె ముందును కూడ లభించుచుండ నా
సచ్చరి దాత్మ(డంతిపురి చానలతో విసుగెత్తి యన్యమౌ
పచ్చని లోకమున్ గనెదు భావమరందము లారనెమ్మదిన్"

(3-4)

"దినయా మిన్యౌ సాయంప్రాతః శిశిరవసంతౌ పునరాయాతః;
కాలంక్రీడతి గచ్ఛత్యాయు స్తదపినముంచత్యాశా వాయుః"

(భజగోవిందం)

మామూలు మనుషులు సూర్యుడుదయిస్తే ఇకపనులుచేసుకొందామని సూర్యుడస్తమిస్తే ఇకపడుకుందామని రోజులు గడిపేస్తుంటారు. ప్రతిరోజు యిదే జీవితాన్ని అనుభవిస్తున్నా వారికి విసుగువేయదు అశుష్కమైన జీవితంలోనే ఆనందరసాన్ని వెదుక్కోవటానికి విఫల ప్రయత్నం చేస్తుంటారు. కాని బుద్ధునిలాంటి ఉన్నత జీవులకు ఈజీవితం ఎంతభోగమయంగా ఉన్నా ఎంత రంగుల హంగులతో విరజల్లినా అతిత్వరలోనే విసుగు జనింప చేస్తుంది ఈ విసుగు సంసారంలో ఆశించిన ఫలితాలు నెరవేరక పోవటంవల్ల జనించింది కాదు.

అలాంటి విసుగులను సామాన్య మానవులు దినానికి ఎన్నెన్నో చవి చూస్తుంటారు. అవి నీటి బుడగల్లా ఇలా వచ్చి అలాగే పోతుంటాయి.

కాని వికాస ప్రవృత్తి గలమానవుల విషయంలో ఒక్కమారు జనించిన విసుగు సర్వోన్నతిని పొందేవరకు నిలచిఉంటుంది

Religion begins with a tremendous bissatisfaction with present state of things. with our lives and hatred an intense hatred for this patching up of life an unbounded disgust for fraud and lies.

అని వివేకానంద స్వామి అంటాడు. "అత్యంత తీవ్రమైన అసంతృప్తి మతం. తత్వాన్వేషణ వైపు దారి తీస్తుంది. తన యెదుట ఉన్నపరిస్థితులు జీవితాలు వీటియందలి తీవ్రఅసంతృప్తియే. మానవుని మతంవైపు త్రిప్పుకుంటుంది. చిందరవందరైన జీవితాన్ని చూసి ఏవగించుకునినవాడు బాగా ఏవగించుకొనినవాడు పంచనలను అసత్యాలను చూచి విసిగిపోయినవాడు మానవుడు తత్వంవైపు మరలుతాడు.

ఆధ్యాత్మికతను అసహ్యించుకునేవారే కాని సామాన్య మానవులు తాము గడుపు కృత్రిము జీవితాలను అసహ్యించు కొంటారా ?

బుద్ధునికి తన గృహస్థ జీవితంలో ఇట్టి విసుగే ప్రవేశించింది. దానినుండి ఎలా బయట పడాలో తెలియలేదు. కాని

ఇలాంటి దశలో ఉన్నవారికి మార్గం అదే కనిపిస్తుంది. మామూలుగా గణనీయాలు కాని విషయాలే ఇటువంటివారికి ప్రేరేపణ లౌతాయి.

"సారథీ చీము నెత్తురు నీరు కలసి
కారు వ్రణముల వానన మీరుచున్న
దాత డీరీతి గుమిలెడు హేతువేమి
యనిన రథ చోదకుడు ధన్ముడనియె నిట్లు. (3-8)

"కాలు చేతులు మిగుల వంకరలు పోయి
బాధతోచను నొక పక్షవాత రోగి
కాన వచ్చిన శాక్య భూజాని సుతుడు
తల్లడిలిపోయె వాని యాతననుఁ జూచి.

వందు ముసలి యొకడు కూర్చుండలేక
త కొక కర్రను చేతఁబట్టి
తలయు చేతులు వణకగా దారిప్రక్క
గాసి జెందుట కనుగొనె రాసుతుండు" (3-12-13)

మనకు రోజూ ఎంతమంది రోగులు వికలాంగులు కనిపించరు? ఎందరు ముసలివారు కన్పించరు? ఎంతోమంది కన్పిస్తారు అయినా మనం వారలా ఎందుకున్నారో ఆలోచించిన పాపానపోము? అట్టి దశలు మనకూ వస్తాయని భావిస్తామా? ఎంతటి దుఃఖం ఉంటుందో దాన్నిగురించి ఆలోచిస్తామా అబ్బే! ఆలోచించము. సామాన్యుడు మూఢమతి ఇది తనకేదో సంబం

ధించని విషయాలుగానే భావించి నిర్లక్ష్యం చేస్తాడు. తాను చూచేవారివీ దేహాలే తనదీ దేహమే పాంచభౌతికమైన దేహాలలో ఇన్ని తేడాలు ఎందుకు వస్తున్నాయీ! తన దేహముకూడ అట్టి స్థితులకు గురైన అప్పుడు ఎంత దీనావస్థ అవుతుందీ! అన్న ఆలోచన మామూలు మందమతి చేయడు. తన దేహమేదో విలక్షణ మైనదనీ సర్వరోగాతీత మైనదని భావించుకుంటాడేమో!

కాని నిశిత మనఃప్రవృత్తిగల సిద్ధార్థుని వంటి వారికి అత్యల్ప విషయాలు సైతం మహాగంభీర విషయాలుగా మారి పోయె మహాత్ములు లోకులను మాయచేసి తమదారిని తాము పురోగమిస్తారు. వారి మార్గం ముందే నిర్దేశితమై వుంటుంది. కాని లోకులకు తాము ఏదో సాధనచేస్తూ గమిస్తున్న భ్రమను కల్పిస్తారు. లేకపోతే వీరి జన్మల్లో కూడ రాని ప్రజ్ఞ విచారణ వివేకం కేవలం అతి మామూలు విషయాలు చూడగానే జనించాలా? మనుషులకు రోగాలు రావా? ముదిమి రాదా? ఇవి ఎందుకంత గంభీర విక్షయాలై పోవాలి.

అది అంతే ఏదోవిధంగా తమ అన్వేషణను సాగించుటే మహాత్ముల విధి. దానికేదో నెపం మిషలా వెదుకుతుంటారు. ఎవరో కవి అన్నట్లు కవిత్వ వ్రాయు ఉబలాటమున్నవాడికి "నబ్బుబిళ్ళ" "కుక్కపిల్ల" "అగ్గిపుల్ల" ఏదైనా కవితావస్తువై పోతుంది. అలాగే తాత్వికునికి ప్రతిదాని నుండి ఆధ్యాత్మికతా ప్రేరణ లభిస్తుంది. మూఢులకు రమణీయదృశ్యంకూడ కవితను

దర్శింప చేయదు. మరణంలాంటి గంభీర దృశ్యాలు పైతం తత్వాన్ని బోధించలేవు. అంతే మూఢునికి పురోగతిలేదు. అధో గతే! దృశ్యపదార్థాల సత్యత్వాన్ని వివేకించనంతవరకు అతడెంత ప్రజ్ఞా పారమితజ్ఞాని అయినా సునిశిత బుద్ధిచాతుర్యానికి గని అయినా అతను మూఢుడే అవుతాడు. చదువు సంధ్యలు రాని వారు మూఢులు కారు సదసత్ విచారణ చేయలేని వాడెవడైన మూఢుడే. మూర్ఖుడు ఎన్నిచావులు చచ్చినా ఎన్ని మరణాలు చూచినా స్పందించడు.

కాని సిద్ధార్థుడో అతడు స్పందనా-మూర్తియే అయున్నాడు.

"...... మరణించిన నరుని బంధుమండలి యేడ్పుల్
పరిజనుల యూరడింపులు
ధరణీవరు సుతుని మదిని తల్లడ పరచెన్. (3-14)

ఆ దృశ్యం ఆ నిర్జీవ దృశ్యం ఆ శోకసంతప్తమైన దృశ్యం సిద్ధార్థునిలో తీవ్రమైన అలజడిని కల్గజేసింది. ఏదేహం కోసం తాను సర్వభోగాలలో మునిగియున్నాడో ఆదేహం ఇలా నిర్జీవమై పోతుందా ? ఎ దేహంకోసం బందుమిత్రు లందరియందు మమతానురాగాలు కల్గి ఉన్నాడో ఆదేహం అందరినీ కాదని తనని విడిచిపోతుందా! ఎప్పుడో ఇది తన శ్రమల నన్నింటిని తిరస్కరించి పతన మౌకూందన్న మాట.

సిద్ధార్థునిలో బోధకురావలసిన బీజాలు ప్రకృతి వేసింది. అవి మంచినేలలో పడ్డాయి. కాని మనవంటి వారం ఆ బీజాలు

స్వీకరించనైనా స్వీకరించం. యువావస్థలో నున్నవారి కసలు మృత్యువనేది ఒకటుందని కూడ నమ్మశక్యము కాదు. అంతేటే ముసలివారి కుంటుంది మనకెందుకూ అని పక్కకు నెట్టేస్తారు.

మృత్యువు మనకు గురువన్న సంగతి విస్మరించి దాన్నేదో పిశాచిలా తరిమేస్తాము, మాటల సందర్భములో చావు అన్నమాట వినవొల్లని మనం ఇంకేమి పురోగతి సాధించగలము? మృత్యువు ఎలాగు తప్పదు. దాన్ని ధైర్యంగా ఎందు కెదురోక్కకూడదు. దానినుండి మనం పాఠాలెందుకు నేర్చుకోకూడదు.

కాని నేర్చుకోము. శ్రీకాళహస్తి శతక కర్త అన్నట్లు "యతులుసైతం మృతివాత పడకుండ వైద్యులను మందుమాకులను మంత్రతంత్రాలను ఆశ్రయిస్తారే తప్ప భగవత్తత్వాన్ని తద్వారా తెలుసుకోవటానికై యత్నించరు" అంతటి యతులే అలావుంటే సామాన్యులం మనమెంత వారమని ఊరుకోవటమేనా వివేకంతో విచారణ చేయాలి. సర్వదా సంతాప కారణమైన దేహ బంధము నుండి విడువడే ఉపాయాన్ని ఆలోచించాలి.

"జగతి యందున్న ప్రాణి సంచయ మదెల్లి
జర రుజామృత్యు భయదవం నరణ నుండి
అవ్యయానంద వనధియం దలర జేయు
యోచనా మార్గమున జీవుడున్న యపుడు. (3-34)

భయం శోకం దుఃఖం ఆధి వ్యాధి మొదలైన సకల విపత్తుల నుండి సర్వదా ముక్తుడైయుండే తెరవు గూర్చి? ఆలో

చించాలి. ఆల్పానందం మిధ్యాసుఖం గజ్జికురుపువంటి స్థితినుంచి బైటపడి అవ్యయానంద సత్యానందం కొరకు తపించాలి. అన్వేషించాలి. బుద్ధునిలో యీ విచారణ బలపడింది. తదనుగుణంగా అతనికి మరొక రూపదర్శన మయింది.

''ఊరుకవ్వల గల పెద్ద భూరుహమ్ము
క్రింద కూర్చుండి తప మాచరించు కొనెడు
పరమ మౌనీంద్రు జీవిత సరణి నరసి
సంభ్రమాశ్చర్య పులకిత స్వాంతుడగుచు.

''ఉండ యిల్లు లేక పండ చాపయులేక
చీకు చింత విడచి చెట్టుక్రింద
కనులు తెరువ కున్న ఘనుడీత డెవరని
ఛన్ను నడుగ వాడు విన్నవించె" (3-21-22)

ఆ రూపం యొక్క ఔన్నత్యాన్ని కవి ఎంత చక్కగా క్రింద గీటుగల పదాలద్వారా ధ్వనింపచేస్తున్నాడో చూడండి. ఆ రూపం మౌనీంద్రుడు ఘనుడు. కేవలం మౌని అంటే సిద్ధార్థునికి తృప్తి కల్గించదు. తాను రారాజు కాబోతున్నాడు. అలాంటి మౌను లెందరో ఉంటారు. కాని ఆ మునివరేణ్యుడు రారాజులకు రాజైన త్రిలోకాధిపతి ఇంద్రునితో దీటు వచ్చువాడు. అంతటి ఘనుడు కనుకనే సిద్ధార్థునికి ఆ తాపసి ఆకర్షణీయుడయ్యాడు.

భౌతిక జీవితం ఎంత ప్రశస్తమైనదైనా త్యాగమయ జీవితానికి సాటిరాదని కవి చెబుతున్నాడు. తైత్తిరీయంలో ఆనందా

స్థాయిలను తెలుపుతూ ఒకదాని కొకటిగా నూరు రెట్లాధిక్యత గల అనేకానందాలు వివరింప బడతాయి. భౌతికానందం గంధర్వానందం దేవతానందం ఇంద్రానందం బ్రహ్మానందం ఇవన్నీ చెప్ప బడతాయి. మనం మామూలుగా భౌతిక మానవానందమే పొంద లేము. ఇక బ్రహ్మ లోకానందాల నెలా పొందగల్గుతాం.

అయితే ఈ ఆనందాలన్నీ ఒక ఎత్తు, ఆత్మానందం ఒక ఎత్తని ఆ ఉపనిషత్తు పరిష్కరించి చెప్పుతుంది. ఆత్మానందంలో ఇవి అల్పాతి అల్ప అంశానికి కూడ సాటిరావని అంటుంది. ఈ ఆత్మానందం కేవలం త్యాగమయ జీవితం ద్వారానే సాధ్యం. అంతటి ఉత్కృష్టత ఆత్మానందానికుంది కాబట్టే ఇల్లూ వాకిలీ లేని ఆ తాపసిని ఇంద్రుడు ఘనుడు అని కవి సన్మానిస్తున్నాడు.

మనం ఇలాంటి వారిని చూసైనా గుణపాఠం నేర్చుకొంటామా? అబ్బే ఈ తాపసులెవరో పిచ్చివారని తీసిపారవేస్తాం. కాని సిద్ధార్థు డట్టి మూర్ఖపు పని చేయలేదు. ఆ తాపసి జీవనసరళిని పరిశీలించి అదేనిజమైన ఆనందమార్గమని తెలుసుకున్నాడు.

తెలుసుకొన్నంత మాత్రాన సరిపోయిందా ? దానిని స్వయంగా అనుభవించవద్దా ? భగవంతుడున్నాడని విశ్వసించి నంత మాత్రాన వివేకానందుడు ఊరకుండి యుంటే ఇంతటి వాడయ్యేవాడా ? లేదు అతను విశ్వసించుటయే కాదు, ఒకరు భగవంతుని దర్శించినప్పుడు తానెందుకు దర్శించ కూడదని పట్టు

పట్టి అన్వేషణకు పూనుకొని దాన్ని సాధించాడు మధ్యలో ఎన్ని విఘ్నాలెదురైనా లెక్కచేయలేదు. అదీ! తత్వాన్వేషకు డలా ఉండాలి! దేవునిసైతం ప్రశ్నించ గలగాలి ?

సిద్ధార్థునికి తాపసిని చూడ్డంతో మార్గం లభించింది. అనుసరించడమే తరువాయి. ఈ సంసారంలో ఎన్నెన్ని అడ్డంకులో కదా! అందంతో ఆదుకున్నందుకు గాను అతనికి ప్రకృతి పుత్ర బంధాన్ని ప్రసాదించింది. అదనంగా వచ్చిన ఈబంధాన్ని ఎలా వదిలించుకోవాలో అతని కర్థంకాలేదు.

"క్రొందలి రాకసనం దలరు కోమల పుష్పమన్ యశోధ రా
సుందరి పాణి పద్మమున శోభిలుచున్న కుమారుగాంచి యా
నంద మరంద వీచికలు నాట్యము చేయ గడంగ శాక్య రా
ణ్ణందను డంతరంగ మున నవ్వనుగాని చలించ డంతగా

(3-46)

పుత్ర బంధం అతనికి విషాదపు నవ్వునే గల్పించినది కాని ఆహ్లాదాన్ని గొల్పలేదు. పుత్రవంతుడైన తన కుమారునికి రాజ్య మప్పగిస్తే తనను వదలిపోయే అవకాశమేమీ ఉండదని ఎంచి కాబోలు శుద్ధోధను డతనికి రాజ్య భార మప్పగించ దలచాడు.

"వాపలు కాదరించి యవినాశున రాజ్యరమన్ గ్రహించి పృ
థ్వీపతులెల్ల నీ చరణ పీఠమునన్ దలలుంచి మ్రొక్క నం
దీపిత సద్య శస్సులను దిక్కులు పిక్కటిలంగ జల్లుచున్

పాపల రీతిగా ప్రజల పాలనజేసి తరించు పుత్రకా. (3-50)

"ఏవాడో యిది నీవు పుచ్చుకొని నా కీపాటికే నిశ్చల
జ్ఞానాన్వేషణ చేసుకోదగిన విశ్రాంతిన్ బ్రసాదించి వి
న్నాణం బొప్పగ రాజ్యమేలదగి యున్నా వింక వేయేల నీ
వీ వాడైన పరిగ్రహించు తనయా యీ సర్వ రాజ్యేందిరన్. (3-52)

"ధర్మార్థ కామ మోక్షము
లర్మిలి సాధించు కొఱకు నహరహమును స
త్కర్మంబుల నొనరించుచు
నిర్మలముగ పాలనంబు నెరపుము తనయా (3-54)

లౌకికుని అధ్యాత్మికతా వ్యాఖ్యానాలు ఇలాగే ఉంటాయి. లౌక్యంలో అలౌక్యాన్ని చూపెట్టే ఇంద్రజాలం వీరిది. జాగ్రత్తులో స్వప్నాన్ని సమన్వయించే చర్య వీరిది. వీరి చర్యలు కవికి బాగా అనుభవమేమో! ధ్వని పూరిత పదప్రయోగాలతో ఎంత నిక్కచ్చిగా విమర్శిస్తున్నారో చూడండి. రాజ్యరమన్. సద్యశస్సు, పాపలరీతి. తరించు.

గౌతముడు ముక్తికాంతను పొందగోరుతుంటే రాజ్యమనే రమణినిచ్చి మభ్యపెడుతున్నాడు. మనిషిని మోహపరచేది నారితనం సన్మానాలు స్తుతులు అధికారాలు. శుద్ధోధనుడు వీటినే ధర్మమనే ముసుగుతో కప్పి గౌతమునకు అందిస్తున్నాడు. పైగా ఇంతకంటె తరుణోపాయం లేదంటూ "తరించు" పదప్రయోగం

ద్వారా చూపిస్తున్నాడు.

అదే తరుణోపాయమైతే తానెందుకనీ పొందలేదు? అని ఎక్కడ ప్రశ్నిస్తాడోనని ముందుగానే దాన్ని పరిష్కరిస్తు న్నాడు యువ వయస్సులో రాజ్యధర్మం నిర్వహిస్తే ఆతర్వాత జ్ఞానాన్వేషణ అధికారం అర్హత లభిస్తాయని తన పరంగా చెబు తున్నాడు.

లౌకికులు ఎంతకైనా తగుదురు పాపం త్రిమూర్తులకు సైతం భార్యా బిడ్డలను సృష్టించి అంతటివారే సంసారులై యుండ తామెందుకు సంసారంచేస్తూ తరించకూడదని వాదిస్తారు.

అయితే ఆత్రిమూర్తులు తరించినట్టు కనబడరు. అప్ప టికీ ఇప్పటికీ ఎప్పటికీ పాపం! భార్యా బిడ్డలతోనే సతమత మౌతున్నారు. కేవలం ఆ నారాయణు డొక్కడే వటపత్రశాయియై ఆనందిస్తున్నాడు.

మనకు ఆదర్శం వటపత్రశాయి కాని త్రిమూర్తుడు కారు త్రిమూర్తులు మనకు గుణపాఠం నేర్పేవారే! సంసార జంజాటం ఇదిరా బాబు! మమ్ములను చూచైనా ఈ సంసారానికి దూరంగా ఉండమని చెప్పటానికే యీ త్రిమూర్తులు. ఈ త్రిమూర్తులకు ఆత్మానందము బొత్తిగా ఉండదు. బ్రహ్మకు సృష్టితోనే సరిపో తుంది. విష్ణువుకు పోషణతోనే సరిపోతుంది. శివునకు సృష్టిని విలీనం చేసుకోగల్గిన తపస్సుతోనే సరిపోతుంది. వటపత్రశాయి మాత్రమే ఆనందసాగరంలో తేలియాడుతుంటాడు.

సిద్ధార్థునికి అప్పటికే తండ్రి యుక్తులు స్పష్టమైనవి. విశేష ధర్మాన్ని సామాన్యీకరించి తనను లౌకికునిగానే ఉంచేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిసిపోయింది. మోక్షమనేది విశేష ధర్మం. దాన్ని ధర్మార్థ కామములతో కలుపరాదు. అందుకే రామాయణకర్త ఈమూడింటిని మాత్రమే పేర్కొంటాడు. అది శ్రీరాముని లౌకిక జీవితం మాత్రమే కదా! వ్యాసభగవానుడు శ్రీకృష్ణ భగవానుని విశేషించి భాగవతంలో వర్ణించి అతను అన్ని సామాన్య ధర్మాలకు అతీతుడైనట్లు చెబుతాడు.

మోక్షం సర్వాతీతం దాన్ని అనుసరించువాడే మానవధర్మం అంతేకాని మనిషి దాన్నిసైతం ఒక వరుసలో పెట్టుకొని ఆ క్రమముతో అనుసరించటం కాదు. మోక్షాపేక్ష లేనప్పుడు దానిజోలికి పోకుండా ధర్మార్థ కామమయ జీవితాన్నే గడపాలి. మోక్షాపేక్ష కలిగిందా సర్వధర్మాలను పరిత్యజించి దాన్నే అనుసరించాలి. మోక్షం అస్పర్శ విశేష ధర్మం, దాన్ని ఈ మూడింటితో కలుపరాదు; అలౌక్యాన్ని లౌక్యంతో ముడివేయరాదు.

గౌతము డీ సందేశం ఇవ్వటానికే నన్నట్లుగా సాహసంతో లౌకిక ధర్మాలన్నిటిని అలౌక్యంకోసం పరిత్యజించివేశాడు.

"వరవి విరువది తొమ్మిదేం డ్లరుగు తరిని
విశ్వ మానవ దుఃఖమ్ము వెతలచేయు
పథము నరయగ రాజ్య సంపదను కూడ
విడచి వెడలెను సిద్ధార్థు డడవు లకును. (3-117)

సంసారాటవి కన్న ఘోరమైన దేదీ కానరాదుకదా! ఈ సంసారారణ్యమునుండి బైటకు పడితేచాలు వానికి సత్య దర్శనం ఖాయం. ఈ జన్మలో దొరకవచ్చు మరు జన్మలో దొరకవచ్చు, కాని సంసారాన్ని వీడితే చాలు. ఇక అంతా భగవద్రాజ్యమే! ఆ రాజ్యమునుండి వెనక్కి వచ్చే ప్రమాదాలు లేవు. ఎందుకంటే భూకక్ష్యలో ప్రవేశించిన రాకెట్టును ఇక యితర గోళాలు ఏమీ చేయలేవు. భూమాత ఆరాకెట్టును తనవైపు తానుగానే లాక్కొంటుంది. భగవద్రాజ్యం కూడ అంతే! ఒక్క మారు భగవంతుని పరిసరాలలో ప్రవేశించామా ఇక భగవంతుడే మనలను తన దరి చేర్చుకొంటాడు.

గౌతముడు రాజ్యారణ్యాన్ని వదలిన తర్వాత క్రమంగా పురోగతి సాధించాడు. అనేక మార్గాలలో పడి ముందుకుసాగి పోయాడు. చివరకు గయలోని బోధివృక్షం చెంత పరమ శాంతిలో నిమగ్నమైనాడు. దీన్ని కవి ఎంత హృద్యమంగా చెబుతున్నాడో చూడండి.

"అవి సుగతుని యిరువది యె
న్మిది రోజుల నిష్ఠ హృదయ నీ రేజములో
ప్రిదిలెడు జ్ఞాన దళమ్ములు
సదమల నిర్వాణ సార సౌరభ ముకలెన్. (4-125)

"నిరతి శయ భవ జలధి సంతరణమునకు
సాధనము తోచినట్లుగా శాక్యమునికి

దీర్ఘతరమైన యజ్ఞాన తిమిరములను
త్రోసివేయుచు పూర్ణచంద్రుడు జనించె". (4-126)

"క్షితిని పాలించు సర్వార్థసిద్ధి రాజు
గౌతముం డయ్యె లోక దుఃఖము హరింప
లోక శోకాంత మార్గావ లోకనమున
బుద్ధు డయ్యెను జ్ఞాన సముద్రుడయ్యె. (4-127)

సిద్ధిపొందిన తర్వాత కూడ దానిని నిలుపుకొనుట కూడ సాధనలో ఒక దశ. విశ్వామిత్రు డెన్నిసార్లు పతనం చెంద లేదు? కాని నారాయణ ఋషి మాత్రం స్థితప్రజ్ఞతోనే ఉండి తనను పతనం వేయవచ్చిన కామున్నే తన దివ్య సౌందర్య దీప్తితో పరాజయం జేశాడు.

జ్ఞాని అయిన బుద్ధుణ్ణి కామం ప్రలోభ పరచబోయింది. కాని బుద్ధుని ముందా కామాదిదేవుడు మూఢుడు ఘోరపరాజయం పొందాడు,

'బేసి కంటి వాని రోసమ్ములో మేను
నాశ మగుటచే ననంగు డయ్యె
తిరిగి నేడు బుద్ధదేవుని నవ్వుతో
హృదయమే నశించ చెదరిపోయె. (4-14')

ప్రతి ఆధ్యాత్మిక సాధకుడు ఇది గ్రహించాలి. కాని సాధనకు ముందు సాధన దశలో. సాధనానంతరము కూడ

ప్రలోభ పరుస్తుంటుంది. కామం దుర్భేద్యమే కావచ్చు. కాని దాన్ని జయించక తప్పదు. కనుకనే సాధకులు సాధ్యమైనంత వరకు లౌకిక వాసనలకు దూరంగా ఉండే ఆ అలౌకిక నిర్వాణ స్థితిని పొందగలరు గాక అని కవి బుద్ధ చరిత్రద్వారా అందచేస్తున్నాడు.

ఆ తర్వాత బుద్ధుడు లోకులకు బుద్ధి గరప వెళతాడు. అది అతని స్వంత విషయం. మనకింత మాత్రం సందేశం చాలు.

కావ్యము – దాని సంక్షిప్త పరిచయము

పై సందేశం "బుద్ధ పురాణం" అనే యీ కావ్యాన్ని అనుసరించి తెలియజేయటం జరిగింది. బుద్ధపురాణమనే ఈ కావ్యంలో (9) పర్వాలున్నాయి. అవతార. ప్రమోద. నిష్క్రమణ పర్వాల్లో కవి స్వీయ కథనము. బుద్ధ జననము బాల్యాది అవస్థలు, వివాహ బంధము, వైరాగ్యం-ఆ తరవాత రాజ్య పరిత్యాగము. వివరింప బడినాయి.

అన్వేషణ, పర్వంలో బుద్ధుని సాధనలు చివరకు ఆత్మబోధ కలిగిన వివరాలు తెలియచేయబడ్డాయి.

సంచార, పర్వంలో తనకు లభించిన జ్ఞానాన్ని లోకుల కందరికీ ముఖ్యంగా రాజ్యాలేలే రాజులకు స్పష్టపరచి తద్వారా జనంలో సుఖ శాంతులు నెలకొల్పుట మనకు కనబడుతుంది.

సుందరీనంద. పర్వము విశిష్టమైనది. లౌకికానందానికి అలౌకికానందానికి మధ్య జరిగిన అపూర్వ పోరాటం ఇందు ధ్వని గర్భితమై ఉంది. లౌకిక సౌందర్యాధిదేవత యైన మానవ సౌందర్యం ఆత్మ సౌందర్యాధిదేవత అయిన బుద్ధుని ముందు ఎందుకూ కొరగాకుండా పోతుంది. తరుణి అందాన్ని కోరుతున్న మనిషి తథాగతుని ఆదేశంతో దాన్ని తిరస్కరించి వేయుట కనిపిస్తుంది. ఆత్మ సౌందర్యంముందు అతివ సౌందర్యమెంత? ఈ విశిష్ట వృత్తాంతం సుందరీ నందుల కథ ద్వారా కవి తెలియ జేస్తాడు.

జాతక కథా. పర్వములో బోధిసత్వుని వివిధ జన్మగత వృత్తాంతాలు అతనుచేసిన కార్యాలు తెలుపబడ్డాయి.

ఎనిమిదవ పర్వం నిర్వాణ పర్వంలో తథాగతుని మహా పరి నిర్వాణము. అంటే ఇహలోక అవతార ఉపసంహరణం తెలియజేయబడింది.

ఆ తర్వాత బుద్ధుని ధర్మం ఎవరెవరు ఎలా ప్రచారం చేసి వ్యాప్తిలోకి తెచ్చారో ఆవిషయాలు చివరిదైన "విశ్వవ్యాప్తి పర్వం" చెప్పుతుంది. ఇందులో అశోకుని కృషి హర్షుని కృషి చాలావుంది. అశోకుడే బుద్ధ ధర్మాన్ని ఆసియా ఖండ మంతా వ్యాపింప చేశాడు. శిలలపై చెక్కించి దూతలను పంపి భిక్షుకులను పంపి బౌద్ధ విహారాలు స్థాపించి ఎంతగానో కృషిచేశాడు.

5)

తానుగా బౌద్ధ ధర్మానికి అంకిత మగుటే కాక తన పుత్రీ పుత్రు లను కూడ అందుకై నియోగించినవాడు అశోక చక్రవర్తి.

కావ్యం లోని విశేషాలు

1 ప్రకృతి రామణీయకతలు : ఈ కవి ప్రధానంగా ప్రకృతిమాత ఒడిలో పెరిగి జీవించినవాడు. ఇప్పటికీ ప్రకృతి మాతనే సేవిస్తూ జీవనం గడుపుతున్నాడు. ప్రకృతి తల్లి ప్రేమ చ్ఛాయలో సేదదేరుతున్న వారికి ఆమె సర్వవిధాలా శాంతిప్రసా దిస్తుందనటానికి ఈ కవి జీవితమే ఉదాహరణము.

శ్రీ పెన్మెత్స రాజంరాజు ప్రకృతిమాత ద్వారా తాను పొందిన ఆనందాలను వీలుదొరకినపుడెల్లా బుద్ధపురాణ కావ్యంలో చిత్రించి పాఠకులచే కూడ ఆ రసామృతాన్ని పానం చేయిస్తాడు.

ఇక్కడ మనం ఒక విషయం గమనించాలి. ప్రకృతిని చూచి ఆనందించేవారు సామాన్య మనస్తత్వం కలవారు కారు. మామూలు మనుషులూ చూస్తారు. కొండలు కోనలు సెలయేర్లు అరణ్యాలు నదులు సముద్రాలు పశుపక్ష్యాదులు తరులతాది ప్రకృతిమయ జీవాళిని.

అయితే ఎంతమందిమి ప్రకృతి దివ్యత్వాన్ని గ్రహించి స్పందిస్తాం ? ఎంతమందిమి సూర్యోదయాస్తమయాలను చూచి దివ్యానందానికి లోనౌతాం ? ఎంతమందిమి వర్ష ధారలను వినీల గగన చంద్రుని చూచి మురియగలం?

ఎంతోమందిలో యే ఒక్కరో ఈ మహదానుభవాలను పొందుతారు. ఒక రవీంద్రుడు ఒక వర్డ్సువర్తు. ఒక దినకర్. ఒక కాళిదాసు ఒక వాల్మీకి ఒక మిల్టన్ లేక టెన్నీసన్ ఇలా వేల వేల మందిలో వ్రేళ్ళపైనే ఉంటారు ఇలాంటివారు. కాని విశేష మేమంటే ఇలాంటి ఏకొద్దిమందో ప్రపంచంలో చిర యశస్సును గొని మరీ జీవిస్తారు.

ప్రకృతిమాత నుండి ఆనందాన్ని గ్రహించేవారి మనస్సు భగవత్తత్వానికి అతి చేరువగా ఉంటుంది. వారు ఆధ్యాత్మిక జీవులైతే తప్ప ప్రకృతిలోని ఆనందాలు అభ్యంకావు. బుద్ధ పురాణం రచించిన కవి హృదయం ఆధ్యాత్మికతా మయమైఉంది. అందుకే ఇందలి ప్రకృతి దృశ్య చిత్రణ పాఠకులను అలరించి వేస్తుంది.

అత్యున్నతోరు హిమాలయాగ్రము నుండి
 పరతెంచు సెలయేటి పరటి పాట
లలివిచ్చి కులికించు తెలిదమ్మి విందులో
 రొదసేయు కొదమ తుమ్మెదల యాట
కమనీయ వనలతాంతముల కౌగిలి పొందు
 మరిగిన పిల్ల తెమ్మెరల నీటు
నసివాసి ప్రియుచు రోదసి నెందు కనరామి
 తపియించు కోకనద దములపాటు
ప్రసవ మకరంద బిందు సంపదను కురిసి
హిమకణంబుల నీరాడి యేపు మీరు

తరుణ సుమ రాజి వికసనోత్సవపు గోటు
స్వాగత మొసంగెనా రాజచంద్రమునకు. (2-30)

సెలయేటి గలగలలు తుమ్మెద ఝుంకార భంజణాలు పిల్ల వాయువుల మందగతులు మంచుబిందువులతో నున్న కోమల సుమాలు ఇలాంటి వెన్నో మనకు గోచర మౌతుంటాయి. కాని వీటిలోని అందాలు ఆటపాటలు మన కెలా తెలుస్తాయి. కవి హృదయం కావాలండీ! కావాలి కవి హృదయం మనిషి కీమాత్రం స్పందన లేకపోతే ఇంతమాత్రం ప్రకృతిలో లీనం కాలేకపోతే. ఇక మనిషికీ పశువుకీ తేడా ఏమిటి ? రోజు కొక్కమారైన ప్రకృతిమాతను పరిశీలన చేయండి. ఒక్కమారు ఆ కోనలోకి చూడండి, జాలో మీకేం కనబడతాయి. నీరసించి ఏడ్చే విలాపాలు మాత్రమే! మరిక్కడో!

బాలార్క కిరణ చుంబిత
లోన్నత శిఖర రాగ సంపద తమితో
కించుచు శుక పిక
హాలమైన పెద్ద కోనను డాయన్. (2-29)

సజీవరూపంతో సచ్చైతన్య స్వభావంతో మీకు పశు పక్ష్యాదులు కొండలు కోనలూ దర్శనమిస్తాయి. మీలో నిర్భయత్వాన్ని ప్రసారం చేస్తాయి. ప్రకృతి తప్ప మనిషికి మంచి గురువు ఎవ్వరూ లేరు. మనసును ఏకాగ్రంచేసి ఆ కూతలు వినండి ఆ శిఖరాలు చూడండి ఋషుల కంతా ఈ ప్రకృతియే జ్ఞాన విజ్ఞాన

లను ప్రసాదించింది. యోగాసనాలన్నీ ఈ అడవి జీవులను చూసే సృష్టించారు. ఆరోగ్య సూత్రాలన్నీ వనాలను పరిశీలించే సృష్టించారు. ప్రకృతిమాతకు దగ్గరకండి ఎందుకు దూర దూరంగా పోతారు. ఎందుకు కృత్రిమ వాతావరణంలో కూరుకుపోతారు?

చూశారా! అదిగో వినీలాకాశంలో ధవళకాంతు లీనుతూ
ఆ పక్షు లెంత క్రమబద్ధంగా వెళుతున్నాయో చూడండి.

"చారు సువర్ణ కాంతుల నెసంగు విహాయస కాంత దాల్చు ము
క్తా రమణీయ హార మనగా కలహంసలు శీతశైల కా
సారము చేర బారులయి సాగుచునున్న మనోజ్ఞయాత్ర న
క్కారుణి కాంత రంగుడు పఖావళితో తిలకించు చుండగన్.
(3-34)

వలసపోయే పక్షులు "ఌ" ఆకారంలో వెళ్తాయని భ్రమింపేవి బారులుతీరి పోతాయని పక్షితత్వ శాస్త్రజ్ఞులు చెబుతారు. వాటిలో ఉన్న క్రమత్వ నియమతత్వం మానవులలో ఎందుకుండరాదు?

ప్రకృతి నుండి మన మెన్నోపాఠాలు నేర్చుకోవాలి. శ్రీ దత్తాత్రేయ భగవానునికి 24 మంది గురువులని భాగవతం చెబుతుంది. వారంతా ప్రకృతి మయులే చెట్లు పక్షులు చేపలు ఇవన్నీ దత్తాత్రేయునికి ఆధ్యాత్మికతలో పాఠాలు వద్రిబోధిస్తాయి. మనలో గొప్ప గొప్ప శాస్త్రజ్ఞులు సైతం ప్రకృతినుండే అనేక విషయాలు గ్రహించారన్న సంగతి మరువ వద్దు విమాన సృష్టికి వినువీధి

ఎగసే పక్షి, స్టీమరు సృష్టికి నేటిపై తేలియాడే చేపలు, జలాంత ర్గాముల సృష్టికి కారణం సాగరాంతర జీవాళి, ఇలా ప్రకృతి మాతయే మన శాస్త్రీయ పరిశోధనలకు కారణమైనది. ఔతుంది కూడ.

అయినా ప్రకృతిమాయ పాఠాలు గ్రహించుట మనధర్మం.

"హాయలుగా విను వీధి పయనంబు సాగించు
జలదంబు చేయు నిస్వార్థ సేవ
లోకాంధకారంబు పోకార్చ పద్మినీ
విభు డొనర్చెడు జగద్వినుత యాత్ర
దూర పరివృత దుర్గంధమును తోలి
తనిసెడు సుమవల్లి త్యాగబుద్ధి
తనలోని బడబాగ్ని కనలు చున్నను విశ్వ
కళ్యాణమును గోరు కడలి హోరు
ప్రతిదినంబు హృదయ పద్మమం దేదియో
భావసుధను చిలికి జీవితమును
సార్థకంబు చేయజాలు మార్గ మెరుంగ
చింతనం బొనర్చు శ్రీఘనుండు. (3-57)

మబ్బుల నుండి నిస్వార్థ సేవను రవినుండి లోకకళ్యాణ కార్యతత్పరతను సముద్రమునుండి విశ్వకళ్యాణాన్ని ఇలా ప్రతి దృశ్యమునుండి మనం పాఠాలు నేర్చుకోవాలి. నేర్చుకొను

ఎందుకు ? మాతృగర్భ నరకంనుండి శాశ్వతంగా తప్పించుకో టానికే! అదే సార్థకమైన జీవనం.

,,ఆకాశా రామా విహార భూములు చూడ
జాలిన తుహినాద్రి సమ్మదంబు
సకల భూతముల విశ్రాంతికై వెన్నెల
పాలు పోయు హిమాంశు పాత్రిభవమ్ము
పట్టి పాములు తన్ను భక్షింప కుండని
శ్వసనుని సముదార సహనశక్తి
ప్రతిఫలంబును గోరు వాంఛయే లేనట్టి
తరు లతాదుల ఫలదాన పరత
చెక్కు చెదర కన్య చింతన యే లేక
అఖిల జీవులకు సదా దరమున
నీరమొసగు రోహిణీ నదీ దానమ్ము
మనన చేయుచుండు జినుడు మదిని. (2-58)

త్యాగశీలత. సేవానిరతి. నిష్కామత్వం, నిస్వార్థత, ఇవి ఆధ్యాత్మిక జీవితానికి తోడు నీడ లౌతాయని స్వామీ వివేకానం దుల వారు పదేపదే చెబుతుంటారు. వారు తమ రచన లన్నటి లోను వాక్కులలోనూ యీ మూలసూత్రాలనే పరిపోషిస్తారు. రాజయోగం గాని కర్మయోగం కాని భక్తియోగం కాని వారి ఏ వివరణలు గ్రహించినా వాటిలో యీ మూలసూత్రాలు తప్పక ఉంటాయి. మానవుడు మహాత్ముడు కావలెనంటే వీటిని సదా

మది నుంచుకొని వివేకముతో విచారణ చేయవలసి ఉంటుంది.

కవి ఆధ్యాత్మిక జీవి అయితే తప్ప ఇంతటి ఉదాత్తమైన సందేశాత్మక వర్ణనలు చిత్రించ బడవు. పెన్మెత్స రాజం రాజు కవి బాల్యమాదిగ ఆధ్యాత్మికతా హృదయం కలవాడు. జీవితం నుండి పరిసర మనుష్య వ్యవహార ప్రవృత్తులనుండి ప్రకృతి దృశ్యాల నుండి ఆధ్యాత్మికతా పాఠాలు నేర్చుకొని యిప్పుడు ప్రశాంతమైన జీవితం గడుపుతున్నాడు.

బుద్ధ పురాణంలోని ప్రకృతి వర్ణనలన్నీ సందర్భోచితములై ఇలా గంభీర భావాలతో కూడి ఉన్నవి.

(క) తత్వ విచారణ ; యోని నుండి గమించి తిరిగి యోనిని చేరుట-అది అధోగతి. కుండలినీశక్తి అధోముఖమై ఉంటే సంసార లంపటము మోహాసక్తి పెరుగుతాయని ఆశక్తి ఊర్ధ్వగామి అయిన హృదయ గ్రంధులు వీడి సంసార బంధాన్ని దాటుతుందని యోగక్రియలలో చెబుతారు.

"సార హీనమైన సంసార కూపమే
నిత్యమనుచు వెలికి నిగిడి రాక
మెలగు చుండు వాని మృత్యువు దిగమ్రింగు
మరలపుట్టు వాడు ధరణియందు. (5-19)

మరల పుట్టుకలేని తత్వ మెరుగుటయే మనిషి కర్తవ్యం.

(ఖ) మార్గం : ఈ తత్వానికి మార్గముంది దాన్ని అనుస రించిన తప్పక లభిస్తుంది.

"దానము శీలము తలుప నిష్కర్మ
సరవి నధిష్ఠాన సత్యమ్ము కరుణ
క్షాంతి యుపేక్ష ప్రజ్ఞా వీర్యములను
పది పారమితల నమ్ముద చిత్తు లగుచు
పూరించి నిర్వాణమును బొంద నగును. (5-15)

ఇది బుద్ధుడు తత్వ (నిర్వాణానికై) చూపిన పారమితలు. కవి ఈ కావ్యంలో పలుచోట్ల ఈ తత్వ విచారణ అతి రమ్యముగా చేస్తాడు సహృదయులు ఆ తత్వాన్ని అరయుదురుగాక!

(గ) బోధలు : మనిషికి సందిగ్ధావస్థలో మంచి బోధ ఎంతో సహకరిస్తుంది కవి పలు పాత్రల ద్వారా ఈ బోధలు. నీతిబోధలు చేయిస్తాడు. మచ్చుకి ఒకటి రెండు చూద్దాము.

పగ ! "పగ వలన పగ నశించదు
జగతీ వలయమున నెట్టి సందర్భమునన్
పగ నణచివేయ ప్రేమయె
సుగమ పథము దాని విడువజూడకు తనయా. (5-16)

స్వర్గం :"లోక మావల కాదు యీ లోకమందె
స్వర్గ నరకంబులుండె నిస్సంశయముగ
సత్యము నహింసతో భుజన్కందమందు

నిలుప స్వర్గంబుగా మహీవలయ మగును. (5-43)

ప్రేమ : కల్లలాడ వద్దు కలనైన నొరులను
దూర వద్దు చెడ్డత్రోవ నడుగు
పెట్టవద్దు పరుల ప్రేమించి వారల
ప్రేమ చూరగొనుడు బిడ్డలార. (6-15)

ఇలాంటి రమ్యమైన సందేశాత్మకమైన బోధలు కావ్యంలో మనకు చాలచోట్ల దర్శనమిస్తాయి. వాటిని పాఠకులు సంగ్రహించుకుంటే అశాంతిగా ఉన్నప్పుడు చదువు కొనుటకు వీలుగా ఉంటుంది. బాల విద్యార్థులకు వీటిని నేర్పితే వారిలో మానసిక ఔన్నత్యం కలిగే అవకాశముంది.

ఇవియే కాక కవి అనేకమైన లౌకిక పారలౌకిక విషయాలు సందర్భానుసారం తెలిపియున్నాడు.

కవిత్వము

"బుద్ధ పురాణం" కవి అయిన శ్రీ పెన్మెత్స రాజంరాజు సహజ కవి. ఇతని కవిత్వం, నేర్చుకొని అభ్యసించి వచ్చినది కాదు. చిన్న వయసులోనే కవితాధార ఇతని హృదయం నుండి వెలువడింది. సహజ కవితాధారకు తోడు భావుకుడు కూడ అగుట చేత ఇతని కవిత కొక విందుదనం వచ్చింది. కవి కేవలం భావుకుడే కాదు మానవతా హృదయం కలవాడు అందుచే ఇతని కవిత సూటిగా హృదయాల్లోనికి చొచ్చుకుపోతుంది.

ఇంత వరకు మీరు ఇతని కవితా రీతిని చూచారు కదా! అవి ఎంత సరళంగా ఉన్నాయో అంత ధారాళంగా ఉన్నాయి. కాస్త రసజ్ఞుడైన పాఠకుడైతే చక్కగా కంఠంవిప్పి పాడుకోవచ్చు.

"బుద్ధ దేవుని పురంబునకు తోడ్కొనిపోయి
తనయింట నాతిథ్యమును నొసంగి
శ్రీఘనుం డటవీ చెంగట గల జేత
వనమున నివసింప మనసు పొడమ
దానికై బంగారు నాణెములుల్ పరచి య
నాథ పిండుడు కొని నమ్రుడగుచు
ప్రభువు కర్పణ చేయ భద్రాత్ముడందు స,
శిష్య సంయుతుడై వసించి ముక్తి
మార్గ మెరింగించుచుండ కోమటి యశేష
భోగములు వీడి నవ ధర్మ బోధకాలకు
జీవితమ్మును ధనము వెచ్చించి దీన
సేవలో మున్గి సార్థక జీవి యయ్యె. (8-8)

మరొక పద్యం చూడండి,

"ఇతడు జన్మస్థలి కేగునాడు కుమార
హర్షుని భక్తి ప్రేమాతిశయత
విడువనేరక చాల వివశులై పదియోజ
నముల దవ్వేగి వినమ్రు లగుచు

కౌగిట చేర్చి లో కన్నుల నీరూర
　　వీడ్కొలొనంగిన వెడలి మాత్ర
భాషలో భరత భూ భాగాన తా గన్న
　　వింతలనెల్ల నవి స్తరముగ
కావ్యమల్లి మూట కట్టుక పోయిన
గ్రంధములను సూరి గణము మెచ్చ
ననువదించె జీవితాంతమ్ము వరక చం
చలిత మైన దీక్ష చౌకళింప (9-143)

ఎంతటి గంభీర విషయమైనా యీ కవి చేతిలో సీసంలా కరిగి పోతుంది అది యీ కవి కవితా విశిష్టత.

పోలికలు ; కొందరు ప్రాచీన కవుల పద్యాల నడకలను కూడ యీ కవి స్వీకరించి వారియందు తనకున్న గౌరవాన్ని వ్యక్తపరుస్తుంటాడు. పాఠకులు కావ్య పఠనంలో ముందుకు పోతున్నకొద్దీ అటాంటి పద్యాలు కనబడతాయి. అయినా భావాలలో స్వతంత్రత కానవస్తుంది.

ఛందస్సులు ; తిక్కనకు ప్రియమైన కంద పద్యాన్ని ఈ కవి చాల నిపుణంగా రచిస్తాడు. కందం చాల కష్టమంటారు కాని ఆకష్టం యీ కవి కేర్పడినట్లు లేదు.

''జిను డందు ప్రజకు తృష్ణా
వీ నివారణ పథము తెలుప వేలాది జనుల్
చనుదెంచి ధర్మ దీక్షను

క్షాన దొడగిరి శాక్యమునిని కొనియాడి కడున్. (8-33)

వృత్తాలు ఇతర దేశీ ఛందస్సులు కూడ ఈ కవి అతి సరళంగా ధారాళంగా కురిపిస్తాడు. పాఠకులు రసజ్ఞతను అనుభవించగలరు.

<u>అలంకారాలు</u> ; కవిత్వంలో అలంకారాలు అనుకోకుండగనే వచ్చి పడుతుంటాయి. అందులో భావుకుడు ఆధ్యాత్మిక జీవి అయిన కవి కవిత అలంకారాలతో విరాజిల్లుతూ ఉంటుంది. ఈ బుద్ధ పురాణంలో మన కళాంటి రమ్యమైన అలంకారాలెన్నో గోచరిస్తాయి. నాకు వ్యాకరణం గూర్చి అంతగా తెలియదు. కాబట్టి స్థూలంగా అలంకారాలను ఒకటి రెండు పేర్కొంటాను.

"రెండు కొండలు ఎదిరి దండిగా ఢీకొను
చుండి నట్లు పోరు చుండె నుభయ
సైన్యములు జయమ్ము సమకూరు టెవరికో
యెరుగరాని యట్లు హీన ముగను.

ఇందు అతిశయోక్తి అలంకారం గర్భితమైయుంది.

"సహజ లావణ్య సుమము దుస్సహ కరాళ
కాలమేఘము నెత్తిపై రాలినట్లు
ధవుని త్యాగమ్ము వినిన యాతలిరుబోడి
సోలి మూర్ఛిల్లి నేలపై కూలిపోయె.

<u>కవితా దోషాలు</u> : ఎంతటివారి కవితలోనైన దోషాలు

ఎన్నటం కొందరు పనిగా పెట్టుకుంటారు. కాళిదాసు వాల్మీకి వంటి కవుల కవితల్లోనైతం ఏవేవో దోషాలు చూపుటకై ప్రయత్నిస్తుంటారు.

బుద్ధ పురాణ కావ్యం రమ్యంగా సరళంగా అర్థ గాంభీర్యంతో సాగిపోయింది. ఇంత మంచి యున్నప్పుడు దోషమేమైనా ఉన్నా అది లెక్కలోనికి రాదనే అనుకుంటాను. పాఠకులు ఈ అభిప్రాయంతో సమ్మతులౌతారనే నా ఆశయం.

బుద్ధుని వ్యక్తిత్వం

పూవు పుట్టగానే పరిమళాలను వెదజల్లుతుంది. అలాగే మహనీయుల వ్యక్తిత్వం బాల్యంనుండే బయట పడుతుంది. బుద్ధుని వ్యక్తిత్వం ఎలా వికసించిందో కవి తన యీ బుద్ధపురాణంలో చక్కగా తెలియచేస్తాడు.

"తల్లి తనకిడు మధుర పదార్థములను
పేద బాలుర కొసగి సంప్రీతి వారు
తిని ప్రమోదము చెందగా మనమునందు
క్రందు కొను వేడ్క నలరు రాణ్ణందనుండు.

స్వార్థ పరిత్యాగం పరమార్థ చింతనయే మహనీయతకు తొలిమెట్టు. బుద్ధుడు ముందు ముందు పరుల దుఃఖాలను నివారించేందుకై పూనుకోబోతాడు. ఆ బీజాలు చిన్ననాటనే ఎలా అంకురిస్తున్నాయో కవి పై పద్యంలో తెలియజేస్తున్నాడు.

మనములో నేను. నాది అన్న భావంపోతే గాని ఇతర జీవుల యందు అహింస, కరుణ. వాత్సల్యం. సానుభూతి లాంటి ఉత్తమ గుణాలు చేకూరవు. బుద్ధునికి బాల్యంనుండే ఆ ఉత్తమ గుణాలు అలవడ్డాయి.

అందుకే క్రూరుడైన అంగుళిమాలుడు సైతం బుద్ధుని దర్శించగనే హింసాదూరుడై పోయాడు. అహింసావ్రతుల సత్వ దీప్తి ఎదుటివారిని కూడ సాత్వికులనుగా మార్చివేయగలదు.

బుద్ధుని వ్యక్తిత్వం జన్మతహగా వికాస దశను అందు కొన్నది కాబట్టె అచిర కాలంలోనే సర్వాత్మ భావనారూపమైన నిర్వాణ బోధను దర్శించ గల్గాడు.

శ్రీ పెన్మెత్స జగ్గంరాజు కవి బుద్ధుని వ్యక్తిత్వ వికాసాన్ని చక్కని చిక్కని పద్యాలలో రమ్యంగా వ్యక్తపరచాడు, పాఠకులు చదివి తప్పకుండా ఆనందించగలరు.

ఇంతటి మంచి కావ్యానికి నన్ను భూమిక వ్రాయమని కోరుటలో నా యోగ్యత ఏమీలేదు. అంతా ఆ కవియొక్క విశాల హృదయం ఆత్మీయత తప్ప మరేంకాదు. లౌకికులైన వారిచేత భూమిక వ్రాయించుట ఇష్టంలేక యోగ్యుడను సమర్థుడను కాకపోయినా నాచేత భూమిక వ్రాయించుకొన్నాడు.

కవియొక్క ఈ అపార వాత్సల్యానికి ధన్యవాదాలు. పాఠకులు ఈ భూమికను పఠించి బుద్ధుని దివ్యసందేశాన్ని కాస్త

యినా అలవరచుకొన్నా, బుద్ధుని వ్యక్తిత్వాన్ని పోషించుకొన్నా, అదే ఈ భూమిక వ్రాసినందుకుగాను అత్యధిక ఫలముగా భావిస్తాను.

అందరికీ ధన్యవాదాలు

ఇక బుద్ధ పురాణం చదివి ఆనందించండి.

హరిః ఓం సర్వం

శ్రీకృష్ణ పరబ్రహ్మార్పణ మస్తు

ఇట్లు.
"ఒక సత్యాన్వేషి"

29-10-1982
హైదరాబాదు.

శ్రీ పెన్మెత్స వెంకటరాజుగారు
(హిందీ [illegible] ర్) డి యన్. ఆర్.
కాలేజి. భీమవరము

బుద్ధపురాణ
కర్త
రాజంరాజు

అభినందనము

రామ కృష్ణ నరేంద్రులే మామకీన
పారమార్థిక గురుదేవు లైరహింప
అలివి పెన్మెత్స వేంకట రాజవరుడు
వ్యావహారిక దేశిక ప్రవరు డగును.

ముప్పదారేండ్లుగా దయ మూదలింప
డంబ మును వీడి కష్ట సుఖంబులందు
తోడు నీడౌచు వితత సంతోష గరిమ
గారవము చూపుచుంటివ ఘనుడు కడగి.

బుద్ధ పదాంకితమ్మయిన బుద్ధపురాణము యిర్వదేండ్లుగా
బద్ధిత పేటి కాంతర నివాసముగా కని ముద్రణార్థమై
యొద్దికతో ధనం బొసగె నూర్జితభక్తి విశేష దాతయై
సద్దయతోడ నీఘనుని శాక్యమునీంద్రుడు బ్రోచుగావుతన్

తమకు కృతి నీయ బడిన గ్రంథమును నేడు
అచ్చు వేయించి యిచ్చుటే యబ్బురంబు
కాగ దైవాంకితంబైన కావ్యములను
అచ్చు వేయించ ధనమిడు యధిపులేరి ?

బుద్ధపురాణము

విషయానుక్రమణిక

అవతార పర్వము

సంబుద్ధి
స్వీయ చరిత్ర
అభిలాష
వివతి

కథాప్రారంభము

శాక్యులు
శుద్ధోధనుడు
స్వప్నము
దౌహృదములు
ప్రయాణము
జననము

ప్రమోద పర్వము

బాల్యము
విద్యాభ్యాసము
హలకర్షణోత్సవము
మృగయా వినోదము

రాజహంస సంరక్షణము
మనః ప్రవృత్తి
పరితాపము
అశోక భాండోత్సవము
వివాహము
ప్రణయము

నిష్క్రమణపర్వము

పతివ్రతన
నగర సందర్శనము
విరక్తి
పుత్త్రోదయము
మంతనము
నిష్క్రమణ

అన్వేషణపర్వము

విలాపము
అన్వేషణ
శాక్య - పద్మలు
రైవతుడు
ఆరాడ కాలాముడు
రుద్రకుడు
అనాథ

యజ్ఞము
తపస్సు
సుజాత
గౌతముడు బుద్ధుడగుట
మన్మథ పరాజయము

సంచార పర్వము

ఆనందుని శుశ్రూష
నిర్వాణ బోధ
వారణాసి ప్రయాణము
మృగదా వనము
వారణాసి చేరుట
ధర్మ దీక్షా ప్రదానము
బింబిసారుడు
అంగుళీ మాలుడు
కిరాతుడు
భారద్వాజుడు
సుదాముడు

సుందరీనంద పర్వము

జన్మ భూమీ సందర్శనము
సుందరీ నందుల పరిణయము
పరితాపము
ఎడబాటు

సుందరీ పరితాపము

భగవ దుపదేశము

సుందరీ వైరాగ్యము

సహ ధర్మ చర్యము

జాతకకథా పర్వము

ప్రేమ మహిమ

కిన్నర జాతకము

బోధిసత్వ జాతకము

మహా పద్మ జాతకము

చాంపేయ జాతకము

ఛదంత జాతకము

నిర్వాణ పర్వము

అనాథ పిండదుడు

ప్రసన్న ధీ

వేశ్య

పిత్రాస్త మయము

అజాత శత్రువు

చుందుని ఆతిథ్యము

మహాపరి నిర్వాణము

విశ్వవ్యాప్తి పర్వము

ఆనందుడు

అశోకుడు

కనిష్కుడు

శాతవాహనులు

పాహియాను

హర్షుడు

హూనిత్సాంగు

కైమోద్పు

శ్రీ బుద్ధగీత

(సంగ్రహము)



బుద్ధభగవానుని ధర్మచక్రప్రవర్తన ముద్ర

సారనాథము

బుద్ధపురాణము

అవతార పర్వము

సంబుద్ధి

శ్రీకారంబు ఘటించినాడ, కృతి
    కాశీస్సుల్ ప్రసాదించి, య
స్తోక క్లేశ విమూఢ మోహమయమై
    శోషిల్లు, యీ మానవా
నీకాంతర్గత దీన జీవనలతా
    నీకంబు పుష్పించి, సు
శ్లోకానంద రసాబ్ధి తేలుగతి
    నాలోకించు బుద్ధ ప్రభూ 1

పాండిత్యం బిసుమంతలేని జడుడన్. ప్రజ్ఞావిహీనుండ. నిన్
గొండాడంగ దొరంగుటెల్లను. దయా కూపార నీవే సదా
దండన్ నిల్చి ప్రబోధసేయుటను కాదే; లేక తా వత్కథా
కాండమ్మున్ వివరించు శక్తి కలదే? కాసంత నాలో ప్రభూ. 2

ఆమనిలో రసాల వని నారసి పొంగు పికాంగనం బలెన్
నీ మహనీయ బోధలు వి నిర్మల జీవితగాథ లన్నచో
నామన మూగిపోయి భవనాశ పథాంకితమైయెసంగు నీ
కోమల పాదమూల మునకున్ బ్రణమిల్లి భజించునో ప్రభూ. 3

అని. బుద్ధప్రభు నామతించి కరుణాయత్తాత్ముడైనట్టి శ్రీ
ఘను చారిత్రము నేనెరింగిన గతిన్ కావ్యాకృతింటీర్చ నె
మ్మన మందున్దలపోసి సేద్యసుకళామాన్యుల్ మదీయాన్వయుల్
మును వర్ధిల్లిన తీరుదెల్పి పిదపన్ బూరింతు సర్వస్వమున్. 4

స్వీయ చరిత్ర

పూర్వాంధ్ర భూపాల పుంగవులలో న
న్మరణీయ మగు ధనంజయ గోత్ర మందు
వినుత మౌ పెన్మెత్స వేశ్మ నామమున
రాజిల్లె "రాజమ రాజు" వర్యుండు
మాకు ముత్తాత యౌ మహనీయు డతడు
స్తవనీయ గౌతమీ సలిలమ్ముతోర
చనుదెంచు చుండు గోస్తన నదీతీర
మున బొల్చు "సత్యవాడ" ను పెంపు కనిన
భూస్వాములం దొక్క భూస్వామియై యాంధ్ర
భాషా మనీషి నా ప్రఖ్యాతి వడసె. 5

ఆ రాజం రాజన్యు కు
మార కు లేవురును నిరుప మానోత్సాహ
స్ఫూరితులై మని వారి
ద్ధారుణిలో, సాటివారు తమ్మను తింపన్. 6

పృధుల గీర్వాణ భాషాప్రవీణ యగుచు
వెలయు సీతమ్మ, తనకు దేవేరి కాగ

సూర్యనారాయణాహ్వయ స్ఫూర్తి నలరు
మత్పితామహు డందులో మధ్యముండు. 7

ఆ దంపతుల సుకృ తారామ వీధిలో
పొలుపారు సంపంగి పూవురీతి
ప్రభవించె మత్పితృపాదు డౌ వేంకట
నరసింహరాజు భాసుర యశుండు
వడ్లూరుగ్రామ నివాసి వేగేశన
బంగారురాట్పుత్ర ప్రవిమలాంగి
లలిత పతివ్రతా తిలకంబు నానొప్పు
సత్యమాంబ కరంబు సంగ్రహించి
పైతృకంబైన యా సత్యవాడ నుండి
తరలి యేతెంచి యీ చోడవరము నందు
ప్రవిమలంబైన సేద్య జీవనము తోడ
పేరు వడసెను. సహజ సంస్కారి యనుచు. 8

నిరతము శ్రీహరి సేవా
పరులగు. యీ దంపతులకు ప్రభవించితి మి
ద్దర మందు రామ రాజన
వరలెడు సోదరుడు వెనుక వాడగు నాకున్. 9

జనకుని తాతయు జనయిత్రి తాత
రమణీయ తనులు రాజమ రాజులగుట
సకల బంధువులలో స్మరణీయ మనుచు
పిలుతు రా రీతినే ప్రేమతో నన్ను. 10

'రామా యమ్మాహ్వాయ యగు
భామిని గేహినిగ దీన బంధుప్రియయై
క్షేమముల నరయుచు నుండం
గా, మా కిల బోడమె పుత్రి కాత్రయ మెలమిన్. 11

'సంఘ మిత్రయు, 'రుక్మిణి, 'శారదాఖ్య,
నలరు దుహితలు మమ్మ నెయ్యమున కొలువ
'రంగ రాజను, జామాత రహిని సేద్య
జీవనంబున తోడ్పడి చెన్ను మీరె. 12

ప్రాథమిక విద్యతో నేను బడిని విడిచి
ద్వాదశాబ్దాల శైశవ ప్రాయమున నె
జనకు నానతితో వ్యవసాయమందు
లీనమైనాడ నానంద మానసమున. 13

అసమ సౌందర్య ప్రకృతి గేహాంతరమున
అధివసించియు దర్శించ నలవి కాని
విశ్వ నిర్మాత కొలువులో వివశమంది
సహజ సాహిత్య రస పిపాసకుడ నైతి. 14

వ్రాసి యుంటిని శైశవ ప్రాయమున రామ
చంద్రాఖ్య కి తమ్ముగా శతక మొకటి
కల్పించితిని పెక్కు ఖండకావ్యమ్ములు
"చిత్రవాణి" సమాఖ్య, చెన్ను మీర
సంతరించితి మున్నె "సంయుక్త" పృథ్వీరాట్

చరిత్రమ్మును కవీంద్ర చంద్రు లెన్న
స్వీయాంత రంగ నం వేదనా భరమైన
"ప్రణయ తపస్వి"ని పలికియుంటి
"అమరలోక" "నలీమాల" కొమరు చాటి
సమయ సీమను తమ పాటి జనుల వలన
ప్రదిలి దురపిల్లు ఉద్విగ్న హృదయములను
స్పష్ట పరచితి నా యథాశక్తి కొలది. 15

అభిలాష

భూరుహ శాఖ వీడి పడిపోయిన పక్వ ఫలమ్ము రీతిగా
కోరిక లంతరించ తనుకుం గల సర్వము వీడి విశ్వ సం
సారము నందు గ్రుంగెడు రుజాయుత దీనులనోము సత్కృపా
వారిద మాలయై వెలయు వారి చరిత్ర దలంతు సర్వదా. 16

"ఆత్మ వత్సర్వ భూతాని" యను పవిత్ర
ధర్మ పాలించి హృదయ పద్మము ద్రవించు
శాక్యసింహుని నిర్వాణ సరణి వినిన
భువన మంతయు రోమాంచమును వహించు. 17

బాల్యమాదిగ యీనాటి వఱకు కృషిక
జీవనుడ నయ్యు సాహితీ సేవయందు
మునిగి తేలుచు ముప్పది మూడుయేండ్ల
ప్రాయమున "బుద్ధ చరితంబు" వ్రాయు చుంటి. 18

విశ్వ సాహిత్య జగతిలో వేనవేలు
శాస్త్ర విజ్ఞాన మహనీయ శక్తియుతులు
స్వీయ కవితా విశిష్టతల్ చిందిపార
చెప్పి యుందురు సర్వార్థ సిద్ధి గాథ. 19

ప్రతిబా వ్యుత్పత్తుల సం
గతి వడయని నే నహో జగన్నుత మహిమా
న్వీత జిన చరిత్ర వ్రాయుట
కతని ప్రబోధమున గాక నన్యము కలదే ? 20

పలుకు నది బుద్ధ చరితము
పలికించెడు వాడు బుద్ధ భగవానుండౌ
పలికెద భవ బంధ నములు
తొలగుటకై సుప్రశాంతతో వెలయుటకై. 21

పంచ లక్షణములతో రచించ బడిన
యది పురాణంబు నా జెల్లునండ్రు బుధులు
పంచ లక్షణములు చూప బడని దయ్యు
తనరు నియ్యది బహు పురాతన చరిత్ర. 22

వినతి

రాజ హంస ప్రాణ రక్షకా నీ పాద
పద్మయుగళ మెదను బాదు కొలిపి
ప్రస్తుతించు వార భవ బంధనంబులు
వాయుటకును ముక్తి వడయుటకును. 23

వ్యాకరణా లంకారపు
శ్లోకదల నెరుంగనట్టి మూర్ఖుడ నయ్యున్
నీ కరుణా లోకనములు
వాకృతి కాధారమని ఘనంబుగ నెంతున్. 24

కరుణా నిధి యగు బుద్ధుని
చరణ రజము మౌళిదాల్చి జగతీ స్థలిలో
స్థిర కీర్తి గనిన శాక్యుల
వర వంశము నే నెఱుంగు వర కెరిగింతున్. 25

క థా ప్రా ర ం భ ము



శా క్యు లు

పరలోక వంద్యమై భా
స్కర వంశోద్భవ నృపాల చంద్రుల కిరవై
సరయూ తటాంచ లమ్మున
వరలు నయోధ్యా పురంబు భరతోర్వరపై. 26

ధర కలంకార భూతమౌ తత్పురంబు
నేలెను ''సుజాత'' నామ నృపాల మౌళి
సగర మన్వాది నృపుల భాస్వ ద్యశస్సు
తనమహస్సున లుప్తమై చనగ తొల్లి. 27

అతడు సహధర్మ చారిణి యందు★ పుత్ర
పంచకంబును పుత్రికా పంచకమును
వడసి మహనీయ స్వర్లోక వైభవముల
దేలుచుండెను రిపు కోటి దిగులు పడగ. 28

భౌతికానంద లంపటత్వమ్ము కొంత
పొదుగు కొనియున్న కాముక హృదయు డగుట
నొక మృగాక్షి "జయంతి" వా నొప్పుదాని
దాసుడై యుండె నినకులోద్భవ నృపుండు. 29

ఆ రుచిరాంగి వ శంవదు
డై రాజొక నాడు తమిని డాసి ప్రియా నీ
కోరిక యేదైనను నెర
వేరుతునని పలికె కామ వివశుం డగుచున్. 30

కోరె నామె తన కుమారు "జయంతుని"
రాజుచేసి యితర రాకుమార
వరుల సీమనుండి తరిమివేయు మటంచు
క్షాత్రిలేంద్రుడు గుండె ఝల్లు మనగ. 31

★ పుత్ర పంచకము. ఉపురుడు, నిపురుడు, కరకండకుడు: ఉల్కాముఖుడు, హస్తిశీర్షుడు, అనబడువారు పుత్రికా పంచకము జల. జలి, శుద్ధ, విమల, విజిత అనబడు వారు.

పాయక కేపొ్ద్దు వ్రాయుయ విహాయసమున
నాట్యమాడెడు నృపతి మానసఖగమ్ము
తేనెపూసిన కత్తెయౌ తీపులాడి
క్రూర తాంక్షా శరాహతిన్ గూలి కుమిలె. 32

ఆడిన మాట తప్పని ధరాధిపుడా వగలాడి యట్లు తన్
వేడగ తల్లడిల్లి పరివేదన చెంది మనంబులోన మా
రాడుట పాడిగాదని నిజాత్మజులన్ బిలిపించి సర్వమున్
వీడని ప్రేముడిన్ వినిచె విజ్ఞులు తన్ గని నిందసేయగన్. 33

పితృ భక్తి పరాయణులగు
క్షితినాథుని తనయులెల్ల చింతింపక యే
పితృ రాజ్యా రమకు దవ్వుగ
ధృతి మతులై చనిరి పొరుగు దేశమ్ములకున్. 34

రాజు, కుమార వర్గమును రాజ్యమునుండి బహిష్కరించగా
రాజ కుమారులందు అనురాగము గల్గిన పౌరు లెందరో
రాజును దూరి బంధు నికరమ్ము సతీ సుతులెల్ల వెంట రా
రాజ కుమారులం గలసి రాజ్యము వీడిరి త్యాగమూర్తులై. 35

కోసలేశ్వరు డనా యాసంబుగా వారి
కాశ్రయం బొసగి నెయ్యంబు చాట
సమ్మోదమంది సుజాతుని కొమరులు
నిజ ప్రజానీకమ్ము నెమ్మి కొలువ

వర్ధిల్లుచుండ ర వ్వ సుమతీ నాధుడు
వారెల్ల రభివృద్ధి వడసి తనకు
యే కీడుకూర్తురో యెరుగ రాదని యెంచి
తరిమివై చెను రాజధానినుండి
యోగ్యు లయ్యును స్వీయదౌర్భాగ్య వశత
ఆశ్రయము గోలుపోయి వెన్నంటి వచ్చు
పౌరులంగూడి భీకర వనపథాల
తరలిపోయిరి హిమగిరీంద్రమ్ము దెసకు 36

ఉ॥ హిమశైల సానువులయందు దయించి స్రవించు రోహిణీ
వాహిని యొడ్డునన్ బ్రకృతి వైభవమున్ వెదజల్లు దృశ్య సం
దోహము లెల్లవారి కనుదోయికి విందొన రించ నైహికో
త్సాహ పవిత్ర జీవనము సల్పుటకందు వసించిరెల్లరున్ 37

కపిల మహాముని పూర్వము
తపమొనరించిన పవిత్ర ధారుణి యందా
నృపతులు నిర్మించిన పురి
కపిల వస్తు నామమున జగన్నుతి గాంచెన్. 38

1 ★ పురిశాకకూట వనమున
వరలుటచే వారు శాక్య వంశము వారై
ధరణీవర మండలిలో
చిరకీర్తి గడించుకొనిర శేషప్రజ్ఞన్ 39

2 శత యోజన విస్తీర్ణ
క్షితి తమ కైవసముగాగ శీఘ్రోన్నతితో
అతుల కళాహేలా సం
గతమై తద్రాజ్యలక్ష్మి రాజిల్లె కడున్. 40

అల సుజాతుని బిడ్డలందు కనిష్ఠుడౌ
హస్తిశీర్షుని పుత్రుడతుల బలుడు
శుద్ధోదనుండన చెలువారు వానికి
నలుగురు కొమరులు లలితతములు.
శుద్ధోదనుండును శుక్లోదనుండు ధౌ
తోదనుండన నమృతోదనుండు

---

1 * సూర్యవంశజుడైన సుజాతుని కుమారులు కపిలవస్తు నగర నిర్మాణము చేసిన పిదప సగోత్రకన్యల వివాహమాడిరనియు తన కుమారులు అభివృద్ధివీనిన సుజాతుడు ముదితహృదయుడై తన తనయులు సగోత్రీయ కన్యల పెండ్లియాడుట శాస్త్రసమ్మతమా? అని బ్రాహ్మణ పండితులతో చర్చించగా వారు రాకుమారులు తామున్న పరిస్థితిని బట్టి వివాహమాడిరిగాన నది "శక్యము" శాస్త్రసమ్మతము అని నిరూపించుటవలన వారందరు శాక్య వంశమువారన ప్రసిద్ధి వడసిరనియు కొన్ని చరిత్రలయందు కలదు. కాని నాకిది సమంజసముగా తోచుటలేదు.

2 * బుద్ధుని జనము నాటికి శాక్యుల రాజ్య విస్తీర్ణము 900 చ. మై.ని కొందరు చరిత్రకారులు వ్రాసియున్నారు.

నసువార ఉదయించి రావెన్క నత్యంత
సుందరాంగి మరాళ మందగమన
"అమిత" యను పుత్రికారత్న మవతరించి
యౌవ నాంకుర వేళనే జీవితమ్ము
భగ్నమైపోవ స్వీయదౌర్భాగ్యవశత
కుష్టజాడ్యప్రపీడ్యయై కుమిలె మిగుల 41

విపుల సామ్రాజ్యనే తలో నృపకుమారు
లనుగుసోదరి రోగమ్ము నపనయింప
కడు శ్రమించియు సఫలతకాంచరైరి
మీరరాదౌర ప్రారబ్ధమేరికైన. 42

అనుభవపూర్ణుడైనె గడినట్టి భిషగ్వరుడొక్కరుండు కా
వన గిరి గహ్వరాంతరమువన్ నివసించిన నామయంబు
పోవుననుచు నిశ్చయించ నృపపుంగవ సూనులు సోదరీమణిన్
వనమున నిల్పియందు తగు వారల బంచిరి సేవ చేయగన్. 43

వన మహౌషధ గంధ వహ స్పర్శవలననో
తనపురాకృత సుకృతమ్ము వలనొ
ప్రళయ భీకర మేఘ పటలమ్ములోజిక్కి
తిరిగి వెల్వడ్డ చంద్రిక విధాన
పూర్ణేందువదన సంఫుల్లాంబు జాతాక్షి
అమిత సారోగ్యమ్ము నందిమగుడ
పరిపూర్ణ యౌవనోద్భాసియై వనలతా

వీధిలో విహరించు వేళయందు
కోలుడను రాజతపసి యా సుందరదన
సహజ లావణ్య నవవిలా సములకలరి
వేడ కవగూడలేమ మాటాడ కొప్ప
పెండ్లియాడెను గాంధర్వర విధిని వనిని. 44

వేరు తావుల నుదయించి పారురెండు
యేరు లొకచోట లీనమై మీరునట్లు
వార లవ్వని నొకయింటి వారలగుట
పసిడికిం దావి యబ్బిన పగిది నమరె. 45

ఆ మనోహరగాత్రి మహా త వస్వి
యైన కోలుని గృహలక్ష్మియై నితాంత
దీప్తి మంతుల విజ్ఞాన దిగ్గజంబు
లనదగు కుమారులను గాంచె వనమునందు. 46

తమయేకైక సహోదరి
క్రమముగ నారోగ్యమంది రాజర్షిని స
క్రమరీతి వరించి యటన్
కొమరుల కమరెరిగి రాజకొమరులు వారిన్. 47

మోదమున తోడుకొని వచ్చి యాదరించి
కోలమునివరు నాత్మీయ కోటియెల్ల
ప్ర విమలోత్కృష్ట భోగసంపదలతోడ
★ దేవ దేహపురాన వర్ధిలుటవినిరి. 48

★ కొన్ని చరిత్రలందు "దేవదేహ" మనియు కొన్నింట "దేవదహ" మనియు వాడబడియున్నది.

కోలియనాయక కులవిభూషణము
గా సుభూతుడు వాసి గాంచె లోకమున
ఆ తేని కొమరిత లపురూప తనులు
సౌజన్య సౌభాగ్య సౌందర్య నిధులు
మాయా మహాదేవి మరిప్రజా వతియు
తన మనో వీధిలో తాండవంబాడ
పిదిలి నీరై మనో రధ సిద్ధి కొఱకు
పొరిది పెండ్లాడెనా శుద్ధోదనుండు. 49

శుద్ధోదనుడు

సింహహంతుడు త్రిదివము చేరినంత
పై తృకంబైన సామ్రాజ్య భారమెల్ల
తన భుజస్కంధ యుగళిపై దాల్చిమించె
మన్నతా దర్శధనుడు శుద్ధోదనుండు. 50

తనను ప్రజలు కన్నతండ్రిగా భావించి
అడుగు తామరలకు మడుగులొత్త
స్తుతచరిత్రుడయ్యె శుద్ధోదనుండల
విపుల రాజ్యసింహ పీఠమెక్కి. 51

పరిపంథి హృదయ తల్పంబు మీదమగాని
నిదురించ నొల్లడు మృదుల శయ్య
పరదార నిజ సహోదరి భావననెకాని
వీక్షించ నొల్ల డెవ్వేళ నైన

చతుచిరంబగు ప్రజా సుఖ జీవనమెకాని
కాంక్షించ నొల్లడే కామితములు
శరణాగతత్రాణ సరణి నేగుట గాని
భాధించ నొల్లడెప్పగిది నొరుల

పూర్వ శాక్యరాజపుంగవులేలగా
కాన రాని వింత జాణతనము
స్వీయ రాజ్యలక్ష్మి స్నిగ్ధాననంబులో
వెల్లి విరియనేలు బల్లిదుండు 52

ఆ రాజన్య కులావతంసుని విశిష్టావల్ప కీర్తి ద్యుతుల్
స్వారాజ్యాధిపు కొంచెపుచ్చుననిన్ శంకించ రెవ్వారు దు
ర్వారోదగ్ర విశాల విక్రమకళా పారీణులా సీమలో
పౌరుల్ స్వామి హితానువర్తనుల రెబ్బంగిన్ విలోకించినన్. 53

కానరు! శీల గౌరవ వికాస మహోన్నతి గాక నన్యమున్
మానరు. భర్తృసేవ ఋజుమార్గవిహీనుల నాదరించగా
బూనరు. ధర్మజీవన విభూషితులై చెలువారు తత్పురీ
మానవతీ లలామ లభిమాన ధనాఢ్యలు సర్వరీతులన్. 54

తుచ్ఛాస్వచ్ఛ నికృష్ట దుర్వసన సందోహాత్ములై నిత్యకా
మేచ్ఛాలోల వికీర్ణ జీవనముతో హేలాగతిన్ సజ్జన
స్వేచ్ఛావిత్తము దోచువారల శిరచ్ఛేదమ్ము గావించగా
రచ్చల్ చిచ్చులు చిమ్ముచుండునట నేరంబెన్న గన్పించునే. 55

న్యాయ విశారదుడగు నర
నాయక పాలమును దగ బెనంగొని సతమున్
జాయా లవంగ లతికలు
శ్రేయము సమకూర్చు చుండ్రు శేషప్రేమన్ 56

శాంత్యహింసలు కవగూడి సత్యమునకు
దీప్తి సమకూర్చున్నట్టు లద్దేవియుగళ
మప్రమేయానురాగ సరియమన యుక్త
లగుచు సేవింత్రు నిజనాథు నాత్మలందు. 57

ఏ లోపంబెరుగని సువి
శాలోన్నత రాజ్యమునకు శాసకుడగు భూ
పాలాగ్రణి హృదయమ్మున
చాలగ దురపిల్లు తనకు సంతతి లేమిన్. 55

జన్మము లొనర్చె వేల్పులు నంతసిల్ల
దానములు చేసె భూసురోత్తములు తనియ
తీర్థ యాత్రలలో పెక్కు దేవళములు
స్థాపన మొనర్చెరాజు సంతతినికోరి. 59

కాంక్షమీఁగులు చుండె కాలాంబరంబుపై
బ్రతుకుప్రొద్దు జేరబడెడు కొలది
ప్రభువులోని మ్లాన భావంబు నెరిగిన
ప్రజలు కూడ బిట్టు పరితపింత్రు. 60

స్వప్నము

అంతట నొక శశిరమ్మున
కాంతిని గొల్వఁడిన ప్రకృతి కాంతామణి న
త్యంతోప శమన మోద
స్వాంతను గావించ నవ వసంతము తోచెన్. 61

అంతి పురాంతర స్థల విహార వనాంతర సౌధసీమ న
త్యంత పరిమళా నిలములంతు మనోహర చైత్ర చంద్రికా
కాంతులలో నిశాంతమున గాఢము నిదురించియున్న భూ
కాంతుని పెద్దరాణి★ కలగాంచిన దీగతి సంభ్రమంబుగన్ 62

అ దము చిందులాడ కమలాయ తనేత్రలు దేవభామినుల్
కొందరు వచ్చి పుష్పకములో గొనిపోయి వియత్తరంగిణీ
సుందర తీరమందు పరిశుద్ధముగా జలకమ్ములార్చి పా
నందముతో ద నందన వనంబునకున్ గొనిపోయి కోమలిన్. 63

భక్తి ద్వైవార నందొక్క స్వర్ణ పీఠి
నధివ సింపగజేసి నెయ్యము దలిర్చ
వేల్పు టింతులు కొలువ భూవిభుని దేవి
సంభ్రమాశ్చర్య పులకిత స్వాంత యగుచు. 64

కనులు మిరుమిట్లు గొలుప ది గ్వలయమెల్ల
తనమ మనోహర దీప్తిలో మునుగజేయు

★ ఈ సప్నము పలువురు పలురీతులుగా వర్ణించి యున్నను
స్వప్నము వచ్చినట్లందరు వ్రాసియున్నారు.

చొక్క కిరణంబు చనుదెంచి యుదితశక్తి
తో చౌరంబడ మేల్కొనె లోల నయన. 65

ధవుని మేల్కొల్పి సముచితో త్కంఠతోడ
తాను గాంచిన స్వప్నవృత్తాంతమెల్ల
విన్నవించిన రేడు ప్రసన్న హృదయు
డగుచు మరునాటి కొలువునం దాదరమున. 66

దైవజ్ఞ శిఖామణులకు
దేవేరీస్వప్నకథను తెలుపగవారల్
భావించి సుతోదయమౌ
"దేవర" కని తెలిపి పరిస్తుతించుచు మరియున్. 67

"యావన్మహీశ మకుట
శ్రీ విలసిత దీప్తులం దశేషోన్నతితో
శ్రావక తనూజు వదరా
జీవమ్ము లెసంగు" నని వచించిరి పేర్మిన్. 68

ఆ కార్తాతిక సూక్తులు
భూకాంతు నమేయ మోద భూషితు జేసెన్
లోకోత్తర సత్కారము
గైకొని దైవజ్ఞ బుధ నికాయమ్ము పొంగెన్, 69

తలవ నీ జన్మ సంతతి కలుగు ననెడు
ఆశ లడుగంటిపోయి నిరాశ ప్రబలి

యున్న వేళల కార్తాంతి కోక్తి తిరిగి
వలపు లూరించె రాజ దంపతుల కెలమి. 70

దౌహృదములు

అనుపమ లీల నరేంద్రుని
ప్రణయ లతిక సాగి చిగురు పట్టె ననంగా
విన యాత్మ యైన మాయా
వన జాయత నేత్ర గర్భవతియై మించెన్. 71

ఆ వధూశాదరమున వసుమతీ నాథుండు
దేవి దౌహృదములు తీర్చు చుండ
ప్రాణ విభుని రాగ భావాంబ రంబుపై
సుదతి దనరు వేగు చుక్క పగిది. 72

ప్రాత రోషస్సులో మ ధుభార మెదను
దాల్చి వెలుగొందు బంగారు తమ్మి రీతి
గర్భమున బాలచంద్ర సంకాశుడైన
విసుగు పెంపొంద నలరె నా వెలతమిన్న. 73

చిరత రానంత వాంఛిత సిద్ధి వలన
ననుప మానంద వనిధిలో మునిగె రాణి
మొనసిపొందిన స్వాతి చినుకును వహించి
శుక్తి వారాసి కుక్షిలో చొచ్చునట్లు. 74

ప్రయాణము

లలి నా గతి నవ మాన
మ్ములు వించిన వెనుక విభుని మ్రోలను మాయా
లలితాంగి తెలిపె జనకుని
నిలయమ్మున కరుగువేడ్క నెమ్మి దలిర్పన్. 75

దేవ దేహమునకు బోవ నర్థించిన
దేవి కాంక్షితమును దీర్ప వేడు
తుహిన శైల సాను గహన మార్గమ్మును
బాగు చేయ బనిచె భట వితతిని. 76

మెరక పల్లములను సరిచేయ జానైన
పథముపై సువర్ణ రథము నెక్కి
అనుగు చెల్లి వెంట చనుదేర దేవేరి
బయలు దేరె నొక ప్రభాత మందు. 77

ప్రత్యూష పవన సంస్పర్శలో మేల్కొన్న
కోకిలమ్ముల కుహూ కుహూ రవాలు
చిగురాకు పొత్తిళ్ళ నెగడి వన్నెలు దేరు
అడవి మల్లెల మనోహర వికాస
మరవిచ్చు తెలిదమ్మి మెరుగు చెక్కిలి ముద్దు
కొలకు సాగెడు భాను కిరణ శోభ
నపి వాసి ప్రియుడు దుర్వ్యసన లోలుండౌట
గని బిట్టు కుందు చెంగలువ వలపు

పులక లెగెయించి మేన నబ్బురము గొలుపు
వేళ కమనీయ కాంతార వీధియందు
రాగ రంజిత శుభ మనో రథమువోలె
సాగి పోవుచు మున్న దా స్యందనమ్ము. 78

సర సాలోకనముల సుం
దర సృష్టిం గల వద్యానతము తనసో
దరి కెరిగించ ప్రజాపతి
పర మాద్భుత భంగి నిట్లు పలుకదొడంగెన్. 79

"అక్కా గ్రహించితే! యా
చక్కని లేమావి చిగురు సాపాడు పికం
బొక్కక్క మారుపాడ ను
బిక్క పడెదు దుక్క పెద్దులోగల భీతిన్. 80

భవ్య పర్వం సహా సభా భవన వీధి
కంబు వాత్తు నిజాగమనంబు తెలుపు
మాగధుని వోలె నీ మధు మానవేళ
కూయుచున్నది గనుమ పుంస్కోకిలమ్ము. 81

జిలుగు సంధ్యా రుణాంబర మ్ములను చేర్చి
ప్రాగ్దిశా కాంత వింత ఛత్రము ధరించి
అఖిల జగదేకనాథు సభాంగణమున
నిలిపి నట్లున్న పొడుపు గుబ్బలిని కనుము. 82

నిఖిల నగరాజ కోటి యెన్నికకు నిలువ
మించు మలకబ్బె నీ హేమ మకుట మనగ
ప్రాత రారుణ కిరణ సంపదల లోన
తుహిన గిరి శీర్ష మొప్పె నద్భుతము కనుమ. 83

అనుగు నెచ్చెలి స్నేహ బంధనము నుండి
వేరు పడలేక వెన్నంటు వెలది పగిది
విన్ను విడచిన మన రోహిణీ స్రవంతి
కలుసుకొను చున్న దా కొండ మలుపులోన. 84

బాటకా వంక లోయలో పడి స్రవించు
రోహిణీ నది కెరటాలలో జనించు
కిల కిలారావములు విని కలత జెంది
చూచు మృగ శాబకమ్ముల జూడుమమ్మ. 85

వాలిపోవుచు సెలయేటి జాలులోన
శాన మాడుచునున్న కదంబవితతి
కమ్మ పుప్పొడి తేనెలు తుమ్మెదలకు
విందు చేయుచు నుండిన విధము కనుమ. 86

కడువిచిత్రము. ఎన్ని యుగాల వాఁడొ
ధరణి నెందైన సాటి పోటరిని కనగ
శిరము నెత్తిన హిమగిరి శేఖరుండు
తిరిగి వంచని స్వాతంత్ర్య దీక్ష చూడ. 87

యుగ ధర్మముతో మారుట
జగతికి సహజంబె కాని శాంతధనుండై
నెగడు హిమవంతు లోపల
నగ పద దే మార్పు యుగము లరిగిన కూడన్. 88

అవని సర్వము జలమయం బైనవేళ
మగుడ సృష్టికి వలయు సామగ్రి నెల్ల
నోడపై నిడి మనువు గారాడు తరిని
తావొసంగిన భువన ప్రదాత యితడు. 89

ఆది ముని కోటి హృద్వీధి నవతరించి
వేద బాలిక లవ్యయా మోద గరిమ
పాడు కొని యుంద్రు యుగ సంధ్యలందు నీచట
పాడుకొని యుంద్రు తమ మహత్వములు వెలయ. 90

అనుచు ప్రజా పతి హిమనగ
మను గూర్చి ప్రశంసచేయ మునుకొని మాయా
వన జాయతాక్షి పలికెను
వినయాంచిత మృదులఫణితి వివశత దోపన్. 91

" పదములుకుదించి కల్పనా పధమునందు
పయన మొనరించు సుక విధానముల మాడ్కి
చల్లగాలికి కైలాప సరసిదెనకు
బయలు దేరిన హంసదంపతుల గనుమ. 92

పమార దర్శ కేపంబీ
గిరిపై సాగించి మును భగీరథుడు మహా
త్తర గంగ వెంట రాగా
భరతోర్విని గడచిచేరె పాతాళమ్మున్. 93

ఉరు కోపానల కీలల
స్మరు నంత మొనర్చినట్టి శంకరు డిందే
తిరిగి గృహస్థుండై ధర
వరలుట యమ్మేటి మహిమ వలనంగాదే! 94

ఇతని కడుపు చలువయే భారతోత్తర
భూమియెల్ల మూడు పూవులారు
కాయలై యెసంగగా మర్త్య తతియెల్ల
స్వర్గ సుఖము పొందజాలి యుంట 95

అక్కడయైన వియన్నది వనుగమించ
నిర్గమించెడు మన రోహిణీస్రవంతి
వాలు కెరటంపు తూగుటుయ్యాల మీద
బాల భానుని లాలించు లీల కనుమ. 96

అని పలుకు చుండ నరదము
జన పద మార్గముల వెంట సాగునెడ సుహృ
జ్జన మండలి జీవనములు
కని వెందియు మాయ పలికె కనికర మొలుకన్. 97

వేగు బోక మునుపె వెడలిన భర్తల
కోగిరములు కొను చు నేగుచున్న
పల్లెటూరు కాపు పడతుక లదె వారి
జీవనమ్మె న్యాయ జీవితమ్మె 98

పొట్ట వెన్నున్నంటి పోయిన ముదుసలి
సమిధలేరి బ్రతుకు నరణి చూడు
కల్లలాడి పరుల ముల్లె దోచెడు వాడు
పోల రితని పాద ధూళితోడ 99

ఆలమంద శాద్వలాలకు చనవాని
ప్రా పుకొలకు సాగు గోపకాళి
కొనరి కూయు చున్నకోయిల పాటతో
గొంతు కలిపి గెలుచుకొనిరి చూడు, 100

కోరిక లిరిక లెత్తగ
తీరికగా చేరి హిమనదీ తీరములో
నీ రాట లాడు కృషిక కు
మారుల యానందమెరుగ మనకు వశంబే? 101

పట్టులందు భాసిల్లు సహజ ప్ర
సాన రమను రాజధానులందు
కానలేము చెల్లి కర్షక వృత్తి యే
క్షితలమునకెల్ల జీవ గఱ్ఱ. 102

గుబురు మావినెక్కి గోపాలు డొనరించు
వేణుగానమునకు వివశమంది
ధేనువితతి యేటి తీరాన మేతలు
విడచి యాలకించు విధము కనుమ. 103

వా యండలో నితాంతా
ప్యాయతతో పనులుచేయు పదతు కలెంతో
తీయగ పాడెదు జన పద
గేయములో దైవభక్తి గీల్కొనె వినుమా. 104

సేద్యగాని శ్రమిక జీవన సారమై
వెల్లివిరియు పంట కళ్లమందు
రాసియైన ధాన్య లక్ష్మియే మనరాజ్య
లక్ష్మి కెపుడు ప్రాణ రక్షణమ్ము. 105

లలినట పల్లవించిన విలాసపు పూపొదరింట లెన్నగా
కులికెదు గువ్వ జంటలను గూల్చగవచ్చిన డేగ తావె చి
క్కులు వడె తీగలందు కనుగొంటె? సుహృజ్జన కోటికెవ్వ డె
గ్గులు తలపోయు వారలకు గూడ నిదేగతి పట్టు పో భువిన్. 106

సురుచిర మందహాస సుమ శోభిత కుంజ కుటీర వాటిలో
వరలెడు పొన్నపొంత తల వంచిన లేత గులాబి కన్యకా
పరిణయ సంగతిన్ దనరు బంధుతతిం బలె కీరశారికల్
గిరికొని యాడువేడుక సఖీ కననెంత ప్రమోదమయ్యెడిన్. 107

నళుగడలందు కంచెలిడి నట్టి రసాల వనాంతరంబునన్
గల చిగురాకులన్ మెసవగా గమకించెడు లేడిపిల్ల చై
వుల ఖరికించు మెంతటి ప్రమోదము గూర్చుచునుండె ధారుణీ
వలయము నందు ప్రాణుల విపద్దశ బాపగ జూడరెవ్వరున్. 108

మూగ జంతు కష్టములను గాంచి తపించు
అక్కగారి మాట లాల కించి
కడు ద్రవించియున్న కలికి పద్మావతి
పలికె లేతనవ్వు తొలకరించ. 109

"ఇంతటి పవిత్ర కరుణా
స్వాంతవు నీ కడుపులోని చల్లని తండ్రిం
కెంతటి దయా మయుండై
చింతా రహిత ప్రపంచ సేవలు కొనునో" 110

తేరు సాగుచుండ దేవేరులా రీతి
సృష్టి కావ్యమున పటిష్ఠ ఘట్ట
ముల సమీక్షయందు మునిగితేలుచు నుండ
గా క్రమముగ కుతప కాలమయ్యె. 111

రాజో ద్యావ వనంబై
రాజిలు 'ఉంబిని' వనాన రాట్సుతలకు న
వ్యాజోన్నత స్వాగతమిది
యోజను నచ్చోటచేరి యున్నట్టి చెలుల్. 112

జననము

తరులతానీక పుష్పితోత్సవ వనాన —

అంబరము నంటు సాల కదంబ వకుళ
తరులతా నీక పుష్పితోత్సవ వనాన
సముచి[illegible]ల్లాస దాసీ జనముల కొలువ
విశ్రమించిరి శాక్యభూ విభుని సతులు. 113

పథ పరిశ్రమంబు వదలిన పిమ్మట
చరమ గిరికి మిహిరుఁ డరుగు తరిని
చిగురుటాకు చంక దిగిసాగు రవగాలి
స్వాంతమును కదల్చు సమయ మందు. 114

వన విహారకాంక్ష జనియించ ప్రియ సఖీ
వితతి కొలువ సంజ వెలుగులోన
సంచరించు శాక్య సామ్రాజ్ఞి కంతలో
వృద్ధిచెందె ప్రసవ వేదనమ్ము. 115

సందర్భం బెరిగి సఖీ
బృందము కైదండలొసగి ప్రేమోద్వేగా
నందమున వట కుటీరము
సందుంచిరి సత్వరమె ధరాధిపుని సతిన్. 116

వట కుటీరమందు ప్రసవ వేదన చెందు
రాణి గర్భ సాగరమున నుండి

లోకమునకు జ్ఞాన రోచిస్సులందీయ
శారదేందు నిభుడు * సంభవించె. 117

పరమ సాధ్వి శాక్య పరిషన్మహేశుని
వెలది సుతుని గనిన వేళయందు
పుడమి పులకరించె కడలి మేరలు మీఱె
క్రిందుకొనియె మింట చందమామ. 118

విరిసెను దిక్తటంబు లతివేలముగా మధు పుష్ప సంతతిన్
గురిసెను పాదపంబులనుకూల సమీర కరవ్రిబోధతో
మురిసెను ప్రాణికోటి పరిపూర్ణసుధాంశుని లీల విందిరా
వరుడల శాక్యరాట్కులవివర్ధనుడై ప్రభవించు వేళలన్. 119

పున్నమ చందమామ గతి పొల్పెసలారు కుమార శాక్యునిన్
కన్నయనుంగు సోదరిని గాంచి ప్రజావతిపొంగిపోయె. లో
కోన్నత దివ్య మూర్తిమెయి నొప్పెడు సంస్తవనీయ లక్షణా
భ్యున్నతి నాత్మగోరుచు ప్రమోదము నందిరి సేవకాంగనల్. 120

ఆ శుభ వార్త రయంబున దూతలు
చనితెల్ప శాక్యరాజన్య వరుడు

---

* బుద్ధభగవాను డవతరించిన లుంబినీ వనమున అశోక సార్వ భౌముడు ఒకశిలాస్తంభమును పాతించెనని అది నేటికివి కలదని. శ్రీ వేలూరి సత్యనారాయణగారి "బౌద్ధయుగమను" దేశ చరిత్రయందు కలదు.

విశ్వ విశ్వంభరా విభవంబు తనయెడిన్
బడినయట్లానంద వనిధిఁదేలి
కపిల వస్తువు నలంకారంబు గావించ
నియమించి తా లుంబినీ వనమున
తనయునిగాంచు నుత్కంఠతో చనుదెంచి
రమణమై నిజమనో రథము వోని

కొమరునిం గని యాశ్రిత కోటికెల్ల
దానములుచేసి, నిజ రాజధాని కేగె
బాల కువితోడ ప్రణయ రాజ్ఞీ లలామ
అందలము మీద వెనువెంట నరుగుదేర. 121

సుందర మందహాస సుమశోభిత భవ్యవనాంతరమ్మునన్
నందను గన్నరాణి స్వజనమ్ములతో యిలు చేరువార్త కా
నంద రసాబ్ధిదేలి యవిరాప్రభు భక్తి గలట్టి భామినుల్
వందలు వేలుగా జని నృపాలసుతున్ గని పొంగిరెంతయున్. 122

దీపములేని యింటికొక దివ్వె లభించిన రీతి తీవ్రపం
తాప తమిస్రమందు హిమధాముని దర్శన మబ్బినట్టులా
పాపని పుట్టు పండువున భాసిలు వేడ్కలు కన్నలోకులు
ద్దీపిత సమ్మదాంబుధిని తేలి నుతించిరి ముద్దుబాలునిన్. 123

★ సర్వార్థములు వీని జననంబు చేత
సమకూరు నని సూరి జనులు వాకొనగ

"సర్వార్ధ సిద్ధి" యొ జన నాధ సుతుని
"సిద్ధార్ధుడ" నుచు వచింతు రెల్లరును. 124

ఎన్నాళ్ళనుండియో హిమశైల కందరం
మ్మున దపంబొనరించు మునివరుండు
అసితా హ్వయుండు మా యాదేవి తనయుని
వీక్షించు కోర్కెతో వెడలివచ్చి
నెత్తమ్మిపూరేకు పొత్తిలి బిడ్డను
దర్శించి చిరమహో త్కంఠతోడ
భవ మహాంబుధి మున్గి పరితపించెడు జీవ
కోటిని కాపాడ నేటి కిలను

అవతరించిన దేవుడీ యధిపు డనుచు
మ్రొక్కి సిద్ధార్థు పాదాబ్జములకు మగుడ
వెడలిపోయెను భయదాటవీ పథావ
నవని నాథుండు నమ్మదాశ్రువులు విడువ. 125

పరమేష్ఠి సము డగు ముని
వరుడా గతి శిశువు మహిమ వా కొని చన వి
స్ఫురితాత్మయైన మాయా
తిరశాక్షి వ్యభూత మోహ తత్పర యగుచున్. 126

అనుపమ దీప్తి మయంబై
వినుత శరచ్చంద్ర కిరణ విభవాన్వితమై

తనరు కుమారుని వదనము
కను గొని మరి కాంచి కాంచి కౌతూహలియై. 127

భవ సాగరంబులో బడి
నవసెడు జీవులను కావ నాగర్భ మునం
దవ తార మెత్తియుండిన
భవపాశ విదూరలోక పావన చరణా. 128

ఇన్నినాళ్ళ దనుక యే మాయ తెరలయం
దునికి తెలియ నీయ కొదిగి యుంటి
వన్న నిన్ను గనెడు కన్నులనిత్యమా
జగతి నింక చూడ జాలనోయి. 129

అనుచు మిగుల వివశయై ప్రజావతి యొడిన్
తనయు నునిచి శాశ్వతమ్ముగాను
★ కన్నుమూసె లోక కళ్యాణ నిధియైన
సుతుని గన్నతల్లి ధృతి యుతముగ 130

మానవ జీవితంబు పరిమాణము జేసెడు మృత్యుదేవతా
నూన కఠోర దంష్ట్రముల నుండిప్రియన్ విడిపించలేక భూ
జాని తుపాను పాల్పడిన సాలము లీల చలించి నిశ్చలి
జ్ఞానము గోలుపోయె సహజంబగు భౌతికమాయ పెంపునన్. 131

★ సిద్ధార్థుడుదయించిన యేడవ దినముననే మాయాదేవి పరమ పదించెనని కొన్ని చరిత్రలయందు కలదు.

పుత్రోద్భవానంద మునఁదేలుచున్న
కపిల వస్తు పురంబు కన్నీట మునిగె
నానాటి నడురేయి నవ్వీటి కాటి
యందు వెల్తురు గాంచి అతిలోకుడైన
గట్లరాయని గుండె కరిగినీరయ్యె. 132



బుద్ధపురాణము

ప్రమోద పర్వము

బాల్యము.

పెను తుపానున వంగిన వనజమెట్లొ
నిలువరించి తలిర్చిన ౖలలమి శాక్య
రాజు; పత్నివియోగ వారాశి గడచె
సమయ దేవతమ్మృదు కర స్పర్శ లోన. 1

వెలుగుం జీకట్లుం బలె
పొలసెడు సుఖదుఃఖములకు పురషుడు లోనై
కలగియు దిటవూనవి చో
తలమే జీవించ భూతధాత్రి నిజము గన్. 2

శరదిందు బింబ నిభమై
పరగు తనూభవుని వదన పద్మము నందా
పరమ పదించిన జా యా
సురుచిర తేజమునా తేడు చూచి శమించెన్. 3

సత్యలోకమందు సంచరించెడు మేటి
శాక్యరాజు నింట జనన మంది
వృద్ధిఁ బొందె బాల సిద్ధార్థు దనుపేర
శుద్ధ పక్ష చంద్ర శోభ పగిది. 4

సోదరి నిర్యాణముతో
ఛేదింపం బడిన యెదకు సిద్ధార్థ కుమా
రోదం చిత పోషణ మా
స్వాదన మొన గూర్చెగా ప్రజావతి సతమున్. 5

చిన్నికుమారుని గనవుల
వెన్నెలలో తడిసిపొందు వివశతతో నా
కొన్న పసిబాబు నోటను
క్రన్నన పాల్పోసి మోద కలితాత్మయగున్. 6

జలకమార్చి నుదుట తిలకంబు సవరించి
కొండెవేసి పూల దండ జుట్టి
పాన్పుమీద చిట్టి బంగారు తండ్రిని
పవ్వళింప జేసి పాడుచుండు. 7

జోల పాడి తల్లి జోకొట్టు వేళల
చిట్టిబాబు వదన సీమయం దు
వెల్లివిరియు నవ్వు వెన్నెలవాకలో
తడిసిపోవు సౌధ తలమదెల్ల. 8

అమ్మయటంచు ముద్దుకొడు కల్లన పల్కగనేర్చి మెల్లగా
గుమ్మము దాటువేళకను గొన్న సవిత్రి చలించి యక్కడా
పమ్మెదలో నటించ ననివార్య దయార్ద్రి మనోజ్ఞనేత్ర ప
ద్మమ్ములు చెమ్మగిల్ల సుకుమారకుమారుని యెత్తిముద్దిడున్. 9

నడువ నేర్చినట్టికొడు కుచేష్టలలోని
సహజ సౌమ్య శీల సంపదలను
కాంచి పొంగి పోవు కలికి ప్రజావతి
నరసి పేడు మోది తాత్ముడగును. 10

తల్లి తనకిడు మధుర పదార్థములను
పేదబాలుర కొసగి సంప్రీతి వారు
తిని ప్రమోదము చెందగా మనమునందు
క్రందు కొనువేడ్కనలరు రాజ్ఞందనుండు. 11

విద్యాభ్యాసము

ఐదు వత్సరమ్ము లరుగ విశ్వామిత్రు
డను మునీషి విద్యలను గఱపిన
చదువ దొడగె లెస్స సర్వార్థ సిద్ధుండు
గురవరేణ్యు డెదను వెరగుఁ జెంద. 12

ఉపనయనం బొనరించెను
నృపుడు సుతునకెనిమిదేండ్లు నిండుటతోనే
అపురూప దానములతో
విపులాస్థలిఁగల జనములు వినుతింపగడున్. 13

ఇరవొప్పగ నృపసుతు డ
క్షర రమ్యతనెరిగి శబ్దసాగరమెల్లన్
సరిలేని ధారణా మం
దరమున మథియించి మించె దక్షతమెరయన్. 14

శరమును సంధించుటలో
తురగారోహణమునందు దుర్వార రణాం
తర ఖడ్గ చాలనములో
గరకరియై రాకుమార గణమున నెగడెన్. 15

పితృదేవు నెడదలో గల
అతులిత విద్యాభిలాష కనుగుణ్యముగా
నుత గుణుఁడు గౌతముం డా
తత విద్యా వేత్తయగుచుఁ దద్దయు మెఱసెన్. 16

వేద పురాణ కావ్యముల విస్తృత సారమెఱింగి శాస్త్ర మ
ర్యాదల నాకళించుకొని రమ్యవినోద కళా జగత్తులో
భేదములన్ గ్రహించి పరపీడిత మార్గములన్ త్యజించుచున్
మోదము గూర్చె శాక్యముని ముఖ్యవిపుత్రుఁడపూర్వ వైఖరిన్ 17

అ యను నక్షరం బభ్యసించిన దాది
సంసారమెల్ల నసారమనుచు
తలపోయు నట్టి సిద్ధార్థుడె వ్వేళల
ప్రకృతి కావ్యము లోని ప్రీతి పదంబు
పరిశీలన మొనర్చు పట్టులందున పెక్కు
ప్రాణులు తమపాటి ప్రాణివలన
హింసకు లోనై సహించ జాలని బాధ
శగ్గలంబగుచు దేహముదొరంగు

టరసి నంత విచలి తాంతరంగుం డౌచు
జీవులెల్ల దుఃఖ జీవితమును
వాసి సౌఖ్య పదము వదయు మార్గమునకై
అనయ మూహసేయు మనమునందు. 18

హలకర్షణోత్సవము

సతతము శుద్ధోదన భూ
పతి రాజ్యము నందపార వైభవములతో
క్రతువులు సంఘోత్సవములు
చతురతతో దివిజులెన్న జరుపుదురు జనుల్. 19

ఆ యుత్సవముల యం దత్యంత ఘనము
ప్రతివర్ష ఋతువులో బరతెంచు మహము
★ హల కర్షణోత్సవం బను మహోత్సవము
కర్షక తతిపాలి కల్పభూ రుహము
సాగించబడెనొక్క సంవత్స రమున. 20

కపిల వస్తు పురాన గల సేద్య గాండ్రెల్ల
తత్పురి బాహ్య భూతలమునందు

★ ఈ హల కర్షణోత్సవము కొన్ని చరిత్రలందు లేకపోయినను శ్రీ శశిభూషణ సేన్ వంగభాషాకృతిమాతృకగా శ్రీ బాలాంతరపు సత్యనారాయణగారు వ్రాసిన "సిద్ధార్థయన" వచన రచనలో మాత్రం కలదు.

తమ తమ వృషభ సంతతి తోడ నిలచిన
మోదంబుమీర శుద్ధోదనుండు
చనుదెంచి సుతునితో జనసమూహముగొల్వ
కడగె దున్నంగ నాగలివి బావి
ఆ వెన్క రైతులు పావన చిత్తులై
వసుధావిదీర్ణోత్స వము నొనర్ప

దీర్ణమై పోవుచున్న ధాత్రీ తలమ్ము
మంది వెలువడ్డ క్రిముల నుద్దండ లీల
పట్టి మెసవుచు నాకాశ పథమందు
వలయములు చుట్టి యాడెను పక్షితతులు 21

భేకములు మహీలత ల
స్తోకముగా నెలవు బాసి సుడిముడి వడుచో
కాకములు గోరు వంకలు
చే కొని భక్షించ సాగె చెచ్చెర వానిన్. 22

అది ఘోరహింసగా నాత్మలో తలచి
కరుణామయుడు బాలగౌతముం డపుడు
కలియించు నెడదతో జనకుని జేరి
ఈ హింస తిలకించ యేనొల్ల ననుచు
తరలి పోయెను మహోత్సవ భూమివిడచి
తనయుని వైరాగ్య తత్వాంకు తమును
గమనించి కృషిక సంఘమును పంపించి

తపియించు నెడదతో ధరణీ ధవుండు
వేశ్మాంతరము నకు విజయంబు చేసె. 23

అశ్వ చోద కత్వ ము

తోడి నృపకుమారు లాడంబరంబుతో
తిరుగు చొక్కపుఁ బ్రొద్దు తురగములను
తోలు నేర్పుచూప దొడగిన పోటీకి
సిద్ధ పడెను శాక్య సింహుఁడెలమి. 24

ఆ యశ్వచోదక వ్యాయామ క్రీడలో
నిర్దేశ పథమందు నిలుప బడిన
హయ స మూహమ్ము నిర్భయముగా కను రెప్ప
పాటులో విడువంగ బడినయంత
పర్వార్థ సిద్ధుని సప్తి యాక్షణములో
సాటి గుఱ్ఱములను దాటిపోయి
అనిల వేగమున గమ్యము చేరి విజయంబు
నమకూర్చిరొ ప్పెడు సమయ మందు
వారు పముడిగ్గి విజయోత్సవమును మరచి
దాని ఘర్మము నుత్తరీయమున తుడిచి
వీసరచుం బక్కె నెల్లరు వెరగుచెంద
పరమకరుణా మయుండు భూవరు సుతుండు. 25

"జీవములను లెక్క చేయక నా కునై
కోరి యిట్లు జయము కూర్చినావు

విజయ ఫలము నాది వేనట నీయది
స్వార్థపరుడనే న హా నిజముగ" 26

అనుచు, తన తురగరాజ
మ్మును దోడ్కొని చనెను విజయ మోదము గొనకే
ఘన చారిత్రుఁడు గౌతముఁ
డని తరకరుణాంతరంగ మారాట పడన్. 27

మృగయా వినోదము

ప్రాలేయశైల కానన
పాళిని విహరించు శాక్య పతి పుత్రుడు స్వే
చ్ఛాలలిత సహజ ప్రకృతిం
దేలుచు మృగయా వినోద దీక్షం జనుచున్. 28

బాలార్క కిరణ చుంబిత
శైలోన్నత శిఖరరాగ సంపద తమితో
వాలోకించుచు శుక పిక
కోలాహలమైన పెద్ద కోనను డాయన్. 29

అత్యున్న తోరు హిమాలయా గ్రముగుండి
పరతెంచు సెలయేటి పడతి పాట
లలివిచ్చి పులికించు తెలిదమ్మి విందులో
రొదసేయు కొదమ తుమ్మెదల యాట
కమనీయ వనలతాంతముల కౌగిలి పొందు

మరగిన పిల్ల తెమ్మెరల నీటు
సనివాసి ప్రియుడు రోదసినెందు కనరామి
తపియించు కోకన దముల పాటు

ప్రసవ మకరంద బిందు సంపదను గురిసి
హిమ కణంబుల నీరాడి యేపుమీఱు
తరుణ సుమరాజి వికసనో త్సవపు గోటు
స్వాగత మొసంగె నారాజు చంద్రునకును. 30

ఆరమణీయ ప్రథాన
శ్రీ రమ ణీ దర్శనమ్ము శ్రీఘను నెదలో
పేరిన దయార్ద్ర భావో
దారతను పరివృద్ధిచేసె తగనీరీతిన్. 31

తనకు దాపున చాల దట్టంబు గానున్న
పొదరింటి కావలి పొలమునందు
హరిణమొక్కటి శాద్వలాంకురమును దిను
వేళ గన్గొనిన భూపాల సుతుడు
శరమెత్తి పెనువింట సంధించి విడువగా
బూనిన నయ్యది ప్రాణభయము
చే తల్లడిలిపోవ శ్రీఘను డద్దాని
దయనీయ జీవితోత్తమ విధాన

మాత్మతల పోసి శర ప్రయోగాత్మకమ్ము
కూరిర కర్మక పని యెంచి వారువమును
వెనుక తండ్రిప్పె మిత్రులు వినుతిసేయ
తరునికా యము కుసుమ మంజరులు కురియ

రాజహంస సంరక్షణము

మరియొక తరి సిద్ధార్థుడు
పురికావల నున్న పెద్ద పూదోటకు సుం
దర చరమ సంధ్యలోజని
తిరుగుచు నందున్న కొలను తీరము చేరెన్.

చారు సువర్ణ కాంతుల నెసంగు విహాయసకాంత దాల్చుము
క్తా రమణీయ హారమనగా కలహంసలు శీతశైల కా
సారము చేర బారులయి సాగుచు నున్న మనోజ్ఞ యాత్ర న
క్కారుణి కాంతరంగుడు పక్షావళితో తిలకించు చుండగన్.

గగనమున నేగు కలహంస గములయాత్ర
నరయు చుండిన ★ దేవదత్తాభి దుండు
స్వాంతమున గల ఘోర హింసా ప్రవృత్తి
జాగరిత మైన యట్లకస్మాత్తు గాను

పెను విల్లు వేగ గైకొని
గుణమును సారించి వాడి కోలను త్రుటిలో

★ యీ దేవదత్తుడు సిద్ధార్థుని పినతండ్రి కుమారుడట.

విను వీధినేగు చకోరం
గన కుం గురి జాలివిడిచె కడునేర్పరియై 36

జనన మందిన దాదీ యాక్షణము వఱకు
పరుల కెగ్గుదలంచివి సరళ జీవి
మృత్యు దేవత కోరలు మెఱయు తన్ను
మ్రింగగా పొంచి యుండు టెరుంగ దయ్యె. 37

మానస సరోవరాంతర మధుర బిసము
తిను తలంపున దండులో చనెడు ఖగము
భయద ముని శాపమున వార్ధిబడినయట్టి
శీతకరు నట్లు బుద్ధుని చెంతకూలె. 38

దాని; విపద్దశం గని వదాన్య చరిత్రుడు గౌతముండు పెం
పూనిన జాలినెత్తి లలితోక్తులతోడ భయంబు తీర్చి నె
మ్మేన గుఱట్టి తూపు మెల మెల్లన బాపి చికిత్స చేయగా
బూనె స్వకీయ హస్తమున పూర్తిగ నెత్తురుకార కుండగన్. 39

జీవ కారుణ్య ధనుడైన జినుడు దాని
ప్రాణ రక్షణకై శ్రమ పడు చునుండ
దేవ దత్తుడు విల్లెక్కు_దించి వచ్చె
హంస నాదియటంచు వాదించు కొఱకు 40

అ వ్విలు కాని కండ్లార కాంచగనె
భయకం పితాంగియై పసి డి రాయంచ

సిద్ధార్థు వదన రాజీవమును కనుచు
గర గడ లాడుచు యొడి నొదిగి యుంద
దేవ దత్తుడు చాల తీవ్రముగ పలికె. 41

"రాకుమార పక్షిరాజము నాయది
అస్మదీయ విక్రమాతి శయము
నెల్లరెరుగ గూల్చి తిప్పుడు నీ విట్లు
చేతబట్టి కులుక జెల్లునోయి 42

గారడి పల్కులేల చిరకాలము నుండి మనంబునందు నే
కోరి మరాళ మాంసమున కున్ తపియించుచు నేటికిట్లు దు
ర్వార శరాహతిన్ భువికి రాల్చితి గావున వీడుమి" యవన్
భూరి దయా సముద్రుడు ప్రభూత యశస్కుడు గౌతముండనెన్. 43

'వీరుడవౌదువౌక్కొ వినువీధి చరించుచు జీవితమ్ము నం
దేని కి యెగ్గుకోరని యహీనచరిత్ర హిమాలయాద్రికా
సార మృణాళ భోజనము సల్పితరించెడు సౌమ్యమూర్తి య
క్రూర గుణాఢ్య నీగతిని కూల్చగ జాలిన యంత సోదరా? 44

నీమనో వీధి నుదయించి నిరతమెగయు
దుష్ట భావాండజమ్మును దునుమలేక
పొగడు కొందువు రోదసి నెగయు ఖగము
నొక్కదెబ్బకు కూల్చితో హో యటంచు. 45

చచ్చిపోయిన యొక చిన్న జంతువునకు
జీవమును పోసి బ్రతికించ లేవుగాని

అడవులను బుట్టి యాకుల నలములందిను
ప్రాణులను చంపి భక్షింపఁబూని కావు. 46

ఘోర శరాహతి దివసం
చారమ్ము దొరంగు వేళ చక్రాంగన క్రేం
కారమ్ము తోడ శరణము
కోరిన కాపాడ పూనుకొంటిని కావన్" 47

అనిన దేవ దత్తు డాగ్రహమ్మున "హంస
నాది" యనగ జినుడు కాద నంగ
తగవు పెరిగి తుదకు ధర్మాధి కారితో
విన్నవించి రెల్ల విషయములను. 48

ఆ యిరువు రి వాదన లా
ప్యాయతతో న్యాయమూర్తి యాలించి బుధ
జ్ఞేయ మగు ధర్మ సూత్ర మె
హోయని పరు లెన్న తెలిపె నుత్తమరీతిన్. 49

ఆర్తత్రాణ పరాయణ
వర్తనులై రాకుమార వరులుండగ దు
ర్వర్తనమున దీనుల సమ
వర్తిపురికి బంప ప్రజకు వశమగునె భువిన్. 50

బాణహతిని తనువు బాసియే యుండిన
హంస పతతి నీది యగును కాని

బాణమున పెకల్చి పాణింబు వోపిన
గౌతమునకు చెంద కలదు ఖగము. 51

అని చెప్పి న్యాయ మూర్తులు
వినుతింపగ గౌతముండు విహగము తోడన్
జనె; నదిగని శుద్ధోదన
జనపాలు డపార మోద జలధిని తేలెన్. 52

కరుణామయు డగు బుద్ధుని
పరిపోషణము న మరాళి ప్రాణ భయంబున్.
దొరగి మ రి కొన్నినాళ్ళకు
పురికొని నెల నడిమి చంద్రముని కాంతి గతిన్. 53

దాని స్వాస్థ్యమెరి గి మానసమున చాల
తృప్తి చెంది బుద్ధదేవు డొక్క
సంజవేళ మింట చను నంచ పిండుతో
గలసిపోవ విడిచె కౌతు కమున. 54

మనః ప్రవృత్తి

ఆ గతినెల్ల జీవుల సమాదృతితో తిలకించు నమ్మహా
త్యాగధనుండు గౌతముడు తత్వవివేచనుడై సమస్తవై
భోగములందు చిక్కుకొను బుద్ధి హయంబునులాగి పట్టు చున్
స్వాగతమిచ్చు విశ్వహిత శాంతి రమామణి కాత్మనెప్పుడున్. 55

రాగమయ ప్రధానమున రాగవిహీనుడుగా మెలంగుచున్
భోగమయంబులైన పితృ పుంగవు నంతిపురమ్ము నందెదో

లాగ మన శ్శరీర సుఖ లంపట మొల్లక మోక్ష మార్గ సం
యోగ రహస్యముల్ గనెడి యోజనతో నరి పుచ్చు కాలమున్ 56

హాయలుగా వినువీధి పయనంబు సాగించు
జలదంబు సేయు నిస్స్వార్థసేవ
లోకాంధకారంబు పోకార్ప పద్మిని
విభుఁడొనర్చెడు జగద్వినుత యాత్ర
దూర పరీవృత దుర్గంధమును తోలి
తనిసెడి సుమవల్లి త్యాగబుద్ధి
తనలోని బడబాగ్ని కనలు చున్నను విశ్వ
కళ్యాణమును గోరు కడలి హోరు
ప్రతిదినమ్ము హృదయ పద్మ మందేదియో
భావ సుధను చిలికి జీవితమును
సార్థకంబు చేయ జాలు మార్గ మెరుంగ
చింతనం బొనర్చు శ్రీ ఘనుండు. 57

ఆకాశరామ విహార భూములు చూడ
జాలిన తు హినాద్రి సమ్మదంబు
సకల భూతముల విశ్రాంతికై వెన్నెల
పాలువోయు హిమాంశు ప్రాభవంబు.
పట్టి పాముల తన్ను భక్షించ కుందని
శ్వసనుని సముదార సహన శక్తి
ప్రతి ఫలంబునుగోరు వాంఛయే లేనట్టి

తరుల తాడుల ఫలదాన పరత

చెక్కు చెదర కన్య చింతన యే లేక
అఖిల జీవులకు సదా దర మున
నీర మొసగు రోహిణీ నదీ దానము
మనన సేయుచుండు జినుడు పతము. 58

వీరత్వమను పెద్ద పేరుతో పశు పక్షి
వితతిని చంపించు వేట లనిన
సామ్రాజ్య భద్రత సాకుగా పొలిమేర
రాజ్యముల్ కబళించు రగడ లనిన
స్వీయాగ్ర వర్ణ విశిష్టతకై సాటి
నరులక్రిందికి ద్రొక్కు సరణులనిన
పరలోక భోగ సంప్రాప్తికై పశువుల
సమయించి చేయు జన్నంబు లనిన

యేవగించుచు ధరలోని జీవ కోటి
తన బహిప్రాణమని సర్వ జన వితాన
మరపి ప్రేమించి బ్రతుక లేదా యటంచు
నాత్మ దల పోసికొనుచుండు సిద్ధార్థుడెపుడు. 59

బంధుగులు ప్రాణ మిత్రులు
విందులు వేడుకల టంచు విహరించగ నా
నందించక శుద్ధోదను
నందనుడే కాంత సీమ నాలోచించున్. 60

Acc No. 2434
04.2000

ధీరుడు సమస్త విద్యా
పారంగతుడయ్యు శాస్త్ర పద్ధతులందే
కూరుకొని పోక బాహ్యావి
చారణలేదేవొ లోకశాంతికి చేయున్. 61

ఆత్మ విషయానురక్తుడై యహరహమ్ము
రాజకీయపు లోక మర్యాదలందు
మమత జూపని తన ముద్దు కొమరు నడత
మోదమును కూర్చదయ్యె శుద్ధోదనునకు.

పరితాపము

2011.3 RAJ

చిరకాల తపః ఫలమై
వరలిన సుకుమార మూర్తి ప్రవిమల రాజ్యం
దిర కేలు పట్టగా దగు
తరుణుడు శీతాంశు ముఖుడు దాసీనముగా 63

మెలగుట గని దైవజ్ఞులు
పలికిన వాక్యములు హృదయ పద్మము నెంతో
కలగించివేయ నరపతి
తలపోయును సుతుని లౌక్య తత్పరు జేయన్. 64

ఊహాతీతముగా బహు
దోహదముల నలరు పూవు దోటల యందు
త్సాహపడి కొమరు డైహిక
మోహములో జిక్క ననుచు మునుకొనువేడ్కన్. 65

ఉర్వరాదర్శరచిత రమ్యోరు వనిని
అన్యచింతలు చొరరాని హర్మ్య మందు
కాపురము పెట్టి ప్రజల దుఃఖములు ముద్దు
కొడుకు కనరాని యంత కట్టడి యొనర్చె 66

ఆవిధమ్మున కొన్నినా ళ్లరిగినంత
కొమరు డికనైన రాజకీయముల యందు
రక్తి చూపు నటన్నయా సక్తి తోడ
రాజ్యమున కంతటికి యువరాజు(జేసె. 67

ఆవెనుక నొక దినమ్మున
భూవిభుడు కుమారు జీరి పూర్ణోత్సాహ
శ్రీ వెలయ పెండ్లి చేయగ
భావించి వచించె నిట్లు ప్రవిమల ఫణితిన్. 68

నాయను రాగవల్లి యవనీపతి భక్తి కిపాలవెల్లి దీ
ర్ఘాయువు లేనిదై చనినదన్న నినున్ గనినట్టి తల్లి పెన్
గాయమొనర్చి నాయెదకు కాని నినున్ గని గుండెగాయమున్
మాయము చేసుకొంటిని కుమారక త్వత్పరిపోషణంబునన్. 69

జీవితభాను డస్తగిరి చేరుచు నుండెను యింద్రియాలలో
చేవ నశించుచుండె సరసీరుహ నాభుని సంస్మరించు చున్
భావిని వెళ్లబుచ్చదగు భాగ్యము నాకులభించు పుత్రకా
నీవొక యింటి వాడవయి నిర్మల రాజ్య రమన్ గ్రహించినన్. 70

కాదని చెప్పబోకు చిరకాలము సంతతిలేక చాల ని
ర్వేదవచెంది చెంది యపల శ్రీహరి సత్కృప నీవు పుట్టగా
మోదము పట్టలేక కనుమూసె సవిత్రి ప్రజావతీ సతీ
యాదర భాగ్యమబ్బ తనయా నిను పెంచి తరించినాముర. 71

కన్నకడుపు తీపి యెన్నగా బిడ్డల
కన్నవారె రుంగ గలరుకాని
అన్యులెరుగ జాలరన్నా మదీయాను
భవము ముందు భోధపడును నీకు. 72

నీవెరుంగని ధర్మముల్ లేవటంచు
తెలిసి యుండియు తండ్రినై పలుకుచుంటి
ధర చతుర్విధ పురుషార్థ దాయకమ్ము
అఖిల బుధనుత మగు గృహస్థాశ్రమంబు. 73

నీవు వల్లెయటన్నచో నిఖిల భువన
పాలనోద్ధతులైన నృపాలవరుల
నందనల నిందు రప్పింతు నందు నీకు
తగిన కన్యను వరియించ దగు కుమార." 74

"ఆ రీతిని పితృదేవు డు
గారవమున పలుక జినుడు కడు వినయముతో
వారము గడువొసగిన ని
ర్ధారణ మొనరించి చెప్ప దలచితిననియెన్. 75

అశోకభాండోత్సవము

ఆ వారము సిద్ధార్థుడు
జీవిత మర్యాదలను ప్రసిద్ధోత్తములౌ
భూవిభులు చనిన మార్గము
లోవెలసిన భువనవిహిత రూపము లరసెన్. 76

తాజగమ్మున కవ్యయా దర్శధనము
పంచి జీవిత ఫలము సాధించు కొఱకు
బ్రహ్మచర్యంబసంపూర్ణ పథమ టంచు
యెంచి గార్హస్థ్యమును స్వీకరించ దలచె. 77

తనయుని నిర్ణయ మును విని భూపతి
యెనలేని సమ్మోద వనధి తేలి
లోకంబు మెచ్చ నశోక భాండోత్సవం
బొనరించగా మది నూహ జేసి
తన మహా మాత్యులాస్థాన పండితులతో
మంతనం బొనరించి చింతదొరగి
సకల దిగ్దేశ రా జన్యుల యాస్థాన
ములకు తదా హ్వానములను పనిచి

మాన్యగతి వారి కన్యకా మణులు సకల
దాన దాసీ జనమ్ముతో తరలి రాగ
కోరి తనరాజధాని సింగారమునకు
ఆజ్ఞయొసగెను శాక్య రాజాధిరాజు. 78

చతురంబోధి పరీవృత
క్షితి వలయంబేలు రాజశేఖరులు సమం
చిత గతి తమ తనయల నా
దృతితో పంపించ సమ్మతించిరి, వరుసన్. 79

శారద మిత్రవింద మృగశాబ విలోచన యిందిరా సతీ
భారతి కల్పవల్లి నవ పంకజ లోచన కృష్ణవేణి క
స్తూరి సుగంధగంధి యను చోద్యపుఁబేరులు సార్థకంబులై
మీఱెడు రాకుమార్తెల నమేయ గుణాఢ్యల జేర్చి రప్పురిన్. 80

ఆ రమణీ లలామముల యందరితోడ నరేంద్ర మందిరా
గారము లొప్పు సాగె త్రిజగన్నుత నందన కాననంబులై
శారద చంద్రికాంతులయి సారసంయుత మైన దివ్య కా
సారములై నితాంతజన సంతతికిన్ కనువిందు చేయుచున్. 81

లల నల యొయ్యారముగని
కల హంసలు రిత్తవోయి కళవళము పడున్
కల కంఠుల గళములు కో
కిలములనే చిన్నబుచ్చి కెరల గడంగెన్. 82

జిలుగు వన్నెల వసనాల వెలుగుతో ద
కే కి పింఛాక్షి రుచులనే గేలిసేయ
జాలు వనబోంట్ల లావణ్య జలధిఁదేలి
రాజ నగరెల్ల శృంగార రాశి యయ్యె. 83

ఆపై శుభ వాసరమున
శ్రీపతి పథ బోలు చిత్ర శిల్పమ్ములతో
యేపారు సభాగారము
లోపల నుపవిష్టులైరి లోలాక్షులొగిన్ 84

విందు రతనాల బంగారు కుండలందు
కుసుమితానంత కంకేళి కుసుమ గుచ్ఛ
ముల నలంకార మొనరించి లలితరీతి
పూజ లొనరించి లొలగిరి భూమిసురులు. 85

ఆ సమీపమ్మునం దుచితాసనము న
లంకరించిన సిద్ధార్థ రాకుమారు
సన్నిధానంబున నొక్కొక్క వనజగంధి
వచ్చినన్ హేమ భాండంబు లిచ్చుచుండె. 86

దరహాస వదన పద్మమ్ముతోడ నశోక
భాండంబు గైకొను పడతి యొకతె
తారహారములయందాల కాంతుల్తోడ
కానుకలందెడు కలికి యొకతె
నిడువాలు జడనుండి వెడలు సౌరభముతో
నుడుగర గైకొను నువిద యొకతె
కట్టిన వసన సింగారమ్ము వెలయగా
బహుమానమును గొను వనిత యొకతె

ఖాగ నపూవు బోడులు కాన్కలంది
విడిది గృహముల కేగెడు వేళయందు
సహజ లావణ్య శృంగార సరసివోలె
చేర వచ్చిన దొక్క బంగారు రాశి. 87

ఆ మనోహర గాత్ర మహా యశస్వి
నవ్య నవనీత హృదయ వినమ్రరాశి
★ దండపాణి తనూజ చందనపు బొమ్మ
సార్థ కాఖ్య యశోధర యన బరంగు 88

వెల్లి విరిసిన సమ్మోద వల్లి పగిది
దేహ కాంతుల కొల చంద్రికల నీన
హేలగా వచ్చి నిలచి పూర్ణేందు వదన
చూచె స్నిగ్ధార్ద్ర దృష్టి రా సుతుని మోము 89

ఎంత సేపటి నుండియో యిగురు బోండ్ల
కంచి తోత్తము కాన్క లందించు చుండ
కడమ వచ్చిన చిన్నారి కలికి చూపు
గ్రుచ్చు కొన్నది సద్ధార్థు గుండెలోన. 90

తరుణి వాల్చూపు ప్రాపుగా మరుశరమ్ము
రాగ రసహీన భావసామ్రాజ్య మందు

★ ఈ దండ పాణి ఏ ప్రాంతమేలిన వాడో నాకు తెలియలేదు.

మోడు వారిన హృదయంబు తోడనున్న
శోభ నాకారు ధైర్య కంచుకము చించె. 91

ఒక్క నిముషంబు చేష్టలు దక్కి నిలచి
నిందు తమినిచ్చు బంగారు కుండ తోడ
చెలువ మొలికించు తనయెద నలరుచున్న
హేమ మణిమాల వైచెను లేమ మెడను. 92

వివాహము

ఆ విషయము వినినంతనె
భూ విభుడానంద మంది భూసురవరులన్
రావించి దండ పాణికి
వే వేగమె తెలుప బంపె వియ్యంబందన్. 93

సర్వ సర్వంసహా రాజ చంద్రులందు
మేటియగు శాక్య భూపతి తోటి వియ్య
మబ్బునని విని యుబ్బి తబ్బిబ్బు వడని
దండపాణి హేమ సురోత్తముల కనియె. 94

" నాయనగు తనయ కొఱకై
మీయువ రాజిటకు వచ్చి మేధాయుతుడై
న్యాయముగ నిందు మాచే
చేయ బడు పరీక్షలందు జితుడైన యెడన్. 95

అఖిల బుధకోటి నిర్ణయ మాదరించి
శాక్య రాజన్యు నాజ్ఞ శీర్షమున దాల్చి
మామ కాదర్శ విజ్ఞాన ధామమైన
తనయ నర్పింతు నృపలోక వినుతముగను." 96

దండపాణి వచస్సులా దరముతోడ
తెలియ జేసిరి ధారుణీ దేవులేగి
నరవ రుండెల్ల విషయమ్ము లెఱుగ జేయ
కాదనక యొప్పె సిద్ధార్థుఁడాదరమున. 97

క్షాత్త్రకుల భూషణుండైన శాక్యరాజు
భృత్య సామంత పండితా మాత్యవరులు
బలసి సేవించగా దండపాణి పురికి
వచ్చి విడిసెను తగ శుభ వాసరమున. 98

సముచిత సత్కారంబులు
క్రమ మొప్పగ దండపాణి గావించి ముహూ
ర్తము వెట్టి పరీక్ష కునై
రమణీయ మహా సభాంతరమునకు పిలిచెన్. 99

ఇభ సన్నిభులగు మల్లుర
ప్రభావములు సడల జేసె ప్రత్యక్షముగా
త్రిభువన జన వందితమగు
సభలో సిద్ధార్థుడసమ సాహస ధనుడై. 100

మును కవ్వడి గతి నతఁ డట
ధనువున్ శరమూని చాల దవ్వుగ నెందో
గణ గణమను యంత్రధ్వని
విని నంతనె కూల్చె శబ్ద భేదన విద్యన్. 101

అశ్వ శిక్షణమున నసి చాలనమ్మున
వ్యూహ రచన యందు యోధ వరుల
గర్వమణచ గలిగి నిర్విరామమ్ముగా
విజయమందె శాక్య విభుని సుతుడు. 102

ఆ వెనుక పండితావళి
కావించిన వాదనమున ఘనవిజయుండై
పూవునకు నవ పరిమళ
మావేశించిన విధాన యలరారె కడున్. 103

వేద శాస్త్ర పురాణాది వివిధ గ్రంథ
పరిచయమ్మును బలదర్పపాటవమును
కాంచి పులకించి నిజ సభాగారమందు
దశబలుని కౌగలించెను దండపాణి. 104

మానవ నాథ మండలి సమక్షము నందస మాన విక్రమ
జ్ఞాన మనీష సంపదలు కానుకవెట్టి నితాంత వైభవా
నూన విశిష్టరీతుల ఘనుల్ వినుతింపగ నయ్యశోధరా
మానిని కేలువట్టె నసమాన గుణాఢ్యుడు గౌతముం డటన్. 105

పూత చరిత్రు డంచిత విభూతి పరుండతి వేల సద్గుణా
న్వీత యశస్కుడల్లుడని నెమ్మది పొంగెను దండపాణి వి
ఖ్యాతిగ నాడు నాదుహృదయమ్మును దోచిన సుందరాంగునే
ధాత యొసంగె నేటికని దద్దయు పొంగె యశోధరాత్మలోన్. 106

అనుగు బిడ్డడు వైరాగ్యమును త్యజించి
భౌతికానంద చిత్తుడై వరలు టెన్న
దని తపించెడు శాక్యరాజాధిరాజు
మోద వారాశివైచెను మున కలెన్నొ. 107

చందురుడు వెన్నెలం బలె
క్రొందావియు పూవురీతిఁగో డలు కొడుకున్
డెందము నలరించగ నా
నందమ్మున కపిలవస్తు నగరము చేరెన్. 108

మహినేత సేయు సమారాధనములలో
కుడిసె పేదల కేలగోఘృతంబు
ధరణీశుడొనరించు దాన ధర్మముల తో
వెడలె నాశ్రితకోటి పేదరికము
భూధవునిలయ వినోద గోష్ఠులయందు
దృవి యుంచిపోయిరి రసిక వరులు
రారాజుచేయు మర్యాదలన్నియు పొంది
పరవశంబును చెందె బంధువితతి

వారు వీ రను భేద భావమ్ము లేక
నేల యీవిన యట్లుగా వేల కొలది
జనులు చను దెంచి వినుతించి తనిసి చనిరి
శాక్యసింహుని పరిణయో త్సవము నందు. 109

ఆ మహనీయ మహమ్మున
కీమహిలో సాటి మహము నెన్నడు చూడం
బోమనుచు ధరణి వరులే
ప్రాముఖ్యం బిడిరి పెండ్లి పందిరిలోనన్. 110

పాణిగ్రహణ మహోత్సవ
మైన వెనుక దండపాణి అతివినయముతో
దా ననిన అర్ధ రాజ్యము
పూనికతో శాక్యరాజ పుత్రున కొసగెను. 111

ప్ర ణ య ము

సుందర ధర్మ హర్మ్య పరిశుద్ధ తలమ్ముల పూవుదోటలం
దెందరొ సేవకాంగనలహీన ధృతిన్ గొలువన్ యశోధరా
సుందరితో చరించు ప్రియ సూనున కన్యజవాళి వేదనా
క్రందన చూడరాని గతి కట్టడి జేసె నరేంద్రు డెంతయున్. 112

పరిపూర్ణ భోగ వాంఛా
పరతంత్రుండై సతమ్ము ప్రాణేశ్వరి తో
తిరిగెడు సిద్ధార్థుని గని
పరమా నందమున శాక్యపతి పులకించెన్. 113

ఋతువుల పరివర్తనతో
నతులంబగు సౌఖ్యరీతు లడు గంటినచో
మతునెడద మార గలదని
క్షితిపతి తగినట్టి మార్పు చేయ గడంగెన్. 114

లలి వేసవిలో చలువయు
చలివేళల నుష్ణ గుణము సముచిత గరిమన్.
వెలయించు మేడలెన్నో
నెలకొల్పి వసించ జేయు నిరుపమ లీలన్. 115

జన్మదాత కూర్చు సంరంభముల లోని
మర్మ మరయ లేని ధర్మరాజు
ధర్మ పథము మరచి ధర్మచారిణిపొందు
మరగి తిరుగుచున్న తరుణమందు. 116

పతియే ప్రాణము దైవము
పతియే జీవితము సకల పరమార్థంబీ
పతి పాద సేవ యేయవి న
మ్రితతో మెలగును యశోధ రాసతి సతమున్. 117

క్షణకాల మైనను సైరించ నేరదు
కాంతుని యెడబాటు కలికి మిన్న
ఒక పూట పతిమోము వికసించ కున్నచో
తపియించి పోవును తలిరు బోడి

పూదోట విహరించు నాథుడు దవ్వైన
　　　కలవర పడిపోవు జలజ నయన
నిదుర బోవుచు కూడ హృదయేశు నామమే
　　　స్మరియించు చుండును పరమ సాధ్వి
విభుని తోడిదె సర్వ జీవిత మటంచు
ధవుని సంసేవ నమునకే తమ వటంచు
పూవులో లీన మైయుండు తావి రీతి
పతిని యెడ బాయదా దండపాణి తనయ. 118

అర మరలు లేని వ్రిణయ వల్లికలు పెరిగి
చుట్టుకొని పోయి మిక్కిలి దట్టమైన
గూడు కట్టిన వద్దాని నీడ నుండి
జగతి నరయక యున్నదా యుగళ మపుడు. 119

ఇది దివసంబిది వారము
గద నెలయిది యేడటంచు కాల నియమమే
మది నెన్నక సిద్ధార్థుడు
సుదతీ మణితోడ గడపు చుండెను దినముల్. 120

బుద్ధపురాణము

నిష్క్రమణ పర్వము

పరివర్తన

పరిమళ సుమమ్ము నెంతయు న్మొగ్గ నందు
ఉంచి దాచిన నది గుబాళించకున్నె?
జ్ఞాన భాస్కరు నజ్ఞాన జలద పటలి
కప్పిమ్మి విలచునె ధర శాశ్వతమ్ము గాను. 1

విసువక ప్రేయసీ హృదయ వీధి సరాగ మరీచి మాలికా
మసృణపు కాంతిలో నిరుపమాన విలాస తరంగిణీ తటిన్
మసలెడు శాక్యసింహు కనుమాయ తెరల్ తొలగించు కాలమే
విస విస చేర వచ్చినది విశ్వజనీన పరీమళాలతోన్ 2

మోహ మరీచికా నిచయమున్ పొడిగించు ననంతకామ సం
దోహ పథంబు నందు తమితో పయనించు నృపాల సూతికే
యూహలు పుట్టెనో యెదనయోమయమైన యెడారి మార్గ సం
దేహ మనస్కుడై తిరుగు దీనుని వైఖరి కాన నయ్యెడిన్ 3

వచ్చిన సంధ్యయే తిరిగి వచ్చునరీతి నిరంత భోగ్యమై
ముచ్చట గూర్చు పొద్దుములె ముందును గూడ లభించుచుండ నా
సచ్చరి తాత్ముడంతిపురి చానలతో విసుగెత్తి యన్యమౌ
పచ్చని లోకమున్ గనెడు భావ మరందము లూర నెమ్మదిన్. 4

నిరతము నృత్య గీతములనే వినిమెచ్చు రసైకజీవి నే
డరపియు మిన్నకుండును ప్రియం బిగు రాత్తగ న య్యశోధరా

సరసిజ నేత్ర పల్కెడు వచస్సులకున్ బ్రతిచెప్పదంతగా
నిరతిశయాత్మవేవిషయ నిర్ణయమందు నిమగ్నుడౌటనో. 5

సారథి నొక్కనాడు సహజమ్ముగ జీరి పురమ్ము చూడగా
కోరిక పుట్టెనోయి మనకుంగలశ్వేత తురంగ మాలతో
తేరు నలంకరించి కొనితెమ్మని యాజ్ఞ యొసంగ వాడు బం
గారు రథంబు తోలుకొని క్రమ్మరవచ్చి నమస్కరించినన్. 6

నగర సందర్శనము

అరదము నెక్కి రాణ్ణగరి హర్మ్యములెల్ల గమించిపోయి సుం
దరమగు రాజవీధిని ముదంబున దాటి దరిద్రవాడలో
తిరిగెడు పాటిమానవుల దీనతజూచి నిజాంతరంగ మే
కరగి తపించసాగె త్రిజగన్నుత సద్గుణమూర్తి ముందుకున్. 7

దారికొకవంక దుర్గంధ పూరితంబు
నైన యొకయింటివాకిలి యరుగు వార
కూరుచుండిన పెనురోగి తీరు నరసి
తేరు నిలిపించి రాజకుమారు డనియె. 8

సారథీ చీము నెత్తురు నీరుకలసి
క్రాకువ్రణముల వాసన మీరుచున్న
వాత డారీతి కుమిలెడు హేతువేమి"
అనిన రథచోదకుడు ఛన్నుడనియె నిట్లు. 9

"అతడు గతజన్మ పాపసం గతములైన
పనులు చేయుట వలన యీ భవమునందు
కుష్ఠుజాడ్యా వ్యపీడ్యుడై కుములు చుండె
దాని మానుప భువి నౌష ధములులేవు 10

అంటురోగము బాబెటు వంటివారు
చేరనొల్లరు వానినీ జీవితమున"
అనుచు సారథిమగుడ హయములదోల
సాగుచున్నది మెల్లగా స్యందనంబు 11

కాలుచేతులు మిగుల వంకరలు పోయి
బాధతోచను నొక పక్షవాత రోగి
కానవచ్చిన శాక్యభూ జానిసుతుడు
తల్లడిల్లిపోయె వాని యా తనను జూచి. 12

పండు ముదుసలి యొకడు నిల్చుండలేక
ఊతకొఱ కొక కఱ్ఱను చేతబట్టి
తలయు చేతులు వణకగా దారిప్రక్క
గాసిఁజెందుట కనుగొనె రాసుతుండు. 13

మరికొంత దూరమేగిన
మరణించిన నరుని బంధు మండలి యేడ్పుల్
పతి జనుల యూర డింపులు
ధరణీ వర సుతుని మదిని తల్లడ పరచెన్. 14

జన్మమెత్తిన పిదప యా క్షణము వఱకు
నట్టి దృశ్యంబులెన్నడు నరసియుండ
లేనివాడౌట చేతనాశ్ర్యఘనుండు
తిరిగి రథమాపి వారల తీరడిగిన, 15

సారథి వచించె "నో రాజ చంద్ర తనయ
ధరణియందుద్భవించిన నరులయందు
కొందఱాజన్మ వికలాంగు లుందు రందు
కొంద ఱెవ్వేళ రోగులై కుములు చుంద్రు. 16

తనువుదాల్చిన యెట్టివస్తాదునైన
పాలకులనైన నిరుపేదవారినైన
జర మహామారి వెన్నంటి తఱిమి పట్టి
మృత్యువునకీయ నది దిగమ్రింగుచుండు. 17

తామిపుడు గన్న యార్తనాదముల నడుమ
భువిని పడి యున్నవాని మృత్యువు గ్రసించె
వాని దేహము కొనిపోయి వల్లకాట
దహనమొనరించి వత్తురందరు క్షణాన, 18

అందరెరుగుదురండి యిట్లవనియందు
పుట్టువాడెల్ల పదపడి గిట్టుననుచు
కాని క్షణికంబులైన భోగముల నడుమ
చిక్కి భ్రమతోడ వానిని లెక్కగొనరు" 19

అని వచించి ఛన్ను డరదంబు తోలుచో
మనసులో తుపాను లినుమడించ
చకితుఁడై చలించు సర్వార్థ సిద్ధుని
దృష్టి కమరె వింత దృశ్యమొండు. 20

ఊరు కవ్వాల గల పెద్ద భూరుహంబు
క్రింద గూర్చుండి తపమాచరించు కొనెడు
పరమ మౌనీంద్రు జీవిత సరణి నరసి
సంభ్రమాశ్చర్య పులకిత స్వాంతుడగుచు, 21

"ఉండయిల్లు లేక పండచాపయు లేక
చీకు చింత విడచి చెట్టుక్రింద
కనులు తెరువకున్న ఘనుడీతడెవరని"
ఛన్ను నడుగ నతడు విన్నవించె. 22

"ఖేద మోదావహ తమ్మైన యీ దరిద్ర
మనుజ జన్మ తరించగా మది దలంచి
పాంరరహిత మౌ సంసార జలధి నుండి
గట్టుకెక్కిన సాధుపుంగవు డతండు. 23

వారు వీరను భేద భావము త్యజించి
అవని యొక్క కుటుంబమే యని తలంచి
బ్రతుకు నందలి మమకార పాశములను
చెండివైచిన విజితేంద్రియుం డతండు. 24

తిరిప మెత్తుచు యొక పూట తినును గేస్తు
లేది పెట్టి పరె యనహ్యించు కొనక
అనయ మీరీతి నగర బాహ్యమున మిగులు
సమయమున మగ్నుడగు దైవ సంస్మరణను. 25

బురదలోనుండు కుమ్మరి పురుగుమేను
పంకిలము గాని రీతిగా వసుధలోని
విషయ జంబాల పటలమెవ్వేళ నైన
వీరినంటి పీడించగా నేర దయ్యె. 26

జీవితాంతము తపమునే చేసి పిదప
ముక్తికాంతా మణీ గృహమ్మునకుపోయి
అమ్మహోత్కృష్ట మోక్ష రాజ్యమ్మునుండి
రారు భువికింక సిద్ధార్థ రాకుమార. 27

నేరుపు మీర సారధి వినిర్మల రీతి వచించు చుండగా
వారిజ మిత్రుడిద స్తగిరిప్రవాల తమంబు చెలంగ జొచ్చినన్
తూరుపు కన్నెకట్టు కొను తొందర జారిన మల్లు చీర బం
గారపుటంచు కాంతి గతిగా నుదయించె సుధాంశుదీధితుల్. 28

ముందు కనుగొన్న దృశ్యసమూహమునకు
చింతఁబొందెదు సర్వార్థ సిద్ధి మదికి
తపసి దర్శన మిడిన మోదమ్ము పగిది
చీకటులదోలు వెన్నెల ప్రాకజొచ్చె. 29

ఖేదమోదపరీవాహముం దీఱులాడు
సుగతు డంతట దశదిశల్ చూచి తేరు
వెనుకకుం ద్రిప్ప నాజ్ఞ గావించి మగుడ
యిరుకుకొనిపోయె భావనా గిరుల నడుమ. 30

శర వేగముతో నరదము
పరువెత్తుచు చేర భవన భాగమున యశో
ధర వాధున కెదురై పద
సరసి జముల కెరగి హృదయ శాంతిని పొందెన్. 31

విరక్తి

అది మొదలు శాక్య సింహుడు
సద నాంతరములను వదలి క్షణ మెచ్చటికిన్
కదలిచన కెల్ల వేళల
హృదయాంతర సీమ నూహలెన్నో చేయున్. 32

ఆత్మ విషయాను రక్తుడై యలరు విభుని
మౌన మరసి యశోధర మాన సమున
కళవళము చెంది ప్రశ్నించ వెలికి నవ్వి
కారణము లెవ్వియో చెప్పి యూరడించు. 33

జగతి యందున్న ప్రాణి సంచయ మదెల్ల
జర రుజా మృత్యు భయద సంసరణ నుండి
అవ్యయానంద వనధి యం దలర జేయు

యోచనా మార్గమున జీను దున్నయపుడు. 34

పుత్రోదయము

శారద చంద్ర బింబ ముఖి సద్గుణ పుంజ నికుంజ సువ్రితా
చార వరాయణాత్మ బుధ సన్నుత వర్తన యౌ యశోధరా
సారస నేత్ర దౌహృదపు సంపదులంతి పురాంత రమ్ములో
మీరుచు నాడు నాటికిని మిక్కిలి సొంపు ఘటిల్ల జేసెడిన్. 35

కాంతిపోలివోవి వికసిత కమల మనగ
తావు లెగజిమ్ము మల్లెల ప్రోవనంగ
కోరిపోసిన వెన్నెల కుప్పయనగ
గర్భవతియై యశోధరా కాంత దవరె. 36

కదలి చనుదెంచు తపనీయ కలశ మనగ
హేలగావచ్చి తనయువ లాల నమున
కాన వడియెడు గృహలక్ష్మి నరసి చేర
దీసి లాలించ డంతగా రానుతుండు. 37

కాంతునియూహ లోకమును దాటెడు రీతి
మెలతలో కాంక్షలు మీఱదొడగె
ల్లభు నెడదలో వైరాగ్య మురలగా
తరుణి లావణ్యంబు పెరుగుచుండె
ప్రాణే శు డనయంబు భవ బంధనముతోయ
పడతి మాతృత్వ భావమున మూరియు

రమణుడాత్మను దీన రక్షకై యోచించ
సుదతి యం దొకప్రాణి కదలు చుండు
నొక్క డైహికము న కొక్క డాముష్మిక
మునకు పగటి కలలు కనుచు నుండ
కడువి చిత్రమైన కాలప్రవాహపు
సుడులు సాగు వెనక చూపులేక. 38

నిఖిల భువనైక సుందరి నిరుపమాన
సార్థకాఖ్య యశోధరా సాధ్వి తనను
తాత నావరించ గలిగెడు తరుణము నకు
వేచియుండెను ముదముతో వృద్ధరాజు. 39

ఇరువంక బంధు మిత్రులు
పరిజనములు ప్రజలెరింగి ప్రమదించ యశో
ధర సుతుని కనెను శుభ వా
సర మున శీతాంశు కిరణ సంకాశ తనున్. 40
పౌత్రోద యోత్స వములో
గాత్రము పులకించి పోవగా భూపతి స
న్మిత్రులను పండితాళిని
పాత్రోచిత రీతి బిలచి సన్మానించెన్. 41

తాత కెన యైన మనుమ డుద్దండు డనుచు
తండ్రి కెన యైన సౌజన్య ధాము డనుచు

రాహులాహ్వయు డగు యువరాజ సుతుని
శుభమ యాశ్శీస్సులిడి లోకు లభినుతింత్రు. 42

నందనోదయ నోత్సవ సందడులకు
అంతి పురమెల్ల కల కల లాడు చుండ
చిత్త సంశోధి సర్వార్థ సిద్ధి రాజు
వచ్చి పాల్గొనడా యుత్స వముల లోన. 43
ధవుని వతవార విందు సం దర్శనమున
తనివి చెందు యశోధరా తలిరుబోడి
తీరు బడి వేళ భక్తిద్వార పతిని
చేరి సేవించు తనహృది సేదదేర. 44

వెన్నెల పాల బుగ్గలను వేడుకముద్దిడు కొంచు మెల్లిగా
యన్నుల మిన్న బిడ్డను ప్రియంబిగు రొత్తగ నెత్తితెచ్చి మీ
నాన్నను చూడు బాబని వినమ్రతతో పతిచెంత నిల్చి యా
కొన్న కుమారుడేర్వ పయి కొంగును గప్పి యొసంగు క్షీరమున్ 45

క్రొందలి రాకునం దలరు కోమల పుష్పమునన్ యశో ధరా
సుందరి పాణి పద్మమున శోభిలు కన్నకుమారుగాంచి యా
నందమరంద వీచికలు నాట్యముసేయ గడంగ శాక్యరా
ణ్ణందను డంతరంగమున నవ్వును గాని చలించ డంతగాన్. 46

చెంత మ్రొన్నడి నిలుచున్న కాంత మదికి
సరళ సూక్తుల నొక్కింత శాంతి గూర్చి

అంతరాంతర వైరాగ్య చింతనమున
మునిగి తేలుచు నుండును జినుడ మగుడ. 47

మంతనము

ఆపిదప నొక దినమ్మున
భూపతి చనుదెంచి సుతుని మ్రోలకు తనయా
నే పెద్దవాడ నౌటను
క్ష్మా పరిపాలనము చేయ జాలక యుంటిన్. 48

మన మంత్రులు సామంతులు
వినుతింపగ విపుల రాజ్య పీఠము పైనన్
నిను నిలువజేసి హరిచిం
తన మున జీవితము గడుప దలచితి తనయా. 49

సాధుల కాదరించి యవినాశన రాజ్యరమన్ గ్రహించి పృ
థ్వీ పతులెల్ల నీచరణ పీఠమునన్ దలలుంచి మ్రొక్క సం
దీపిత సద్య శస్సులను దిక్కుల పిక్కటిలంగ జల్లుచున్
పాపల రీతిగా ప్రజల పాలనజేసి తరించు పుత్రకా. 50

మనపూర్వుల్ మనుజాధి నాథులయి నిర్మాణంబు గావించి యుం
డిన రాజ్యంబిది దీని కీడయిన పోటిరాజ్య మీధాత్రినెం
దును కాన్పించదు దీని గెల్వదగు నాథుండెవ్వడున్ లేడు నీ
ఘన దోర్విక్రమ పాటవంబు మునుపే కాంచెన్ జగంబంతయున్ 51

ఏ నాడో యిది నీవు పుచ్చుకొని నా కీపాటికే నిశ్చల
జ్ఞానాన్వేషణ చేసుకోదగిన విశ్రాంతిన్ బ్రసాదించి వి
స్వాంతం బొప్పగ రాజ్యమేల దగి యున్నావింక వేయేలనీ
వీనాడైన పరిగ్రహించు తనయా యీసర్వ రాజ్యేందిరన్. 52

మన కుటుంబంబులో ఖ్యాతి గనిన యట్టి
పెద్ద లీయాడుకే జ్ఞాన వృద్ధు లగుచు
కమల నాభుని మృదుపాద కమలములను
స్మరణ జేయుచు గడపిరి చరమ దశను. 53

ధర్మార్థ కామ మోక్షము
లర్మిలి సాధించు కొఱకు నహరహమును స
త్కర్మంబుల నొనరించుచు
నిర్మలముగ పాలనమ్ము నెఱపుము తనయా! 54

అను చున్ వాకొను తండ్రివాక్యముల సిద్ధార్థుండు సాంతంబుగా
విని సద్భక్తి నమస్కరించి హృదయావేశంబు పొంగార స
జ్జన వంద్యంబగు స్వీయభావముల నుత్సాహాతి రేకమ్ముతో
వినయం బొప్పగ చెప్పజొచ్చె తమితో విస్ఫారు జ్ఞానమ్ముతోన్ 55

జనకా నీవని నట్టి రాజ్యరమ నిశ్చల్ ప్రాభవోత్కృష్టమై
అనవద్యంబగు భోగ భాగ్య యుతమై ఆనంద సంధాయియై
మననీదెవ్వని యేనిమేషముననో మర్త్యున్ రుజాగ్రస్త దే
హుని గావించి గ్రసించు మృత్యువున కాయుష్యాంతమే లేదిలన్ 57

కాల వాహినిలో జర కర్దము నుండి
పూని తనుదాను కాచుకో లేని వాడు
సర్వ సత్వం సహా రాజ్య చక్ర మేలు
ఘనుడనని పూనుటాత్మ వంచనము కాదె? 58

ఒక వంక నెందఱో వికలాం గులై పుట్టి
ఆ జన్మ నరకమం దఱగియుండ
మరి కొందరొక వంక మురికి కూపాలలో
బ్రతుకగా శాసించ బడుచు నుండ
ప్రారబ్ధమని యొరుల్ పలుకగా కొందరు
మల మల పస్తులు మాడు చుండ.
తోడి వారే తమ్ము దూరగా కొందఱు
కుష్ఠు రోగాలతో కుములుచుండ
నెందరెవ్వి ధాన యేడ్చిన మనకేమి
భూమి ధవుల మనుచు పొగడు కొనుచు
విఱ్ఱవీగ రాజ్య విభవము నే స్వీక
రించలేను నను క్షమించు తండ్రి. 59

రోయ న సహ్యమైన చెడు రోగములుండుట కాటపట్టులీ
కాయము లిఱుదుకై నరులు కైదువులూని పరస్పరమ్ము గా
కోయుచు నుందు, కుత్తుకలు ఘోర తణాంతత సీమ నెంత య
న్యాయములిట్టి ఘోర పరిణామము గల్గిన రాజ్యమేటికిన్. 60

కృక వాకు డింభమును గని

కికురించుక పట్టి తినెడు గృధ్రము రీతిన్
సుకమెరు గనట్టి కృషికుల
పరికటముగా దోచు రాజ్య పదవు లవేలా? 61

ప్రాణసమానలౌ భర్తల గోల్పోయి
వైధవ్యమున కుందు వనితలకును
పత్నివియోగ దుర్భర జీవితాలతో
పరితాపము నెందు పురుషులకును
తమ తపః ఫలిత సంతానమున్ గోల్పోయి
సర్వదా కుములు సంసారులకును
కెరతోడు నీడలై క్రీడించు మిత్రులు
మరణించ కుమిలెడు మనుజులకును
నిలయమై యున్న యీ ధరావలయ మందు
శాశ్వతానంద కర మోక్ష సౌధమొందు
కట్టి భవ దానవుని తల కొట్ట జాలు
మహితు డెవ్వడో వాడె సామ్రాజ్య భర్త. 62

ఆ సాహస కార్యము స
న్న్యాసాశ్రమ వాసి చేయ నర్హుడు కానీ
మీసాల మీది తేనెల
యాసులతో సాధ్యపడద దుర్వని తండ్రీ. 63

నేనా ఘన కార్యమ్మును
పూనికతో పూర్తి చేసి భూ మండలిలో

ప్రాణముల నేచెడు భవమను
దానవుని వధించి గెలువ దలచితి జనకా!. 64

అని సుగతుడు తన నిర్ణయ
మును విని పింగళ వృద్ధ భూపతి డెంద
మ్మున కలగి యశ్రు కణములు
దొన దొనరాలంగ సుతుని తో నిట్లనియెన్ 65

జనయా నీవని నట్టి వాక్యములలో శక్యంబు లేదంచునే
తనబోన్నైన సమస్త భూవలయమం దాద్యంత రూపాలలో
జననంబుల్ మరణంబులొక్క గతినే పాగున్ కదున్ చిత్రమై
మనుజుండొక్కడు వాని నడ్డగల సామర్థ్యంబు చేపట్టునా; 66

పరమ పతివ్రత నీ సతి
నిరుపమ సుగుణాల వాల నిను దైవముగా
పరిపూర్ణ భక్తి గొలిచెడు
తరుణిని విడనాడి వెడలు తలపుడు గుమతా. 67

నిండు వేడ్క నశోక భాండోత్సవంబు న
ప్రేమతో మణిమాల వేసినావు
అఖిలోక సౌందర్య వతినామెనే కోరి
సహజపాం డిత్యంబు చాటినావు
భువన సమ్మోతశీల పొందు నాకాంక్షించి
శబ్ద భేదన విద్య చాటినావు

శాస్త్రదేవి సైదోడు క్షమకని తలపోసి
మల్లుర గోడించి మనతినావు
పండితావళి నడుమ వాగ్ఖండనమున
శాస్త్రమర్యాదలెన్ని యో చాటి గెలిచి
పెండ్లి యాడిన కోమలి ప్రేమత్రోసి
వేయు తలపోల గలిగిన దోయినీకు. 68

అన్నెము పున్నెంబెరుగని
చిన్నారి కుమారుడంల చింతాంబుధిలో
బన్నములు వడల వేసి
కన్నులతో మూడ లేమ గదరా తనయా! 69

సార రహితము అనుచు సంసారములను
విడచి మునివృత్తి నెందరో విపినములకు
పోయి తపమున ఫలసిద్ధి బొందలేక
రెంటికిని చెడ్డ రేవని రీతి కాదె? 70

రాజ్య మేల తగిన రమణీయుడవు కాని
వనములందు యిడుమ లనుభవించి
ఘోరతపము చేయ నేరని సుకుమార
జీవితమ్ము నీవు చేయకన్న. 71

ప్రాజ్ఞతమగన్న సహజ సౌభాగ్యనిధిని
ఈ వయస్సున నిను వీడి యెట్టులుందు

సావధానము తోడయో జనము సలిపి
స్వీకరించుము రాజ్యలక్ష్మని కుమార" 72

అని కనికరమ్ము తో పగ
తనయునితో ముచ్చటించి తడికన్నులతో
చను పితృదేవుని వదనము
కనుగొని సర్వార్థసిద్ధి కలవరము పడెన్. 73

లోకజ్ఞుండౌ జనకుని
వాకులలో నున్న సారవంత పు మె అపుల్
గైకొని సుగతుడు వెండియు
చీకాకున బడక మదిని చింతన చేసెన్. 74

అతడెన్ని తెరగు లెంచిన
క్షితిపై సన్యాస ధర్మ జీవితమొకటే
ధృతగతిని నరుల దుఃఖో
ద్ధతి బాపగ జాలినట్టి దారిగ తోచెన్. 75

మీన మేషాల లెక్కతో మానవుండు
జాగరము సేయ సంసార జలధి నడుమ
నమ్ము గావించి శుభ జీవితమ్ము నెల్ల
మ్రింగి వేయును కామ తిమింగలమ్ము. 76

ఆ రీతి భోగ లతలను
ధా రుణిలో జీవతతిని దనుపుట కొఱకై

కోరి పెకలించి వేసెడు
వారుండిరె నాడు నేడు వాసిగ ముందున్ 77

నిష్క్రమణము

ఆ రోజు రాజనగరిని
వారుత రంభైన నాట్య సభ జరుగుట చే
నారీ మణు లది కనుగొని
కూరుకులో మునిగి రెదల కోరికలూరన్. 78

ంతి పుర మెల్ల నిద్రా
ంతంబై యున్నత రి ని గౌతము డొకడే
ంతా జలని ధి కవ్వలి
ాంతమ్ము నెరుకగ గోరు వాడై లేచెన్. 79

పాల వెల్లి వంటి పొన్పుపై తనచిట్టి
బాబు తోడ భార్య పవ్వళించ
ప్రమోదు వారునెడద పూయ జాలిన రీతి
ప్రణయ సౌరభములు బయలు వెడలె. 80

దుఃఖ మయమైన ప్రాణి సందోహమునకు
శాశ్వతానంద మందీయ సాగు మేటి
తరుణి యిక ముందు మోహసాగరము నడుమ
మునిగి జీవింప కల డొకో యని తపించె 81

సంసార సంతరణకై
సంసిద్ధుండైన నాడు సర్వజ్ఞుండే
సంసిక్త నయను డగుచో
సంసారపు లోతులెల్ల వృష్టము కాదే? 82

అనుగు తనయుని యెత్తి ముద్దాడగోరి
కొడుకునెత్తిన వడతి మేల్కొను పిదప
సకల యత్నము భగ్నమై చనునటన్న
యూహ పొడమిన నాపని నుడిగి వేగ 83

తడబడు అడుగులతో స
వ్వడి గానీ కుండ స్వీయ సౌధాంతరమున్
విడనాడి యశ్వశాలకు
వడి జని యందున్న తురగపాలుని లేపెన్. 84

అశ్వపాలకు డట్లు నిశాంతరమున
కాలి నడకను గుఱ్ఱాలశాల వలకు
వచ్చి నిలచిన యువరాజు వదన మరసి
సంభ్రమాశ్చర్య పులకిత స్వాంతు డయ్యె. 85

"స్వామి యిది యేమి కడు నిశా సమయమందు
వచ్చి పిలిచిరి పనియేమి వచ్చె బాబు"
అనుచు ప్రశ్నించు ఛన్నున కాదరమున
వినిచె యువరాజు తన యాజ్ఞ వేగముగను. 86

నీకన్ని విషయములు నే
సాకల్యముగా వచింతు ఛన్నా యిదిగో
నా కొఱకు వెల్లి గుఱ్ఱము
తోకొని యిటు తెమ్ము చాలతొందర యని నన్. 87

జీవితంబెల్ల యువరాజు క్షేమమునకు
ధార వోసిన ఛన్నుడాదరముతో డ
రాజు కోరిన పాల సందరపు వన్నె
తురగమును తెచ్చె నును జీనుతో సమర్చి. 88

రాజు గుఱ్ఱము నెక్క రేరాజు తూర్పు
దిక్కు గిరి నెక్కి చూచిమోదించుచుండ
కులుకు నడినెత్తి పిల్లల ★ కోడి మిగుల
సోలి కలసెను వెన్నెల పాలలోన, 89

మహిని గ్రమ్మిన దుఃఖతమమ్ము తోల
ఱేడు వెడలెట వెన్నెల ఱేడు చూచి
దారి కన నీని తిమిరమ దమ్మడంచి
సాయ పడినాడు యువరాజు చంద్రమునకు. 90

సంత తానంద మోక్ష వేశ్మమును కనగ
నరుగు చున్నాడురాజు శ్వేతాశ్వమెక్కి
సన్నుతానంత జ్యోత్స్నాప్రసాదనమున
తనుపు చున్నాడు తారకా ధవుడు నాడు. 91

★ పిల్లలకోడి- కృత్తికా నక్షత్రము.

రాకుమారు నియాజ్ఞ శిరమున దాల్చి
అశ్వగమనమ్ముతో ఛన్నుఁ డరుగు దేర
స్వామిభక్తి పరాయణత్వమునఁ దనదు
వాని తిలకించి సృష్టియే భ్రమను వడియె. 93

జవముతో నట్లు రెండు యోజనము లరుగ
వాటముగ నున్న మామిడి తోట కెలన
పాము గతిసాగు ★ అనమా నదీమతల్లి
స్వాగతం బిచ్చె యువరాజ చంద్రమునకు. 94

ఆ నిగూఢ ప్రదేశమ్ము నరయగానె
శాక్యరాట్స్వాతి యశ్వరాజమును దిగ్గి
తిరుగులేనట్టి తన త్యాగ దీక్ష గూర్చి
స్పష్టమొనరించె నీరీతి ఛన్నునకును. 95

చిన్నప్పటి నుండియు నీ
కన్న కుమారకుని రీతిగా కడు ప్రేమన్
నన్ను గని మురియు చుండెడు
ఛన్నా! నీమేలు మరువ శక్యమె నాకున్. 96

కామ భోగోపలబ్ధ లోకమ్ము నడుమ
యిరుకు కొనిపోయి నన్ను నే నెరుగనట్టి

★ అనమానది కపిలవస్తు నకు నైరుతి దిశగా నాలుగు క్రోసుల దూరమున నున్నదట

సమయమందున వైరాగ్య సదన శోభ
చాటి చూపిన మార్గదర్శకుడ వీవు. 97

నరులు ముసల క యున్నట్టి నడికిరేయి
ప్రీతి ద్వైవార వచ్చితి వింత దవ్వు
నీ ఋణమ్ము ను దీర్పగా నేర నన్న
శ్రిత గుణాకార విజ్ఞాన చిత్త హార 98

జనకు డీమధ్య నాకు రాజ్యము నొసంగ
చూడ చున్నాడు తలపోయ చోద్యమగును
నరుల దుఃఖాశ్రుధారతో మడుగుచున్న
ధరణి పాలించు నట్టి మేదకుల తీరు. 99

తమపై తమ దీవనములు
క్రమముగ పనిచేయు నమచు కలలం గనుచున్
శమ యంత శ్శత్రువు లను
సమయించి జయమ్ము కాంచ జాలరు నేతల్. 100

కడగి ప్రాణుల జరరుజా గ్రసిత దీన
దశను తొలగించి నిత్య మోదము నొసంగ
జాలు వాడెవ్వడో వాడె జగతినేల
తగిన వాడన్యులెన్న చిత్తరువులన్న. 101

జర రుజా మృత్యు ఘోరసంగరము నడుమ
చివికి దురపిల్లు చున్నారు భువిని నరులు

కడగి తపమున లోకశోకము నడంచు
ధనము కొనివత్తు తెచ్చియిం దరకు నిత్తు. 102

అని సర్వజ్ఞు డనూన విస్మయముతో యానంద బాష్పాలతో
విని పించన్. విఱువెల్ల నీరయి మహోర్వీనాథ సూనుండు దా
నన వద్యంబగు ధర్మమార్గ గతుఁడై అత్యల్ప కాలమ్ములో
జనతా దుఃఖహరమ్ము చేయునను విశ్వాసమ్ము లో గల్గియున్. 103

బాల్య మాదిగ యీనాటి వఱకు తనను
గారవించుచు నున్న బంగారు తండ్రి
నేడు తన చేతి మీదుగా పాదడవుల
పాలఁ బడు నన్న సంతాప భరముతోడ. 104

''పతికె; ధన్నుడు ఓ బాబు తలచి చూడ
పెంచి చిలుకను పిల్లి కర్పించినట్లు
తండ్రితనయుల ప్రేమబంధనము త్రెంచి
నేను వని పాలఁజేయు చున్నాను నిన్ను. 105

పరుల దుఃఖాలు బాపుట కెరగి యెఁగి
వినుత భోగాలు నగ్గిలో విడచునట్టి
త్యాగ మూర్తులు నీకెనయైనవారు
లేరు యీనాడు ముందుండ బోరు తండ్రి. 106

నీగృహత్యాగ మాలించి నిలువ గలడె
ధరణిపై ప్రాణముల తోడ తండ్రిగారు

ఈ వియోగాగ్ని శిఖల దానెట్లు సైచు
పరమ సుకుమారి యగు దండపాణి తనయ. 107

తండ్రి ప్రణయాంక పాశ బంధన సుఖంబు
నోచు కొనలేని బిడ్డను చూచుకొనుచు
యెంతకాలము దరిలేని చింతతోడ
గాసి బడ వలెనా యశోధరా పవిత్రి. 108

నీవు రాజాధి రాజువై నిఖిల రాజ్య
శాసనోద్దండ పాండిత్య జలధి నడుమ
మమ్ము మూంచెత్తుదు వటన్న మమత పెంచు
కొన్న మాకింక దిక్కేమి యున్నదన్న" 109

వడకు చేతుల కన్నీరు తుడుచు కొనచు
ఛన్న డాడెడు పలుకులు విన్న జినుడు
మొదట చలియించు నెడదను కుదురు పరచి
నెమ్మె వది యుంచె తుది నిశ్చ యమ్ముగాను. 110

"స్వామి భక్తి పరాయణా వ్వన్న నీకు
జన్మ సార్థకమైనదీ క్షణము నందు
విన్న గవి నేనేర్పు కొన్నదొక్క
టున్న దది యేమొ తెలిపెద నన్న వినుము. 111

నేను రాజాధి రాజనై నిక్కువముగ
తమ్ము సుఖపెట్ట గలనని నమ్ముకొనిన

ప్రజల భవరోగ దుఃఖముత్ బాపలేక
కద్దె కాసించుట ది కృతఘ్నతయె సుమ్ము. 112

జ్ఞాన నే పూని భవరోగ దానవుని వ
ధించ గల కైదువులను సాధించి తెచ్చి
యిచ్చి నరజాతి కోమల హృదయ పీఠ
మెక్కి పాలింతు జగముల నిక్కువముగ. 113

మేను వడుగాక నా కృషి మానబోను
మారు మాటాడ కింటికి వారువమును
తీసుకొని వె ళ్ళుమని. చెప్పి తీసియొసగె
రాజలాంఛన ములనెల్ల రానుతుండు 114

వెమలి పులిరీతి లెన్నగా నమరి బెదరి
పారుచున్నట్టి తుమ్మెద బారువంటి
నెరి కురుల బట్టి పెరకేల ఛురికతీసి
తరుగు కొనియెను తృటిలో తధాగతుండు 115

బోయ వాడొక్క డాదారి బోవుచుండ
సాదరంబుగ జీరి పీతాంబరమును
వేగమున కట్టనిచ్చి యప్పేదవాని
వలువ నర్థించి దాల్చె నవ్యాజ ముగను 116

ధన్యుండా కృత్యముగవి
కన్నుంగవ నీర మొలుకగా జనె, జినదున్

తన్వాడు లెఱుగని గతినా
పన్నత్రిశార్ధ మరిగె భయదాటవికిన్. 117

సరవి నిదువది తొమ్మిదేండ్ల దుగుతరిని
విశ్వమానవ దుఃఖమ్ము వెడలజేయు
పథము నరయగ రాజ్యసంపదను కూడ
విడచి వెడలెను సిద్ధార్థుడ దవులకును 118



బుద్ధపురాణము

అన్వేషణపర్వము

విలాపము

పుత్త్రోదయోత్సవమ్ముల లోన జరిగెడు
        నృత్యగీతాదుల నెమ్మి నరసి
ప్రొద్దుపోయెడు దాక నిద్దుర రామిచే
        బడలికగా నట్టె పడకమీద
మాగన్ను విడియున్న మగువ యశోధరా
        సాధ్వీలో మాంద్యమ్ము సడలు రీతి
వైతాళి కావళి గీతి కాలాపన
        మ్ములు కోకిలారావ ములను గెలువ
సెజ్జనుండి లేచి పజ్జ పానుపు మీద
పవ్వళించి యుండు ప్రాణవిభుని
చరణములకు మ్రొక్క నరిగి నాథుని యందు
కాన లేక తలచె కమల వదన. 1

"ఏకారణమున నేటికో
భూకాంతుడు నేను నిద్రమనుగగ జనియెన్
నా కావరమ్ము గాక, యి
ట్లీ కన్నుల కింత మగత యేటికి చెప్పుమా?" 2

భారతీయాంగనామణి ప్రతిదినంబు
పతి పదాబ్జంబులంటకే పనిని చేయ

నొల్లి నానటి పొరపాటు వల్ల వాని
పరితపించె యశోధరా సుదతి మదిని. 3

స్వీయ కార్యము నెట్టులో చేసుకొనుచు
జాము ప్రొద్దెక్కినను పతి జాడ నంత
తెలియ రామిని లోలోన కళవళించి
పరిజనుల పంపె సర్వాంత పురిని దోఁచ. 4

పురము నందెందు యువరాజు నరయలేమి
పరిజనమ్ములు సంతాప భరితులగుచు
శాక్యరాజాధినేత దర్శనము చేసి
విన్నవించిరి మధ్యాహ్న వేళయందు. 5

యే నిమేషమ్ము నందైన యీ విపత్తు
తటము కాని వచ్చునని మది వెరచు చున్న
వృద్ధసమ్రాట్టు పిడుగుని విన్నలేక
గుండె స్తంభించి నట్లు కూర్చుండె. నంత. 6

తన్ను దడ రెంచి యువరాజు సాహసమ్ము
కన్నుగవ నీరమూరలుగా విన్నవించ
కొడుకు చేసిన పనివిని పురమితేడు
కడుపులో చేయి పెట్టిన కరణి గుమిలె. 7

సంతతి లేని చింత సహజమ్ముగ తీర సతీ వియోగమే
సంతమునూని నేవ తదనష్టము దాట ప్రియాత్మజుండు నే

చింతలు చేసినంత ధరణీంద్రుని జీవన భాగ్య సీమలో
చింతలు మేడ కట్టుట విచిత్రమె కో తలపోసి చూడగన్. 8

ఆ వార్తాశర మగ్ని జిహ్వ కలదై యత్యంత వేగమ్ముతో
వ్యాపం బిందెల తో వెసంగు లతికా పుంజాల మధ్యమ్మునన్
శ్రీ విస్ఫారిత ధర్మహర్మ్య గత యౌ సిద్ధార్థు నర్ధాంగిలో
తాపులె దప్పెడు కల్పనా గృహములన్ దగ్ధమ్ము జేసెన్ త్రుటిన్. 9

ఆ మధ్యాహ్నమునకు తన
స్వామిని దర్శించ లేక సతమతమగు నా
కోమల లతాంగి వార్తా
సామజ కరమందు చిక్కి చాల తపించెన్. 10

సహజ లావణ్య సుమము దుస్సహ కరాళ
కాల మహిషము నెత్తిపై రాలినట్లు
ధవుని త్యాగము వినిన యా తలిరుబోఁడి
సోలి మూర్ఛిల్లి నేలపై కూలిపోయె. 11

ఇరు గడల మున్న దాదులు
పరగున శైత్యోపకరణ సామాగ్రుల తో
పరి పరి విధముల సేవలు
నెరపినఁ దెలివొందె నంద నిమిషమ్ములకున్. 12

త్రొన్నన బోడి వ దంప డి
కన్నులలో నీర ములరగా గుములుచు న

ట్లున్న తరి పాల కొఱకై
చిన్నిసుతుం డేడ్వలేచి క్షీరము విడచున్. 13

ఏమీ సాధుడపూర్వత్యాగధనుఁడై యీనిత్య సౌభాగ్యమా
సీమన్ నన్నుత్యజించి పోయి జనఁగా చింతాప్రహారార్ద్రమ్మని
ష్కామప్రేమ ఫలమ్ము తెచ్చి యిడునా? సౌహార్ద చిత్తమ్ముతో
యేమో! యీ దురదృష్ట జీవిగతి యింకెట్లున్నదో దైవమా!. 14

అని చింతించుచు క్రమ్మర
వనజాయత నేత్ర ప్రాణ వల్లభు లీలల్
మననమ్ము సేయు చెటలో
నను కొన జొచ్చిన ది హృదయ మారాటపతన్. 15

లోకోత్తరంబౌ వశోక భాండము తోడ
మణి మాల నిడు నాటి మమత మరచి
తండ్రి చేసిన మహోద్దండ పరీక్షలో
విజయ మందిన నాటి వేడ్క మరచి
మధు రాతి మధుర మౌ మనవివాహము నాటి
సూత్రధారణలోని శోభ మరచి
వెలలేని నన వాటి తొలికూట ముల నాటి
ప్రణయామృతోక్తి సారమ్ము మరచి
సర్వము త్యజించి మానవ జాతి దుఃఖ
సాగరమ్ముల నింకింప జాలు యోగ

రాజ్యమును పొంద నేగిన పూజనీయ
పాదదాసిని నను వీడ భావ్యమగునె. 16

అనయమ్ము నీతపో వనములో శోధిని
చేబూని పరిశుద్ధి చేసి చేసి
మలిన మౌ నీకావి మడుగులు మడుగునం
దొప్పు మీా రెడు రీతి నుతికి యుతికి
సరి యైన వేళకు జపము చేసుకొనంగ
పరికరంబులు సిద్ధ పరచి పరచి
ఏపూట నోసుంత పాపాద వనములో
తిరిగి పండ్లాకులు తెచ్చి యిచ్చి
నీ పదాంబుజ సంసేవ నెరపి ధ్యాన
ధారణా దిక మహనీయ దర్శనంబు
చేసుకొనుచుండి జీవిత శేషమెల్ల
తనిసి యుందును నను వీడ దగునె నాథ 17

భయ దాటవుల వెంట పయనించుచో సింహ
శార్దూల ములకాలి జాడల రసి
పొదరిండ్ల మధ్యగా పోవుచుండెడు వేళ
కొండనా గములుండు గుట్టు తెలిసి
ముళ్ళ కంపలదారి వెళ్ళగా వలయుచో
పదములు మెగాల్ల యొదిగి పెట్టి
సెల యేరుల నుదాటి చేరవచ్చిన చోట
కాష్టంబుతో లోతు కాంచి చూచి

చెప్పుకొన రాని యాకటి చిచ్చువలన
పచ్చికాయలు మెసవగా వలసి నపుడు
పచ్చు పుచ్చులు కలవేమొ విచ్చి చూచి
మేగు చుండుము నా హృదయేశ సీవు 18

పురుషులౌటను మది కోర్కె పొడమగానె
గేహమును వీడిపోయి నా రూహ కొలది
పడతినగు నేను మీవలె వెడలియున్న
ఆదరించునె లోక మర్యాద నన్ను. 19

మానవ లోకదుఃఖమయ మార్గమునే పరిశుద్ధి చేయగా
పూనిన త్యాగమూర్తివి ప్రభూ? భవదీయ పదాబ్జ నిర్మల
ధ్యాన సుధారసంబు నను ధన్య చరిత్రను చేయలేదె? నా
మానవ జన్మమింక పరమార్థ గతిన్ నడిపించ దా ప్రభూ? 20

జలధి వలయిత మగు ధరా చక్రమందు
పాటి జీవుల దుఃఖాల కోటలెల్ల
కుల్లద్రోయుచు నీ వేలుకొనిననాడు
నాకు నీసీమలో పాలు లేకపోదు 21

ఎరుక పరచిన యనురాగ భరిత నగుటి
వెంట చనుదెంచి మీ తపో విఘ్నమునకు
దారి తీయుదు నను కొని నాదు కాని
సాధ్వి హృదయంబు తెలుసుకో జాలరైరి 22

ప్రాణి లోకపు సౌభాగ్య భాగ్యమునకు
స్వీయ సౌభాగ్యమును తృణ ప్రాయముగను
మీవిధంబున విడచిన భూవరులను
నాడు నేడును యిక ముందు చూడగలమె! 23

తాము విడచిన భోగ సంతతిని నేను
పులుము కొనుచుందునని మదితలతు రేమొ
జీవితేశ్వర నీపాద చింత తక్క
నొల్ల నన్యము నా మాట పొల్లు కాదు 24

తిరిగి యే నాటికైన యీ దీనురాలి
మీద దయ పుట్టి వచ్చిన యీ దరిద్ర
జీవితమ్మును సఫలము చేసు కొందు
సత్య వచనమ్ము లివ్వి నీ చరణ మాన 25

నాకు నమ్మక మున్నదీ లోకమందు
మీ పవిత్రోక్తి భవ రోగ తాప మణచి
నిర్వికార ప్రబోధిత నిరుపమాన
శాంతి రాజ్యము నెలకొల్ప జాలుననుచు. 26

అని;యశోధర విరతమ్ము మనము నందు
వినుతి చేయుచు పతిపాద వనజములను
తత్ప్రసాదోపలబ్ధుడౌ తనయు పోష
ణమున గడపుచు నుండెను దినములొగిని 27

ఇలువెడలి యున్న తనయుని
పలుకులు సారథి వచించ వసుధేశుడు లో
కళత వడి మెల్ల మెల్లన
తెలివొందెను రాజ్యమేలు ధీనిధి యగుటన్. 28

తనయుం డే వాడైనను
జనతా భవరోగ హర ప్రశస్తౌషధమున్
గొనివచ్చి మిగుల ముందుగ
తనచే ద్రావించు ననుచు ధైర్యము పొందెన్. 29

పురజనులను కొని రీ గతి
పరమాత్ముడు గౌతముండు ప్రత్యక్షముగా
వరమోక్ష మార్గమును గని
మరలి వచ్చి చూపగలడు మన కందర కున్. 30

అన్వేషణము

కపిల వస్తు పురిని గల జను లీ రీతి
తలచు చుండ నడవి దారి (బట్టి
సాగి పోవు చుండె సర్వార్థ సిద్ధుండు
ముక్తి కాంత నరయు మోహము నను 31

త త హంస తూలికా తల్పాన పవళించు
నృపసూతి నేలపై నిదుర చెంది
హొం బట్టు పుట్టంబు లొగి ధరిం చెడు భోగి
చిరుగు గుడ్డలు కట్టి చింత పడక

చవులూరు పంచభక్ష్యములు మెక్కెడు తేడు
టుమతనే దుంపలో నమిలిమ్రింగి
బంగారు పాత్రలో పాలు త్రాగెడు మేటి
వాగు నీరము కేల త్రాగి తనిసి
కుడుచు చోట పండు కొనక పండినచోట
కుడువ బోక గిరుల నడవులెన్నొ
దాటిపోయె మోక్ష ధామమార్గము జూడ
వలయు నన్న దీక్ష వదల కరుగు 32

తాను మెట్టిన పల్లె పత్తనము లందు
వెలయు విజ్ఞాన తేజులఁ గలసి కొనుచు
వారు కావించు మోక్ష విచారణమున
తనివి చెందక ముందుకు తరలిపోవు 33

శాక్య - పద్మలు

బాట యందలి సెలయేటి పట్టు నందు
వెలయు మునిపల్లె యందలి వేదవిదులు
వేద శాస్త్ర పురాణ సంవాదనములు
సలుపుచో వారిలోపల కలసె తొలుత. 34

కమల నయనుడు చంద్ర సంకాశ తనుఁడు
సన్నుతాకారుడతుల ప్రసన్నవదనుఁ
డైన గౌతము దర్శనం బబ్బగానె
స్వాగతం బిత్తు రతడెందు చనిన ప్రజలు. 35

ఆముని పల్లెయందు వీన యాంచిత రీతిని భక్తియుక్తలౌ
భూమిసురాంగనామణుల పూర్వ గుణాఢ్యలు. శాక్య. పద్మ. యన్
భామినులాదరించి బహు భంగుల గొల్చిరి గౌతముండు వి
ద్యా మహిమంబులన్ తనివి నందక సాగెను మోక్ష కామియై. 36

రౌవతుడు

వైశాలీనగర ప్రధాన పథిశా భవ్యాత్మ దేశీర త
ద్దేశీయుండగు రౌవతుండను మహా దివ్యర్షి సర్వజ్ఞ ను
ద్దేశంబుల్ విని సమ్మదాశ్రువులతో దీవించె నమ్మౌని సం
దేశంబుల్ వినుచున్ జినుండు గడపెన్ పూరార్ధ మాసంబటన్. 37

రౌవతుని యాశ్రమంబున
దేవశలం దనియుజేయు తెరగులవెన్నో
భావించి ముక్తి నొసగగ
లేవని నిర్ణయమొనర్చి లేచి పథికుడై, 38

ఆరాదకాముడు

ఆప్రాంత వాసియౌ ఆరాడ కామాఖ్యుఁ
బరగు పండితుడు సంప్రాప్త యశుడు
యోగ శాస్త్రములో మహోద్దండుడని విని
దర్శించగా మహోత్కంఠ పొడమ
శ్రమ లెక్కగొనక దుర్గమ కాననము దాటి
కతిపయ దినముల కతుల భక్తి
దర్శించి సువ్రతోత్తముఁలైన యాతని

శిష్య వర్గమ్ములో చేరి దీక్ష

మీఱ షడ్దర్శనములలో ధీరులైన
సాటి భ్రాతృల నెల్లర దాటిపోయి
గురువరేణ్యుని హృదయ నిగూఢ శక్తు
లన్నియు గ్రహించె గౌతము డద్భుతముగ. 39

ఇల్లు వాకిలి విడనాడి యేండ్ల కొలది
సమయమున నుండి యోగశాస్త్రము పఠించు
వారి నెల్లర మొన మొన్న వచ్చినట్టి
గౌతముడు మీరి యుండుట గాంచి గురువు. 40

ఇత డెవరో మహనీయుడు
క్షితిపై జని యించినట్టి శ్రీహరి యేమో
గత మేల నేడె యీతని
స్థితి గతు లెరిగెద నటంచు చింతించి మదిన్. 41

ఆదరమునఁ జీరి యారాడ కాముడు
గారవమ్ము మీఱ కౌగలించి
నీప్రభావ మెన్న నిస్తుల మైయుండె
తనయ నీచరిత్ర విన దలంతు. 42

నావుడు సర్వజ్ఞుడు తన
జీవిత చరితమ్ము తెలిపి క్షవతిలయములో
చావుం బుట్టుక లంటని
త్రోవజను రహస్య మెరుగుడురె మీరనినన్. 43

సర్వజ్ఞుని సంప్రశ్నము
నిర్విణ్ణుని చేయగురువు నిరుపమ దీక్షా
ధూర్వహ యిది నాచేయిక
నిర్వహించ బడుట కల్ల నిజమెట్లనినన్. 44

జగతిలో గల సర్వ జంతు సంచయములో
నరులుత్తముల రట్టి నరుల కన్న
పండితుల్ శ్రేష్టులు పండితావళి కన్న
యోగీశ్వరులు ఘనుల్యోగులందు
సిద్ధులున్నతులట్టి సిద్ధపురుషులకన్న
త్రిదశులు ధన్యులా త్రిదశులందు
కమల జన్ముడు మేటి కమల జన్ముని కన్న
శంకరు డత్యంత నన్నుతుండు

శంకరుని కన్న పూజ్యుడౌ జలజ నాభు
డధిపుడై యుండుగాని వీరందరికిని
జీవితముల ప్రమాణముల్ చెప్పబడియె
నన్నమము బోటివారల నెన్నదరమె 45

కావున నీవీ కార్యము
జీవితమున సాధనమ్ము చేసిన యెడలన్
నావంటి వాని మరువక
రావలయు కుమార వచ్చి రక్షింపవలెన్. 46

ఆదరమ్ము మీఱ అనారాడ కాముడు
మగుడ రమ్మటంచు మరల మరల
వేడి సెలవొసంగ విశ్వ మానవదుఃఖ
హారకుండు మగధ దారినరిగె. 47

రుద్రకుడు

మగధ సామ్రాజ్య లక్ష్మికి మకుట మైన
రాజ గృహ పట్టణము చేరు రాచబాట
పట్టి పోవుచు పండిత ప్రముఖుడైన
రుద్రకాహ్వయు దర్శించె భద్రమూర్తి 48

రాగ మడర నవ్విరాగి యేతెంచిన
శాక్య మునిని చాల సత్కరించి
అతని జ్ఞాన తేజ మరసి నెమ్మనమునం
దబ్బురంబు చెందుటరసి జిమడు. 49

స్వామీ మీకు సమానుఁడు
భూమీ వలయంబునందు పొడచూపరటం
చే మేము వినుటచే మీ
సామీప్యము చేరినాడ సుగుణోపేతా ! 50

జగతి యందున్న ప్రాణి సంచయము చావు
పుట్టుకల బోనులో బడి కొట్టుకొనుట
మాను పగజాలు పరమ నిర్వాణ పథము
చేరగల తీరెఱింగిన చెప్పుడయ్య ? 51

అనిన; రుద్రుఁడు స్వామి గ్రంథానుభవమె
కాని; స్వీయానుభవమింత కాన నేను
కొలను నందున్న బత్తె కొమ్ములను చూచి
బేర మాడిన యట్లు నాతీరులుండు. 52

తాము నిర్వాణ మార్గ సందర్శనమ్ము
చేయఁగలరని నామది చెప్పుచుండె
తిరిగి యెపుడైన యింటికి మరలు నపుడు
ఇటకు దయచేసి దర్శనమిండు కృపను. 53

అనుటయు గౌతముం డచ్చోట విడనాడి
మరికొన్ని దినములు తిరిగి తిరిగి
రాజ గృహ సమీప రత్నశైలము చేరి
యోగసాధన చేయుచున్నతరిని
ప్రజలీతడెవ్వరో పరమ యోగీంద్రుఁడు
మన రత్నగిరిమీద మసలుచుండె
నరయగా నెంతయో తరుణ దీక్షని గన్న
తలిదండ్రు లెంతయో ధన్యతములు

సురలలో గాక యింతటి సురుచిర ప్ర
శాంత తేజస్వి యుండునే జగతి యందు
భయము చెందడు తొణకడు భయదవిపిన
భూములందుండు మృగముల పొలకువగని. 54

ఆయా సమయమ్ముల గిరి
చాయకు వనిమీద బోవు జనముల పారా
ప్యాయతతో సుగతుని గని
కాయో పండో యొసంగ గడగిరి భక్తిన్. 55

అనాధ

పేద బాలుఁడొకడు మోదమ్ముతో నాట
లాడు కొనుచు తిరుగు తోడివారి
వెంట నేగుచున్న వేళ త్రొక్కఁబడి
వ్యాళమొండు వాని కాలుకరచె. 56

క్రూర వ్యాళ భయంబున
నోరారగ యరచి నోట నురగలు వెడలం
గా రక్షకొఱకు వెజ్జును
జేరుచు జనయిత్రి యొడిని జీవము విడిచెన్. 57

ఆసలె దిక్కులేక నుసలుచున్న యనాధ
ప్రాణమైన సుతుడు మేను దొరగ
నేడ్పుచుండ చేరి రిరుగు పొరుగుల వారు
కారణం బెరింగి యూరడించ. 58

వారిలోన నొక్క ధీరుడు గిరికంద
రమున తప మొనర్చు రాజయోగి
దయ వహించెనేని తనయుని బ్రతికించు
వేగ వెడలి వాని వేడుమనిన. 59

కొండంత యాశ మదిలో
నిండుకొనన్ లేచి యనద నిర్జీవితుడై
యుండిన కుమారుతో మల
దండకు జని గౌతమునకు దండంబిడుచున్. 60

తన దీన చరిత మంతయు
వినిపించి కుమారు కావవే మహితాత్మా.
యని విలపించు ననాథను
కనుగొని గౌతముడు పరమ కరుణాన్వితుడై. 61

కాంతా నీ తనయుని బ్రతి
కింతును నాచెంత విడచి క్లేశపడక యీ
ప్రాంత నగరమున నే సీ
మంతిని నోయవలు కోరి మాకొసగవలెన్. 62

పిడికెడైనను చాలునో పడతి, కాని;
మృత్యు శోకంబెరుంగని మెలత యింట
లభ్య పడవలె నవి యితరంబులైన
ఆయువు నొసంగ గల పని చేయలేవు. 63

వల్లె యని లేమ వెడలి యిల్లిల్లు వరుస
తిరుగ జొచ్చెను యవల నర్థించు కొనుచు
కాని యొక చిక్కు వచ్చె నెక్కడకు జనిన
మరణ శోకంబు నెరుగని తరుణి లేదు! 64

ఏడాది కాలేదు తోడబుట్టువు పోయి
మాయింట నని కుందు మగువ యొకతె
చెట్టంత కొడుకును మట్టిపాల్జేసు కొ
న్నానమ్మ యని యేడ్చు భామ యొకతె
ఊరంత ఋణము మాకొనగి స్వర్గము చేరె
మామామ గారను లేమ యొకతె
కడిపెడు బిడ్డల కని చంపుకొని వట్టి
మోడైతి ననియేడ్చు ముగుదయొకతె

ధవుని కోల్పోయి దురపిల్లు తరుణి యొకతె
కాగ; పురమెల్ల తిరుగ యెక్కడను కూడ
చావుగోడు నెరుంగని చానయిల్లు
కానరాదయ్యె ననదకు కలికమునకు. 65

తరుణి తన యత్నమిట్లు వ్యర్థమ్ముకాగ
విసిగి వేసారి వెండియు వెదలివచ్చి
తాను కని విని నట్టి చిత్రమ్ము నెల్ల
విన్నవించిన జినుడు ప్రసన్నుడగుచు. 66

"అమ్మా తిలకించితె ? లో
కమ్మున మృత శోక నరక గతికిం గురికా
కిమ్మహి నెవ్వరు నుండరు
సుమ్మీ ! యిది నీవు నేడు చూచుట కొఱకై. 67

అనిదినాడ నిన్ను జననీ జగమ్ములో
మృతజనుండు మగుడ బ్రతికిలేచు
ననుట కల్ల యిది రహస్యమ్ము కాదమ్మ
స్వానుభవమె నిఖిల మానవులకు 68

జర రుజాఘోర మృత్యు సంగరము నడుమ
చిక్కి యల్లాడి కాపాడు దిక్కులేని
జనుల దుర్గతి బాపెడు సరణిఁదెలియ
జేయు చున్నాడ తపమునే నీయెడజుమి. 69

సుగతుడాడిన పలుకుల మ్మగువ మదికి
శాంతి చేకూర్చ మృత సుత సంస్క్రియలను
చేయ కొనిపోయె గుండెలు జాఱు కాగ
ఖేదమయమైన లోక మర్యాద నెరిగి. 70

యజ్ఞము

మరికొన్ని దినము లేగిన
తరువాత జినుండు కొండదారి నరుగుచున్
గొఱియల మేకల గుంపుల
త్వరిత గతిని తోలు గొల్ల వాండ్రను గాంచెన్. 71

నెట్టుకొని కాయు యెండలో నట్టడవిని
పరుగు లెత్తింతు రిపుడేమి పనియటంచు
పృచ్ఛ జేసిన సుగతుని వింతరీతి
నరిసి తెలిపిరి తామేగు నట్టి పనిని. 72

మీరెఱుంగరె మా బింబిసార సార్వ
భౌములొనరించు యజ్ఞ సంభారములకు
ఆజ్ఞ యొసగిరి మేకల నందజేయ
వారి యాజ్ఞను మీఱ నెవ్వారి తరము. 73

వారి మాటలు విని నీరైన డెందమం
దౌర రాజన్యులే ఘోర హింస
కొడిగట్టుచున్నచో షడమిలో జనులెల్ల
కృపణులై పాప పంకిలములైన
పనియెట్లు మానుదు రనియెంచి మందలో
కుంటుచు నేగెడు గొఱ్ఱెపిల్ల
దురవస్త కని మది కరుగ నార్ద్రతి దాని
మూపుపై నిడుకొని మోసు కొనుచు

మ్మంద వెనువెంట నరిగెడు మహిత తేజు
నరసి పౌరులు తనవెంట నరుగు దేర
రాజ గృహ పట్టణము నందు రాజుచేయు
యజ్ఞశాలను జొచ్చె సర్వజ్ఞు డొగిని. 74

పరమేశ్వరుడో హరియో
నర రూపము దాల్చి వచ్చె నాడింతియ గా
కరయ నిటువంటి తేజము
నరులందరు దనుచు జనులు నమ్ర హృదయులై 75

ఈ బింబిసారుడు శిశునాగవంశజుడు. ఇతడు క్రీ. పూ. 582 మొదలు 554 వఱకు మగధ రాజ్యమేలెను.

వెరగు పడుచుండ సుగతుడు
పరగున జని యాజ్ఞికుల ప్రసంగమ్ములలో
వరణు నృపు నరసి క్రేవను
వరకంబడనున్న పశుగణము నరయగనే. 76

చక చక నడచుచు నవ్వే
దికపై కరుదెంచుచున్న తేజస్విని యా
జ్ఞికులరసి చేష్టలుడుగగ
ప్రకటముగా పలికె శాక్యపతి పుత్రుడిటుల్. 77

"ఓరాజన్య కులావతంస తగునే హోమాగ్ని గుండమ్ములో
నోరేలేని ప్రశాంత జీవితము లెన్నోగిట్టె నీపాటికి
గోరప్రక్రియ చేత తృప్తిపడగా కుక్షింభరుల్ వేలుపుల్
గారేనాటికి దీనజీవన శుభాకాంక్షారతిన్ బూనుమా! 78

బాడబులార! మీహృదయ పద్మములింత కఠోరమైనవా
వాడిక రాసి బూని తలవంచిన మేకల వేడినెత్తురుల్
తోడి మహాగ్ని గుండమున త్రోయగ దైవము సంతసించునా?
వేడిన కోర్కెతీర్చి పృధివీ వలయమ్మున శాంతినిచ్చునా? 79

నాయనలార! మీయెదల నమ్మడొకింత సమస్త సృష్టిలో
తీయని దొక్కటే కద,యదేమన? ప్రాణము యట్టిప్రాణమున్
తీయ గడంగు వారలకు దేవతలెట్లు ప్రసన్నులౌదురో
న్యాయ విశాలదృష్టి గణనంబొనరించిన మీకు తోచదా! 80

భూభృతి నబ్బు భోగముల తన్విని చెందక స్వర్గసీమలో
చేరి యపూర్వ సౌఖ్యములచే నలరారెడు నందనమ్ములో
కూరిమి వేల్పుటింతులను కూడి రమించెదమన్న భ్రాంతిలో
కూరుకుపోయి కుత్తుకలు కోయుటకున్ వెనుదీయరక్కటా. 81

లంచములిచ్చి దేవతల రంజిల జేయదమన్న భావమే
వంచనకాదె ? దేవతల వంటి మహాత్ములు లంచగొండులై
యెంచక పాపపుణ్యముల నేడెర తీరుపు లిత్తురేని యీ
కొంచెముపాటి ధర్మములు కూడ నశించవె ? భూతధాత్రిపై ! 82

వేలుపులేలు లోకమును వెఱ్ఱిభ్రమన్ డగజారిపోయి క్ష్మా !
పాలురె స్వీయరాజ్యముల పాపమయంబులు చేయుచుండిరా
వేలుపు సీమ కన్న పదివేల మడుంగులు సుప్రశాంతితో
యేలగవచ్చు లోక మవనీంద్రుల హింసను కేలబూనినన్. 83

వెడను తెగగోసి వైచిన మేక నొక్క-
దానినైనను బ్రతికించలేని వాడు
కంటి కగుపించనట్టి లోకముల జేర
జాల గలిగిన మహిమలే సరణి కలుగు. 84

మూగ జీవుల జంపెడు యాగమందు
రక్తపంకిలమైన కరమ్ము నెత్తి
ముక్తికాంతామణీ మూర్ధమును స్పృశించ
సాధ్యమగు నొక్కొ తలపోయ జనులకిలను. 85

ఆశత పూర్ణచంద్ర నిభుడై వెలుగొందు ప్రశాంతమూర్తి వి
ఖ్యాత మనోహరోక్తుల కహర్పతి తేజుడు బింబిసారుడే
చేతము పొందు కుందుచు నచేతనుడై తన చేష్టలెంతయో
పాతక మన్న శ్రీఘనుని పాదములంటి నమస్కరించుచున్. 86

"ఓదయ నీయమూర్తి భవదున్నత కీర్తి సుధారసమ్ము నం
దీదిన నాహృదబ్జమున నెప్పుడు త్వత్పద పూజఁజేతు మీ
కేది యభీష్టమో తెలుపు డెట్టిదియైన నొసంగి దుష్క్రియా
ఖేద బిలాంత రాళతిమికిన్ బలిగాక తరించనెంచెదన్" 87

వాడిన మోముదమ్ముల వివర్ణములే తమ చింతదెల్పగా
బాడబులట్టిలేచి, తమభావములెల్ల త్యజించి వైచి, మో
మోడక శాక్య సింహు పదముల్ స్పృశియించి, నమస్కరించుచున్
వేడిరి స్వీయ చిత్త పరివేదన బాపెడు త్రోవ జూపగా. 88

ఆదరణీయమైన వినయార్ద్ర వచస్సుల వారివారిని
ర్వేదన లెల్లబాపి పృధివీవరునిం గని నాయెడందలో
లేదొక కోర్కెయైనను నరేయిటు చేయుము దీక్షనూని, నీ
వీధర యందహింసను రహిన్ వెలయించుము సంతసించెదన్. 89

భూత దయా పరతంత్రత
చే తనవులు పూతమగును క్షితినన్యములౌ
కాతర కార్యములీ నర
జాతికి శుభమీయనేర జాలవు రాజా! 90

భవ మహారోగ సంతాప భరితులైన
నరులు తరయించు మార్గము నరయుకొఱకు
తిరిగి విసిగితి నిక తపోదీక్ష బూనఁ
దలచినానని సుగతుడు తరలుచుండ. 91

కాళుల స్పృశియించుచు నర
పాలుడు "దేవా! తపస్సు ఫలియించగనే
మీ లలిత పాద దర్శన
లాలసతో నుందు నిటకు రావలయు జుడీ. 92

అనెదు, బింబిసారు నాదర దృష్టితో
గాంచి సుగతు డేగ నెంచుతరిని
బ్రహ్మ పథముగోరు బ్రాహ్మణు లేవురు
వేడి జినుని వెంట వెడలిరపుడు. 93

భద్రజితుండును బాష్ప దశ్వజితుండు
కౌండిన్యుడును శుభాకారుడగుచు
వెనగు మహానాము డసమాన దీక్షతో
తనవెంట నేతేర తరలి జినుడు
వరదయాశీర్ష పర్వతముపై కొన్నాళ్ళు
జపతపానుష్ఠాన సరణి తేలి
చిత్తశాంతి యొకింత చేకూర కుండిన
యడవి కొండలదారి నరిగియరిగి

భయద శార్దూలములు కంటబడిన కూడ
చలనమెరుగని తీవ్రదీక్షను వహించి
సాగిపోవుచు నొకకొండ చరియ నొరసి
పాఱునైరంజరా నదీ తీర మరసె. 94

తపస్సు

ఊరు బిల్వాఖ్య నొక పల్లెటూరు నదిని
చేరియున్నది క్రోసెడు దూరమందు
విడిసియుండెద రట నట వికజనంబు
ఆలమందలె తమకు స్థిరాస్తి కాగ 95

వనఫలమ్ముల నాదిలో దినుచు పిదప
పవన పర్ణాంబు భక్షణ వలన దనిసి
క్రమము గా గాలి నీరు మాత్రమున తనువు
నిలుచు రీతిని సుగతుండు పలిపెతము. 96

పవలు రేలను భేదమేర్పరు పరాని
తీరుగా ధ్యాన ధారణాదిక మొకింత
పడల నీయని మునిరాజ చంద్రు నరసి
వెరగు చెందుచు నుండిరా నిప్రవరులు. 97
ఆ కఠోర దీక్ష యందున్న గౌత ముం
గనిన వారు పోల్చుకొనగ లేరు
సడలిపోవు చున్న జవసత్వముల నైన
నరకు సేయడయ్యె సౌమ్య మూర్తి. 9

తాళ పముల నించుక
తిల్లి యెఱుంగ డెట్టి వేళలయందున్
తమున నైన తనకి
యాతన లేమిటి కటంచు ననుకొన డెపుడున్. 99

ఘోరతరం బగు తపమీ
రున సాగించు బుద్ధదేవుడు వినెనా
రి నరుగు వారెవరో
రవమున వీణమీటి గానము సేయన్. 100

వీణా రావములో
త మర్యాద కొంత చిత్రముగా సం
త మైదర బిగిం నకు
వజూపు తీరు లేవొ తోపించె మదిన్. 101

కి తంత్రు లిరుగడ వదులు నడుమ
వుగా నుండి గానంబు వెలితినిచ్చె.
వు సడలిన వానికీ ధరణియందు
97 తాశయ ఫలసిద్ధి చెందనట్లు 102

ధారణ యోగసాధన ప్రధాన
శుష్కోపవాస న ఘటన లేదు
98 వు దొరగిన యీజీవితమ్ము నందు
నిర్వాణ పథమును కానగలమె. 103

తనువు కొన్నాళ్ళు వాయు భక్షణము వలన
నిలుపదగు వెష్టా లోనిగాలులు నశించు
పిదప దేహంబు తన పని వదలిపెట్టి
మట్టిపాలైన సాధించు నట్టిదేది ? 104

కానవచ్చుచు నుండె నాకమలముందు
వనజ మాకులు రాల్చి వెంబడి చిగుర్చు
కాని ప్రాణంబు దొరగిన మేమనందు
తిరిగి జీవమ్ము వోసిన ధీరులేరి. 105

ఆరేండ్ల ఘోర తపమున
కోరిక సఫలంబుగా మికుందుచు జినుడీ
తీరున తలపోయగ న
య్యూరను బిల్వమందు జరిగె నొకవింత యిటుల్. 106

సుజాత

గ్రామమునకు పెద్దకాపు భార్య సుజాత
దాన మాం శీల జ్ఞానరాశి
పల్లెటూరి పేదవారికి తల్లిగా
రాణకెక్కినట్టి రమ్యచరిత. 107

ఆకలితో నెవ్వరైన నాపల్లెలో
పస్తున్న నోర్వని పరమసాధ్వి
యే పేదవారింటి కేనిబంధువులేగ
తనయింట తినిపించు తలిరుబోడి

పదిమంది బిడ్డల బ్రతికించు కొసలేని
వారిని పోషించు పావనాత్మ
పల్లెలో ప్రభవించు పసిపాపలకు పెక్కు
కానుక లొసగెడు క్రమభావ

ఒకరి నాదరించి యొకరిని నిరసించు
పక్షపాతబుద్ధి కుక్షియందు
చేరనీయనట్టి ధీర సుందరహాస
వదన యా సుజాత సదయ హృదయ. 108

ఆమె నిజాధినాథుడు మహా ధనవంతుల రీతి లేశమున్
సోమరిపోతు గాక పరిశుద్ధ కృషింబచరించి సర్వదా.
భూమిని దున్ని దీనజన పోషణకున్ వెనుదీయ డాత్మలో
శ్రీ మహిళా మనోహరుని చింతనచేయు నశేష భక్తితోన్. 109

వారినిలయ మతుల వైభవాగారమై
వెలసి సుతులు లేని వెలితిజూపు
తలిరుమ్రాకు లెంత విలసిల్లు చున్నను
ఫలము లేక తృప్తి పరుపనట్లు. 110

కోరిక లీరిక లెత్తగ
వారెన్నోయేండ్లు పుత్ర వాంఛారతితో
పేరెన్నిక గాంచిన బృం
దారక వ్రతముల నొనర్చి తనియక యుండన్. 111

క్రిందపేడు ఆలమందలవన వీధి
మేపుకొనగ జనిన గోపకాళి
మాధవుండు వచ్చి మఱ్ఱివృక్షము క్రింద
వెలయుచుండె ననెడు వింతవార్త 112

విని సుజాత యింటి పనిచేయు రాధతో
కూడి వచ్చి మ్రొక్కి వేడుకొనియె
స్వామి నాకు పుత్ర సంతతి కలిగిన
పాయసము నొసంగి ప్రస్తుతింతు, 113

అని; శుభాత్మ యెడద ననుకొనినదేకాని
బాహ్య దృష్టిలేని పరమమౌని
విని యెఱుంగడామె వింత కాంక్షితమును
కని యెఱుంగడతని గమనమైన. 114

ఆసుజాత యట్టులవిని యేడాదికే
కడుపుపండి ముద్దుకొడుకు పుట్టె
కొడుకుతోడ నెల్ల కోరిక లీడేర
పరవశంబు చెందె పడతి మిన్న. 115

తనకు పాలొసంగ దగిన నూఱావుల
పాలుతీసి యొక్క పాడియావు
తక్కనున్న వాని ద్రావించ పాలనే
కమనిలిచె నొక్క కపిలగోవు. 116

కపిల గోవు కొంత కాలము పాలనే
త్రాగుచుండు కతనఁ దావులీను
పాలనొసగ వేగ పాయసమ్మును వండి
మొ్రొక్కు తీర్చ వచ్చె ముద్దరాలు. 117
ఆ సుజాత పాయసాన్నము గొనివచ్చె
గౌతముండు నపుడె కనులు విచ్చె
ప్రభువు కనులు విచ్చె బ్రతుకే తరించిన
దని సుజాత మ్రొక్కి వినిచె నిట్లు. 118
"స్వామి త్వత్కృపా ప్రసాద సంలబ్ధిచే
కడుపుపండె నాకు కొడుకుకలిగె
మున్నువచ్చి నేను విన్నవించిన పాయ
సమ్ము దీని నందుకొమ్ము దేవ. 1
అని; సుజాత పాయసాన్నంబు నందీయ
గౌతముండు తృప్తిగా భుజించు
టెరిగి వేచియున్న యేవురు శిష్యులు
చీదరించుకొనిరి చిత్తములను. 120

సుజాత తన నూరావుల పాలు తీసి తొంబది తొమ్మిది యావుల కాపాలు పోయించును. మరునాడా తొంబది తొమ్మిది యావుల పాలుపితికి తొంబది ఎనిమిదింటికి పోయించును. అట్లు దినమున కొక్కొక్క ఆవు తగ్గుచుండగా కొంతకాలమునకు మిగిలిన కడపటియావు చిరకాలము పాలనే త్రావు చుండుట వలన మధురాతి మధురమైన పాలొసగుచుండును. ఆ యావుపాలతో వండిన పాయసమును తెచ్చి బుద్ధభగవానునకు సమర్పించుకొనినది.

పల్లెటూరి శూద్రి పడతి యొసంగిన
పాయసమ్ము తినిన భ్రష్టుడితడు
ఇతని నమ్మి చెడితి మింతకాలము యిట్టి
పొట్టకూటి వాని పొత్తదేల. 121

ఈమునినిక సేవించిన
భూమి సురత్వమ్ము తొలగిపోవును మనలో
నేమము సడలిన మౌనులు
కాముకులై చెడుట పెక్కుకథల జదువమే. 122

ఆ నిర్ణయమున శిష్యులు
కానన మార్గమున బోవ గౌతముఁ డటనే
మానసిక శాంతి సుధలో
పూనెను యోచించ మోక్షభూతిని పొందన్. 123

గౌతముడు బుద్ధుడగుట

చిరతపో భూమియగు మఱ్ఱిచెట్టు విడచి
ఊరు బిల్వంబు దెస నదీ తీరమందు
రమ్యమగు బోధివృక్ష మూలమున జేరి
స్థిమిత పద్మాననస్థుడై దీక్షనూనె. 124

అది సుగతుని యిరువది యె
న్మిది రోజుల నిష్ఠ హృదయ నీరేజము లో
పిదిలెడు జ్ఞాన దళమ్ములు
పదముల నిర్వాణసార సౌరభ మురలెన్. 125

నిరతిశయ భవ జలధి నంతరణమునకు
సాధనము తోచినట్లుగా శాక్యమునికి
దీర్ఘతరమైన అజ్ఞాన తిమిరములను
త్రోసివేయుచు పూర్ణచంద్రుడు జనించె. 126

క్షితిని పాలించు సర్వార్థ సిద్ధిరాజు
గౌతముండయ్యె లోకశోకము హరించ
లోక శోకాంత మార్గావ లోకనమున
బుద్ధుడయ్యెను జ్ఞాన సముద్రుడయ్యె. 127

నిండు వైశాఖ పూర్ణిమా నిశిని లోక
తాప మణగించ జాలిసుధాంశుడుండ
పండువెన్నెల పుక్కిట బట్టి నట్టి
దివ్య తేజమ్ముతో బుద్ధదేవుడుండె. 128

భువన శాంత్యైక విజ్ఞాన పుంజమెల్ల
ముద్దయై వచ్చి లోక సమ్మోహనముగ
స్వామి శీర్షాగ్రమందలి జడల నడుమ
చంద్ర బింబాకృతిని వింత చక్రమయ్యె. 129

తేజశ్చక్రమ్మును గని
భూజముపైగల శకుంతములు తక్షణమే
వ్యాజముగ స్వామి తలపై
పూజాతత్పరత నెగసి మోదము చాటెన్. 130

ఘోరంబగు భవసాగర
తీరంబును గనిన బుద్ధదేవుని గొలువన్
నైరం జరాస్రవంతీ
నీరంబొక గడియసేపు నిలిచి తరించెన్. 131

మన్మథ పరాజయము

ఆమరు దినమున బుద్ధుడు
భూమీవలయమున ముక్తిబోధ నలుపగా
సామర్థ్యము వడయుట విని
కాముడు దండెత్తివచ్చె ఘనసైన్యముతో. 132

విరిసె తరులతాళి వివిధ వర్ణాలతో
కురిసె మధువు కుసుమకోటినుండి
మొరసె గుండెలదర షట్కోకిల నగార
చేరవచ్చు మదను సేననుండి. 133

సేనలిందునందు జీరాడుచుండగా
కుసుమ శరుని ముద్దు కొమరితలగు
పూవు బోడులొడలి పొందము వెలయగా
నాట్య మాడజొచ్చి నారు చేరి 134

ఎలనవ్వులలిచూపు ములుకులై నాటగా
అనురాగమొలికించు నతివ యొకతె
.నీయమగు కాలిగజ్జలందెలు మ్రోయ
వెమలి నాట్యముచేయు నెలత యొకతె

స్తనవల్కలము దిగ జారగా ప్రభుపాద
జలజమ్ములకు మ్రొక్క దలచునొకతె
కటి మీది వజ్రాల కమరు తావులు దప్ప
చుంబించ నుంకించు సుదతి యొకతె

పుష్పరజము చల్లి పులకించు నొక్కతె
విరులు చెండు గట్టి విసరు నొకతె
కాగ మరుని పుత్రికా గణమ్మెంతయో
మచ్చు మందు చల్లి మసలు చుండ. 135

చందు మోము వెలికి వందు వెన్నెల కాంత
ధ్యానధారణముల పూని యున్న
లోకజిత్తు సత్వలోకాల కావల
వరలు నెరుగదయ్యె మరునిసేన. 136

వారి వెకిలి చేష్ట లారడి కలిగించ
లేనివయ్యె ప్రభువులో నొకింత
తప్త కాంచనమును దరిసిన మిడుతలు
భగ్గుమని నశించి బుగ్గి కావె. 137

యుగ యుగాల నుండి జగతీ తలమ్ముపై
సాగు చున్న మరుని సంగరమ్ము
ప్రభువు ముందు తెప్ప పాటులో పొందెను
యేటి మీద చల్లు నీటి గతిని. 138

లోక జిత్తు తమకు లొంగిపోవు నటంచు
భ్రాంతి పడిన భావ భవుని సేన
వీగిలోగి పూర్ణ వివశత్వమును పొంద
పుష్పబాణుఁ డలసిపోయె చాల. 139

పట్టు సడలిపోయి పరివారమే పోయి
భంగ పడిన మరుని పాటు గాంచి
మార జిత్తు రుచిర మందహాసము చేయ
నంగభవుని మాన మంతరించె. 140

బేసికంటి వాని రోసమ్ముతో మేను
నాశమగుటచే ననంగు డయ్యెఁ
తిరిగినేడు బుద్ధ దేవుని నవ్వుతో
హృదయమే నశించ చెదరిపోయె 141

ధరణియందు నాటి వరకు నోటమి లేని
మరుని పారద్రోలి మారజిత్తు
సార్థకాఖ్యుడయ్యె సర్వ సర్వంసహా
చక్రమేల దగిన చతురు డగుట 142

బుద్ధపురాణము.

సంచారపర్వము.

ఆనందుని శుశ్రూష.

ఇరవది యెనిమిది దినముల
వర కట్లు పవాసమున్న వాడై ధృతితో
మరు నెదిరి పార ద్రోలిన
సురు చిర తేజుండు సుక్కి సోలెనచటనే. 1

ఆప్రాంత సామంతుడైన రాజన్యుని
తనయుడానందు డుత్తమ గుణుండు
శైశవం బాదిగా సకల విద్యల యందు
పండితుడై ముక్తి బడయు తెరగు
తెలియ గోరుచు బుద్ధదేవు డానవకులో
తపమొనరించు వృత్తాంత మెరిగి
తరలి వచ్చుచునుండ దారిలో బుద్ధుని
యేవురు నచ్ఛాత్రు లెదురుపడిన

గౌతముని కూర్చి యడుగ "దుర్నీతుడతడు
భ్రష్టుడైతినె నొక శూద్ర పడతి భిక్ష
వానిసేవించి నీవేమి బావుకొందు"
వని వచించిన యానందు డాలకించి. 2

వీరి మాటలలో కొంత వెలితి యీర్ష్య
కావ వచ్చుచు నున్నది గౌతముండు
చిరతపః పరిపూరిత చిత్తుడగుట
జాతి వైషమ్యమును వీడె సహజముగను. 3

జన్మవలన భువిని జాతి యేర్పడలేదు
కర్మగుణ విభాగ కలనగాని
శుద్ధహృదయ యైన శూద్రాంగనామణి
భిక్షమేలు విప్ర భిక్షకన్న. 4

అనుచు నిర్ణయించి యానందు డరుదెంచి
బుద్ధదేవు శరణు పొందినాడు
బుద్ధదేవు డతని పాలకువ నెరుగడు
తీవ్రనిష్ఠ మునుగ తేలుకతన. 5

పరులెవ రెరుంగ కుండిన
యిరువది యెనిమిది దినాల హీనా ద్రుతితో
గురుదేవు క్రేవ నటు నిటు
తిరుగుచు కాలమ్ముగడిపె దీక్షా పరుడై 6

మదను డోడిపోయి మరలిన యానాడు
స్రుక్కియున్న గురుని శోషనరసి
వెడలి వేగ యూరు బిలగ్రామ మునకుండి
పాలు తెచ్చి యొసగె ప్రభువునకును. 7

ఈ జగమ్మునందు యెవ్వరెరుంగని
బుద్ధమూర్తి జ్ఞానముద్ర తొలుత
నరయ గలిగినట్టి యానందుఁడే ధన్య
జీవియయ్యె నెల్ల జీవులందు. 8

నిర్వాణబోధ

మహనీయుఁడట మోక్షమందిరమ్మును చేరు
మార్గంబు నెరిగిన మాటవినిన
యూరు బిల్వనివాసు లున్నవారున్నట్లు
లాబాల వృద్ధపర్యంతముగను
సంభ్రమంబునవచ్చి స్వామి తేజము గాంచి
సాగిల బడిమ్రొక్కి శాంతి సుధను
కడుపార ద్రావనుత్కంఠతో నుండుట
గాంచి సర్వజ్ఞుఁడు కరుణతోడ

ఇట్లు బడెను లెండు భవదుఃఖ దనుజుఁడు
నెట్టివేయుఁడింక నిఖిల దుఃఖ
సము దయమును మోక్ష సౌధాంతమును జేరు
బాటపైన మీదు పదములుంచి. 9

జన్మ దుఃఖ మయము జరయు దుఃఖమయమ్ము
రుజయు దుఃఖ మయము లోకమందు
కోరినట్టి వస్తుకోటిని గోల్పోయి
దుఃఖ పడుట కాంచు టేమి సతమ్ము. 10

దుఃఖతతిని పెంచ దొడగున దేతృష్ణ
తృష్ణ నణగద్రొక్కి తీరవలయు
తృష్ణ యణగెనేని దివ్యమౌ నిర్వాణ
పధము దొరుకు నెట్టి వారికైన. 11

తృష్ణాగ్నితో పోరి జిష్ణులౌటకు సత్య
శాంత్యహింసాస్త్రశస్త్రములు దాల్చి
1. పరిశుద్ధ సంకల్ప 2. పరిశుద్ధ యనుభవ
3. పరిశుద్ధ వాక్కునే పలుకవలయు
4. పరిశుద్ధ వర్తన 5. పరిశుద్ధ జీవన
6. పరి శుద్ధ కృషి నుర్వి నెరపవలయు
7. పరిశుద్ధ హృదయంబు 8. పరిశుద్ధ యోచనా
పరతతో సర్వదా బరగవలయు

అనయ మెవ్వరిట్టి యష్టాంగ మార్గంబు
పట్ట గలరొ వారు భవ భయంబు
నెట్టి నిరుపమాన నిర్వాణ సుధగ్రోలి
వెలయగలరు జాతి భేదముడిగి. 12

దుఃఖ రాశి దాటి తోరమౌ తృష్ణాగ్ని
శిఖల దాటి నరుల శేష దీక్ష
మంచివారలగుచు మంచినే చేయుచు
భవము లేని పరమ పదము గనుడు. 13

పారమితలు లెక్క పదివాని నన్నింటి
పూర్తిచేయ నదుడు పూన వలయు
పారమితలు సహజ పరిమళావృతములై
పులకరింప జేయు భువనములను. 14

1. దానము 2. శీలము తలుప 3. నిష్కర్మ
సరవి 4. సధిష్టాన 5. సత్యమ్ము 6. కరుణ
7. క్షాంతి 8. యుపేక్ష 9. ప్రజ్ఞా 10. వీర్యములను
పదిపారమితలు సమ్మదచిత్తులగుచు
పూరించి నిర్వాణమును బొంద నగును. 15

పగ వలన పగ నశించదు
జగతిని తలపోయ నెల్ల సమయము లందున్
పగనణచి వేయ ప్రేమయె
సుగమంబగు మార్గమై వసుంధర వెలయున్. 16

ప్రేమాను బంధనము ని
ష్కామంబై యుండవలయు గాకుండినచో
కాముని మాయాజాలము
లో ముంచి నశించ జేయు రూఢిగ నదియే. 17

చలన మెఱుగ నట్టి శాంత్య హింసాదీప్తి
ప్రేమ రాజ్యమందు వెలయు చుండు
నందు జాతిభేద మావంత కనరాదు
కలుష ముండబోదు కలికమునకు. 18

పాతహీర మైన సంసార కూపమే
నిత్యమనుచు వెలికి నిగిడి రాక
మెలగుచుండు వాని మృత్యువు దిగమ్రింగు
మరల పుట్టుచాడు ధరణియందు. 19

కావున మీరెల్లరు దుః
ఖావిల సంసారజలధి గడచుట కొఱకై
జీవితమీ వనమార్గము
లో వెచ్చించగ భవములోగి నశించున్. 20

యేకాకి యైన నరుడీ
లోకములో తప్పుదారిలోఁ బడుచుండున్
గాక యటులెల్లరును సం
ఘాకారమ్మును వహించి యల రాక వలెన్. 21

ఇదియే దుఃఖాంత పథం
బిదియే తృష్ణాగ్ని నణచు నీ మార్గములో
పదములిడి జాతి భేదము
వదలి చనుడు మోక్షసౌధ వాసము చేయన్." 22

బుద్ధ దేవుని నవ్య బోధామృతము గ్రోలి
పులకించి రాతపో భూమియందు
చేరియుండిన నరుల్ శీఘ్రమే నవధర్మ
మార్గము జొచ్చిరి మాన్యరీతి

నైరంజరానదీ నీరమ్ములో వింత
పోడిమి పొదసూప పొంగిపోయె
సకల సరీసృప జంతు సంతానమ్ము
లన్యోన్య మత్సరం బంతరించ
ధరణి యేక కుటుంబమై వరలినట్లు
స్వామి సన్నిధి వసియించ సాగినయవి
లోకమందలి చీకటుల్ రూపుమాయ
జ్ఞాన తేజంబు వెడలె నక్కాన నుండి. 23

వారణాసీ ప్రయాణము

చిర కాలాన్వేషణలో
పరి పూర్ణుండైన బుద్ధ భగవానుడు భా
సుర ధర్మచక్ర తేజము
బరప వారణాసి పురికి పయనంబయ్యెన్. 24

ఆనందం బత్యంత స
దానందుఁడగుచు కొలువ ననుపమ నిర్వా
ణానంద రాజ్య రమతో
బూనెన్ నవ ధర్మమార్గమును వెలయించన్. 25

వారరుగు దారిలో గల
క్రూరమృగావళి స్వభావ గుణ గణములనే
జారవిడచి సత్వమ్మును
నేరుచు కొన దొడగె సుగతునిం గని నంతన్. 26

పులులు మేకలట్లు తొలగి స్వాగతమీయ
కరులు మోకరిల్లి గౌరవించ
సాధు క్రూర జాతి భేదమేః కన రాని
దయ్యె ప్రభువు చనిన యంతమేర. 27

సుగతు డరుగు చుండ చోద్యమ్ముగా మింట
పక్షి వితతి నీడ పట్టు కొఱకు
పక్షములను విప్పి పయనించె వెనువెంట
స్వామి మీద నున్న ప్రేమవలన. 28

పథ పరిశ్రమంబు వాయుట కందందు
స్వామి విశ్రమించు సమయమునను
భూరుహములు కదలి పుష్పాక్షతలు పోయు
తలిరు తీవలూగి తనియజేయు. 29

ప్రభువు తిమిరమందు పయనము సేయుచో
ఫణులు తమ ఫణాగ్ర మణులకాంతు
లెసగ ఫణములెత్తి యేతెంచ దొడగెను.
స్వామి మీది భక్తి చౌకళించ. 30

మృగదావనము

వారణాసీ సమీప కాంతార భూమి
నలరు మృగదావనాఖ్య ఋష్యాశ్రమంబు
అందు వసియించియుండ్రు మహాత్ములైన
పరమ మౌనులు తమ కుటుంబముతోడ. 31

సహజ సద్భక్తి యుక్త సుజాత యిడిన
పాయసము స్వీకరించిన భ్రష్టుడనుచు
జినుని విడనాడి వచ్చిన మునులు యేవు
రందు వసియించి యుండిరి ముందువచ్చి. 32

గౌతముండు తిండి కక్కుర్తి కలవాడు
నిష్ఠ లేనివాడు నీతిహీను
డనుచు పెక్కుమాట లల్లి యవ్వాని నున్న
వారు నమ్మ బలికి వారు వారు. 33

మృగదావనమ్ములో మెలగు బ్రాహ్మణు లెల్ల
గౌతముండొకవేళ కడగియుటకు
చనుదెంచినను కూడ చనువీయ రాదని
నిర్ణయం బొనరించి దుర్ణయముగ
తల పోయు చుండిరి దశబలుండొకవాడు
ఆనందునిం గూడి యరుగు దేర
తరణి పశ్చిమగిరి దాట చీకటి యందు
ముని పల్లె నడుగిడ కనిన మునులు

పల్లె కొక ప్రక్కగామన్న పర్ణశాల
చూపి యందుండు డీరేయి రేపు కలసి
మాట లాడుద మనుట యు మారజిత్తు
శిష్యునిం గూడి యందు వసించెరేయి. 34

విరివిగా నున్న మూషక వితతి నెల్ల
తృప్తిగా తిని స్వేచ్ఛగా తిరుగునొక్క
కాలసర్పము ఆపర్ణ శాల నుండు
టెరిగి మునివరు లెవ్వరా దరికి చనరు. 35

జాతి గౌరవ మెంచని పాతకుండు
భ్రష్టముని గౌతముండిటు వచ్చె నేని
యీ కుటీరమ్ములో వసియించ జేయ
వలయు, తృటిలోన మన పీడ వదలి పోవు. 36

అని; తమలో దామెంచిన
మునిగణ మారేయి గడపి మును కొను వేడ్కన్
పనివడి వేకువ జామున
చనుదెంచిరి శాక్యమౌని జాడ లెరుంగన్. 37

తప్త కాంచన సందీప్త తనుడు జినుడు
స్థిమిత పద్మాసనస్థుడై దివ్య ధర్మ
చక్ర దీధితు లలర శీర్షమ్ము నందు
ధ్యాన నిష్ఠాగరిష్ఠుడై తనరు చుండె. 38

భోగమును చుట్టుకొని పెద్ద నాగు బాము
ప్రభువు పాదాబ్జముల చెంత పవ్వళించి
చూచునేకాని యిటు నటు రాదు కొనుచు
పరువు లెత్తెడు యెలుకల పట్టి తినదు. 39

క్రూర వ్యాళము బుద్ధుని
చేరువ క్రూరత్వముడిగి చెలగుట గనియా
పాములు తమ క్రూరత్వము
పార విడిచి పడిరి జినుని పాదముల పయిన్. 40

స్వామి నిర్మల శాంత తేజము విషమును
సార సుధ జేసివేయగా జాలె నన్న
పాప భీతి దొరఁగిన తాపసాళి
హృదయ ముల మార్చివేయుట కెంత పట్టు ? 41

పూర్వ శిష్యులు పాదముల వ్రాల బుద్ధుడు
సాదర దృష్టితో భేదముడిగి
లెండు నాయన లార రండు నిశ్చింతతో
భవ బంధనము లెల్ల వదలిపోవు
నవ ధర్మ పథములో రవ లేక పయనించ
నిర్వాణ కాంతమీ నికట మునకు
వచ్చి స్వాగత మిచ్చి వరియించు నిస్సంశ
యమ్ము నియ్యది మదీయాను భవము

శమ దమాది నియమ సంపదతో
దుఃఖములను కూర్చు దొడగు తృష్ణ
నంత రించ జేసి యష్ట మార్గము నూన
భువన మెల్ల స్వర్గ భూమి కాదె ? 42

లోక మావల కాదు యీలోకమందు
స్వర్గ నరకంబులుండె ని స్సంశయముగ
సత్యము నహింసతో భుజ స్కంధమందు
నిలుప స్వర్గంబుగా మహీ వలయమగును. 43

అని సర్వజ్ఞుండాడిన
అను నయ సూక్తులకు కలత లణగిన వారై
ముని గణము శాక్యసింహుని
అను యాయులరై చెలంగి రద్భుత రీతిన్. 44

అచటి నుండి సుగతుడా రాడకాముని
యునికి నడుగ వినిచె మునిగణమ్ము.
"స్వామి యతడు స్వర్గ ధామంబు చేరెను
లేదు రుద్రకుండు కూడ భువిని." 45

వారణాసి చేరుట

ప్రభువు మృగదా వనంబును వదలి మౌని
గణము సుప్రమతతో వెంట కదలి రాగ
వారణాసీ పురంబును చేరుకొనెను
ధర్మ చక్రము త్రిప్ప నుత్కంఠతోడ 46

విశ్వ వినుత వేద వేదాంగ విదులైన
పండి తాళి కాట పట్టుటంచు
యుగ యుగాల నుండి జగతీ తలమ్ములో
పేరువడసి నట్టి వారణాసి 47

చేరిన శాక్యసింహునిఁ యశేష మనీష వచస్స్రవంతిలో
తీరము చేర యీదగిల ధీరుడొకండును గానరాడు దు
ర్వార భవాబ్ధి దాట ననపాయతతో నవ ధర్మమార్గమే
మీరుచు వేదవాదులగ మించుచు లోగొనె వారి చిత్తముల్. 48

తరుగని దుఃఖవారినిధిని దాటు తలంపున వారణాసి యం
దరువది మంది పండితుల హర్షతి తేజులు బుద్ధ దేవునిన్
శరణము జొచ్చినారు విలసద్యశుడైన కుమార కాశ్యపుం
డసుతర భక్తితో సుగతు నాయ్యనఁగొల్చి తరించె నెంతయున్. 49

మాననీయుడైన మౌద్గల్యు డరుదెంచి
బుద్ధదేవు శరణు బొందినాడు
నిర్వికారమైన నిర్వాణ పథములో
భవలతాళినుండి బయలు పడగ 50

ధర్మ దీక్షా ప్రధానము

వరదుడు జాతి భేద పరివర్జితుఁడవ్యయ దుఃఖవార్ధి సం
తరణకు ధర్మచక్రమును దాల్చి జయించెడు లోకజిత్తు మే
దుర కరుణాంతరంగుడు బుధుల్ వినుతించెడు భవ్యమూర్తి భా
సుర నవ ధర్మచక్రమును జూపుచు దీక్షలొసంగె వారికిన్. 51

"బౌద్ధ దీక్షాపేక్ష పరులెల్ల ముందుగా
తమకున్న విభవ మంతయును దాన
మొనరించి కేశముండనము గావించుక
ధర్మ దీక్షాపాత్ర దాల్చి మదిని

దుఃఖ సందోహమ్ము తొలగి పోవగ తృష్ణ
నరి కట్టి యష్ట మార్గావలంబ
నము పూని భూశయ నమ్మొన రించుచు
రేల నిర్జన వని గ్రాలి పగలు
తిరిగె మొనరించి యొకపూట తినుచు సకలము
త్యాగ నిష్ఠా గరిష్ఠులై తనరు చుండి
సాటి ప్రాణుల కాపాడు సమయ మందు
దేహ మర్పించుటకు వెను దీయరాదు. 52

తకున భిక్షవేయు తరుణి కురూపియో
రూప వతియొ యన్న చూపు మాని
యే పదార్థ మిడిన నేహ్య భావము లేక
పంచ భక్ష్యములుగ నెంచవలయు. 53

సింహమైనను యొక చలిచీమ యైన
భోగి నైనను యొక కుష్ఠరోగి యైన
జేని నైనను పరమ దరిద్రు నైన
నేక భావంబుతో చూచి సాకవలయు. 54

శాంత్యహింసా ధర్మసంరక్షణంబులే
సత మాత్మ దేహ రక్షణము లనుచు
నిరుప మానంబైన నిస్స్వార్థ సేవయే
పృథివిలో తమ నవ నిధులటంచు

దాన దయామయ జ్ఞాన సమృద్ధియే
తమ యాత్మ బంధు సంతతియటంచు
దీన జనావన దీక్షావిధానమే
ధరణిపై విధ్యుక్త ధర్మమనుచు

నాత్మ నెంచి జీవితాంతమ్ము వరకును
స్వర్గ మవని మొలక జాలినట్లు
సర్వ భూతవిహిత సౌజన్య సౌహార్ద్ర
ములను వృద్ధి చేసి మెలగ వలయు." 55

అను భగవానుని బోధను
మనమున వాక్కాయ ములను మహనీయముగా
కొన సాగించుచు భిక్షుక
జన మయ్యెడ పూనె దీనజన సంసేవన్. 56

బుద్ధుడే మాకు శరణంబు పుడమినింక
ధర్మమేమాకు శరణంబు ధరణినింక
సంఘమే మాకు శరణంబు జగతినింక
ననుచు స్మరియించు చుండుదురాత్మలందు. 57

వజ్ర సన్నిభ చిత్తులై వరలినట్టి
భిక్షువుల సేవురేవుర వేరుచేసి
దేశ దేశాంత రమ్ములు తిరిగి ధర్మ
చక్రమును త్రిప్పగా బంపె శాక్యమౌని. 58

వారలత్యంత దీక్ష నూరూరు తిరిగి
చేయు చున్నట్టి నిస్వార్థ సేవగాంచి
శిలలు ద్రవియించె మోడులు చిగురుపట్టె
ఎండమావులలో నీర మూండదొడగె. 59

భువన సన్నుత కాశ్మీర భూమినుండి
అజితముని వచ్చి సర్వజ్ఞు నాశ్రయించి
పెన్నిధిని గొన్నయొక నిరుపేదవోలె
ధర్మ దీక్షను గైకొని ధన్యుడయ్యె 60

వారణాసిని యశుడను వైశ్య వరుడు
భోగ భాగ్యాలతో తుల తూగువాడు
బుద్ధదేవుని నిర్వాణ బోధ నెరిగి
ముగ్ధుడైవచ్చి ప్రభు పాదములను వ్రాలె. 61

స్వామి వణిజుని కరుణించి శాంతపరచి
ధర్మ దీక్ష నొసంగిన దవిలి వాని
బంధు మిత్రులు సమ్మోద భరితు లగుచు
వచ్చి చొచ్చిరి నిర్వాణ పథమునందు. 62

నాడు నాటికి సుగతుని నవపథమ్ము
మూడు పూలారు కాయలై మ్రుమ్మరిలుచు
మీఱ జొచ్చెను భయద సంసారజలధి
దాట గోరెడు వారిని తనివి పరచి. 63

ప్రముఖ విలాసవంతులు నృపాలతనూభవు లెందఱెందరో
క్రమముగ వచ్చి శాక్యముని క్షమవచో విభవాను భూతిలో
తమతమ రాజ్యభోగముల దద్దయు రోసి నవీనమోక్ష మా
ర్గమున చరించఁజొచ్చిరి యఖండ దయానిధి పాద సన్నిధిన్. 64

ప్రభువు పదపడి యూరువిల్వమును చేరి
తాము ముందుగ ధర్మపథమ్ము గనిన
బోధి తరుమూలమున ప్రొద్దు పుచ్చుచుండి
పావనుల జేసె నాజాన పదుల మగుడ. 65

హరి జనులను గిరి జనులను
తరతమ భేదంబు లేక దయనీయముగా
దరిజేర నాదరించుచు
పరమ పథము నందుఁజెలిపె భగవానుఁడటన్. 66

బింబిసారుఁడు

అతి లోకోత్తర ధర్మము
క్షితి వలయము నందు వరల జేయుట కొఱకై
కతిపయ వాసరముల కా
ధృతితో సుగతుండు మగధ దేశము చేరెన్. 67

మగధ భూమికి మకుటాయ మాన మైన
రాజగృహ పట్టణంబు చేరగను బింబి
సారు డత్యంత భక్తి ద్వైవార శాక్య
ముని కొసంగెను తన వేణు వనము నెల్లి. 68

ఆ నర నాథుడు బుద్ధుని
దీనుని గతి శరణఁబొంది దీక్షఁగొని స
న్మానించె బౌద్ధసంఘ మ
నూన గతిన్ దనియగా మహోత్సాహముతో. 69

భూనుత కీర్తి గౌతము డపూర్వ విధంబున బింబిసార భూ
జానికి దీక్షనీయ నరుసమ్మున రాజకులైక భూషణుల్
మానవ జాతిలో త్రిదశ మాన్యత బొంపిరి వోవజేయగా
పూనిరి ధర్మచక్రమును పూని నిరంతర దీక్ష పెంపునన్. 70

వేణు వనాంతరమ్మున పవిత్ర చరిత్రుడు శాక్యమౌని ప్ర
జ్ఞానయ శీలవంతుల నఖండశుభాత్ములు నైన శిష్యులన్
దీనుల దీర్ఘరోగుల విదీర్ణ చరిత్రుల దేర్చి దిద్ది ని
ర్వాణ పథమ్మునన్ నిలిపి రాజిల జేయగ పంపు నిత్యమున్. 71

అసి ధారా వ్రత నిష్ఠులు
పసజెడి దిగజారిపోని ప్రజ్ఞాన్వితులై
వసుధగల దీనకోటిని
విసువక సేవింత్రు వాగవేలా ధృతితోన్. 72

భగవానుని సందేశము
మగధ దేశ మెల్లయెడల మహనీయముగా
నెగడుతరి 'సారిపుత్రుడు'
సుగతుని శరణంబు జొచ్చె సుస్థిర భక్తిన్. 73

కనుల కగుపించు దుఃఖసంఘటన మూలకు
హేతువును గాంచి దరిజేర్చు హేతువాద
మవ్యయానంద మైయుండు టరసి వచ్చి
స్వీయ శిష్య గణమ్ముతో చేరె జినుని. 74

ప్రాజ్య సామ్రాజ్యమే త్యాజ్యమగ త్య
జించి విశ్వకళ్యాణ పథము శోధించి తెచ్చి
జీవకోటికి చూపిన జినుని వలన
పూత మయ్యెను మగధుని భూమియెల్ల. 75

అంగుళీమాలుడు

రాజ కుమారుల పంక్తిత
రాజులనే కాక ధర్మరాజ య్యెడ స
వ్యాజప్రేమను చోరుల
నైజములను మార్చినడపె నవ మార్గమునన్. 76

ఘోర వనాంతరమ్ములను గుట్టుగ డాగుచు నూకదంపుగా
దారులు కొట్టి వర్తకుల ద్రవ్యము దోచి యెదిర్చినట్టి బల్
వీరుల హస్తముల్ దునిమి వేయుచు నుండెను చోరు డంగళీ
మాలుడు వాని పట్టుగల మానవుడే కనరాడు ధారుణిన్. 77

శాలియా గ్రామ భూముల గ్రాలు వాని
బీర మణచగ వెడలిన శూరులెల్ల
చేతి వ్రేళ్ళను గోల్పోయి జీవితమును
భగ్న మొనరించు కొనిన దౌర్భాగ్యులైరి. 78

వాని నరికట్ట దలచి భూ జాని చాల
యత్నమొనరించి విఫల ప్రయత్నుండైన
శాక్య సింహుడు పాద సంచారి యగుచు
నరిగి చేరెను వాని గృహాంగణమును 79

వచ్చి సుగతుడింటి వాకిట నిలువగా
చూచి చోరు డెదను చోద్యమంది
మదిని పొడము వెరగు విదితము కానీక
పలికె నిట్టు లశని పాతమట్లు. 80

"ఒరి యెవడనీవు ధారుణిపై నీకు
బ్రతుకు మీది తీపి వదలెనొక్కొ ?
నాగృహంబు మెట్టి నట్టి నరుడెవండు
క్షితి తలంబునందు బ్రతికిలేడు." 81

స్మిత మనోహర హాస రంజిత ముఖుండు
సురు చిరాదర్శ వాక్య సంశోభితుండు
బుద్ధదేవుడు వాని సంబోధ నమున
కాత్మ రోయక యిట్లనెః నాదరమున. 82

"అన్న! నామేను పరుల సహాయమునకు
వేచి యుండును సర్వదా విశ్వమందు
నీవు నామేను గైకొని నీకు వలయు
తీరుగా జేసుకొనుము చింతిలను నేను. 83

పలువు రనుపట్టి పీడించు బ్రతుకుకంటె
ఒకని సుఖపెట్టుటకు ప్రాణమొడ్డుటొప్పు
కాన సందేహ పడకనా ప్రాణములను
తీసుకొని కోరినట్లుగా చేసుకొనుము." 84

బుద్ధ దేవుని మధుర సం బోధనమ్ము
త్యాగ నిరతిని ధర్మించి తస్కరుండు
ఘోర దౌష్ట్యార్ణవమ్ములో బారయీత
నీదు తనచెయిద ములనెంచి ఖేదమొంది. 85

బిలబిలు కన్నుల నీరము
తిరుగగ దురపిల్లి బుద్ధదేవుని చరణాం
బురహముల శరణు వేడిన
కరుణానిలయుండు వాని కౌగిట జేర్చెన్. 86

ఆ దినమ్మునుండి యంగుళీమాలుడు
బుద్ధదేవు పాద భూ రజంబు
మౌళిదాల్చి క్రూర మార్గము విడనాడి
భూతకోటి సేవ పూని చేసె. 87

కిరాతుడు

భగవాను డొంటిగా పయనించు చొకమారు
సాంద్రాటవుల మధ్య సాగు చుండ
పాపాత్ము డొక బోయ పన్నిన యుచ్చులో

చిక్కిన లేడి దుస్థితిని గాంచి
ద్రవియించి మిగుల చిత్తం బుత్తలము నంద
దాని యాపద బాప పూనివేగ
చేరి యుచ్చును బాపి జింకను రక్షించి
స్థిమిత పద్మాసన స్థితి వహించి
యుండ నా బోయవాడు మహోగ్రు డగుచు
వలను చిక్కిన జింకను వదలి పెట్టి
కొంగ జపమూనె నౌర యీ దొంగ తపసి
యనుచు నొక చెట్టుపై నుండి యురవి దిగెను. 88

కరవాలము ఝుళిపించుచు
తరు మూలము నందు వెలయు తపసి శిరమ్మున్
తరిగెద నని నిందించుచు
బరతెంచె పరేతరాజ భటుడో యనగన్. 89

వాడి కత్తి నెత్తి వచ్చు కిరాతుని
జాడ యెరిగి కూడ శాక్యమౌని
మధుర మంద హాస వదనార విందుడై
వరలు టరసి బోయ కరగిపోయె, 90

పాదాబ్జంబులపై బడి
మోదుకొని శిరమ్ము నాదు మూర్ఖత్వమ్మున్
పోదోల వనికి వచ్చితి
వో దేవా కావవే మహోన్నత కరుణన్. 91

అనుచు పాద యుగళి నంటి యున్న కిరాతు
కనికరించి లేపి గౌతముండు
ధర్మ దీక్షనొసగి తనశిష్య కోటిలో
చేర్చుకొనెను సుప్రసిద్ధముగను. 91

భారద్వాజుఁడు

సారిపుత్రాది శిష్య సంచయము తోడ
బుద్ధదేవుఁడు జనపదమ్ములను తిరిగి
ధర్మ చక్రము త్రిప్పెడు తరుణమందు
జరిగె చిత్రమ్ముగా నొక్క సంఘటనము. 93

ఒక్క కొండచరియ నున్నట్టి పల్లెలో
కాపురంబు సేయు కర్షకుండు
ఒడలువంచి సతము పుడమిని సేవించు
సౌమ్య శీలి చాల శ్రమిక జీవి. 94

భారద్వాజుండను బడు
నా రైతు మహానుభావుడగు బుద్ధునకున్
కోరి యొక విందు చేసెను
క్షీరాన్న ఘృతాలతో నశేషోన్నతిగా. 95

విందు కుడిచి ప్రభువు విశ్రమించగ రైతు
పలికె నిట్లు వినయ బంధురముగ
"స్వామి యిట్లు విపిన సంచారముల తోడ
బ్రతుకు టరయ దుస్తరమ్ము కాదె ? 96

నాకు వోలె కొంత నాణ్యమౌ మాగాణి
దున్నుకొనుచు నిచట నున్న లెస్స
బ్రతుక వచ్చు,,ననిన భగవానుడాతని
వెన్ను నిమిరి సుప్రసన్ను డగుచు. 97

"అన్న నేను చేయుచున్నది సేద్యమే"
యనిన నతడు "స్వామి యట్టు లైన
మీ పొలంబులెచట మీ యెద్దులెట్టివి
పంట యేమి పండె పాడికలదె"? 98

కుటి లాత్ము డిట్టు లడుగ బుద్ధుడు వాని
ంత ప్రశ్నలకును సంతసించి
'వినుము ధర్మశాస్త్ర మను భూమి దున్నుదు
ర్మమే హలంబు తలుపమాకు. 99

విరత ప్రయత్నమే నే మేపు వృషభముల్
చక్కని డెందమే ముక్కుత్రాడు
సత్యమే ములుకఱ్ఱ సత్కార్యమే వర్ష
ధారయై నాచేను తడుపుచుండు
మోహ మదాదులు మొలచిన కలుపుగా
వెనువెంటనే తీసి వేయుచుందు
పదపడి లెస్సగా యెదిగిన నాపైరు
పంటయే నిర్వాణ పథము దాని

శుచి నెఱింగిన వారలీ లోకమందు
అన్య సేద్యము నాశించరని" వచించు
బుద్ధ దేవుని నిర్వాణ బోధనెఱిగి
దాసుడై మించె నా భరద్వాజుడందె. 100

సు దా ము డు

భగవానుండగు బుద్ధుం
డగణిత నిర్వాణ వేది యై వేణు వనిన్
నెగడుతరి రాజగృహమున
జగతీ స్తవనీయ మైన సంగతి జరిగెన్. 101

శ్రీమంతుల కనువగు సుమ
దామమ్ముల కట్టియమ్మి తద్విత్తముతో
వేమమున బ్రతుకు చుండు సు
దాముం డను తోటమాలి తత్పురి నెపుడున్. 102

మార్గశిర మాస మనలే సుమాలు కఱవు
దానికిని తోడు పెద్ద తుపాను వీచి
పాప మాతని పూదోట రూప మాప
పొట్ట గడుపక యల్లాడి పోయె చాల. 103

కొన్నినాళ్ళట్టు లిడుములు కుడిచి యతడు
కాన వచ్చిన వికసిత కమలమంది
వేకువను లేచి దానిని విక్రయించ
కోసి తెచ్చెను పూదోట కొలను నుండి. 104

బుద్ధదేవుని దర్శించ బోవునట్టి
పథికు లనయమ్ము చను చతుష్పథము నందు
అమ్మకమునకు తెచ్చిన తమ్మి కనిన
విత్తవంతుడు సుమ మెంత వెల యనంగ 105

మాష హేమ మనుచు తోటమాలి పలుక
నంతలో జేరి భూనేత సంతసమున
మాసములు రెంటి నిత్తు నిమ్మనిన మొదటి
పథికు డంతకు రెట్టింపు పలుకుటయును. 106

భూ రమణుండును పథికుడు
సారస మూల్యమ్ము పెంచ క్షణకాలములో
నూరులు వేలై లక్షల
జేర సుదాముండు మదిని చింతనజేసెన్. 107

వీరు తమ్మికొఱకు వేలు లక్షలు కోట్లు
పోయు చున్నవారు పూవుకొఱకు
తలచి చూడ ధనము తెలితమ్మి కన్నను
విలువ లేని దగుట వింతకాదె? 108

పూవు కొఱకొసంగ బోవునింతధనమ్ము
బుద్ధదేవుడేల పుచ్చుకొనడు
పుచ్చుకొనిన వీరలిచ్చు మేయుందురు
తమ్మి కొఱకు తత్తరమ్ము నదరు. 109

ఇంత ధనముకన్న నీతమ్మిపూవీయ
బుద్ధదేవు డెంత పొంగి పోవు
కాన ప్రభువు కేని కంజమునర్పించ
ధన్యమగును జీవితమ్మ టంచు 110

తలఁపోసి నెమ్మనమ్మున
కలితాత్ముడు తోటమాలి కమలము నమ్మన్
దలపడిగి స్వామి కీయ న
లలితముగా నిర్ణయించి రాజిత భక్తిన్. 111

బాబు దయవహించి వదలుడీ బేరము
అమ్మజాల నేను తమ్మినిప్పు
డని వచించి వేణు వనమార్గమును బట్టి
పరుగు తీసె మోద భరితుడగుచు. 112

వేణు వనమున నశ్వత్థ వృక్షమూల
మున వినిర్లిప్త మౌనముద్రను చెలంగు
భువన శాంత్యైక మూర్తి నెమ్మోము వెలుగు
వెన్నెలలు కాంచి పులకించి విస్తుపోయె. 113

తన దరిద్రత వెడలించ దగిన యట్టి
తమ్మి పూవును హృదయ పద్మమ్ము తోడ
ప్రభువు కర్పించి ధారుణీ వలయ మంతు
తరుగు నెరుగని మోక్ష విత్తము గడించె. 114

మాషము (అనగా) అయిదుగురి వెండపూసలయెత్తు బంగారము.

స్వామి కారుణ్య రస సుప్రసాదమునను
ధన్యుడైన సుదాము నుదంత మెఱిగి
క్ష్మాత లేంద్రుడు మోదబాష్పములు విడిచె
బాట సారియు సమ్మోద భరితు డయ్యె. 115

ఆ రీతి నెందఱెందఱొ
భూ రమణులు పేదవారు మూర్ఖులు చోరుల్
ధీరులు బుద్ధప్రభు పద
నీరేజము లాశ్రయించి నెగడిరి జగతిన్. 116

మగధ సామ్రాజ్య జనుల నిమ్మాడ్కి తనియ
జేసి నంతసె పదపడి శ్రీఘనుండు
జన్మభూమిని గనుకోర్కె చౌకళింప
కపిలవస్తును జేర్పు మార్గమును బట్టె. 117

బుద్ధపురాణము.

సుందరీనందపర్వము

జన్మభూమి సందర్శనము

వేలాది శిష్యసంఘము
వేలముగా గొలువ జినుడు విస్తృత విజయ
శ్రీలగొని ముక్తి కాంతా
లాలసు డైయున్న తండ్రి రాజ్యము చేరెన్. 1

భద్రచారిత్రుడౌ రుద్రక పండితున్
దర్శించి యుండిన తావు నందు
ధీర వందితుడైన ఆరాడ కాముని
సేవించి యుండిన క్షేత్రమందు
రౌవతు నాశ్రమారణ్య భూమిని శాక్య
పద్మలు నివసించు పల్లెయందు
అనమా నదీ తీరమున రసాల వనాన
ఛన్నుని వీడ్కొన్న స్థలము నందు

విడిచి విశ్రాంతి కొఱకు, సేవించ వచ్చు
సర్వ జనులకు నిర్వాణ సదన మార్గ
మెరుగ జెప్పుచు నిఃఖేద పరుల జేసి
కపిల వస్తు పురంబు చెంగటికి చేర. 2

తన కొడుకు ఘోర తపమున
జనతా దుఃఖమును బాప జాలిన మార్గం
బును తెలిపి యెల్ల వారిని
దని యుంచుట వినిన శాక్య ధరణీశుఁడాగిన్. 3

పుర బాహ్యమ్మున స్వాగతమ్ము నిడ సమ్మోదంబుతో నెందఱో
నర నారుల్ వెనువెంట రాగ సుగతున్మర్యాద గావించి, బం
ధుర ప్రేమాతిశయమ్ముతోడ ప్రియ పుత్రుండెల్ల మర్త్యాళి కా
దరణీయంబగు మోక్షమార్గమును నిశ్శంకన్ ప్రబోధించినన్. 4

తన కుమారుడు యింత ఘనుఁడయ్యెనా యని
మోదించె నాత్మ శుద్ధోదనుండు
తన భర్త మోక్షసంధానంబు నెరిగింప
విని యశోధర పొంగె మనము నందు
తమ సంగడీఁడు ఖేదమహాబ్ధి దాటించె
ననుచు మోదించినా రనుగు చెలులు
తమ తేడు తెలుపు మార్గము ముక్తి నిడునని
సేవించగ దగి రాశ్రిత గణంబు

తమకు తమకున్న పూర్వ శాంభవ్య మెదల
కదలి పులకింపజేయు శ్రీఘను మోక్ష
సూత్రముల నెల్ల తమ శిరస్సులను దాల్చి
శరణు జొచ్చిరి సుగతుని చరణములకు. 5

తన తండ్రి భార్య బంధువు
లను మమకారంబు హృదయ మందుంచని శ్రీ
ఘను డంబరి కొకరీతిని
వినిచెను నిర్వాణ పథము విశ్రుత ఫణితిన్. 6

మా వాడని మీ వాడని
భావించుట లెల్ల జనుల భావన గానీ
యేవిధమగు భేదమ్ము నకు
తావిచ్చి యెరుంగ డాతథాగతు డెదలోన్. 7

పురమున కొకింత దవ్వుగ
విరిసిన న్యగ్రోధ వనిని విడిసిన జిను డా
దరణీయ భవ రుజార్తుల
కరుణించు చనూన మోక్ష గతి నెరిగించున్. 8

మాఘమాసంబులో మింట మాన్య లీల
బారులై సాగు తీర్థపు పక్షులట్లు
బుద్ధదేవుని నిర్వాణ బోధవినగ
చేరుచున్నారు తద్వన సీమ జనులు. 9

దశబలుండందు సుప్రభాతమ్ము మొదలు
ధ్యాన నిష్ఠా గరిష్ఠుడై తనరు చుండి
కుతప కాలాన తిరిపెము కొఱకు నగరు
చేరి భైక్షంబు కొనును విశిష్టలీల. 10

ప్రభువు చనుదెంచు వేళకు ప్రతి గృహాంగ
ణమున నాబాల వృద్ధు లనంతభక్తి
తత్పరత తోడ స్వామి సందర్శనంబు
చేసుకొన వేచి యుందుర శేష దీక్ష. 11

గేస్తు రాండ్రెల్ల బంగారు గిన్నెలందు
ఫల రసాన్నాదు లెన్నియో వదిలపరచి
ప్రభు కరాంకిత మృత్తికా పాత్రలోన
నునిచి తరియించు చుండెద రనుదినంబు. 12

స్వామి పురవీధి నల్లన సాగుచుండ
కాలు వచ్చిన చిన్నారి బాలురెల్ల
మోదమునవచ్చి ప్రభు పాదములకు మ్రొక్కి
చుట్టు ముట్టగ సుగతుడు చోద్యముగను. 13

శీత కరు కిరణ సన్నిభ
మౌ తన కరకమల మెత్తి యాబుడుతల తో
మీ తలిదండ్రుల నెపుడీ
రీతిని పూజించచో తరింతురు జగతిన్. 14

కల్లలాడవద్దు కలనైన నొరులను
దూర వద్దు చెడ్డత్రోవ నడుగు
పెట్టవద్దు పరుల ప్రేమించి వారల
ప్రేమ చూర గొనుడు బిడ్డలార. 15

మీకు కలిగినంత మేలెంచి యొరులకు
పెట్టి సాకుటొప్పు ప్రీతితోడ
ప్రాణి హింస చేయ పాడిగా దెప్పుడు
పూని దీని మరువ బోకు డెపుడు. 16

చీమ నైనను త్రొక్కి హింసించ రాదు
శునక మార్జాల ములమోద జనదెపుడును
ప్రాణు లన్నియు మనకు సమానమనుచు
తలచుడని బోధసేయు తథాగతుండు. 17

బుద్ధ బోధామృతమ్ము నేప్రొద్దు గ్రోలి
బుధుత లారీతి వర్తింప బూనినారు
అనుగు బిడ్డలలో మార్పు కనిన తల్లి
దండ్రులానంద వసధిలో తనరినారు. 18

వృద్ధ భూపతి తనయుని విపుల ధర్మ
సరణి నంతయు మది పునశ్చరణ జేసి
తనయుడని యెంచు టుడిగి సత్యముగ విష్ణు
మూర్తి యవతార మనియెంచి మ్రొక్కదొడగె. 19

రాజు పరివర్తనంబుతో రాజనగరి
పరిజనం బెల్ల సందేహ పడక జినుని
పరమ పురుషుని గానెంచి భక్తితోడ
పూజ సేయగ గడంగిరె ప్రొద్దుచేరి. 20

సుతుచిరాంగి యశోధరా పరమసాధ్వి
ప్రాణనాథుని విష్ణు సంభవుని గాగ
మాన సంబున నెంచి నిర్వాణ పథము
నందు పదమూని సంతతా నందమయ్యె. 21

ప్రభు పదాంకిత హృదయ సారసము సంత
ధ్యాన మకరంద మేసిండి తనరుచుండ
తన నికేతనమున దీన జనవితాన
మునకు విందులు గావించు ననుదినంబు. 22

కాలువు ధరించి వైరాగ్య భావజలధి
మునిగి తేలుచు నేకైక పుత్రుడైన
రాహులుని జీరి తండ్రి వర్తనము తెలిపి
పంపె సేవించ న్యగ్రోధ వనమునకును 23

రాహులు దేగుదేర ననురాగ భరంబున లోగిపుత్రుడన్
మోహము తోడ యెత్తుకొని ముద్దిడి లాలనచేయుచున్న నం
దేహ మనస్కులౌచు గురుదేవుని సన్నిధినున్న శిష్యసం
దోహము చూచుచుండ సుగతుండ నురాగము చూపకింతయున్. 24

సారిపుత్రుని తనదరి జీరి వీని
తీసుకొనిపోయి సన్యాస దీక్ష నిమ్ము
టన్న నాతడు రాహులు నాదరమున
ముక్తి పథమున నిలిపె నాసక్తివెలయ. 25

సుందరీనందుల ప్రణయము

శాక్యసింహుని నిర్వాణ సరణియందు
బాలు రబలలు వృద్ధులు పౌఢరాకు
మారు లాడిగ నెందఱో చేరి సకల
ప్రాణి కోటిని సేవించ బూనియుండ. 26

బుద్ధదేవుని సవతి తమ్ము డగునందు
డవిరళా నందకేళీ సుమాయుధుండు
తన మనోహారి యైన సుందరిని గూడి
భూతల స్వర్గ సుఖములు పొందుచుండె. 27

ప్రణయినీ వదన చుంబన పిపాసను సదా
పయనించు రాగ ప్రపంచమందు
సుదతి ధమ్మిల్ల సంపదను లెక్కించుచు
పూ మొగ్గలను రాసి పోయుచుండు
దేవేరి యధర సందేశము తలదాల్చి
మననంబు సేయును మనమునందు
కుసుమాంగి యనురాగ రసము దోసిళ్ళతో
కొలుచు నానంద సంకలితు దగుచు

తరుణి వాల్చూపు తూపుల తాకిడులకు
తట్టుకొన లేని హృదయ పద్మమ్ము నందు
దయిత కారుణ్య సూర్య సందర్శనమ్ము
పొంద యత్నించు చుండును నందుడెపుడు. 28

వెలసి కౌగిలిపొందు విశ్వవిశ్వంభరా
వలయిత [illegible]
తరిణిపు లూనించు తలిరు [illegible]
తనువు తరించు [illegible]
కనకపంజర శారికలు [illegible]
ప్రణవాక్షరమ్ముల [illegible]
రమణీయ మందిరా రామ [illegible]
లోక కల్యాణ [illegible]

నాత్మ తలపోసి మోహ దుగ్ధాబ్ధి నడుమ
పూల పడవను నెట్టుక [illegible]
తిరిగి చూడక యన్యమా [illegible]
పయన మొనరించు [illegible] 27

పిడుదు చూపని కామ [illegible]
తన వి [illegible]
కొదలు తీరని కోర్కు [illegible]
నంద యువరాజు [illegible] 30

ఇది పగ లియ్యది [illegible]
మది నూహించగను [illegible]
వద నారవింద [illegible]
మది తాత్మడు [illegible] 31

జగమెల్ల బుద్ధదేవుని [illegible]
సుగమమ ని [illegible]
మగువ యనురాగ [illegible]
నెగడెడు [illegible] యుండెన్. 32

పతి ప్రణయా [illegible]
చిత సుందరి [illegible]
[illegible] చరిత యై యశోధర [illegible]
గతిలో గల [illegible] 33

నిలయమునందు [illegible]
వలలను ముంచితే [illegible]
దలసి ప్రియాంక పీఠమున [illegible]
[illegible] దయివార [illegible] నాథుని [illegible]మున్. 34

ధవుని యనురాగ [illegible]
తామరస నేత్ర [illegible]
వలపు మల [illegible]
పాద్యమగు [illegible] బుద్ధ [illegible] చేయ. 35

ప్రాణ నాయక [illegible]
వెలది పొలయ [illegible]
తాళ జాలక [illegible]
అంజలి ఘటించి [illegible] 36

కుందకుట్మల రదన సంకుమద మొనర
దీర్చి దిద్దుకొనంగ నర్థించి స్వయము
పూంచుటద్దముకేల ధరించి నిలచి
పతతి సింగారమునకు తోడ్పడుధవుండు 37

వనిత చెక్కిట మకరి కా పత్రిరచన
చేసుకొను చుండ మదనుని శితశరాళి
తాకిడిని సైపనేరక తలపులూర
మించు టద్దమునే విస్మరించి విడచు. 38

భామ సంపూర్ణ శృంగార భంగమునకు
క్రోధ ఘూర్ణిత నయనయై చీదరించ
తల్లడిలిపోయి దాపాను దాసు డగుచు
మించు టద్దమ్ము మగుడ ధరించి నిలచు. 39

కొమ్మ ధమ్మిల్లమును కూర్చు కొనిన పిదప
యెంచి కూర్చిన మాల నహీన మమత
తో స్వయమ్ముగ సరిదిద్ది తోయజాక్షి
కరుణ పొందుట కెంతయో కళవళించు. 40

బాహ్యలోకపు నడతనె ప్పగిది కూడ
నెరుగ కుండిన వారల చరితమెల్ల
ప్రాకె నల్లన న్యగ్రోధవని వసించు
బుద్ధ దేవుని పాదాబ్జముల వఱకును. 41

వారి విలాప వర్తన మవారిత మోహమునందు మాధురీ
ధారల దేలిపోవుట ముదంచిత రీతిని యాలకించి య
కా్కరుణికాంతరంగుడు జగన్నుత మోక్షధనుండు బుద్ధుడే
చేరెను సోదరాంతిపురి చెచ్చెర భిక్షను స్వీకరించగన్ 42

నెట్టు కొనికొయు నెండలో పట్టపగలు
దేహళిని చేరి భిక్షాంప్రదేహి యనుచు
నుచ్చరించిన జినుని పృదూక్తి వినెడు
వారు లేరైరి నందుని భవనమందు. 43

సుందరీనందు లానంద మందిరమున
లీల దపకొత్త వాసంతకేళి దేలు
తరుణమున చెలులట నుప కరణములను
అందజేయుచు నుందిరి సందడిలుచు. 44

ఒకటి రెండుమారు లుచ్చైస్స్వరంబున
భిక్ష వేడి జినుడు వెడలుచుండ
నగరి నుండివచ్చు నళినాక్షి యొక్కతె
కాంచి లోనికేగి కళవళమున. 45

స్వామి వచ్చినేడు సౌధాంగణమ్ములో
పిలచి భిక్షకొలకు పిలచి పిలచి
అనఘు పిలుపు లెవ్వరాలించ కుండిన
వెడలు చుండెననుచు విన్నవించె. 46

పరితాపము

ఆసలూర కేరు వాసంత కేళిలో
బోటిమాట పిడుగుపాటు కాగ
నులుకు పడెను నందుడొయ్యన సుందరి
తల్లడిల్లి చూచి తెల్లవోయె.

ఎంత పొరపాటు జరిగె వాసంతకేళి
మునిగి ప్రభురాక నెరుగక పోయినాము
ఇమ్మహా ఘోరతప్పిద మెవ్విధాన
సర్దుకొన గల ఘదియెంత దుర్దినమ్ము.

అనుచు వాపోయి నందుడత్యాదరమున
సంభ్రమ వేగముఁగజని సుగుణరాశి
యైన యన్నను దోడ్తెచ్చి యర్ఘ్యపాద్య
విధుల పూజించి క్షమియించ వేడుకొందు.

నమ్మి నామాట యొక్కక్షణమ్ము నాకు
గడువొసంగుము సుగతు నిక్కడకుతెచ్చి
భిక్షచేయించి వెడలిన తక్షణంబె
వచ్చి సేవించ గలనని పలుకుటయును.

తివిరి పాణిగ్రహణము నందినదిమొదలు
నాథు నెడబాసి యొక్కక్షణంబు కూడ
గడపి యెరుగని చిన్నారి కలికిమదికి
ప్రియుని విన్నప మెంతయో భీతిగూర్చె.

తల్లడిలి పోయి యొక్కింత తడవు నోట
మాట లేకుండ చిత్రము మాడ్కినిలచి
తడబడుచు 'పెద్దనిట్టూర్పువిడిచి ధవుని
యెదను తలజేర్చి సుందరి యిట్టులనియె. 52

''నామనోనాధ విమవిడనాడి క్షణము
సైపజాలను సుమ్ము నీ చరణమాన
నేమిచేయుదు దెవంబు స్వామికార్య
మనుచుచు విడదీయుచుండెను మనలనేడు.

నన్ను కరుణించి యొక్కక్షణమ్ములోన
స్వామి కనువగు మార్యాద నలిపివంపి
మఱు నిమేషంబులో కంట బడక యున్న
బ్రతుకజాలను సుమ్ము నా ప్రాణనాధ 54

అనిన; సుందరి వదనాబ్జమున కొకింత
కాంతి పొడసూప చుంబించి కాంతు డనియె
పడతి పరిచుంబ నాంకము వాయకుండ
మగుడ సేవించ వత్తు నెమ్మొదిక్కనైన. 55

అనుచు నమ్మబలికి యతివను విడవాడ
లేక విడిచి బాహ్యలోకమందు
కాలుపెట్టె. మేడ గిడపదాటి కనంగ
దశబలుండు చాల దవ్వుసాగె. 56

ఎడబాటు

స్వామి సేవకొంటకు పొగుచుండగ మేను
మనము సుదతిదలచి వెనుక కరుగ
పట్టి లాచబాట పారిజాత పరీమ
ళముల తోడ నందరాజు తుదకు 57

తడబడు వడుగులతో కడు
సుడివడు స్వాంతమున నందసుందరు డెంతో
తడవరిగి బుద్ధదేవుని
యడుగులు దర్శించగలిగె నాయాసముతోన్. 58

ప్రభువు వెన్నంటి చేరునప్పటికి నగరు
దాటిపోవగ నందసుందరుడు "స్వామి
వెనుకకేతెంచి భిక్షసేవించి దయను
వెడల వేడెద నాడు తప్పిదము సైచి 59

అన్యకార్యాను రక్తులనగుట తమరు
విజయ మొనరించుటెరుగమి స్వజనమెల్ల
కుంది వందరుచున్నారు కోప పడక
వచ్చి దయతోడ దీవించ వలయుదేవ". 60

అనిన నందుని కోరిక వినిసుగతుడు
మహిత హస్తాంగుళీ సంజ్ఞ మాత్రమునసె
నాటి కికభిక్ష నొల్లమి తేటపరచి
చన గడంగెను న్యగ్రోధ వనముదెసకు 61

ప్రభువుపై భక్తి ముందుకు లాగుచుండ
మగువపై ప్రేమ వెనుకకు మరలజేయ
ముందు వెనుకలు తిలకించు నందుని స్థితి
నాత్మ నూహించి శీఘ్రము డాగిపోయె. 62

హస్త సంజ్ఞను దరిజేర నాజ్ఞ చేయ
నడుగుదెంచిన నందుని కరమునందు
తిరిపెపుం బాత్రనిడి కనికరము తోడ
మరల సాగెను ముని యాశ్రమమ్ము చేర. 63

రత్న భూషణ కంకణ రాజితోడ
అందముల ప్రోవువలె నున్న నందరాజు
ఇష్టమున్నను లేకున్న కష్టపడుచు
పాత్ర చేబూని న్యగ్రోధ వనము చేరె. 64

ప్రభువటంగల వ్యక్తము లమ సగల్రు
విశ్వ కళ్యాణ నిర్వాణ వేదిమీద
నధివసించగ నందుడత్యంతభక్తి
చేరి నిలిచెను పాత్రతో సిగ్గుపడుచు. 65

స్వామి నందుని హృదయ సంచలన మెరిగి
నిర్వికారముగా ముందు నిలిచియున్న
భ్రాతృనకు చెప్పెనిట్లు వత్స యిత్తునని
తీసుకొని వెళ్ళి నవధర్మ దీక్షయిమ్ము. 66

ధర్మదీక్ష

శాక్యముని యానతిని శిరసావహించి
నంద రాజన్యు నవ్వియా నందుజేయ
తోడు కొనిపోయి శిష్యులెంతో ముదమున
దీక్షనిడు చుండ యానవ దీక్షితుండు. 67

వలదని చెప్పలేక తగు వాదనచేయగ నోరురాక ని
ర్దళిత శిరోజుడౌచు తనరాణి పదమ్ములనే స్మరించుచున్
విలులిత నేత్రపద్మముల వెల్వడు నశ్రుకణాళి గుబ్బుగా
మలచు కొనంగ జొచ్చె నవమార్గము పట్టెను నందుడయ్యెడన్. 68

ఆయుత భోగవాంఛ హృదయాంతరవీధిని నాట్యమాడగా
మాయని బౌద్ధధర్మ నభిమానము నే సడలింపఁజేయగా
తీయని సూత్రపంక్తులు పఠించి పల్కఁగ జేయుచుండ పెన్
గోయుని బద్దయేన్గు గతి క్రుంగెను నందుడు భిక్షుకాళిలోన్. 69

తాపుల చిమ్ము మేల్వలువ దాల్చిన యాసుకుమారు చేతనే
కావులు కట్టజేసి కుతుకంబున దీక్షనొసంగ భిక్షువుల్
శ్రీవిలసత్త్రయీమయ శరీరుడు గౌతముడేగుదెంచి వం
భావనజేసి దీవనలు పల్కెను సోదరు నాదరించుచున్. 70

సుందరీపరితాపము

నందుని స్థితి యిటులుండగ
సుందరి తన ప్రాణవిభుడు సోదరయుతుడై

మందిరమున కేతెంచు న
మంద గతినటంచు తలచె మానసవీథిన్. 71

దిటవుగానుండి కొంతసేపటికి భర్త
జాడ కనరామి నొక్కింత వంతయమ్మ
దిగులు పొడమగజేయ మందిరగవాక్ష
పక్షములు తీసి తిలకించె బాటవైపు. 72

మెలత వీక్షించి కనుచూపు మేరవఱకు
ప్రభువు జాడయు ప్రాణవల్లభుని జాడ
కానరాకున్కి సమ్మదగ్లాని యగుచు
కళవళము చెంది యనుగు నెచ్చెలిని పిలిచి. 73

స్వామి కాతిథ్య మిడగ మీ భూమిచేత
వెడలి తడవయ్యె నెటువైపు వెడలివారొ
తిరిగి రారయ్యె నామది దిగులు పొడమె
డిని సుమీ య నసుందరి కనియె చేటి. 74

మీరు దిటవూను డమ్మ నిమేషమాత్ర
మునను నేనేగి లోదెత్తు భూమివిభుని
అని వచించుచు దాది వెయ్యంబు మీఱ
సాగిపోయెను యువరాజ చంద్రు కొఱకు. 75

అనగు నెచ్చెలి ధవుని తోడ్కొని రయమున
వచ్చునంతనె ప్రియునితో మచ్చరించి
పలుక కూడదు మిగుల గాప్యమ్ము సేయు
కారణమ్మున నవియెంచు వారిజాక్షి.

విభుని గొనితేవ నేగిన వెలది కూడ
జాము గడువంగ వచ్చెడు జాడలేమి
ద్వారమున వేచియున్న సుందరి సుమాంగి
త్రొట్టుపాటున స్రుక్కుచు తూలిపోయె. 77

మేలికసాని దుర్దశల నేడ్తెరగాంచిన సేవకాంగనల్
జాలిని గుందియెత్తి విరజాజులు చల్లిన పూలసెజ్జపై
లీల పరుండ బెట్టి యను లేపనముల్ మెయినిండ బూయ న
బ్బేల యొకింతసేపటికి విచ్చి కనుంగవఁ గాంచె నెల్లన్. 78

నాధుని జాడలేమి నట నాతికి మెత్తని పూలపానుపే
బాధను గూర్చ లేచి యెడబాటు సహించగ లేనిదౌట నం
బోధన చేయుచున్ వెదక బోయిన చేటియు కానరామి చే
నాధుని శాక్యమౌని కతినమ్మిగ నయ్యెడ నేమి చేసెనో. 79

కానిచో ప్రాణవిభుడొక గడియయైన
జాగు చేయునె? యనుకొను సమయమందు
నంద యశ్వవర్గాజు స్థితి విన్న నాతి వచ్చి
విన్నవించెను తావిన్న వింతలెల్ల. 80

ఘోర శరాళి డెందమున గుచ్చిన రీతి ప్రభూత మోహ శృం
గార నగాగ్రగామిని నగాధము లోనికి త్రోసినట్లుగా
వారి జనేత్ర సుందరి వివర్ణముఖంబున దుఃఖరాశిలో
కూరుకుపోయి బెగ్గడిలి కూలెను పాన్పున చాపచుట్టగా. 81

తెరవ కొండొక పడి మూర్ఛదేరి ప్రాణ
వల్లభుని దుస్థితి దలంచి తల్లడిల్లి
"కటకటా యెంత దురవస్థ కలిగె నాథ
కలుషమతి నైననా కర్మ వలననీకు. 82

పాలు పంచదార పోలికగా పూవు
తావి రీతి రెండుతనువు లొక్క
ప్రాణమై చెలంగు వారల నీరీతి
వేరు చేయదగునె? కోరి మౌని. 83

కలసి యుండిన యీస్వల్ప కాలమందు
నరమరలు లేని కూరిమి నలరు నిన్ను
ప్రణయ కోపాన గిఱరించి బాధ పెట్టి
నట్టి నాకర్మ మీరీతి కట్టి కుడిపె. 84

స్వామి రాకనెరుగజాల కుండుట చేత
మ్రొక్కి కొలువలేక పోయి నాము
కాని; హీనభావ మేనాడు రవ్వంత
కలదె? ప్రభువుమీద తలప మనకు. 85

పరమ శాంతమూర్తి వరదయా గుణరాశి
బుద్ధదేవు డలుక బూను నొక్కొ?
పూనెనేని తగిన బుద్ధి చెప్పగవచ్చు
కాని యిట్టి తీరు కలదె భువిని" 86

అని తపియించుచు సుందరి
తన విభుని దలంచి శోకతప్తురాలై
మునుపటి వలపుల పోడుము
లను తలపగడంగె నిట్లు లాలిత రీతిన్. 87

"ఎంత కఠినాత్మురాల నేకాంత కేళి
వేళ నమయాత నాపాద మూలమునకు
మ్రొక్కఁగా జేసుకొన్నట్టి మూర్ఖురాల
నన్ను విరహాన నుందువా నాథ:నీవు. 88

స్వామి కాఠిన్యమిచ్చి తక్షణమ నీవు
తిరిగి నన్నేలు కొన నేగు దెంతువనుచు
నాత్మ నెంచితి నింత దుర్దాంత మైన
తూర్పు వచ్చుట యెరుగ నెమ్మనమునందు. 89

పాపాత్ముల మే యగుచో
కోపించిన మౌని కొండ గుట్టల నెందో
నేపుట్టుదని శపించిన
నీపగిది వియోగమంది యెరుగము నాథా. 90

అని యా నందుని సుందరి
ఘన దుఃఖాంబుధిని మునుగగా కూర్మి చెలుల్
వినయముగ రెండు మెతుకులు
తినిపించిరి లేమ చేత ధీరోక్తులతోన్. 91

భగవదుపదేశము.

సుందరి కథ యిటులుండగ
నందుండవ్వనము నందు నవభిక్షుండై
డెందమున శాంతి కానక
నందురుచు పతివియోగ వశమునదాలన్. 92

దృష్టిగోచర రమణీయ దృశ్యతతిని
సుందరీ మోహనాకార శోధతోర
పోల్చుకొని నెమ్మనమున వాపోయిదాల
దిగులు నరుచు గడుపజొచ్చె దినములొగిని. 93

పాటి భిక్షువులా తరు చ్ఛాయలందు
ధ్యాన నిష్ఠా గరిష్ఠులై తనరుచుండ
ప్రణయనీ మోహ పరితప్త భావములను
స్మరణ కెలయించి నందుడు మనలజొచ్చె. 94

అతని దయనీయ వర్తన మాలకించి
పరమ కరుణాంతరంగుడై వరలు గురుడు
చేరికకువచ్చి నిలువ నిశ్శ్రేష్ఠ దగుచు
తుగుర తెలివొంది లేచి నమస్కరించె. 95

బుద్ధభగవానుడాతని మూర్ధమందు
కరము గీలించి దీవించి గారవమున
చివికి యున్నట్టి నందుని చిత్తమందు
శాంతి నెలకొల్పదలికె నిస్పష్టముగను. 96

"అనుగు సోదరు డెంతో గుణాఢ్యు డనుచు
త్యాగ శీలి యటంచు నే దలచియుంటి
కాని యింతటి విజ్ఞాన హీను డనుచు
యెరుగ నైతిని యీనాటి వఱకు కూడ. 97

కానఁగదన్న భిక్షుకుల ఖండదయాపరులై జగమ్ములో
దీనుల దుఃఖితాత్ముల విదీర్ణచరిత్రుల దీర్ఘరోగులన్
పూని తరింపఁజేయుచు నపూర్వ విధంబున దీక్షలిచ్చుచున్
ప్రాణము మీఁది యాస లోకభంగిని వీడి చరించుచుండుటల్ 98

నీవారని నావారని
భావించ రొకింత హీనభావమ్ములకే
తావీయ రరసి వీరల
త్రోవజనుట శుభమటంచు తోచదె నీకున్. 99

ప్రాణిని సంహరించగ కృపాణము నెత్తిన పాపిగన్నచో
మానవ వేగమూని యనుమానము వీడి శిరంబు లొడ్డియా
ప్రాణికి ప్రాణభిక్ష నిడు భవ్యమనస్కులు బౌద్ధులిట్టి వి
జ్ఞానుల మధ్య నీగతివి జాలిని దూలెద వేల సోదరా ? 110

కాయము నిత్యమన్న గతకాలము వెన్కకురాదు సృష్టిలో
మాయని దొక్క సత్యమె కుమారక ధర్మము దాని ప్రాణమై
పూయు నహింస పిమ్మట నపూర్వ ఫలంబగు ముక్తినిచ్చు దుః
ఖాయతమై తనర్చుభవ మంతము జెందుట తథ్యమాపయిన్. 101

ఆత్మ సతిపరమౌట నూహించలమున
మూట కట్టిన యనురాగ మృత్తియంబు
జారి పోయిన దనెడు విచారపరత
దారిలోనున్న మోక్ష విత్తమ్ము కనవు. 102

నేల పాలించు వాడవై నిజప్రజాళి
భవ రుజా మృత్యువుల చేత నవయుచుండ
కాచి రక్షించదగు నీవు చూచి చూడ
నట్లు చరియించు టెంతటి న్యాయమన్న." 103

అను సుగతుని పాదములకు
వినయమ్మున మ్రొక్కి నందవిభుడున్నతమౌ
తన జీవితా శయమ్ములు
వినిపించ దొడంగె మిగులవేడుక పడుచున్. 10[illegible]

"స్వామి నీవన్నమాట వాస్తవమెకాని
క్షితి తలమ్మున నాస్వల్ప జీవితమున
కను భవంబైన దొక విషయంబు కలదు
కృపవహించుము నేడు విన్నపమొనర్తు. 105

సృష్టి యందున్న కోట్లాది జీవులందు
సమున్నతంబైన మానవ జన్మమెత్తి
పూర్వ పుణ్యము చేనబ్బు భోగతతిని
వీడియుడుమల బడుటెల్ల వెఱ్ఱికాదె? 106

గాసి జెందక ప్రాగ్జన్మ కలిత సుకృత
ఫలముగా లభ్యమైనట్టి వనజనేత్ర
సార్ధకాహ్వయ సుందరి నమితవేడ్క
గూడి సుఖలీల నుండుట పాడుపనియె. 107

అనుపమ దివ్యభోగము లయాచితమై సమకూడు చుండఁగా
దని, పిరసించుటే యొకవిధమ్మగు వెఱ్ఱి తనంబు గాదొకో
మనసము సేయ సాహృదయ మందిర చంద్రిక నుజ్జగించి యి
వ్వనమున నుండుటెల్ల తలవంపులుగా తలపోయుదున్ ప్రభూ 108

ఒకరిని కష్టపెట్టక మరొక్కరి విత్తముదోయ బోవకే
సకియను నేను మాప్రణయ సారసముద్రము మధ్య దీవిలో
ముకిళితమై యెఱుంగని ప్రభూత సుమోపవనాంతరమ్ము నం
దకలుష వృత్తితో మెలగుటారయ దోషమనంగ జెల్లునే, 109

నాయెద నావికొన్న దవి నాహిత సౌరభ పుష్పవల్లి నా
జాయ, తదీయవర్తన విచారణసేయగ నిత్యసత్యమా
తోయజ నేత్ర కెంతయును ద్రోహముచేయుటకాదె నేనిటన్
పాయని దీక్ష బొందుట కృపాపరిపోషణ శాంతభూషణా. 110

అనుచు నందుడు స్వీయాశయముల నెల్ల
విన్నవించిన జినుడు ప్రసన్న దృష్టి
నాలకించుచు చిరునవ్వు జాలువార
విదిత పరచెను సత్ప్రేమ పథమునిట్లు. 111

"సోదరా నీవు నీవచస్సుల నడుమను
కాపురము సేయు కామాంధకార్యమెల్ల
ప్రేమ యనుచును సానంద సీమయనుచు
పొగడు కొనుటెల్ల యజ్ఞాన మగును సుమ్ము. 112

పూర్వ పుణ్యోపలబ్ధమౌ భోగతతియు
తరిగిపోవును సత్కర్మ నెరపకున్న
కుడుచుచుం గూరుచున్నచో కొండలైన
తరిగిపోవుట ధరణి నబ్బురము కాదు. 113

ప్రేమ మనోరాజంబున పవిత్రముగా వెలుగొందు చున్నచో
కామ వికారమూలమగు కామిని కైతపియింతువేల నీ
కోమలి మాపురేఖలకు కొంచెము లోపమువచ్చు నాడు నీ
ప్రేమ మరొక్క కోమలి కుపేతమగున్ తడవింత సేయకే. 114

జరరుజా క్లేశ భయద హస్తములు సాచి
మృత్యు దేవత వెన్నంటి మెలగుచుండ
మానవశరీర సౌందర్య మహిమ నడల
నెంత కాలము పట్టునో యెంచుమన్న. 115

నేరుపు జూపుచున్ కవులనేక విధాల మనోహరంబులౌ
పేరులు పెట్టి కోమలులు శీతమృగేక్షణలంబుజాననల్
సారస గంధగంధులని సన్నుతి జేయుటెకాని సృష్టిలో
నాతని పత్యశోభ నణుమాత్రము చూచియెఱుంగరింతయున్. 116

కాన బడుచున్న వృక్షశాఖను వసించు
కపియు గళములయన్యోన్య కామవాంఛ
లకును మర్త్యుల భోగవర్తనములకును
భేద మావంతయునులేదు పృథివియందు. 117

ఆ కపీంద్రున కా కపి యందకత్తె
నీవు నీసుందరీమణిన్ నిరుపమాన
సుందరిగ నెంచి నిర్జరీ సుందరులను
కాంచ గలిగిన నీలేమ నెంచబోవు. 118

క్షితిని నీప్రేమ మవ్యయోన్నతమె యైన
సహజ విస్తృత ప్రకృతి వేశ్మమున వెలయు
పూర్ణ సౌందర్యమును చూడబోవకాక్క-
తెరవనే యెంచి మదిని చింతించనేల. 119

కాల గతియందు నిర్జరాంగనల సొబగు
కూడ నశియించిపోవు నతులంతితముగ
నన్నచో ధాత్రి నీప్రేమ కున్నచోటు
యెట్టిదో యెమ్మనమున నూహించుమన్న. 120

కాలగర్భమందు కష్టించు దీనుల
గతిని జూడ గుండె కరగుచుండె
నొరుల శ్రమలు గొనక పరవిత్తమేలేక
భోగ మెట్లులబ్బు భూపతులకు. 121

అతివ కామపంజ రాంతర కీరము
పగిది నలరుచుండి భవనములను
లోక మందు దీన శోకంబు పెడచెవిఁ
బెట్టతగదు ధరణీ విభున కెపుడు. 122

ఈ మహనీయులందరు మహీవలయమ్ముల నేలువారలే
కామనలన్ త్యజించి త్రిజగన్నుత ధర్మ పథమ్ము జొచ్చి ని
ష్కామ సుధా ప్రధారలను చల్లి శుగాబ్ధిని ప్రగ్గ యీజన
స్తోమము నేలు చుండిన విశుద్ధచరిత్రులు సోదరాగ్రణీ. 123

నీవొక మంచిపుష్పమును నిర్మలబుద్ధిని కాంక్షచేతు వా
పూవొకనాడు రాలి పడిపోయిన మోడగు నట్టి కాంక్షయే
జీవన దుఃఖమై యెదను చీల్చగడంగెడి నట్టియాతనన్
జీవితమందు కన్పడని శిష్టపథంబును బట్టుటొప్పగున్. 124

వాచవులూరు శాంతి ననివార్యముగా గను చేయునట్టిదై
యీచతురబ్ధివేష్టిత మహీవలయంబున నిత్యసత్యమై
తోచుట చేత యిందరు బుధుల్ నవధర్మ పథమ్ము జొచ్చి వ్యా
కోచ మనఃప్రసూనముల గోరి భజింతురు మోక్షకామినిన్. 125

తన తండ్రిరాజ్యమ్ము తృణముగా భావించి
యానందుడీ దీక్ష నందెకనుమ
భువన వందితుడైన ముని చంద్రుడ జితుండు
నవ ధర్మపథములో నడచె కనుమ

తన శిష్యకోటితో చనుదెంచి సేవించు
సారిపుత్రుని త్యాగ పరణికనుము
శాశ్వతోన్నత ధర్మ చక్రమూనినయాకు
మార కాశ్యపుని నిర్మమత గనుము

యెందరెందరో తమ ప్రియ సుందరులను
వైభవములను విడనాడి వచ్చి నూత్న
ధర్మ పథమున పదమూని తనరుచున్న
తీరు పరికించ సర్వము తేట పడదె ? 126

సలిల బుద్బుదములవలె క్షణికమైన
భౌతి కానంద లోభము వదలిపెట్టి
తరుగు నెరుగని మోక్షవిత్తమ్ము కొఱకు
పాటు వడజెల్లు నన్ను నీబోటివాడు. 127

ధర్మరాజ వచోమృత ధారలందు
మునిగితేలిన నందుని మనముకొంత
తల్లడము వాసి మోక్షవిత్తమ్ము దెసకు
మోజుతో మొగ్గజొచ్చె నవ్యాజముగనె 128

సుందరీ వైరాగ్యము

రమణ నెడబాసి ధర్మ హర్మ్యముల నడుమ
కుములుచుండెడు సుందరి కమలవదన
నాల్గుదినము లదేరీతి నవసి నవసి
తెలివినొందెను తనభర్త తీరు తెలిసి. 129

క్రమముగా లేమ శృంగార కాంక్షతోడి
లేపనమ్ములు విడనాడి పాపపుణ్య
గోష్ఠి రుచిపుట్ట ననురాగ గోష్ఠిచురచి
మహత తెగగోయ గడగెనిర్మమమత హెచ్చ. 130

ఉండ నిల్లులేక పండచాపయులేక
చెట్ల నీడలో వసించు వారి
నాదరించి యింతయన్నంబు పెట్టించి
తృప్తి పరుప దొడగె దీక్షతోడ. 131

లలిత దుకూల వస్త్రముల రమ్యవిభూషల మోజువీడి మే
ల్వలువలు భూషణంబులును వాసిగ దానముచేయుచున్ సదా
నిలయము నందనాథల కనేకవిధంబుల మేలుచేయుచున్
వెలయగడంగె సుందరి పవిత్ర చరిత్రను లోకులెంచగన్. 132

సుందరీ మోహపూరితా క్రందనమ్ము
నన్నగిలిపోయె ననివిని శాక్యమౌని
దీన జనబంధు వైనట్టి మానవతికి
ధర్మదీక్ష నొసంగగా దలచి మదిని. 133

అనుగు శిష్యు కుమారకాశ్యపుని పిలిచి
ధర్మసోదరి నందసుందరిని గాంచి
దివ్య నిర్వాణపథము బోధించు మనిన
స్వామిపనుపు నతడుశిర సావహించి. 134

లేమ గృహాంగణమ్ముస చరించుతరిన్ దరిజేర భిక్షుక
స్వామిని గౌరవించి విలసన్నవదీక్ష నొసంగ వేడినన్
కోమలికిచ్చె భిక్షుకుడకుంఠిత త్యాగపరీమళాలతో
సీమలుదాటు శాక్యముని శేఖరు దివ్యపథ ప్రసాదమున్, 135

బ్రహ్మచర్యాది నియమము సంపదలతోడ
శమ దమాదుల దనుకూల కనుకూల సదనమైన
దివ్య నిర్వాణ సూత్రముల్ తెలుప సుదతి
మోద వారాశి వైచెను మునకలెన్నొ. 136

శాక్యముని పాదములు నాకు శరణమనుచు
శరణు నాకిక నవధర్మ చక్రమనుచు
సంఘమే నాకు సర్వదా శరణమనుచు
అనుదినము లేమ తలపోయు మనసు నందు. 137

కలికి సుకుమార సుందరాంకములవెల్ల
దీన బాంధవ దీక్షాప్ర దీప్తములుగ
మారి పోవుచు క్రమముగా మీఱిపోయె
ధర్మదేవత పాదముద్రల వహించి. 138

సహధర్మచర్యము

సుందరీమణి యొకనాడ మందగతిని
అంతిపురి వీధి నగరి యందరుగు చుండ
బాలు డొక్కడు దరిజేరి కేలువట్టి
కన్నియేడ్చుచు రమ్మని వేడు కొనిన. 139

లేమ వానివెంట గ్రామాంతమందున్న
మాలపల్లె నొక్కమూల పూరి
గుడిసె యందు చొచ్చి కడువిస్తుపోయెను
నంద విభుని దర్శనమ్ము పొంది, 140

కోమలినిం గని నందుడు
స్వామిని తిలకించి లేమ స్వాంతమ్ములలో
స్తోమ మమకార భావము
లేమాత్రము లేక యే రహిన్ వెఱఁగొందెన్. 141

గుడిసెలో మూల కంకటిన్ గూలియున్న
వెలది తుదిప్రాణవాయువు విడువబోవు
తరుణమున వచ్చి నిలచెను దయదలిర్ప
బుద్ధదేవుడు నిర్వాణ భూషణుండు. 142

సుందరీ నందులా నందమంది వేగ
బుద్ధదేవుని పాదాబ్జములకు మ్రొక్కి
బౌద్ధమే మాకు శరణని పలుకుచుండ
దీనహరిజన భామిని మేనువిడచె. 143

బ్రతుకునందెన్ని యిడుమలో వడియనాథ
వనితయానాడు తనబాల బాలికలను
విశ్వ కరుణామయుని మ్రోల విడిచి పెట్టి
క్షితిని విడనాడె పూర్వ సంచితము వలన. 144

బుద్ధదేవుడు కరుణా ప్రపూర్ణుడగుచు
హరిజనాంగన సుతుని సుందరికొసంగి
బాలికను యెత్తి చందురుని కేలపెట్టి
సాకనియమించె పూర్ణవాత్సల్యమునను.

ఆ యనురాగమూర్తులా దయమ్మున బాలలనెత్తి "బుద్ధదేవాయ నమోస్తటంచు" భవబంధనముల్ దిగజారిపోవ శాంతియుత ధర్మమార్గమున సాగుచు పూర్ణవిరాగ చిత్తులై పాయని వేడ్క దీనజన బాంధవులై నుతికెక్కిరయ్యలన్.



బుద్ధపురాణము

జాతక కథా పర్వము

దాన శీలాది పారమితలను పూర్తి
జేయుటకు మున్ను ధరణిలో శ్రీఘనుండు
సకల యోనుల నుదయించి ప్రకట తీవ్ర
సాధనలు చేయు టను బోధి సత్త్వుడయ్యె. 1

దశ బలుడు పూర్వ జన్మగాధలు సతమ్ము
పూస గ్రుచ్చిన రీతిగా బోధసేయ
వినిన భిక్షువు లానంద మున చలించి
పోవుచుంద్రు తదీయాను భూతి నెరిగి 2

నీతి దాయక మగు కథల్ చేతములను
హత్తుకొని పోయి భవరోగహర మహౌష
ధముల దానముచేయు నుదారము గను
వాని సేవించ నొల్లని వారు కలరె. 3

ప్రేమ మహిమ

ఒక నాడు బుద్ధదేవుడు
ముకుళిత కరకమలు లగుచు మ్రోల గల ప్రజా
నికరము తరింపఁ జెప్పెను
అకలంక ప్రేమమహిమ నవ్యయ ఫణితిన్. 4

బ్రహ్మదత్తుడు కాశికా పట్టణమును
యేలు కాలాన నాతని మూల బలము
పొరుగు దేశాలనే తొలి ముద్ద రీతి
మ్రింగ జాలినదై యుండె ఉక్కుటముగ. 5

దాని పొలిమేర రాజ్యమై తనరు కోస
లాధిపుని దిఘీతిని నిస్సహాయుఁ జేసి
కాశికాధీశు డోడించగా నతండు
ప్రాణభయమున వనుల వెంబడిని పాఱె. 6

బల వంతులైన నృపతులు
బలహీనుల కొల్లగొట్ట ప్రత్యక్షముగా
తుల లేని భోగములతో
వెలయుట దుర్మార్గమైన వృత్తి సుమండీ. 7

ఆదిఘీతి నృపాలుని యనుగు బిడ్డ
డగు దిఘాయు రిపుకోటి హస్తములకు
దీనుడై చిక్కె నాదిఘీతియును శత్రు
రాజిచేపట్టు బడియె ఘోరాటవులను. 8

కో పారుణి తాననుడై
పాపమనక కోసలేంద్రు ప్రాణము తీయన్
వేపనిచె వారణాసీ
భూపతి నిర్దయులు కారె భూపతులెందున్. 9

ఉరికంబం బును చేరెడు
తరుణమున దీధితి కూర్మి తనయునిఁగని సా
దర దృష్టి విలోకించుచు
చరమహితవు తెలిపె హృదయ శాంతి కొఱకునై. 10

"పగ వలన పగ నశించదు
జగతీ వలయమున నెట్టి సందర్భమునన్
పగ నణచి వేయ ప్రేమ యె
సుగమ పథము దాని విడువ జూడకు తనయా. 11

తండ్రి మరణంబు గనిన పుత్రుండు చెప్ప
నలవికానట్టి దుఃఖాన కలగి భయద
విపిన భూముల కెట్టులో వెడలి కొంత
కాలమందందు తిరుగుచు గడిపె బ్రతుకు. 12

కోడె తనంబుమై నలము కొన్న కొలందిని రాచ బిడ్డలో
వాడిమి హెచ్చి తండ్రి పగవానిని దున్మి తదీయ రక్తమున్
తోడి స్వకీయ హస్తములతో పితృతర్పణ సేయఁబూంచె తా
రాడుట మాని యవ్వని పరాసరిగా జనె వారణాసికిన్. 13

నేర్పుతో మెల మెల్లగా నృపతి యశ్వ
శాలలో జేరి యొకనాటి నంజవేళ
వేణుగా నంబు చేయుట విని ద్రవించి
బ్రహ్మదత్తుడు రావించె ప్రమద మెసగ. 14

క్రమముగా వాని వినయ విక్రమములరసి
వారణాసీ నృపాలు డవార్య కూర్మి
నంగ రక్షకునిగ జేసి యాదరించె
వేతనము పెంపుజేయుచు ప్రీతితోడ.

రాజు చూపించు ప్రేమాను రాగములకు
తనివి చెందక పగతీర్చు కొనగ తగిన
యదనునకు వేచి యుండ ధరాధిపుండు
మోదమున సాగె మృగయా వినోదమునకు.

క్షాత్ర తేంద్యుని తేరు ది క్షితి కొడుకు
స్వయముగా తోలు చుండిన సమయమగుట
పాతెడు మృగాళి వెన్నంటు తీరు దోప
సైనికుల నుండి తప్పించె స్యందనమ్ము.

ఘోర వనభూమి మధ్యకు తేరు చేర
భాస్కరుడు మింటి నడుచక్కి బరగు చుండె
వేట తమిడస్సి నట్టి భూవిభుడు విశ్ర
మించి నిద్రించె తృటిలోన మేను మరచి.

నృపతి తన తొడ తల నిడి నిద్ర బోవు
తరుణ మందు దీర్ఘాయువు ఛురిక తీసి
గళము తెగగోయ బోవ నాకస్మికముగ
స్మృతికి వచ్చిన దొకనీతి మెరపు వోలె.

"పగను పగచేత వర్జించ వలను పడదు
జగతిలో ప్రేమ పగచేత సమసిపోవు"
ననుచు మరణించు వేళల జనకుడనిన
మాట స్ఫురియించగా తొట్రుపాటు కలిగె. 20

చేటు పడక మేను స్వేదాంబుసిక్తమై
జారి పడిన కత్తి సవ్వడులకు
మేలుకొనిన ధరణీపాలు డాతని స్థితి
నరసి. నెరగు చెందు నవసరమున. 21

"తా దిధీతి నృపాలుని తనయు డగుట
క్రూర బుద్ధిని కొలువులో చేరితుదకు
చలివ బూనియు పితృవచస్సు మదిని
తోచి విరమించుటయు చెప్పి వైచినంత" 22

క్ష్మాతలేశ్వరు డాశ్చర్య చకితు డగుచు
తల్లడిల్లి దీఘాయు తనువు నిమిరి
కన్ను గవనుండి దుఃఖాశ్రు కణము లురల
కౌగిటను జేర్చె ననురాగ కలితుడగుచు. 23

"నాయనా; నేను చాల యన్యాయ బుద్ధి
నగుచు నీతండ్రి రాజ్యము నపహరించి
ప్రాణమును తీసి యుండిన దానవుడను
నన్నుచంపక విడనాడి నావు నీవు. 24

నీ పితృపాదుని జంపిన
పాపాత్ముఁడ నైన నన్నుఁ బరిమార్చు నెడన్
నీపితృ దేవుని హితవే
కాపాడిన దోయి నన్నుకటా నా స్నేహమై. 25

నీ తండ్రి రాజ్య రమతో
నా తనయను స్వీకరించి నయగుణ రాశీ
నీతండ్రి కాత్మ శాంతి మ
హీతలమున నాకుకీర్తి నెసగించగదే. 26

అనుచు బ్రహ్మదత్తుఁ డాత్మజతో సర్వ
రాజ్య మొసగె నీ ధరాతలాన
ప్రేమకన్న దొడ్డ విత్త మేదియు లేదు
కాన ప్రేమపథము పూనికొనుఁడు. 27

శ్రీకరంబగు ప్రేమావ లోకనంబు
చేయు కథతెల్ప బుద్ధుడు శిష్యకోటి
తనువు పులకింప ధన్యోస్మి యనివచించి
మనన జేసిరి ప్రేమజీవనము మదిని. 28

మరియొక దినమున సుగతుడు
పరిపూర్ణాసక్తి శిష్యవర్గము కోరన్
తన పూర్వజన్మ చరితము
కరుణామయ మగు కినార కథనెరిగించెన్. 29

కినార జాతకము

బ్రహ్మదత్తుడు కాశికా పట్టణమును
పాలనము చేయుచుండిన కాలమందు
వారణాసీ సమీప కాంతారమందు
లేళ్ళ మందలు రెండు చరించుచుండె. 30

అందొక్క మందకధిపతి
సుందర మగు పసిడిలేడి సురచిర శోభా
నందిత నయవర్తనయై
మందను పాలించుచుండె నుహనీయముగా. 31

దాని మేని సొబగు దయనీయ వర్తన
కాంచి సతము ప్రకృతికాంత మదిని
పొంగిపోవుచో కురంగాళి మోదము
వేరె చెప్పనేల విస్తరించి 32

అవని నాధుడు సతముమాంసాశనమ్ము
కోరి వేటాడ నమ్మృగకోటిప్రాణ
భీతి చేతల్లడిలిపోయి విపినవీధి
నల్లకల్లోలమైపోయి నహరహమ్ము 33

నేడు మసలుచున్న లేడి యామరునాడు
చూడగలుగునాస కూడలేక
పోవుచుండె నొక్కప్రొద్దైన నిశ్చింత
బ్రతుకు గడువదయ్యె వనమునందు. 34

భేరీ తీవ్ర నినాదము
క్రూరాత్మకమైన వేటకుక్కలు యరపుల్
మీఱుతటి పాఱు తేళ్ళను
కారుణ్యము విడచి చంపగడగిరి మృగముల్. 35

ప్రతిదినంబట్టి దురవస్థ పాలబడుచు
కడు విచారించి మదిని బంగారు లేడి
సాటి సుందను పాలించు మేటియైన
వలవ కొమ్మల లేడిని కలసి పలికె. 36

మిత్రమా రాజు దయవీడి శత్రురూప
మున కురంగాళిని వధింప బూని నాడు
బలియుడైనట్టి తీనితో పంతమూని
నిలువజాలము మనమిలాతలము నందు. 37

మనము మనలోని వైషమ్యమును త్యజించి
ధారుణీ పతితోడ మంతనము సలిపి
రాజు నొప్పింనికున్న కురంగజాతి
నాశమైపోవు మరికొన్ని నాళ్ళలోన. 38

దినమునకు నొక్కలేడి వంతునను మనము
అధిపుని గృహాంగణమ్మున కరుగుచున్న
తక్క మృగములు మృతభీతి తక్కకొంత
కాలమైనను జీవించగలవు భువిని. 39

పసిడిలేడి హితవు పైమంద నేతకు
నచ్చినంత నను దినంబు నొక్క
మృగము పంపబడిన జగతీతలేశుడు
వేట మానివేసె నాటినుండి. 40

కాలము దొర్లుచుండిన దొకానొక నాడొక లేడినిండు చూ
లాలికి వంతువచ్చుటయు నయ్యదినేతను జేరి మ్రొక్కి కొ
న్నాళుల కే బ్రసూతనయి నంతనె రాజుకు బోనమౌదు నీ
వేళకు బంపుమన్యునవి వేడెను గద్గద ఖిన్నకంఠియై. 41

నిండు చూలాలు కన్నీరు నింపికొంత
గడువు కోరిన సుంతయు కరుణ లేక
పలవ కొమ్మలలేడి కోపమున కనులు
జేవురించగ పలికె కచ్చితము గాను. 42

నీ వంతున కిపుడెవ్వరు
పోవరు చూలాలివైన పోవలసినదే
నీవినయ విధేయతలకు
శావియ్యడలేదు వేగతరలుము మనంగా. 43

చూలులేడి కడుపు చుమ్మలు పోనేర్చి
జాలిలేని ప్రభువు సమ్ముఖమున
నిలువహాని యనుచు తలపోసి బంగారు
జింకతో నవస్థ చెప్పుకొనెను. 44

దాని దుర్దశ కెంతయు మానసమ్ము
కరగి పోవగ లేచి బంగారు లేడి
పూని తా దానివంతు సంపూర్తిచేయ
బయలు దేరెను నిస్స్వార్థ భరితయగుచు. 45

నగరికింబోయి దేహార్పణము నొనర్చ
నేలిక నికాయమున వంటశాల కెలన
వధ్య శిలమీద తనతల వంచి నిలువ
కటిక తిలకించి విభ్రమ కలితుడయ్యె. 46

రాజు శాసించి యుండె కురంగ రాజు
లను వధించిన దండింతు ననుచు, కాన
పరుగు నను పోయి వాడు క్ష్మాభర్తతోడ
విన్నవించెను, మృగరాజు వింతనడత. 74

రాజు చనుదెంచి హేమ కురంగరాజు
వర్తనము గాంచి నివ్వెఱ పడుచు నడుగ
గా, పసిడిలేడి యమ్మృగి కరుణ గాథ
విన్నవించిన నృపతి ప్రసన్నుడగుచు. 48

సాటి జింకప్రాణ సంరక్షణార్థమై
మొనసి దేహమొసగ బోవు విన్న
దయను విడచి నాము తరలుమీ వనికన
వరకు రంగరాజు కరుణపొడమ. 49

పలికె: నృపతితోడ వసుధేశ నాప్రాణ
మొకటి యితర ప్రాణ మొకటియగునె
యెన్ని మృగములిందు యీల్గెనో తమకునై
మున్నుయింక చావనున్న వెన్నొ. 50

తాము దయవహించి తక్కిన జింకల
విడుతురేని నన్ను విడువుడిపుడు
లేకయున్న వేగమే కత్తివ్రేటుతో
యిపుడె సమసిపోవ నిందునన్న. 51

పతుల కష్టపెట్టి బ్రతుకు చుండుట కన్న
నొరులకొఱకు మేను దొరగు టొప్పు
గాన నాశిరంబు ఖండించి పలలంబు
మెక్కఁదగును తాము మక్కువగను. 52

లేడి పలుకులకు, చలించి మహీనేత
మాంస భక్షణంబు మాని, నాడె
జగతిచాట బనిచె, మృగయా వినోదంబు
కూడదనుచు, హింసవీడు డనుచు. 53

రాజ చంద్రుని నదయాను రాగమునకు
భాజనంబై తనర్చిన పసిడిలేడి
వందనముచేసి నృపతికి ముందకేగి
యేలు కొనుచుండె సమ్మోదకేళి దేలి. 54

గర్భిణీ హరిణము కొంత కాలమునకు
కాంచి యందాల కూనను పెంచుచుండ
పరుగునేర్చిన హరిణ డింభకము పెద్ద
మందతో నాటలాడుచు మసలుచుండ. 55

తల్లి తిలకించి బిడ్డను దరికి జీరి
పలవ కొమ్మల లేడితో చెలిమికన్న
పసిడి జింకతోడి మృతియెసం పర్కారంబు
కాన, యీ జింక సేవకు పూనుమన్న. 56

తల్లి హితవులోని తాత్పర్యము గ్రహించి
పసిడి లేడికొలువు పట్టె కూన
పసిడి లేడినేను పైమంద నేత యే
దేవదత్త నామ భూవరుండు. 57

అని, పలికిన, సుగతుని పద
వనజములకు మ్రొక్కి, భక్తి ప్రస్తుతిగావిం
చెను, భిక్షుక సంఘంబా
వనమునగల తరులు విరుల వానను కురిసెన్. 58

ఒక పూర్ణిమాదినంబున
ముకుళిత కరకమలు లగుచు మ్రోలనలరు భి
క్షుకుల గని శాక్యసింహుడు
ప్రకట ముగాస్వీయపూర్వ భవకధ తెలిపెన్. 59

బోధిసత్త్వజాతకము

ధనమూల మీ జగమ్మని
జనులందురు కాని; ప్రాణసంకటమగుచున్
మనసీక చిత్తశాంతిని
గనసీయక బాధపెట్ట గలదా ధనమే. 60

బోధిసత్త్వుడ నగుచు నేపూర్వమొక్క
పల్లెలో బుట్టి తలిదండ్రు లుల్లసిల్లి
మెలగ సేవించు చుండగా మృత్యుకోప
మునకు గురియయ్యె జనకుడు జననితోడ. 61

ఆపదలందు కుందు ననహాయుల పాలిటి కల్పకమ్మునై
ప్రాపు వాసంగు చుండెదు క్ష్మాపాలులు నాతలిదండ్రులిర్వురన్
పాపపు మిత్తిపాల్పడ నభాగ్యుడనౌచు మృతిన్ జయించగా
తాపసవృత్తి నొక్కజడదారిని కొల్వ గడంగితిన్ వశిన్. 62

ఆ ముని రాజచంద్రుడు మహామహిమాన్విత తత్త్వసిద్ధుడై
కామములన్ జయించి త్రిజగన్నుత కీర్తికి ప్రాకులాడు చున్
భూమిని సంచరించువెడ పూర్ణవిరాగ సుబోధ బుద్ధినై.
స్వామిని వెంబడించితిని సర్వవిధంబుల తోడునీడగా. 63

మేమొకానొక కానన భూమి పథము
పట్టి చనుచుండ నడిరేయి భయములేక
స్వాతి నక్షత్రయుక్తుడై చంద్రముండు
తులుకు చుండెను వెన్నెల కుప్పవోసి. 64

స్వామి వారట్టిలగ్న మాసన్నమైన
కనకవర్షంబు కురిపించ గలరు తృటిని
కాని;నేనట్టి పనులిల హానికరము
లనుచు నుడువుచు నుండెద నహరహమ్ము. 65

అది; నిదాఘనిశీథము ముదురువెన్నె
లలను పదయాత్రయెంతయో రహినిగూర్చ
త్వరిత గతినేగు మమ్మొక్కచరియ యందు
తస్కరులు చుట్టుముట్టిరి దయ దొరంగి. 66

బడుగువారము మరియు తాపసుల మనుచు
విశద పరచిన మూర్ఖులై వినకనుంత
కనికరము లేక ఱెక్కలు కట్టి నెట్టి
బాధపెట్టుచు చోరులి ప్పగిది ననిరి. 67

"మీపాండిత్యముతో నిట
నేపనియును జరుగనేర దేత్తైర మీరల్
మాపన్ను రెండు వరహా
లేపగిదిని నైనయిచ్చి యేతీరవలెన్. 68

వనములో రేల మాకంట బడినవాడు
వాల్గుటూకలు చెల్లించి నడువవలయు
లేక పోయినచో యమ లోకమునకు
పంపివైచెద మెట్టి నిర్భాగ్యునైన." 69

తస్కరుల పన్నకై గురూత్తముడు పనిని
కనక వర్షంబు గురియించగా దలంచు
టరసి నర్కోక్తి తద్యత్న మాపుజేసి
చోర నేతకు తెలిపితి గౌరవమున. 70

గురువరేణ్యుని మీకడ కుదువబెట్టి
విత్తమును తెచ్చి మీకిచ్చి విడుచుకొందు
ననుచు నొడబడజేసి రయమునవ్యక్క
పల్లెకేగితి విత్తము వడయుకొఱకు. 71

వెడలునప్పుడు మగుడ వేడితి నేనప్పు
డలకు కనకవృష్టి కొఱకు మంత్ర
పఠనచేయ కడగ వద్దని కాని మ
ద్గురువు నావచస్సు సరకుగొనక. 72

ధీరుడై మంత్రము పఠించి దినము నుండి
కురియజేసిన బంగారు గుట్టలెల్ల
యెత్తుకొని చోరమండలి యేగుచుండ
వారి నొకతస్కరులగుంపు చేరి నిలిపి. 73

దోచుకొన నెంచుయత్నము చూచి జడిసి
మమ్ముపీడించనేల నిమ్మౌనివరుని
పట్టు కురిపించుకొనుడయ్య పైడివాన
లనుచు తొలిదొంగలు యథేచ్ఛ నరుగుటయును. 74

రెంతప గుంపా ్రయోగిని
దండించి ధనంబుగోర తల్లడపడి మూ
ర్ఖుండగు ముని చాత్రుడు రా
కుండుటగని కనులనీరు గురియుచు పలికెన్. 75

నాయనలార యేటికొకనాడటువంటి పవిత్రకార్యమున్
చేయగవచ్చు గాకిపుడు చేయుట నాకుతతంబు గాదనన్
మాయురె ముందుగాజనిన మందకు బంగరు రూకలిచ్చి య
న్యాయము మాకుజేసెదవహా!యని త్రుంచిరి యోగిశీర్షమున్. 76

మునిని తెగటార్చి ముందుగాజనిన చోర
మండలిని చేరి యెదిరించి ఖండనమున
నొండొరుల జీల్చుకొని చచ్చిరొక్కడైన
ప్రాణముల తోడ పుడమిపై బ్రతుకకుండ, 77

పల్లియందెట్లొ విత్తము వడసి తిరిగి
వచ్చుచుం దారిలోకొండ ప్రక్కరుధిర
ధార లెదురైన దొంగలు తలలుద్రెళ్ళి
కూల గంటిని నాలేత గుండెలదుర. 78

పీన్గు గుట్టల మధ్యగా విడువబడిన
పసిడి మూటల వలన విస్పష్టమయ్యె
గురువ రేణ్యుడు నామాట సరకుగొనక
పనినొనర్చిన బంగారు వానగాథ.

ప్రవిమలానంద భావనాంబర తలావ
పరువు లెత్తుచు వెలుగొందు మెలపురీతి
మునిని విడిపించ వచ్చు నామోదమెల్ల
మారిపోయెను కన్నీటి ధారగాను. 80

కీకారణ్యమ్మున బడి
కేకలిడుచు తిరిగితిరిగి ఖిన్నతతో నెం
తో కష్టముపై నొకవ
ల్మీకము కడ గంటి గుహుకళేబరము తుదన్ 81

ధన దాసులైన క్రూరులు
కొను నట్టి సువర్ణసృష్టి గుఱిపించిన య
మ్మునివరుని శిరఃఖండము
గని దురపిల్లితిని ఘోరకాననభూమిన్. 82

పరమ నిర్వాణమునుగోరు వరమునీంద్రు
లష్టసిద్ధులకాశించి నిష్ఠసడలి
ఇహపరమ్ముల వ్యర్థులై యేగుతెరగు
లవగతములయ్యె నాడు మహాద్భుతముగ. 83

ఎంతయేడ్చిన ఫలితమావంతలేమి
పదివసంతాలు మన్మనః పద్మమందు
నిలిపి కొలిచిన దేశికాంఘ్రులకు మ్రొక్కి
జరిపి వైచితి నగ్నిసంస్కార విధులు. 84

మూమకాదర్శమును వన భూమిదాటి
సాగిపోవుచు మండవృక్షములు లతలు
స్పందనము వీడి విభ్రాంత జలధి మునిగి
తేల నిలచెను విజ్ఞాన తీరమందు. 85

బుద్ధదేవుని పూర్వాను భూతివినిన
జన వితానము బుద్ధుడే శరణమనుచు
మ్రొక్కి తమలోని ధనదాహములు నశించ
భవ్యమతులైరి నిర్వాణపథము నందు. 86

శశ జాతకము

దాన ధర్మాది పారమితల మహత్వ
మెరుగగోరిన సజ్జన ప్రవరులొక్క
నాడుదర్శించి బుద్ధుని వేడు కొనిన
శాక్యముని తెల్పెనిట్టులలౌక్య ఫణితి. 87

ఒక్కకాననమున చక్కని కుందేలు
కలదు చాలపూర్వ కాలమందు
సాటి జంతువులకు సఖ్యత సమకూర్చి
జ్ఞాన బోధసేయ గడగునెపుడు. 88

మనము సహజ వైర మార్గంబు విడనాడి
స్నేహ బంధనమున చెలగుచుండి
సౌమ్యవృత్తి బూని సాటిజీవుల కష్ట
ములను బాపవలయు కలతవీడి. 89

పొరపాటుచేత నైనను
పరులను హింసించరాదు ప్రత్యక్షముగా
పరికించి జ్ఞానవృద్ధుల
కరమను రక్తిని భజించగావగు నెపుడున్. 90

మనము మనమున పూర్వజన్మముల యందు
చేసికొనియున్న సుకృతవిశేషమగుచు
లభ్యమగుదాని పరుల నలక్ష్యదృష్టి
చూడకాదరమున పెట్టి వాడవలయు. 91

పూర్ణిమాపర్వదినమంద పూర్వభక్తి
నొరులకాతిథ్యమునొసంగి యుపవసించి
అంచితధ్యాన నిష్ఠలో మించి బ్రతుకు
ధన్యమొనరించుకొన వలె మాన్యలీల.

ఆరీతి నెల్ల జీవుల
కారుణ్యము తోడబ్రోవగా జేయుచు సం
సారాంబోధిని దాటుగ
ఘోరాటవిలో శశమ్ము గ్రుమ్మరుచుండన్. 93

ఒక్కపూర్ణిమ దినమున నుపవసించి
వనినిగల మిత్రులనుజీరి తనకు గల్గు
కాయలాకుల నర్పించి గౌరవమున
దైవ చింతనలో మున్నతరుణమందు.

దేవతల రాజు కుందేలు జీవితమున
వెలయు దానపర్వతము తెలియగోరి
పథికుడై వచ్చి యాకటి బాధకోర్వ
జాల ననిచెప్పి విలపించె శశముముందు. 95

చెవులపోతు చాల చింతించి యాతని
కడుపు చిచ్చుబాపగా రవంత
ఫలము లేమిపలికె స్వామి ఘోరాకచిన్న
పనియొనర్చెదయ్య బాధయనక. 96

చిన్ని కట్టెలిన్ని చేర్చియగ్గి రగుల్చ
బోన మబ్బువేగ పూను మనిన
పాంథుడట్లొనర్చి ప్రమదంబుతో చూచు
చుండె నేమి జరుగునో యటంచు. 97

ఎండుపుల్లలట్టె మండి నాల్కలుచాపు
టరసి శశముదుమికె నగ్గియందు
పక్వమైన తననుపాంథుడు భక్షించి
కుక్షిబాధ బాపుకొను నటంచు. 98

దాని దానగుణము మానవాతీతమై
వరలుటరసి దేవభర్త మెచ్చె
వహ్ని చల్లబడెను జాహ్నవీ జలమట్లు
చెవులపిల్లి తనువు నవయకుండ. 99

ఆకుందేలును నేనే
లోకములో దానగుణము రూపొందించ
నా కౌసలం బొడఘుతిని య
థీకముగాదిది మున్నుజరిగినది ధరణిన్. 100

సింహజాతకము

భార్వతోర్విని వింధ్యపర్వత గుహాల
యమున నివసించు చుండుహర్యక్షమొండు
తన పరాక్రమమున ప్రాణితతిని యొడిసి
పట్టి భక్షింపఁజొచ్చె నిర్భయముగాను. 101
అమ్మృగేంద్రుని కుక్షియం దహరహమ్ము
బోలెడు మృగాలు జీర్ణపోవు చుండ
ప్రాణులన్నియు తమప్రాణ రక్షకొఱకు
తరలిపోయిన వాపర్వతమును విడచి. 102

ఎంతవెదికిన నొకచిన్న జంతువైన
కంటబడమిని యాకటి మంటతోడ
బాధపడుచున్న సింహమే పగిది కడుపు
చిచ్చుచల్లారు ననుచు యోజించుచుండె. 103

లలిత రమణీయ శాద్వలాంకురము కొఱకు
ప్రాకులాడెడి హరిణ డింభక మొకండు
కంటబడినంత దాని వెన్నంటి తరిమి
పట్టలంఘించె కేసరి నట్టడవిని. 104

హరిణశాబకంబు మరణభయంబుచే
పారిపోవ జంతుపతి రయాన
తరిమితరిమి పెద్దబురదలో దిగబడి
పోయి రక్షకొఱకు కూయదొడగె. 105

దారి నిటునటు పోయెడు వారిపిలచి
తన్ను వెండలించు డనుచు ప్రార్ధనము సేయ
దాని పూర్వప్రవర్తన దలచి దరికి
చేరరైరెంత వేడి యాచించుచున్న. 106

అవలెతిండిలేక మసలెడు సింగము
ట్లొక్కదినము బురదచిక్కి స్రుక్కి
కొనకు దారినరుగు గోమాయువును జీరి
వెలికితీయు మనుచు వేడుకొనిన. 107

జంబుకంబట్లై నిలచి నిశ్శంకతోడ
"నిన్నుకాపాడి నంతనే నన్నుచంపి
తినెద" వనుటయు సింగము దీనవదన
యగుచు నారీతిగాచేయ నన్న నిన్ను. 108

ఎన్నెన్నో జంతువులను
తిన్నానది నిజమె యింక తిననారీతిన్
పున్నెంబుండును నాయీ
బన్నంబును బాపి వేగ బ్రతికించిపవోన్. 109

క్షణికమైన బ్రతుకు శాశ్వతమని యెంచి
సాటి జంతువులను చంపినాను
నేడు మొదటహింస వీడననిమృగేంద్రు
డాదరమున పలికె ఖేదపడుచు. 110

నక్కదానిమాట నమ్మిరాడును పాతి
నోటి కొక్కకట్టు పాటవమున
నందజేసిలాగ హర్యక్షమాత్మ లో
నన్వదించె చాల జంబుకమును. 111

అడిమొదలా మృగరాజము
సదమలవిక్రమము సాటిజంతువుల పఱున్
వెదచల్లి దలంచక న
భ్యుదయకరంబగు నహింస నూని చరించెన్. 112

ఎలుకలు పిల్లులు సింహం
బులులేళ్ళను పాముకప్ప పులిగోతియున్
కలహింప కమ్మృగేంద్రుని
కొలువున విహరింపదొడగె కోమలవృత్తిన్. 113

ధరణి నారీతి వీర్య సంతరణమహిమ
స్పష్టపరచితి మృగరాజ జన్మమెత్తి
అని వచించిన జినుని పాదాబ్జములకు
మ్రొక్కి వినుతించి రదివిన్న పుణ్యులెల్ల. 114

మహాపద్మ జాతకము

వారణాసినేలు బ్రహ్మదత్త నృపాలు
నకుజనించి చిన్ననాడె తల్లి
లేనివాడనై తి మానవజగతిలో
తల్లిలేనికొరత తరమెతీర్ప. 115

పితృదేవుడు తదుపర యొక
క్షితిపతి తనయను వరించి చిత్రముగా నా
సతిచేతి బొమ్మ యితడను
గతిగా విహరించె ప్రేమ కానన భూమిన్. 116

యువరాజ పదవి యందే
తవనేతగక మెలగుచో హఠాత్తుగ సీమన్
రవులుకొనె విప్లవాగ్నులు
అవినీతికి హేతుభూత మగుచొక వంకన్. 117

రాజధాని నగరి రక్షకు నన్నుంచి
జనకుడేగె సైన్య సంయుతముగ
సింహవిక్రమమున చెండాడి పోరులో
తిరుగుబాటు దార్ల తీట యణచె. 118

తుంటరులను లోక కంటకుల నడంచి
ప్రజకుశాంతి గూర్చి విజయ గరిమ
తరలివచ్చు చున్న తండ్రిగారికి రాజ
ధానియందు స్వాగతము నొసంగ. 119

సన్నాహము లొనరించుచు
కన్నన నెదురేగు చుండగా నంతిపురిన్
పిన్నమ్మ పిలిచి నారని
విన్నప మొనరించె నొక్క వెలది తయమునన్. 120

బాల్యమాది యీనాటి వఱకునొక్క
మారుకూడను నాతోడ మాటలాడి
యెరుగ కున్నట్టి సవతితల్లేల నన్ను
పిలువ నంపినదని మది వెరగు పడుచు. 121

చని పినతల్లి దర్శనము కాగా శిర
మ్మును వంచిపాదాబ్జములకు మొక్కి
నిలచి యానతివేడ నెలతమాటాడక
కామాంధయై నన్ను కౌగలించు
కొనబోవ నేతప్పుకొని సవిత్రి నాకు
పూజ్యురాలవు పాపపుణ్యములకు
వెఱువవద్దా యని వెడతి వచ్చుచునుండ
క్రోధ ఘూర్ణిత నేత్రగోళ యగుచు

నిన్ను నరికింతు చంపింతు నేడెయనుచు
శాపములు పెట్టి భయపెట్ట సరకుగొనక
మాతృ భావముతో దనే మరలివచ్చి
తవిలి యుంటిని విధ్యుక్త ధర్మమందు. 122

పరులెవ్వరి కీవిషయము
నెరిగించక యుంటి నామె యెట్లోనేనే
ధరణీ వరుతో ముందుగ
నెరిగించె దననితలంచె నెంతయుభీతిన్. 123

పతిరాకకు పూర్వమె దు
రుగ్మతతో విలపించుచున్న మాడ్కినిమూల్గన్
క్షితిపతి తనప్రియురాలిని దు
స్థితి వినికననేగ కనులుచెమ్మగిలంగన్. 124

"తమరు పురినిలేని తరుణంబునన్ మహా
పద్మ డిటకువచ్చి బలిమినన్ను
చెఱుపఁగానె నేమిచెప్పుదు మీముద్దు
కొడుకు నడత చెప్పు కొనిననిగ్గు. 125

తల్లిలేని వాని నల్లిరి పెట్టిన
దనుచు నమ్మినమ్మ రాత్మలోన
కొమరు డనినయంత మమకారమేయున్న
నన్ను చంపివేసి ననుసుఖింతు" 127

వయసు మీరియున్నవాడౌట వాతంత్రి
పడుచురాణి వగపుఁబలుకు లెల్లి
నమ్మి క్రోధరక్తనయనుడై నను ఖంప
కత్తి దూయకడగె కరుణలేక. 127

ఏపాప మెఱుగ నేనని
వాపోయెడి నావచస్సు పాటింపకయే
భూపతి న్యాయాన్యాయము
తో పనిలేకుండచాల దూఱుచునన్నన్. 128

భయ దపర్వతాగ్ర భాగాన నిలబెట్టి
త్రోసి చంపుడనుచు రోసమడర
తండ్రి యానతిచ్చె దాక్షిణ్యమును వీడి
తంచెచేమమేయ కలదె దిక్కు. 129

ఘోరాతి ఘోరహంతకు
లేరీతి వధించబడు దురిల నారితిన్
క్రూరాకారులు కింకరు
లారూఢుని జేసిరొకన గాగ్రమ్ముపయిన్. 130

లోయలోపల సేద్యము చేయుచున్న
నాగకులనేత యొకడను రాగమడర
పర్వతాగ్రము పైత్రోయ బడిననన్ను
పట్టి రక్షించె నారింజ పండువోలె. 131

బంబతాళ్ళమీద పడిముక్కలై చావ
నున్న నేను నాడు పొన్నపూల
పాన్పుమీద బడిన భాగ్యవంతుడనైతిఁ
కాని మదిని భోగకాంక్ష ఉడిగె. 132

నాగజాతి రాజు నాచరిత్రము విని
కనులు చెమ్మగిల్లగా తపించి
బుద్ధిచెప్పి పితకు గద్దెనెక్కించెద
లెమ్మనంగ నేను సమ్మతిలక 133

దురితాత్ముడైన మానవు
డొరులను హింసించుచుండు నోపికయున్నన్
తిరిగి తనకర్మ తానే
కర మనుభవమై తపించ గలడనియంటిన్. 134

పిదప నొక వత్సరంబా
సదయుల నడుమనుపసించి శాంతధనుడనై
మది తపము సేయుకోరిక
లుదయించగ చేరి హిమనగోప వనమునన్. 135

మునివృత్తి దపమొనర్చుచు
వనభూమి చరించునన్ను పరికించిన కా
ననపాలు డేగితెలిపెను
జనకుని యాస్థానమందు సవినయ ఫణితిన్. 136

నిలుకడపై నిజంబెరిగి నేమరణించితినంచు నాత్మలో
కలగి తపించి మత్పిత వికారవిమోహము వీడి కానన
స్థితి కరుదెంచి జాలిపడి చయ్యనవన్ను కవుంగలించి భూ
వలయము నేల రమ్మనుచు ప్రాకృతునింబలె వేడియుట్లనున్. 137

వగలాడి మాటలను విని
పగగొని హింసించినట్టి పాపాత్ముడనా
తగవరితనమ్ము కూలగ
మగటిమితో రాజ్యమేలుమా నాతనయా ! 138

కుటిలాలక తోపాట
క్కుటి కముడిగి నాకుశిక్షగావించుము దు
ర్ఘటనాత్మక మగు నాకథ
కటకట నరిదిద్ద లెమ్ము కన్నకుమారా ! 139

రాజెంతగ బ్రతిమాలిన
రాజీపడ బోవకేసు రానంటిని లో
రాజిల్లు శాంతసంపద
నీజగతి రాజ్యలక్ష్మి లీయంగలవే ? 140

శాశ్వతానంత కాల దేశమ్మునందు
నిరుపమానంద ధనముతో వెగడుమునులు
క్షణికమైనట్టి రాజ్యభోగములమీద
మోజుపడరని తెలిపితి వ్యాజముడిగి. 141

ఎంతవేడిన నేనింటి కేగకునికి
స్వాంతమున చాలదుఃఖించి జనకుడేగి
భార్య కల్పించిచేసిన క్రౌర్యమునకు
శిక్ష విధియించె పూర్వదాక్షిణ్య ముడిగి. 142

నాకువోలె భయట నగశిఖరము నుండి
పడెడు నాతినోరులు పట్టికావ
కునిక చచ్చిపోయె పెనులోయలో పడి
గడువ దరమె క్రూర కర్మమిలను. 143

ఇది మహాపద్మజాతక కథయటంచు
జినుడు వచియించ బౌద్ధులు వినితరించి
తిరిగి యొకవాడు ప్రార్థించ తెలియజేసె
శాక్యసింహుడు చాంపేయ జాతకమును. 144

చాంపేయజాతకము

పూర్వజన్మను సహనానుభూతి భువన
మునకు చాటగ చాంపేయుడను పృదాకు
రాకుమారుడైన నాగలోకమందు
గడన కెక్కితి సుందరాకారమందు. 145

నా సౌందర్యము గూర్చిచెప్పుకొనుచున్ నన్నే మదిన్గోరి పే
రాసన్ నాగ కులాంగనామణులు నిత్యాపారులై సర్వదా
యీ సౌజన్యుని పొందలేని తనువుల్ హీనంబు లేయంచాగిన్
గాసిం జెందుచు చుట్టుమూగెదరు కింకర్తవ్య మూఢాత్మలై. 146

పాము పడగల మకుటాగ్రభాగ మణుల
కాంతుల నివాళులిచ్చుచు గారవించ
భోగ భాగ్యాల తోతులదూగుచొక్క
సుందరిని పెండ్లియాడితి డెందమలర. 149

భౌతికానంద భోగ సంపదల మీద
మోజు చూపెడు నా ప్రియ రాజవదన
"సుజన" మానస మానంద సుధలదేల
నా మనోవీధిని విరక్తి నాట్యమాడె. 148

కవులు మా ప్రేమ కావ్యముల్ గా రచింప
గాయకులు వాని కీర్తింపంగ దగినారు
నాడు నాటికి మా ప్రేమ వాడవాడ
లకును ప్రాకుచు నెంతయో రాణగాంచె. 149

గేహినీమణి నృత్య సంగీతములకు
చెవిని తెగగోసుకొను నేను శ్రీహరిపద
చింతనను మున్గి మోహరాశి నిగమించి
బైటపడగోర జొచ్చితి భావమందు. 150

నిండు పున్నమ నుపవాస నియతిమునిగి
మర్త్యలోకము దర్శింప మనసుపుట్టి
వెలికి చనుదెంచి పాతాళ బిలము నుండి
చేరి విడిచితి నొక పల్లెటూరు దరిని. 151

పల్లె పడతులు ననుగాంచి భక్తితోడ
వందనముచేసి యానంద భరితలగుచు
గోఘృత క్షీరములు పోసి కొలుచుచుండ
శాంతముగ స్వీకరించి నిశ్చింతనుంటి. 152

ఆడంబర సూన్యంబై
చూడగ నమితప్రశాంత శోభిత మగుటన్
వీడ మనసొప్ప కయ్యెడ
మూడేడులు దైవచింత మునిగి గడపితిన్. 153

క్రమముగా పల్లె చుట్టుపక్కల గలట్టి
జనులు చనుదెంచి దివ్యదర్శనము చేసి
యరుగుచుండగ నదితైర్థికాళి తోడ
రాణకెక్కె దొడంగె నిలాతలాన. 154

స్వాంత వీధిని దైవికచింత నమును
చేసుకొనుచున్న నన్ను వీక్షించిచాల
గేలిచేయుచు నిటునటు రాలు రువ్వి
బాధపెట్టిరి తుంటరి బాలురెల్ల. 155

శక్తి వంతుడు విషయాను రక్తుడగుచు
యెదిరి నిలచిన తొలగెదరెల్ల వారు
ఆతడే యాత్మచింతన నలరుచున్న
లక్ష్యపెట్టరు ధూర్తుల లక్ష్యమతులు. 156

ఎవ్వరేమన్న నేచలియింప కుండ
శిరము నరవంచి ధార్యనించు తరుణమందు
పాములను పట్టి యాడించి బ్రతుకునట్టి
వాడబుడు పట్టి బుట్టలో వైచుకొనియె. 157

నాగరాజు ఆట నాగస్వరపు పాట
మేళవించి జనుల మెప్పు పొంది
పొట్ట పోసు కొనెడు పుడమివేలుపు దేశ
పర్యటనముచేయ బయలుదేరె. 158

ధరణి పూర్వమట్టి వరసర్పరాజును
చూడ నట్టిజనులు చోద్యపడుచు
నాగ నృత్యమరసి నాణ్యముల్ వర్షించ
ధరణి సురుడు మోద భరితుడగుచు. 1

వారణాసీధరా వరునికొల్వున కేగి
తన నేర్పుచూడ భూధవుని కోరి
నాగిస్వరముపట్ట నాట్యమాడెడు సర్ప
రాజును వీక్షించి రాజుమెచ్చు
కొన బోవునంత "సుమన" వచ్చి ధరణీశు
మ్రోల నిలువగాంచి వ్యాళరాజు
దీనాతి దీనుడై దిక్కులు చూచుచు
పుటికలో ముడుచుక పోవుచుండ

సుమన తనభర్త దురవస్థచూచి కనుల
నీరు నింపుచు కరుణార్ద్రైవార పలికె
"రాజ యీతడు పాతాళరాజవరుడు
నా మనోనేత చాంపేయ నామకుండు" 1

ద్దైవ చింతను వైరాగ్య తత్పరతను
మర్త్యజగతికి చనుదెంచి మసలుచుండ
నేర్పుమై పట్టి తవపొట్ట నింపుకొనగ
బాధపెట్టుచునుండె నిప్పగిదినితడు. 161

పతి వియోగాగ్నిలో బడి పరితపించి
నేటి వరదాక నాహార నిద్రలనక
లోకముల నెల్ల గాలించి మిాకొలువున
పతిని దర్శింప గంటి భూపాలచంద్ర. 162

నాథవునిన్ విడిపించుము
భూధవయని సుమనవేద భూపతి కరుణా
మేదురహృదయుండై మరి
యాదగ నిప్పించెసుమన కాన్మేశ్వరునిన్. 163

పాలుని గాంచియిట్లనె. కృపామయ బుద్ధిని వీడి యక్కటా
వారని దైవశక్తి దయివారగనిమ్మోయి సంచరించు న
క్రూరచరిత్రు నాగవిభు కోరలుపీకి వ్యకీయ హీన సం
సారము చక్కబెట్టుటతి జాల్మిక వృత్తిగ నీకుతోచదా !64

ఇతడు సామాన్య నాగరాజే యనంగ
రాదు యేబోధిసత్వుడో ఖేదమయ జ
గతులో శాంతి సహవాది చిత్తనములు
చల్లి మొలిపించగా నుద్భవిల్లి యుండు. 165

సార్థకంబయ్యె మామక జన్మమిట్టి
సౌమ్యశీలుని దర్శించ జాలుకతన
అను సహేంద్రుని సూక్తులు వినినభికులు
వినుతి జేసిరి ధన్యోస్మి యనుచుచాల. 166

బ్రాహ్మణుడు పశ్చాత్తాపభరితుడగుచు
కామలోభా దులైన మనోమలముల
కడగి పరిశుద్ధుడై మరుక్షణమునందు
ప్రణుతి గావించెనా నాగపతికి మ్రొక్కి. 167

తన ప్రవర్తనచే ధరాస్థలిని సతుల
హృదయముల మార్చివేసిన సదయమూర్తి
శాక్యసింహుడు చాంపేయ జాతకమును
వినిచె జనలోకమానంద వనధిదేల. 168

ఛదంతజాతకము

ఒకపూర్ణిమా దినంబున
ముకుళిత కరకమలులగుచు మ్రొక్కెడునా భి
క్షుకులకు బుద్ధుడు తెలిపెను
సకలోత్తమమౌ ఛదంతజాతక గాథన్. 169

హిమగిరి కాననమున నొక
కమనీయ సరోవరమ్ము కలదందలి తో
యము సకలప్రాణి కోటికి
శ్రమ వారకమనుచు సుప్రశస్తిని పొందెన్. 170

వర సరోవరమున కిడుగడలను పుష్ప
వనములేదు వానివెనుక వేదు
పర్వతములు పెద్దప్రహరీలవలె నుండి
రక్షణంబు సేయు నక్షయముగ. 171

గిరుల నడుమ స్వర్ణ గిరియొండు భాసిల్లు
నందు గలమహా గుహాలయాన
కాపురమ్ము సేయు గజయూథ మెనిమిది
వేల సంఖ్యమీరి విశ్రుతముగ. 172

వారణ సంఘమెల్లపుడ వారిత భక్తి భజించుచుండ వి
స్తార యశస్సు గాంచిన చదంత శుభాహ్వయ సామజేంద్రు దు
ర్వార కఠోరదంతముల వాడిమి గాంచిన జంతులోక సం
హారక యాత్రజేసెడు మృగాదిపుడే వెరగంది పాటుబో. 173

దశబలుని పూర్వ దివ్యావ తారుడైన
సామజేంద్రుడు శరదిందు సదృశతనుడు
నడువనేర్చిన రజితాద్రి నానెనంగు
శాంతగుణనిధి నిస్తుల సౌమ్యమూర్తి. 174

సుందరమూర్తి యగ్గిరుల శాలసుభద్ర మహా సుభద్రయన్
మంద మదేభ సుందరుల మక్కువతో వరియించి సంతతా
నంద గుహాంతరాళమున నవ్యవనమ్ముల మూడు మేనులున్
డెందములొక్కటే యనెడు ఠేవ జరించుచు నుందురున్నతిన్. 175

ఏయే కాలమ్ముల తమ
కేయే ఫల భక్షణమ్ము లింపయ్యెడినో
ఆయా కాలమ్ముల దమి
నాయా ఫలములను మెసవి యలరుదుడుగుహన్. 176

కలత నెరుగని ప్రణయ సాగరము నడుమ
తావు లీనెడు వలపుల దీవియందు
తేలె లూరెడు మమకార మానసముల
దిమ్మరుచు నుండె వారణ త్రితయ మనని. 177

వేయేండ్ల కాలము ట్లన
పాయత దాంపత్య సుఖము బహుమోదకరం
బై యలర నొక దినమ్మున
తీయని లేమావి చిగురు తినెడు కరిణులన్. 178

కని; ఛందతుడు తొండమున కొమ్మనాడించ
శూల సుభద్రపై రాలెదుమ్ము
ఆవంకనున్న మహాశుభద్ర శిరాగ్ర
మునచాల పూలు పుప్పొడులు పడుట
తిలకించి డెందాన కలగి శూలశుభద్ర
తనభర్త పక్షపాతముగ నెంచి
వేయేండ్ల ప్రణయంబు విరిగి వ్యర్థంబైన
రీతిగా తలపోసి ప్రీతి దొరగి

యాత్మపతి పరాభవానలమున బాల
మరుగ ప్రతియొనర్ప నెరవుకాన
రాహు పెద్దహ్రదము లోమున్గి ప్రాణము
తీసుకొనిన దొక్క వాసరమున. 179

మరుజన్మ మగధ భూమీ
వరునకు తనయగ జనించి భావంబున నా
కరిరాజు మీది పగయే
కరణిని నెరవేరు ననుచు కలలంగాంచున్. 180

పూర్వ భవ వైరమును పొల్లుపోవ
నీయకుండిన దగుటచే తోయజాక్షి
తగిన సమయమ్ముకొఱకు చిత్తమున వేచి
కాల మొకరీతి పుట్టింట గడపుచుండ. 181

పెండ్లియాడుకు వచ్చిన పిదప తండ్రి
వారణాసీ ధరాధిప వరున కొసగి
పరిణయ మొనర్ప నధికార బలముతోడ
కడగెను చదంతుపై ప్రతీకారమునకు. 182

మంచు కొండ నడుమ మసలు ఛదంతుని
కోరలారు పెఱుకుకొని యొసంగ
జాలు వాని కుచిత సన్మాన మొనరించి
కోటి తూకలేను కొలిచియిత్తు. 183

అనుచువెల్లడిం చినట్టిరాణి వచస్సు
ప్రాకిపోయె సర్వలోక మందు
దేహబలము నమ్మి తిరిగెడి యోధులు
ధనము మీదియాస తగులువడరె. 184

రాణి ప్రకటన సోనుత్త రాభిదుండు
వినిసవాల్ జేసె నేతెచ్చెదను భదంతు
దంతముల నెల్లరంపాన తరిగి పిదప
కోటి రూకలు గైకొందు పాటవమున. 185

పాప పుణ్య భీతితోపని లేనట్టి
ద్రవ్య దాసులధిక దర్పమతుల
మాట చెల్లినట్లు మహిలో దరిద్రుడౌ
జ్ఞాని మాట నెగ్గజాల దెపుడు. 186

వివిధ నిశితాయుధములతో వేయిమంది
పోటరులు వెంటరా నిరాఘాట జవము
తోడ యాత్రను సాగించె తుహినశైల
సానువుల నున్న షడ్దంతు జాడలరయ. 187

కలనైన పరుల కెగ్గులు
తలపెట్టని నాగవిభుని దంతమ్ములకై
చలపట్టి వచ్చువారల
వలచ బరిచె హిమనగాధి పతి క్రోధనుడై. 188

ఏడు వత్సరంబు లేడు మాసంబుల
యేడు దినములట్టు లేగియేగి
చూడగలిగె తుదకు సోనుత్తరుండు కా
సార నీరమూను సామజమును.

కాళ్ళు మొలచినట్టి కైలాసగిరి బోలు
శ్వేత గజమునరసి భీతిపొడమ
వేటగాడు సాల వృక్షాగ్రమున నక్కి
గడపె తద్దినంబు కష్టపడుచు.

చరమ సంధ్యవఱకు సామజ యూధము
నీరమాడియుంటి దారి బట్టి
వెడలి నంత గుండె దడకొంత చల్లార
మల్లుడేగి మార్గ మధ్యమందు.

పెద్ద గోయి తీసి నిద్దుర విడనాడి
యెండుపుల్ల లన్ని పండుటాకు
లేరి పైని గప్పి దారియెప్పటి యట్ల
చేసి యెక్కినక్కె చెట్టుమీద.

మరుదినంబు నందు కరిరాజు యెప్పటి
యట్ల జలకమాడ నరుగుదెంచి
క్రూర కర్ముడెదుట గోయిని త్రవ్వట
మెరుగ కందుకాలి వెఱగుచెందె.

అన్నము పున్నెంబెఱుగని
వెన్న యెడదతోడ భయద విపినాంతరమం
దున్న గజరాజు కింతటి
బన్నంబుఁ గూర్చె రాజ్యబలమట్టిదిపో.

ధన పిపాసతోడ ధరణీ తలమ్ముపై
నీతి విడచి పాపభీతి విడచి
ప్రాకులాడువారి పోకడ తెలియఁగా
జాలదే! భదంతు చరితగాధ.

ప్రభువు గోతియందు పడిఘీంకృతులు సేయ
వెనుకవచ్చు నాగవితతి యెల్ల
పారిపోయె ప్రాణభయముతో నెంతయున్
కనులు చెమ్మగిల్లె గహనరమకు.

ఎరిగి జీవితమున పరులకే ఒగ్గును
కోరి చేయనట్ట కుంజరమ్ము
ఘోర విపినవీధి గోతిలో పడిపోయి
సొక్కిపోయె వెడలు చోటులేక.

గాయముల నుండి నెత్తురు కారుచుండ
చేష్టలుడిగిన షడ్దంతు స్థితినివేట
గాడు తిలకించి సునిశిత క్రకచమూని
చేరె దంతాలు తెగగోయ బీరమడర.

తన ధన దాహము తీరగ
వనమున సితనాగనిభుని వజ్రనిభములౌ
ఘన దంతమ్ములు కోసెడు
చెనటిని గని ప్రకృతిమాత చింతించెకదున్. 199

క్రూరాత్ముడు అంపముతో
కోరలు తెగగోయ లేక క్రుంగుచు నెంతో
తీరమ్ము సడలగా కం
గారు పడెదు తరిని గాంచి గజమిట్లనియెన్. 200

మర్త్యులెరుగని యీ మంచు మల నడుమను
జీవకోటుల కేయెగ్గు చేయకుండ
కాయలాకులు తినిపొట్ట గడుపుకొనెడు
నన్ను చంపిన నీకెంత పున్నెముండు. 201

నినుగాని నీ సహోదరు
లను గాని త్వదీయ ప్రణయ లక్ష్మినిగానీ
కని నింద చేసినానా
యన విని మృగయుండు విస్మయమ్మున పలికెన్. 202

"వారణా సివిభుని కూరిమిదేవేరి
కోరెనన్ను నీదు కోరలారు
కోసితెమ్మటంచు కోసితెచ్చిన కోటి
రూకలిత్తు నసుచు ప్రాకటముగ. 203

వేయిమంది తోడ వెడలి వచ్చుచునుండ
మంచు కొండ మిత్రమండలమును
పొట్ట బెట్టుకొనిన దెట్టకేలకు నేను
నిన్ను చూడగంటి నిన్న పగలు. 204

యేడేండ్లు విపిన పథముల
కూడు గుడ్డలనక తిరిగి కొనకిచ్చో నీ
జాడ గని వృక్షశాఖల
నీడలలో గడపినాను నిన్నాటి దినమున్. 205

కోటి రూకలందు కొనుజాపతో పెద్ద
గోయితీసి యందు కూల్చి యుంటి
నంతెకాని నాకు నుంతయు శత్రుత్వ
భావమేమిలేదు జీవితమున. 206

వేటగాని పలుకు విని సామజేంద్రుడు
వారణాసి రాజు వనితగాథ
దివ్య దృష్టి వలన తెలిసి స్పష్టంబుగా
పరితపించె సుదతి పగదలంచి. 207

ఎంత యేడ్చిన ఫలిత మింకేమియనుచు
ధైర్యము వహించి తనపూర్వ తరుణి చరిత
మెరుగజేసెదు మృగయుని కరమునుండి
క్రకచమును గొని యల్లనె కరుణపోదమ. 208

ప్రాణమొసగియైన వారణాసీ పతి
భార్య పగనుశాంతి పరుప నెంతు
కాకయున్న నెంతకాల మీప్రారబ్ధ
కర్మ కట్టి కుడుప గలదొనన్న. 209

వజ్ర సన్నిభముగ వసుధాతలమ్ముపై
పేరువడసినట్టి కోరలారు
కోయ దరమె మర్త్యకోటి బాహుబలంబు
వీనిముందు వ్యర్థమౌనుసుమ్ము. 210

మీరాణి చిత్త శాంతికి
కోరలు తెగ కోసియిత్తు కొనుమని కరి గం
భీరమగు స్వీయ కరమున
కోరలు తెగ గోసి యొసగె క్రూరాత్మునకున్. 211

గజరాజు త్యాగబుద్ధి ని
నిజముగ గనిమంచు కొండ నీరై పోయెన్
వృజిన భయంబున మృగయుడు
గజబిజ పడుపెల్ల ప్రకృతికామిని చూచెన్. 212

మరికొన్ని దినము లేనుగు
నరకబాధ తోడ కాళ్ళు నడుము సడలగా
మరణించె గోతి యందే
తరుగిరి నిచయంబు దుఃఖధారలు విడువన్. 213

దంతావళ సాహస మూ
పాంతముగని వేటగాడు ప్రాంతమ్మున దు
ర్ధాంతమగు పాపభీతిని
చింతిలి దంతములతోడ చేరెపురమ్మున్. 214

అంతఃపుర మందలి భూ
కాంతుని సతి నరసి మ్రొక్కి కన్నీరముతో
దంతము లొసంగి యాష
ద్దంతుని కథతెలిపె లేమ తల్లడిలంగన్. 215

పూర్వ విభుని దంతములు గాంచి తద్హృద
యాంతరము నెరింగి చింతతోడ
కుముల జొచ్చెనెరిగి కుంభీనసము నోటఁ
బడిన భేకి మరణ బాధవోలె. 216

రాజ్యపదవి లోని రాక్షసత్వమ్ముతో
పరమ శాంత నిధుల పట్టిచంపి
కూర్చు కొనిన దొంతి కొలపూర్తి యొటచే
రాణి విడచిపెట్టె ప్రాణములను. 21

అని; ఛదంతుచరిత మును బుద్ధుడెరిగించ
వినన శిష్యకోటి కనులుచెమ్మ
గిల్ల మాటలేక ఖిన్నులై మ్రొక్కిరి
ప్రభు మనోజ్ఞపాద పద్మములకు. 218

పారమితల నట్లు పూరితి గావించ
స్వామి భువి ననేక జన్మలెత్తి
నట్లు తెలియ జేసె నాలించువారల
జన్మ బంధనముల సడలిపోవ. 219

బుద్ధపురాణము

నిర్వాణ పర్వము

ప్రభువు న్యగ్రోధ వనమున బహుదినములు
గడపి తనజన్మ భూమిలో గలనమస్త
మానవాళిని నవధర్మ మార్గమందు
గ్రాలజేసెను నిర్వాణ కౌశలమున. 1

మలయజంబున కరుగడ గలుగుచెట్లు
మలయజ గుణంబు గైకొని వెలయుచుండ
నాశి కేరము కలియగా జాలనట్లు
దేవ దత్తుడు సుగతుని తెరగుకనడు. 2

బండఱాళ్ళ వెన్నపగిదిని కరగించ
జాలినట్టి జినుని సరళ సూక్తి
దేవదత్తు కఠిన జీవిత లక్ష్యము
త్రిప్ప లేనిదయ్యె నెప్పటికిని. 3

ప్రాభృత బోధలు జ్యోత్స్న ప్రసాదమట్లు
ప్రాకు చుండుట గని యోర్వ లేకమదిని
చంప దలచిన యాతని ఆతనమెల్ల
ద్యుమణిపై చల్లు నీటిబిందువులెయయ్యె. 4

అనాథపిండదుడు

శ్రావస్తి నగరంబున
శ్రీవిలసితుడైన వణిజ శేఖరుడు దయా
జీవి "సుదత్తుండా" జిన
దేవుని దర్శించ నేగు దెంచెను భక్తిన్. 5

భారతమందు శాక్యకుల భానుని జ్ఞానమరీచి వీచికల్
మీరుచు నాడు నాటికి గమించుట గన్న వణిగ్వరుండు తా
జేరి స్వయంబుగా జినుని శ్రీచరణమ్ముల నాశ్రయించి దీ
క్షా రతుడయ్యె తన్మతము సర్వదిగంతములందు చాటగన్. 6

బుద్ధదేవుని పురమ్మునకు తోడ్కొనిపోయి
తనయింట నాతిథ్యమును నొనంగి
శ్రీఘను డవ్వీటి చెంగటగల జేత
వనమున నివసించ మనసుపొడమ
దానికై బంగారు నాణెముల్ పరచి య
నాథ పిండదుడు కొనినమ్ముదగుచు
ప్రభువు కర్పణజేయ భద్రాత్ముడందు స
శిష్య సంయుతుడై వసించి ముక్తి

మార్గ మెఱిగించుచుండ కోమటి యశేష
భోగములవీడి నవధర్మ బోధ కొఱకు
జీవితమ్మును ధనము వెచ్చించి దీన
సేవలోమున్గి సార్థక జీవియయ్యె. 7

ప్రసన్నధీ

కోసల నాకాలమున్మన
ధీ నము పేతుడు ప్రసన్నధీ భూపతి యు
ద్భాసిత యశస్వి యేలెను
భాసురముగ విబుధజనులు ప్రణుతులొనర్పన్. ౮

తక్షశిలయందు విపుల విద్యాప్రవీణు
డైన నరపతి సర్వధర్మాను రక్తు
డగుట శ్రావస్తికిం బుద్ధు డరుగుదేర
దర్శనముచేసె భక్తితాత్పర్య గరిమ. ౯

అవని నాథుడు శాస్త్రమర్యాద లెల్ల
వరసి యుండిన పండితాధ్యక్షుడగుట
ప్రభువు వివరించు హేతుమ ద్వాదమువిని
చెంగలించెడు మోదాంత రంగుడయ్యె. 10

బుద్ధదేవుని నవధర్మమును గ్రహించి
ధర్మ దీక్షనుగొనిన భూధవుని తండ్రి
చెల్లెలగు * కోసలాదేవి శిష్టచరిత
యొడల ధరించె బుద్ధ సన్యసనదీక్ష. 11

* ఈమె పూర్తి పేరు మహాకోసలాదేవి.

రాజాశ్రితులగు భాస్వ
త్తేజులు పండితులు సమరధీరులు మిత్రుల్
మోజుపడి బుద్ధదేవుని
పూజించి నవీన ధర్మమునుగొనిరెలమిన్. 12

ఆశా పరిమిత కోసల
దేశంబెల్లెడ ప్రసన్నధీ బుద్ధుని యా
దేశమ్మున ధార్మికనం
దేశము వెలయించి మించె దివిజులు మెచ్చన్. 13

క్షేమ

స్వామి శ్రావస్తి నుండి రాజగృహపురము
చేరి వేణువనాన వసించి వర్ష
కాల మావనపాళిని గడుపుచుండ
భూమిపాలుని యర్ధాంగి క్షేమవచ్చి 14
ధర్మ దీక్షనొసగ దశబలు ప్రార్థింప
బింబిసారు సతికి విశ్రుతముగ
ధర్మ దీక్షనొసగె నిర్మమత్వమ్ముతో
ముక్తి కాంత గేహమును కనంగ.

వేశ్య

బుద్ధు డటనుండి వైశాలిపురిని చేరి
చూత వనమున నివసించి చేతమురల
ధర్మబోధనొనర్చెడు తరుణమందు
జరిగె నొకవింత సజ్జన స్తవముగాను. 16

కమలాలయ యను గణికా
రమణీమణి యొకతె రూపలక్షణ ఖనియై
క్రమమొప్ప కొన్ని కోట్ల ధ
నము నార్జించిన దపూర్వ నాట్యముచేతన్. 17

దాని సోయగంబు మాన వాతీతమై
తనరు కతన కామ దాసులెల్ల
వనిత మెప్పుగోరి శునకము లట్లుగా
తిరుగు చుందురెపుడు తరుణిచుట్టు. 18

కులవృత్తి సేవగించెడు
లలనామణి సతము మదిని లక్ష్మీపతినే
తలపోయుచు గానకళా
కలలన్ జెలువారుచుండు కడుచిత్రముగా. 19

సుగతు డరుగుదెంచి నగరబాహ్యవనాన
విడిసి యుండుటెరిగి విద్రుమోష్టి
స్వామిపాద పద్మ సందర్శనము చేసి
ధర్మ దీక్షకొనగ దలచి మదిని. 20

మొక్కవోని శీలమున సుందరీమణి
కూర్చుకొనిన నూరుకోట్లు ధనము
పంచిపెట్ట పేదవారికి నెలనాళ్ళు
కట్టుబట్టమిగిలె తుట్ట తుదకు. 21

సిరులెల్ల దానమిచ్చిన
సరసిజ దళనయన సుప్రశాంత హృదయయై
కరుణామయుఁడగు బుద్ధుని
దరిశించ రసాలవనిని దరిసెడువేళన్. 22

అందాల రాశియగు నా
సుందరికై పరితపించు కుంతలు ఖలులై
ముందుగజని కోమలిపై
నిందిత కథలల్లి చెప్ప నేర్చిన వారై. 23

దశబలు నవిఁ ద్రొక్కి తలకొక మాటగా
వచ్చుచున్న వారవనిత చాల
చెదిప మిగుల దుష్టచిత్త యంచేమేమొ
నుడివినారు సిగ్గు విడిచిపెట్టి. 24

జారులనిన వెల్ల షడభిజ్ఞ దాలించి
పలికె నగ్గివడిన పసిడి రీతి
ధర్మ పథము నందు తరుణిమనోమల
మంతరింప నిర్మలాత్మ కాదె? 25

మీమీ హృదయంబులలో
కామ వికారంబొకింత కలుగక యున్నన్
కోమలి చరిత్రమంత యు
కామరహిత మగుచు మీకు కన నయ్యెడుబో. 26

ఏభావము కలవారల
కాభావముతోడ నన్యులగుపింతురుపో
మీభావంబులు సరియగు
చో, భామిని గూర్చియింత సోదమీకేలా. 27

అనుచు నుందలించు అద్వయవాదికి
మ్రొక్కుచున్న కుజనముల సమక్ష
ముననెధర్మ దీక్ష గొనెను వారాంగన
బుద్ధదేవు దయను పొందగలిగి. 28

ఇనుము పరసవేది నణుమాత్ర మంటిన
పసిడియై చెలంగు భాతి నాతి
ధర్మ దీక్షపొంది నిర్మమత్వమ్ముతో
తనువు గడపె భూత ధాత్రియందు. 29

పిత్రాస్తమయము

శాక్య సింహుండు వైశాలియందుండగా
శుద్ధోదనుడు శతవృద్ధుడగుచు
కనుచూపులేని రోగగ్రస్తుడై తనూ
జునివేగ రప్పించుడన నమాత్య
వరు డొకండరుదెంచి ధరణీశుస్థితితెల్పి
సర్వ సంగత్యాగి శాక్యమౌని

కపిలవస్తు నకేగి తన్నుతండ్రిని భక్తి
పూజించి నిర్వాణ భూతిగురియ
జేయుచుండిన సుగతని చేతులందు
తనువు విడచిన శాక్య భూధవుని సుకృత
మభినుతించిరి భిక్షువు లాత్మయందు
పరిజనంబులు దుఃఖ పరిభరితులైరి. 30

ధరణీశుని కోల్పోయిన
పరిజనముల నూరడించి భగవానుడు క్ర
మ్మర కోసల మీదుగ జనె
కురురాజ్య నరేంద్రు వేడికోల్మన్నించన్. 31

* రాష్ట్రపాలుడింద్రప్రస్థ రాజధాని
యందు సుగతుని పూజించి డెందమలర
ధర్మ దీక్షనుగైకొని తనప్రజలకు
ముక్తి మార్గము బోధింప మ్రొక్కివేడ 32

జినుడందు ప్రజకు తృష్ణా
వినివారణ పథముతెలుప వేలాదిజనుల్
చనుదెంచి ధర్మదీక్షను
గొన దొడగిరి శాక్యమునిని కొనియాడి కడున్. 33

వేద వాదులైన భూదేవు లెందరో
బౌద్ధమతము మూఢ మతమటంచు
చాట వారిమాట లేటిపై జల్లిన
నీటి గతిని పొందె నిస్తులముగ. 34

అజాతశత్రువు

బుద్ధదేవుడు కురు రాజ్యమున చరించు[*]
కాలమందున మగధ భూపాలుడైన
బింబిసార మహారాజు పెద్ద కొడుకు
చండవిక్రము డజాత శత్రురాజు. 35

బుద్ధదేవుని పినతండ్రి పుత్రుడైన
దేవదత్తుని దుర్బోధచే వివేక
హీనుడై తండ్రిని వధించి యెక్కెసింహ
పీఠ మావంతయును పాప భీతిలేక. 36

తల్లి తండ్రి నన్న దమ్ముల వధియించి
నేలనేలు నృపతి పాలనమున
జనుల కెట్టి సౌఖ్య సంపద కలుగునో
కాలమెరుగు ధరణి గర్భమెరుగు. 37

పదవీ వ్యామోహముచే
విదితగు విధి తగనిదనుచు నెరుగని వాడై
సదయాత్ముడైన తండ్రిని
తుదముట్టించిన ఘనుండు దోర్గర్వమునన్. 38

---

* ఈ రాష్ట్రపాలుడు ఇంద్రప్రస్థము రాజధానిగా కురురాజ్యమును పాలించెను. యీతడు బుద్ధభగవానుని సమకాలికుడు.

పదిదినాలు రాజ్య పాలన జేసిన
పిదప మొదలుపెట్టె హృదయమందు
చెప్ప నలవిగాని చింత, రాజ్యేందిర
తీర్పలేని దగుచు నెల్లబోవ. 39

జన్మదాతను చంపి యజాతశత్రు
రాజు హృదయాంతరమ్మున రగులు కొనెడు
దుర్భర విషాదవేదన తొలగిపోవు
వెరవుకానక తపియించు వేళయందు. 40

కారణ జన్మమెత్తి త్రిజగన్నుతి గాంచిన బుద్ధదేవుడీ
దారుణ వార్త దావినిన తక్షణమే చనుదెంచి యుంచితో
దారుడు బింబిసారుడు ముదంబున దాన మొసంగియున్న య
మ్మాభరి వనాన శిష్యపరి పూజితుడై వసియించు చుండగన్. 41

జగతిలోన వైద్య శాస్త్రమందెంత యో
సిద్ధ హస్తుడైన జీవకుండు
బింబిసారు సుతుని వ్యధ మనోవేదన
బాపలేకమ్రాను పదివచించె. 42

"రాజ నీమనోవీథిలో రాజుకొనెడు
వేదనాగ్నిని చల్లార్ప విశ్వమందు
అన్య మేమియు కొఱగావు మాన్యుడైన
దశబలుని దివ్య బోధామృతమ్ము తక్క. 43

వెన్నెలలకన్న చల్లని వెలుగు కలిగి
శశ్వదానంద మకరంద సారమగుచు
తనరుచుండిన సుగతుని ధర్మమెరిగి
తనివి చెందని ప్రాణియు ద్ధరణిలేదు. 44

వేయిమాటలేల విశ్వ విశ్వంభరా
వలయమున నహింస వెలయు జేయు
జినుని నిత్యసత్య సిద్ధాంతమే చిత్త
శాంతి దాంతి నొసగ జాలు నధిప. 45

జీవకుని హితోక్తి శిరమున ధరియించి
పరగజని యజాత శత్రురాజు
వేణువనమునందు విశ్రాంతి గొను
తథాగతుని దివ్యపాద కమలములకు. 46

మ్రొక్కి తానుదుష్టబుద్ధుల చెలిమిచే
చేసి యున్నపాప చేష్టితమును
విన్నవించి శరణువేడిన సుగతుడు
కనికరించి యతని తనువునిమిరి. 47

"పలికె! నోరాజ నీమనోనిలయమందు
గల మహాక్రౌర్య తమమును తెలుసు కొనిన
వాడ వగుచు పశ్చాత్తాప భరితహృదయ
మున తపించుటచే దోషములు నశించు. 48

మానవుడెవండు స్వీయ దుర్మార్గములను
తెలుసుకొని చాలదుఃఖించి తిరిగియట్టి
పనులు చేయడొ వాడు భూవలయమందు
పూర్ణ నిర్వాణ పథమును పొందగలడు. 49

కాన నీవింక నీమనః కల్మషమును
క్షాళనము చేసి నతమహింసా వ్రతమ్మొ
మనన జేయుచు రాజ్యపాలన మొనర్చు
మరిగి గతపాప కార్శ్యసం సరణవిడిచి. 50

అనిన శాక్యసింహు నతులిత భక్తితో
సన్నుతించి చిత్తశాంతి తోడ
పాలనమ్ముజేసె ప్రజలెల్ల ప్రస్తుతి
సలుపునట్లు జాత శత్రురాజు. 51

బుద్ధత్వమ్మును పొందిన
సిద్ధార్థుండట్లు రాజశేఖరుల సదా
దిద్దుచు సమస్తజీవో
ద్బద్ధజ్ఞానార్థ్యమును ప్రబోధించె తగన్. 52

చందుని ఆతిథ్యము

నలుబదై దేడులీయిలా తలము నందు
ప్రాణికోటిని నిర్వాణ పథమునందు
నడపిన జినుడు "పాలోయ" వానెసంగు
గ్రామమును జేరె శిష్యసంకలితుడగుచు. 53

పల్లెకొకవంక కన్నుల పండువగుచు
వెలయు మామిడితోటలో విశ్రమించి
దివ్య నిర్వాణ పథము బోధించు చుండ
చుందుడనబడు కమ్మరి డెందమలర. 54

స్వామి నర్చించి ధర్మ దీక్షను గ్రహించి
తన రసాల వనమ్మును దానమిచ్చి
తత్పదాంకిత హృదయ పద్మమ్మునందు
చెంగలించెడు మోద తరంగుడయ్యె. 55

ప్రభువు నొకపరి భక్తి తాత్పర్య గరిమ
విందు కావించి పిలిచిన చుందు నింట
శిష్య సంయుతు డగుచు విచ్చేసి ప్రీతి
భోజనము చేసె సుగతు డవ్యాజమ్ముగను. 56

అడవి పంది మాంస మానాటి విందులో
వండిపెట్టబడిన బౌద్ధులెల్ల
బాధపడుచు నది నిషేధించ, సుగతుడు
మందు డరసి మదిని కుందుననుచు. 57

జాలిచెంది ముట్ట జాలని పలలమే
మెక్కువైచె పైకి మక్కువగను
అదియె ప్రభువు మేన నతిసార రోగమై
కరము బాధపెట్టె మరుదినమున. 58

ఆరోగముతో బుద్ధుడు
చేరెను కుశినగర మఖిల శిష్యయుతుండై
వారము లరిగిన కొలదని
హీరెడు తద్వ్యాధిబాధ మిక్కుటమయ్యె. 59

మహాపరి నిర్వాణము

సాగరుని జేరు జాహ్నవీ జలము రీతి
నలుబదైదేండ్లు శాంత్యహింసల జగాన
పాఱజేసిన బుద్ధయోగాది పరము
పదము జేరెడు తరుణము పరిసె నెరింగి. 60

అనుగు శిష్యుడైన యానందు నొకనాడు
చేరఁబిలిచి ప్రీతి చెంగలించ
తనయ నాకు నేఁటి కెనుబది యేడులు
నిండె జన్మ ఫలము పండిపోయె. 61

నేడొ రేపొ పండు కాడ పట్టును వీడి
రాలిపోవు మేనిగాలు లఱగు
తనవు దొరగినేమి చనిన మీరెల్ల ర
ధైర్య పడకయే యథావిధముగ. 62

ధర్మ పథము నందె నిర్మమత్వమ్మతో
బ్రతుకు గడపి సకల ప్రాణికోటి
శాంతి సుధను గ్రోలి జగతీ తలమ్ములో
వెలయు నట్లు చూడవలయు నెప్డు. 63

నను గూర్చి పరిత పించగ
జన దవ్వా జగతి నల్పజంతువు నైనన్
నను వోలె యాదరించిన
అనుమానము లేక నేను యానందింతున్. 64

శాంతియ కాక యొండొరు లహంకృతులై మదమత్సరాలతో
పంతములూని జీవుల విపద్దశలో బడ ద్రోతురేవి కా
పంతయు సంతసిల్లునని శాక్యమునీంద్రుడు నిర్వచించు చో
వింతగమ్రోగె దుందుభు లవేలముగా వినువీధి వెల్లడన్. 65

ఆనందుడు ప్రభుపాదము
లానందము తోస్పృశించి "అవిరళ ధర్మ
గ్లాని తపరాదు ప్రభు నా
మేనన్ ప్రాణంబులుండ మేదిని" ననియెన్. 66

ప్రాణికోటికి నిర్వాణ పథము తెలుప
జీవితమ్మును వెచ్చించి శ్రీఘనుండు
కుశినగరమున నిర్వాణ దశవహించు
వార్తవ్యాపించె వెన్నెల వాకపగిది. 67

స్వామి పాదాబ్జ చరమ దర్శనము పొంద
నేల యీనిన యట్లుగా వేల కొలది
జనులు చనుదెంచి ధన్యోస్మి యనినుతించి
చనదొడంగిరి భక్త్యాతి శయము తోడ. 68

సరవి నాటోన * నీశాన శకము నూట
నలుబదెనిమిది యేడులు నడుచు చుండ
నిందు వైశాఖ పూర్ణిమానిశిని శీత
కరుడు సంపూర్ణ కిరణుడై మెరయు తరిని. 69

ముదుర వెన్నెల పాలలో మునిగితేలు
తరుల తాదులు కుసుమమం జరులు కురియ
దేవతలు మింట దుందుభుల్ మ్రోవజేయ
ప్రభువు చేరెను పరమ నిర్వాణ పథము. 7

పాంచ భౌతిక దేహంబు వదలి పరమ
పదము చేరిన సుగతుని మదితలంచి
కుందు భిక్షుక కోటి నానందు డరసి
దిగులు బాపెను కర్తవ్య దీక్ష నుడివి. 7

అభినవ బుద్ధుడో యానందు ననుమతి
గురు కళేబరము నందరును కలసి
పూజించి యెనలేని పుష్పమాలల తోడ
బంగారు పల్లకీ పైనమర్చి
రమణీయమైన హిరణ్యవతీ నది
కావలీ తీరమం దలరు చైత్య

* ఈశాన శకము 148వ సంవత్సరమున వైశాఖపూర్ణిమా మంగళవారము నాడు బుద్ధభగవానుడు నిర్వాణము పొందెను. దీనిని చారిత్రక పరిశీలురు క్రీ. పూ. 543వ సంవత్సరమునినారు.

మున చందనపు కాష్ఠమున నుంచి యగ్ని సం
స్కారము గావించి సమ్మానితముగ

దగ్ధశేషిత శల్యముల్ ధరణినెల్లి
దిక్కులకు బంపి వానిపై దివ్య శిల్ప
కళలు వెదచల్లు స్తూపముల్ మొలువజేసి
పూజ చేయగడంగి రపూర్వముగను. 72

దశబలుని పవిత్ర దంత మొక్కటి నౌక
పై సింహళమునకు పంపబడెడు
సందర్భమందు కృష్ణానదీ సాగర
సంగమ మందు వజ్రాల దీవి
కడనొడ్డు చేరగ నక్కాలమ్మునం దాంధ్ర
దేశమేలెడు రాజు ధృతిని దాని
పూజించి సకలాంధ్ర భూమివా దంతము
నూరూరు త్రిప్పి మహోత్సవములు

జరిపి పంపించె నందురీ జగతియందు
శాక్యసింహుని మహిమాతిశయము నెరిగి
చెప్ప కొలవడు వాసుకి శేషులకును
తలప నేనెంత నాకవిత్వంబులెంత. 73

ఆంధ్రదేశమందు అమరావతీ భట్టి
ప్రోలులందు ఘంటసాలయందు
కాన వచ్చు స్తూప ఖండము లానాటి
శిల్ప కళను నొక్కి చెప్పలేవె? 74

బుద్ధపురాణము

విశ్వవ్యాప్తి పర్వము

ఆనందుడు

అద్వయవాది మహాపరి నిర్వాణ
ముసుబొంది నంతనే పుడమియందు
శ్రీఘను నకు ప్రియ శిష్యుడై మించిన
ఆనందు డవిరళ జ్ఞాన పటిమ
సద్దేవు దివ్యబోధామృతంబును నాల్గు
దిక్కుల వెదజల్లి దీక్షతోడ
భిక్షుక వరులకు శిక్ష నొసంగుచు
దేశ దేశమ్ములు తిరిగి ధర్మ

బోధచేయుచు నవతారమూర్తి బుద్ధ
దేవు డెరిగించిపోయిన తెరవు నందు
శాంతి వెలయించి భువన ప్రశాంతి కొరకు
తనువు వెచ్చించె సముచితోత్సాహమునను. 1

భూత దయార్ద్రబుద్ధి పరభూతసుఖంబులకై తపించి వి
ఖ్యాతిగ నెందఱెందఱో మహాత్ముల కవ్యయ ధర్మదీక్ష సం
ప్రీతి నొసంగు ధర్మపరి వృద్ధిని గూర్చిన త్యాగశీలి వి
స్ఫీతయశస్వి యయ్యె పృథివీస్థలి నారవి తారకంబుగన్. 2

ఆనందుని బుద్ధదయా
మానసిక బలంబు నిరుపమానము లనుచున్
వేనోళుల నుడివెను హిమ
భాను నిభుండైన బుద్ధ భగవానుండే ! 3

దేవదత్తుని హితవు పొందిన యజాత
శత్రు వొకపరి భక్తితో శాక్యమునిని
శిష్య పరివృతముగను దా జేయుచున్న
విందు గైకొన వలెనని వేడుకొనిన. 4

మానవాధినేత మాటను మన్నించి
శాక్యమౌని శిష్య సంయుతముగ
కదలివచ్చి కుతపకాలాన నడివీధి
నేగుచుండగని సహించ లేక. 5

దేవదత్తుడు బుద్ధదేవుని శిష్య సం
యుతముగా చంపించ యొదిగివేచి
ఆకస్మికమ్ముగా నైదువందలమదే
భముల తోలించెను ప్రభువుపైకి
ఘీంకరించుచు తమ్మ గీటడంచగవచ్చు
శుండాలముల రాక చూచి శిష్య

లెక్కడి వారక్కడే పిక్కబలము ను
చూపించ తనువుపై తీపిచేత

శ్రీఘనుండంత తనకుడి చేయినెత్తి
నిలువబడ గజయూధము కలగితిరిగి
పారిపోయెను సింహాలవగిది జనని
చేతి వ్రేళ్లైదు కననౌట భీతిచెంది. 6

కరిగణంబు వచ్చుటగని యానందుడు
మరలు భయముచెంది పరువులెత్త
బోవ కందె బుద్ధదేవుని రక్షించ
వేచియుండె భక్తి వివశుడగుచు.

జరిగిన దుష్కార్యము విని
సకగుణ యేతెంచి మగధసామ్రాట్టు దయా
పరతంత్రుడైన బుద్ధుని
పతివరి క్షమియించ తనను ప్రార్థించి యనెన్. 8

"స్వామీ యేమరిపాటున
మేముండగ దేవదత్త మిత్రుడు ఖలుడై
యీమాడ్కి నొనర్చెను తమ
సామర్థ్యంబెరిగె నేడు జగమెల్ల ప్రభూ. 9

దేవ నేటినుండి దేవదత్తుని చెడ్డ
చెలిమి విడచుచుంటి చిత్తగించి

మరలి పురికివచ్చి మామకాతిథ్యమ్ము
స్వీకరించుమా సశిష్యకముగ. 10

శాక్యసింహు డయ్యు జాత శత్రునృపాలు
వినతి నాదరించి వెడలి విందు
కుడిచి విశ్రమించ కూర్చుండగా నొక్క
వింత కథను తెలిపె సంతసమున. 11

"పూర్వకాలమునందు భూమీవరుండొక్క-
డడవిపక్షులమాంస మనినమిగుల
ప్రీతితో తినుచొక్క వేటగానిని వాని
పట్టితే నెప్పుడు పంపుచుండు
ఒకనాడు బోయవాడొగ్గిన వలలోని
మచ్చును గని తిన వచ్చుననెడు
భ్రాంతిచే నొకపెద్ద పక్షులగుంపందు
వ్రాలెను ముందున్న పక్షిరాజు

వచ్చిమేత కొఱకు వలలోతగుల్కొన
ప్రక్కపక్షులెల్ల పారిపోవ
నొక్క ఖగము భీతి దక్కివేవేగమే
వలను కొరికివేయ దలచి కూసె. 12

వేటగాడు తూపు వింటను సంధించి
కాయము పిట్టకై కూల్చి గాయ
పరుపనద్ది రాజపక్షిని విడనాడి
పోవదయ్యె దిగులు పొందదయ్యె. 13

ప్రభువు కొఱకు మృత్యు భయమును విడనాడి
వేచియున్నదాని చూచి వేట
గాని గుండెకరగి కన్నీటితో రాజు
పక్షిమరి సడల్చి వదలివేసె. 14

పక్షినేను గాయ పడిన యానందుడు
తలపబోయె దేవదత్తుడగుచు
క్ష్మావరుండజాత శత్రువే యని మది
నమ్మవచ్చు నెల్ల దుష్కృతికసు. 15

బుద్ధదేవుని కథవిని బుద్ధివచ్చి
మగధసామ్రాట్టు నెమ్మది వగపుజెందె
ప్రాణభయమున కర్తవ్యపథము విడచి
చనిన శ్రమణులు కుందిరి మనమునందు. 16

అట్టిశిష్ట భక్తుడైన యానందుడు
భగవదాజ్ఞ మౌళిపై ధరించి
ధర్మబోధ కొఱకు తనజీవితంబెల్ల
ధారవోసె నిర్వికారుడగుచు. 17

అశోకుడు

ధీరమతుండు మౌర్య జలధింబ్రభవించిన పూర్ణచంద్రుడౌ
దాకుడు విశ్వకంటక విదారుడు మేరుగభీర ధైర్యవి
స్ఫారుడ శోకుడాతని విశాలమనశ్శిల చెక్కబడ్డదై
చేరెను బౌద్ధధర్మము విశిష్టతతోడ దిగంత వీధులన్. 18

చంద్రగుప్తుని మనుమడు పేంద్ర నిభుడు
బిందుసార మహారాజ నందనుండు
రమ్య చరితుడ శోకవర్ధనుడు మగధ
సార్వభౌములలో సుప్రశస్తిగాంచె. 19

గత శతాబ్దాల చరిత నుత్క్రాంత నరయ
ప్రాచ్య పాశ్చాత్య సామ్రాజ్య ధర్త లందు.
సుప్రసిద్ధిని గన్న యశోకనృపతి
సాటి యారాజు కనరాదు నేటి వఱకు. 20

తండ్రిపాలనమున తక్షశిలారాజ
ధానినేలె జనవి తాన మెన్న
నొగి ననంతరమున నుజ్జయినీ రాష్ట్ర
పాలనంబు చేసె పాటవమున. 21

తండ్రి మరణాంతమునను * సోదరునెదిర్చి
పాటలీ పుత్రమున సింహపీఠమెక్కి
నేల నాల్గు చెరంగులు నేలె దీన
జనవితానము సానంద వనధి తేల. 22

* అశోకునితో పోరిన సోదరుడు సుసీముడనబడువాడు.

తాత తండ్రులు సమరవిద్యాప్రవీణు
లై గడించిన విపులరాజ్యమ్ము చేత
దిక్కినను కూడ సంతృప్తి చెందబోక
పంతమును పూనె దక్షిణాపథము గెలువ. 23

బాడబుండు తృప్తిపడినచో చెడిపోవు
క్షత్రియుండు తృప్తిపడి నశించు
ననెడు సాక్ష్యమెఱిగి నట్టియశోకుడు
తరలివచ్చె నాంధ్రధరణి గెలువ. 24

చతురంగ బలయుతుండై
ధృతి నేతేరగ కళింగదేశాధీశుం
డతి సాహసియై పోరెను
ధృతకార్ముకుడై మహానదీ తీరమునన్. 25

రెండు కొండలెదిరి దండిగా డీకొను
చుండినట్లు పోరు చుండెనుభయ
సైన్యములు జయంబు సమకూరు నెవరికో
యెఱుగరాని యట్లు హీనముగను. 26

సంగరరంగమందసమ సాహసమున్ వెదచల్లు వైరిమా
తంగ వినాశకేసరులు దారచరిత్రులు నైనమాగధుల్
లొంగక పోరు శాత్రవుల రూపడగించుచు రెండు వత్సరా
లంగ బలంబు చూపి విజయంబును పొందిరి కీర్తికాములై. 27

ఆ రణతలంగమందు విజయంబునుపొంది యశోకుడెల్లెడన్
పారెడు రక్తవాహినల పౌరజనావళి మృత్యుశోకముల్
మీఱు దరిద్రఘోష పరమేదినినెల్లెడ తాండవించ న
క్కారుణికాంత రంగుడు వికాసవిహీనహృదంబు జాతుడై. 28

రాజ్య తృష్ణఘోర రణ రక్త వాహిని
చేతగాని తృప్తి చెందదనుచు
నాకళించుకొనిన శ్రీకరుడ శోకుడు
ప్రతిన బూనె కత్తి పట్టననుచు. 29

నాటికే కళింగనాట వ్యాపించిన
బౌద్ధమతము నృపతి భావములకు
దోహదమ్ముజేసె దుర్వారవిగ్రహా
టోపమెల్ల నడలి డుల్లిపోవ 30

విశ్వమంతదు ప్రేమ విత్తమ్ముతో సరి
తూగు కలిమిలేదు తొడరియట్టి
ప్రేమధనము విశ్వవీధుల వెదజల్ల
ప్రతిన బూనెమదిని పార్థివుండు. 31

భూతదయ మానవప్రేమ చేత నిఖిల
ప్రాణికోటికి సౌఖ్యసంపదఘటిల్ల
చేయ జాలిన ధర్మమీక్షితితలాన
బౌద్ధ మనియెంచె మగధభూ పాలవరుడు. 32

మధురానగర వాసి మహనీయుఁడు పగుప్తు
డరుదెంచి మగధరాజ్యాధి నేత
సందేహములు తీర్చి వంద నీయంబైన
ధర్మదీక్ష యొసంగె దయదలిర్చ
నష్టాంగ మార్గము నాసక్తి తోకొని
ప్రియదర్శి నామంబు పెట్టుకొనిన
బిందుసారనరేంద్రు నందను డత్యంత
దీక్షతో బుద్ధ సందేశమునను

పొరుగు దేశాలలో చాటబూని ధర్మ
నిష్ఠ నిష్ణాతులగు వారినేపు దేవ
లేక సంఘమ్ముగా జేసి హేతువాద
రీతి బోధించగా బంపె క్ష్మాతలమున. 33

ప్రాణికోటి భంగపాటును తిలకించి
విహ్వలించు బౌద్ధ భిక్షుకులను
కాంచి చేరిమ్రొక్కి గౌరవించని జీవి
కానరాదు నాటి కాలమందు. 34

శరధులను దాటి భిక్షుక
వరు లైరోపా జపాను వరకీమతమున్
తిరిగి ప్రబోధించిరి త
ద్ధరణింగల వరులు మోక్షధామము చేరన్. 35

ఖండ ఖండాంతరాల లోగల సమస్త
జనుచి జ్ఞానము అష్టాంగసరణి యందు
నిలచి బౌద్ధమతంబు నొదల వహించి
గణుతికెక్కిరి నాగరకతను పొంది 36

భూతదయా పరతంత్రత
చేత రాళ్ళనైన కరుగచేసెడు మతమా
కీర్తి నశోక నృపాలుని
చేతనుసు వ్యాప్తిగాంచె క్షితినెల్లెడలన్. 37

జగతి నేలుతాను మృగయావినోదము
మాని దేశమందు మాంసభక్ష
ణంబు తగనిదనుచు నఖిలజీవుల సమ
దృష్టిచూడుడనుచు తెలియజేసె. 38

జంతు బలులువేయు జాతరల్ సంప్రోత్స
వములు నరులనీతి పథముకుండి
నెట్టవేయుకాన నట్టికార్యమ్ములు
సమసిపోవజేసె శాసనములు. 39

అడవి పక్షగముల కాహారములు పెట్టి
పశుల కొఱకు వైద్య వసతి గూర్చి
నేలనేలు పుడమిపాలురం దాతడే
మొట్ట మొదటి వాడు పుడమిలోన. 40

పట్టుబట్టి కత్తిముట్టక వైరుల
తెరిపార జూడ నేరనట్లు
రాజ్యమేలి నట్టి రాజులందాతడే
ముందువాడు భావియందు కూడ. 41

పరవినేటికెన్న నిరువదిపైమూడు
వంద లేండ్లవెనుకబడి యశోక
చక్రమఖిల భరత జాతికి చిహ్నమై
వెగడు టమ్మనీషి నేర్పుతెలుపు. 42

భూమినేత సుతుడు క్షేమంకరుడు రాజ్య
ముజ్జగించి సంద్రమును గమించి
లంకకేగి నిష్కళంకాత్ముడై ధర్మ
బోధ కొఱకు తనువు పుచ్చెనచట. 43

అన్నవెంటయరిగి అత్యంత సుగుణాల
వాల సంఘమిత్ర కాలమెల్ల
జినుని ధర్మబోధ చేయుచువెచ్చించి
ధన్యయయ్యె లోకమాన్య యయ్యె. 44

సింహళాధినేత శ్రీయుతుండగు టిస్స
రాజు బౌద్ధమందు మోజు చూపి
కామ రహితుడైన క్షేమంకరునితోడ
చెలిమి నెరపి ధన్య జీవియయ్యె. 45

ఇతడు లంకనఱుబదేడులు పాలించి
బౌద్ధమతము నందపార భక్తి
చాటి సుప్రసిద్ధ చైత్యముల్ కట్టించి
దానపతియటంచు దనరెభువిని. 46

జగతియందు శిల్పసౌదర్యముల నీను
కట్టడములకాట పట్టునాగ
పేరు గనిన అయ్యనూరాధపురిదాన
పతి యశస్సు తెలుపు నతులముగను. 47

లోక మాన్యుడగు నశోకభూపాలుండు
బౌద్ధ మతము పెంపు వడయుకొఱకు
పండితాళిబిలచి పరిషత్తుగావించి
తనియ జేసెరాజ ధానియందు. 48

ప్రియదర్శి నరపాలుని
నయజీవన సరణివాఁటి నతనాధులనే
దయనీయ ధర్మపథమున
రయమున వర్తింపజేసె రమణీయముగా. 4

తనసమస్తము బౌద్ధధర్మనువ్యాప్తికై
ధారవోయుచునుండి ధరణినేత
బుద్ధదేవుని జన్మభూమియు సుగతుడు
బోధించి మించిన భూములెల్ల

దర్శించి యెనలేని దానంబు లొనరించి
శాశ్వతోన్నత శిలాస్తంభములను
నెలకొల్పి వానిపై నిరుపమ ధర్మ సూ
త్రములను వ్రాయించి ధరణినరులు
నిత్య ధర్మరతులు సత్యహింసా ప్రియు
లగుచు వరలుకొలకు నహరహమ్ము
పాటు పడిన మేటి పాటలీపుత్రాధి
నేత దీక్ష నెన్న నెవరితరము. 50

జనకునితో యాత్ర సలుపగా యేగిన
చారుమతీదేవి సౌమ్యశీల
నేపాల భూమిలో నిలచి యింటికి రాక
కట్టించెనట దేవ పట్టణంబు
పశుపతీ నాధాఖ్య నెసగు గ్రామంబున
సన్యాసినీ జనాశ్రయము నొకటి
నెలకొల్పి వేలాది లలనల కత్యంత
ధర్మ దీక్ష లొసంగి తాను జీవి
తాంత మందె యుండి యసమ సత్యాహింస
మార్గమందు జనుల మనలజేయు
నఖిల వనితలకును నాధర్మ నీయమా
సరణి బ్రతికి చేరె పరమ పదము 51

* అశోకుని సమకాలికుడగు టిస్సరాజు బౌద్ధమును స్వీకరించి నలుబదేడులు సింహళమునేలి దానపతియని పేరువడసెను.

తన కుటుంబమట్టు లెనలేని వైరాగ్య
మున చరించి త్యాగమూర్తులగుచు
మసలు కొన నశమ్ము మానవాధీశని
స్వాంతసీమ సుప్రశాంతి బొందు. 52

జనపదంబులందు శాసన స్తంభముల్
నిలిపి మలచె పెక్కు నీతులందు
ప్రతిపదంబు జ్ఞాన భాండారమైయుండి
నాడు నేడు ముందు కూడ తనర. 53

తీర్థయాత్రలందు తిరుగుచు శ్రావస్తి
కరిగినపుడు భక్తి భరితహృదయు
డగుచు పూజచేసె నానందు స్తూపమున్
జ్ఞానులకు సువర్ణ దాన మొసగి. 54

నిద్రయందు లేచి నిలుచుండునప్పుడు
కుడుచునపుడు బాట నడుచు నపుడు
ప్రజల సుఖము కొఱకు పరితపించిన ప్రియ
దర్శి నాటి ప్రజలు ధన్యతములు. 55

విశ్వ చరితమందు వేగుచుక్కను జోలి
కానగు న ఈ ఘన చరిత్ర
సాంతమెన్న నేనశక్తుడ ననిచెప్పి
ముందు కరుగువాడ మోద మడర. 56

అశోకుని తనయ చారుమతీదేవి భర్తయగు దేవభూపతి పేర నిర్మించినదే దేవపట్టణము.

కనిష్కుడు

తిండి కోసము భారత దేశమునకు
వచ్చి నెలకొన్న యూచీల వరుసలోన
శౌర్యనిధులై తనరు కుషానులందు
నెగడె ఖండితోర్వీరాజై కనిష్కుడొకడు. 57

అన్యదేశీయుడయ్యు బౌద్ధాభి మాన
మున వరించుచు విఖ్యాత పురుషపురము
రాజధానిగ సువిశాల రాజ్యమేలె
తన యశశ్చంద్రికలు దిగంతముల వెలయ. 58

గ్రీకుని శల్యమునుంచి నిర్మింపజేసె
పురుష పురమున దారు గోపురమితండు
నాల్గువందల యడుగులున్నతిని చిత్ర
శిల్ప సంశోభితంబౌను చెన్నుమీఱ. 59

మానవీయ బౌద్ధ మతము మంగోలియా
వాసులకును అందజేసి నట్టి
శుభచరిత్రు డితని నభివహా శోకుని
గా నుతించుచుండె గతచరిత్ర 60

ఇతని కాలమునవె హీనయానము మహా
యానమగుచు విగ్రహాలపూజ
శాక్యమౌని నామ సంస్మరణమ్ముతో
సంఘ బుద్ధ ధర్మ సరణిపొందె. 61

బుద్ధమూర్తి దివ్యపూజార్థమై పెక్కు
దేవళములు వెలసె దేశమందు
హీన యానమందు లేనట్టి వైదిక
భక్తిమార్గమిందు ప్రబలదొడగె. 62

వాగ్విశేషవిదుడు నాగార్జునాచార్యు
డలరె తొలుత యితని కొలువునందు
అశ్వఘోషుడితని యాస్థానమున నుండి
బుద్ధ చరిత వ్రాసె మొట్ట మొదట. 63

ప్రఖ్యాతికెక్కినట్టి వసుమిత్రుడితని యా
స్థాన మందె ప్రబలె శాశ్వతముగ
చరకుడిందె వైద్యశాస్త్రము రచియించె
నని కనిష్క చరితమందు కలదు. 64

పూని కనిష్కుడు శ్రీవనాంతరములో
కుండలి వనమందఖండ పండి
తాళిని రప్పించి స్తవనీయముగ బౌద్ధ
పరిషత్తు గావించి ప్రముఖుడైన
వసుమిత్రు డధ్యక్ష పదవిని వెలుగొంద
బౌద్ధ సూత్రముల కప్పటికి తగిన
వైభాషికమ్మను వ్రాయించె నది నేడు
చైనీయ భాషలో కానగును

జినుని దంతమ్ములను కొన్ని సేకరించి
వజ్ర పేటికలందుంచి వైభవముగ
స్థాపిత మొనర్చి రమణీయ చైత్యముల వి
నిర్మిత మొనర్చిరీయాంధ్ర నేతలపుడు. 64

అంతియే గాక స్వీయ రాష్ట్రాంతరమున
శ్రీఘనుని శల్య ఖండముల్ సేకరించి
స్తూప మొక్కటి నిర్మించి భూపతులకు
మార్గ దర్శకుడయ్యె నా మండలమున. 65

శాతవాహనులు

మూడు నాల్గువంద లేడుల పాటుగా
ధాన్య కటక రాజధాని నుండి
దక్షిణాంధ్ర భార తావని నేలిన
శాతవాహనులు ప్రశస్తి గనిరి. 6

క్రమముగావీరు దిగ్విజయము లొనర్చి
పశ్చిమోత్తర భారతోర్వరను గెలిచి
బౌద్ధ ధర్మాభిమానులై పరమతాల
వారి నాదరమున సాకిమీరి వారు. 67

శాత వాహనాంధ్ర జగతీ తలేశుల
యందు శ్రీముఖుండనల్ప శౌర్యు
డై జయించె మగధ నలరు సుశర్మ కా
ణ్వాయన ద్విజులను హతమొనర్చి. 68

2. హాలుడు తదీయ వంశో
ద్వేల యశశ్చంద్రికలను దిగ్విభులలో
గ్రాల శకపురుషుడై బహు
కాలం బాంధ్రోర్వి నేలె కవిపోషకుడై. 69

ఆకాలంబున జగతిని
ప్రాకృత పైశాచికాది భాషల ఘనుడై
లోకఖ్యాతి గడించిన
శ్రీకరుడు గుణాఢ్యుడితని చే నుతుడయ్యెన్. 70

వర గుణాఢ్యసూరి విరచితమగు బృహ
త్కథమ హాలనేత గౌరవించి
ప్రాకృతమున వ్రాసె ప్రాచీన నాగరి
త నెరింగి బుధులు నతులొనర్ప 71

ల నృపతి పిదప నలరె గౌతమిపుత్ర
తకర్ణి విపుల శౌర్యధనుడు
వన పహ్లవులను తవలేక యోడించె
విస్తృతాంధ్రలక్ష్మి విస్తరిల్ల. 72

సిక కార్లీ గుహలం
పచరిత్రుని జయమ్ము లెంతెంతటివో
న ముఖమున వెల్లడి
సకలోర్వీ జనాళి యభినుతులందెన్. 73

వాని శైథిల్యములు వేడు కానసగుచు
నాటి శిల్పుల తులరేని పాటవమ్ము
బుద్ధదేవుని మహిమాను భూతిపొంది
చాటుచున్నవి జగతినీ నాటివఱకు. 75

అమరావతి యందొప్పెడు
కమనీయ స్తూపశిల్ప ఖండములు గనన్
భ్రమపుట్టి తెల్లదొరలవి
తమ దేశము నందుమూప తరలించిరొగిన్. 76

2. యజ్ఞశ్రీ బౌద్ధంబును
విజ్ఞులు మజ్జారెయనగ వెలయించుచు స
ద్విజ్ఞాని శుభ సందేశము
ప్రాజ్ఞులచే చాటజేసె పలుతెరగులుగా. 77

ఆర్య నాగార్జునాచార్యు నాదరించి
శ్రీగిరీంద్రముపై నివసింప జేసె
నీ నరేంద్రుడు పోషింప వేనవేలు
బౌద్ధ భిక్షులు వరలిరి భారతమున. 78

---

* 1. గౌతమీపుత్ర శాతకర్ణి క్రీ. శ. 133 మొదలు 154 వఱకు పాలించెను.

* 2. యజ్ఞశ్రీ క్రీ. శ. 172 మొదలు 205 వఱకు పాలించెను. ఈతడే శ్రీపర్వతమున నాగార్జునాచార్యునకొక సంఘారామమును నిర్మించి దానమొసంగెను.

ఆపగిది నెందఱెందరో
భూపతులు తదీయవంశభూషణులు సువి
ద్యాపరులై బౌద్ధమత
వ్యాపనకై పాటుపడిరి వసుధాస్థలిపై. 79

ఫాహియాను

* ఫాహియాను చైనీయ పండితుండు
బుద్ధదేవుని యవతార భూమియైన
భారతావని దర్శింప ఘోరవిపిన
పథ పరిశ్రమలను సైచి వచ్చెనెట్లొ. 80

పెను తుపానులందు తనవజ్ర సంకల్ప
మును చలించనీక జినువిజన్మ
భూమి కనిన యోగిపుంగవు డెంతటి
ధన్యతముడొ జ్ఞాన తత్పరుండొ. 81

శాక్యసింహుని సందేశసారమైన
పీఠికాత్రయ గ్రంథ సంపుటలు కొన్ని
మాతృ భాషలో విరచించ మనసుపుట్టి
అభ్యసించెను గీర్వాణ మతులనిష్ఠ. 82

కపిల వస్తువు మొదలుగా గలసమస్త
క్షేత్ర రాజిని దర్శించి శ్రీఘనుని వి
శిష్ట సూత్ర పీఠికలను సేకరించి
ప్రస్తుతించెను భరత సౌభాగ్యమెల్ల. 83

ఆరేండ్లితండు భారత
ధారుణిలో సంచరించి స్తవనీయంబై
మీరెడు సాంఘిక జీవన
సారపు కడువెరగు జెందియభివర్ణించెన్. 84

అనఘుడిట గాంచినట్టి వృత్తాంతములను
పూస గ్రుచ్చిన రీతిగా పొందు పరచి
పట్టు వలువలపై వ్రాసి తుట్టతుదకు
తామ్రలిప్తను కలమెక్కె త్యాగజీవి. 85

ఇతని రచన భారతేతిహాసమ్మున
కమిత లాభకారి యగుచు నేడు
విశ్వ చరితమందు శాశ్వత స్థానంబు
భారతీయులకును కోరి యిచ్చె. 86

స్మరణీయుండగు నీయతి
చరితంబా శాక్యమౌని చరణాంకితమై
తరణి హిమ ధాము లుండెడు
వరకస్లే నిలచియుండు వసుధాస్థలిపై.

హర్షుడు

అది చరిత్రను స్వర్ణమయంబొనర్చి
నట్టికాలము స్థానేశ్వరాధి పతుల

---

* పాహియాను క్రీ. శ. 413 ప్రాంతమున భారతదేశము సందర్శించవచ్చెను.

ధర్మపాలన దిగ్దిగంతముల నలమి
తీర్చిదిద్దెను భారత దేశమును. 88

గుప్త సామ్రాజ్య భానుడు గ్రుంకియున్న
అదనుగని భారతీయసంపదను దోచు
కొను విదేశీయుల నెదిర్చి మనుపజాలు
వీర కేసరి కనరాని కారణమున. 89

అహరహమ్ము హూణులరుదెంచి భారత
ప్రజను కొల్లగొట్టి పాడిపంట
లకు ప్రసిద్ధమైన రమ్యభూ భాగము
లాక్రమింప జొచ్చి రద్భుతముగ. 90

నాడు స్థానేశ్వరము నేలు నరవరుండు
ప్రథిత యశుడు ప్రభాకర వర్ధనుండు
సైన్యమును గూర్చి మాతృ దేశమును గావ
పార ద్రోలెను హూణభూపాల వరుల. 91

శ్రీకరుండైన ప్రభాకర వర్ధను
డస్తమింపగనె జ్యేష్ఠాత్మజుండు
రాజ్యవర్ధనుడు ధరాతల మేలెడు
భారంబుగైకొన పగవహించి
హూణ శిలాదిత్యులూహించి యాతని
బావకన్యాకుబ్జ పాలకుండు

స్తవనీయ చరిత రాజ్యశ్రీ మనోనేత
యగు గృహవర్మ నన్యాయముగను

దునిమి రాజ్యమెల్ల దోచి రాజ్యశ్రీని
చెఱ గొవంగ క్రోధచిత్తు డగుచు
రాజ్యవర్ధనుండు రణమును ప్రకటించి
శత్రువులను దునిమి జయముగాంచె. 92

అన్న విజయమెఱుగ నట్టి రాజ్యశ్రీ స్వ
యముగ శత్రువంజరమున నుండి
పారిపోయి వింధ్య పర్వత ప్రాంతాట
వీ పథమ్ము పట్టె వెతల బడుచు. 93

అనిమొన పగతుర దునిమి సహోదరి
నన్వేషణము సేయుచరుగు చున్న
రాజ్యవర్ధనుని దురణబున నోడించ
తరముగాదని మది దలచినట్టి
కర్ణ సువర్ణ భూకాంతుడైన శశాంకు
డాతిథ్యమొసగి నెయ్యమున రాజ్య
వర్ధను బిలచి దుర్వ్యాపార చిత్తుడై
విషభోజనంబును పెట్టి చంపె

నది యెఱింగినట్టి పదిపదాలేడుల
ధాలుడైన హర్షవర్ధనుండు

కత్తిదూసి ఘోర కదనంబులో శశాం
కుని వధించె శత్రుకోటి బెగడ. 94

ఏ దిక్కు తెన్ను కానక
సోదరి భయదాటవులను సుడిముడి పడుచో
భూధవుడగు హర్షుడు సం
వేదనతో వెదుక నేగె విపినపధములన్. 95

వెదకివెదకి చాలవేసారి హర్షుడు
వింధ్య పర్వతాటవిని చరించు
నెలత జాడ నెరిగె "నిర్ఘటు"డను కోయ
దొర సహాయ పడగ పుట్టుతుదకు. 96

హర్షుడేగువేళ కబ్జాయతేక్షణ
బ్రతుకుపై నసహ్యపడి స్వయముగ
చితినిరగుల జేపి శీఘ్రముగా జొచ్చి
తనువు దొరగు యత్న మున నెయుండె. 97

అనల శిఖల జొచ్చునట్టి సహోదరి
నరసి కాపివట్టి అన్నగారి
సమ్మతమున బౌద్ధ సన్యాసినీ దీక్ష
గొనె విరక్త చిత్తమున కృశాంగి. 98

పదతినాటికెన్న పదియు నైదేడుల
బాలయయ్యు జ్ఞాన పటిమ వలన
తాను పొందియున్న దయనీయ జీవన
సరణిచే వివేక జలధియయ్యె. 99

కొదుగులేని భోగతతి కాల వాలమై
వెలయు నింట నెట్టితలపు లేక
బుద్ధదేవు పాదపూజతో తనశేష
జీవితమును గడపె పావనాత్మ. 100

ఆ పైని హర్ష భూపతి
దీపిత శౌర్యాగ్నితప్త తేజుండై పృ
ధ్వీపతుల నెదిర్చెను యా
శాపరిమిత మైన సైన్య సంయుతు డగుచున్. 101

ఆ రేండ్లుత్తర భారత
ధారుణిపై గల విదేశ ధరణీపతులన్
బీకము సడల్చితోలుచు
భారత మాతకు స్వతంత్ర భాగ్యము గూర్చెన్. 102

అంతటితో తృప్తినందక హర్షుడు
దక్షిణాపథమెల్ల తనవశమ్ము
చేసు కొనదలంచి సేనాసమేతుడై
దాటబోవగ నర్మదాతటమున
హర్షుని సంగ్రామ యాత్ర నాలించిన
పులకేశి యంతకుమున్నె విపుల
సైన్యముతో నదీ సైకత స్థలియందు
విడిసి వైరులు చేరు వేళకపుడె

సమర సన్నద్ధుడై యుండి క్రమము దప్పి
వచ్చు రిపుకోటి నెదిరించి మచ్చరమున
పోరి విజయమ్ము గొన హర్ష భూవరుండు
మరలి పోయెను వచ్చిన మార్గమునవె. 103

అదిమొదలు జీవితాంతము
కదనము తలపెట్టబోక కరుణాన్వితుడై
హృదయమ్మున సుగతుని శ్రీ
పదములనిడి యేలె ధర్మ పద్ధతివెలయన్. 104

కన్యాకుబ్జంబున క
మ్మాన్యుడు తనరాజధాని మార్పించెను సౌ
జన్యతతో దీనులకే
యన్యాయము జరుగనీయ కరయుట కొఱకై. 105

ధరణివరుడు బౌద్ధ ధర్మాభిమానియై
పరమతాదరణ మరువ కనయ
యాదరించి మించె వైదికబ్రాహ్మణ
పండితులను కూడ భాసురముగ. 106

భర్తృహరి మయూర బాణ కవీంద్రులు
హర్షన్మపతి కొలువునందు సతము
దివిజ వినుత మైన కవితామృతమ్మును
గురియజేసి కొనిరి చిరయశస్సు 107

అవనినేత సహజ కవితాప్రవీణుడై
కడుమనోజ్ఞ నాటక త్రయమును
వ్రాసి నాడు నేడు వసుధాతలమ్ముపై
గడనకెక్కె సుకవి గణములోన. 108

సమ్ముఖమున నల్పజంతు వొక్కించుక
కష్టపడుట గనిన కరగిపోవు
ప్రభువు సతముదీన పరిపోషణార్థమై
పరితపించు చుండు భావమందు. 109

ప్రాణిహింస మాంస భక్షణ తగదని
శాసనమ్ముచేసి సార్వభౌము
డాచరింపకుండు నట్టి నీచాత్ముల
దండితులను జేసెదయ దొరంగి. 110

అవనీశ్వరుండు కన్యాకుబ్జపురమున
నూరు చైత్యములు యునన్నూరు దేవ
శములు వినిర్మించి క్రమము తప్పక నిత్య
పూజలు జరిపించు భూవరుడతడు
ఆదర్శసోదరి యైన రాజ్యశ్రీ న
దాదరమ్మున సలహాల నొపగ
పాలించుహర్ష భూపతి బౌద్ధ ధర్మసూ
త్రములు సంశోధింప దలచి మదిని

ధరణినెల్ల కడల వరలెడు భిక్షుక
తతిని పిలచి రాజధాని యందు
పూర్వ మెవ్వ రెరుగ బోనట్టి బ్రహ్మాండ
మైన సభను జరిపె మహితలీల. 111

హూవిత్స్యాంగన నొప్పెడు
చైనా భిక్షువును రాజవంద్యుండట స
న్మానించి సభాధ్యక్ష
స్థానంబున నిలిపెసూరి జన వినుతముగన్. 112

అతడు బౌద్ధధర్మ మందు నిష్ణాతుడై
స్వీయలక్ష్యములు వచించ హీన
యాన పండితాళి మౌనంబుగా వాని
జయము నొప్పుకొనిరి నయమెరింగి. 113

వేలకొలది బౌద్ధ భిక్షుకులకు స్వర్ణ
దానమొసగి భూమిధవుడపార
తత్త్వవేత్తలైన ధరణీసురుల గూడ
తనియజేసె సర్వ జననుతముగ. 114

హర్షభూమి నేత కాత్మీయమిత్రుడు
ధీర వందితుడు కుమార రాజు
నృపతి వెంట తోడునీడయై తత్సభా
స్థలి నలంకరించె తగినరీతి. 115

అష్టాదశ సంఖ్యాయుత
శిష్టులు సామంతన్నృపులు సేవించగ నీ
సృష్టినిగల దీనుల సం
తుష్టుల గావించెరేడు తోచినరీతిన్. 116

మహానిత్యాజగున కాభూ
జాని యనంతముగ రత్నసంపద లొసగెన్
గాని యతండందొక తృణ
మైనను గైకొనక విడిచె నాక్షణముననే. 117

పదునెనిమిది దినములకా
సదయుఁడు ఘన సభముగించి శాశ్వత కీర్త్య
భ్యుదయంబై వరియించగ
విదితమ్ముగ నర్థిజనుల వినతులు పొందెన్. 118

బుద్ధదేవుపాద పూజలో సర్వదా
మేను మరచిపోవుమానవాధి
నేత ధర్మనిష్ఠ చేత భూమిని స్వర్గ
ముగ నొనర్చి యేలె నగణితముగ. 119

ప్రతియైదు వత్సరములకు
క్షితిపతి ధనకోశమందు చేరిన సిరి నా
దృతితో సతోత్సవమున
క్షితి గల దీనులకొసంగు స్మితవదనుండై. 120

బౌద్ధ పరిషత్తు జరిపిన వత్సరమున
తనధనాగారమందున్న ధనము బుద్ధ
దేవుని పదాంకితము చేసి భూవరుండు
చేర్చెనది యెల్లను ప్రయాగ క్షేత్రమునకు. 121

అందు నెలదినమ్ము లాపైడి రాసులు
పంచిపెట్ట బౌద్ధ పండితులకు
నులకును వేద శాస్త్రార్థ విదులైన
బ్రాహ్మణులకు దీన పరిజనులకు. 122

నొక నెల రోజులు
పతి నిరతాన్న దానములు జరిపితుదన్
పంచలేక నిలిచెను
పరు లా త్యాగధనుని చూచి నుతింపన్. 123

ట్లు తనసమస్త మర్థులకిడి మహీ
వరుడు మగుడ బుద్ధ భక్తుడగుచు
మేనికావి కొంగుచించి యొసంగె
రాజసోదరియును. 124

వ్యంగపుడు మహీ
ఏకతిథియై పవిత్ర సతోత్సవమున్
వేనోళుల వర్ణించుచు
మానవ లోకమున చాటె మహనీయముగా. 125

హర్షనృపతి జీవితాంతము వరకట్టి
దాని ధర్మ చింత దగిలియుండి
శాక్యమౌని నామ సంస్మరణమ్ము నే
మరక యేలె ధరణిమండలమును. 126

సమకాలీన కవీంద్రుడు
సుమహిత విఖ్యాతబాణ సుకవీంద్రుండే
క్రమమొప్పగ శ్రీహర్షుని
కమనీయ చరిత్ర వ్రాసె గద్యాకృతితో. 127

లోకమాన్యులౌ నశోక హర్షుల త్యాగ
శీలమెన్న కృషిక జీవినైన
నాతరంబె వారినామము లాచంద్ర
తారకమ్ము వెలయు ధరణియందు. 128

హూ ని త్యాం గు

హూనిత్యాంగు కులీనుం
డైన గృహస్థునకు తనయుడై బాల్యమునన్
చైనా దేశమున మహా
యాన బౌద్ధమందు మేటి యని నెగడబడెన్. 129

అతడు శాక్యసింహు డవతరించిన యట్టి
ధరణి ఖండమందు ప్రముఖమైన
క్షేత్ర రాజినెల్ల సేవించి యోగ శా
స్త్రము పఠించ దలచె స్వాంతమందు. 130

చైనాప్రభువరు నాసతి
లేనిదె యానాడు యుతసులెవనిసి వెలికే
రానీయని శాసన మా
జ్ఞానిని భయపెట్టి నిలుప జాలనిదయ్యెన్. 131

శాంతధనులు సర్వసంగ పరిత్యాగు
లైన తత్వవేత్తలను నృపాల
శాసనములు నిశిత శస్త్రాస్త్ర బలములు
నిలుపగలవె ? ధరణీ వలయమందు, 132

ఘనుడు తుట్టతుదకు ఖట్మండ్సమర్ఖండు
అనుగమించి ఋదుమ అనుభవించి
కడకు చేరుకొనెను గాంధార కాశ్మీర
ములను కాంచితనువు పులకరించ. 133

ఇరువది తొమ్మిది యేడుల
తరుణ భిక్షుకుండు సహజధైర్యము తోడై
పరిరక్షించగ భారత
ధరణికి చనుదెంచె నాతథాగతుని కృపన్. 134

క్రమముగా భారతావని గలసమస్త
బౌద్ధ క్షేత్రములందు ప్రసిద్ధులైన
పండితులగాంచి నిశిత వాగ్బృంద నమున
విజయుడై పొందె నెనలేని విశ్రుతకీర్తి 135

ధారుణి నా నాడెంతో
పేరెన్నిక గనిన విశ్వ విద్యాలయమై
పోలు నలందా కాశుభ
చారిత్రుడు చేరె ధీర సన్నుతుడగుచున్. 136

దానికధ్యక్షుడఖిల శాస్త్రములమేటి
శీల భద్రుడు విశ్వ విద్యాలయమున
రాజలాంఛన మైనమర్యాద నెరపి
గౌరవించెను కడలేని గారవమున. 137

ఇతడు యోగశాస్త్ర మెనిమిదేండ్లియ్యెడ
నభ్యసించు తరిని హర్షనృపతి
కోరివచ్చి పిలుచుకొని పోయె తన సభా
గారమందు నిలుపగా దలంచి. 138

హర్ష భూమినేత కతిథియై కొన్నాళ్ళు
యుండి మగుడ భరత ఖండమెల్ల
తిరిగి నాటదేశ చరితముకనులకు
కట్టినట్లు వ్రాసె కౌతుకమున. 139

రాజ్య పాలనమ్ము ప్రజలయాచార సౌ
భాగ్య శీలములును యోగ్యులైన
పండితాళి శాస్త్ర పరిశీలనాసక్తి
వ్రాసి వినుతిజేసె భాసురముగ. 140

ఇకడు జన్మస్థలి కేగువాడు కుమార
హర్షులు భక్తిప్రేమాతిశయత
విడువనేరక చాలవివశులై పదియోజ
నముల దవ్వేగి దినమ్ములగుచు
కౌగిట జేర్చి లోకమ్ముల నీరూర
వీడ్కోలొసంగిన వెడలి మాతృ
భాషలో భరతభూ భాగాన తాగన్న
వింతలనెల్ల సవిస్తరముగ

కావ్యమల్లి మూట కట్టుకపోయువ
గ్రంథములను నూరిగణము మెచ్చ
ననువదించె జీవితాంతము వఱకచం
చలిత మైన దీక్ష చౌకళించ. 141

కైమోడ్పు

ఈవిధముగ నింకెందఱో
ధీ విభవులు తొల్లి బుద్ధదేవుని పదరా
జీవమ్ముల నర్చించుచు
పావనులై వారు మోక్ష పథ యాత్రికులై. 142

ఇరువదైదు వందలేండ్ల నుండియు మహీ
వలయమందు ధర్మపథము నిడుప
మాన మోక్షధనము మానవ జాతికి
పంచి యిచ్చుచుండె నంచితముగ. 143

కాపపుడమి జనులలోన మూఢవవంతు
మానవాళి బౌద్ధ మతమునందె
జీవితములు గడపి శ్రీఘనుని మహస్సు
వినుతి సేయుచుండు రనుదినంబు. 144

జగతిలో నిశాంత శాంత్యహింసా ధర్మ
వేదియైన హేతువాద సరణి
మౌళి దాల్చినట్టి మహనీయ భారత
ప్రాభవమ్ము భువిని ప్రబలుగాత. 145

శ్రీ బుద్ధగీత

యమక వర్గము

శ్రావస్తి - మట్టుకుండలితో

త్రివిధ కర్మలందు తవిలియుండు మనస్సు
బండిలాగు యెద్దు పాదములను
చక్ర మనుకరించు చందాన వెన్నంటి
పాప మతిని దుఃఖపరచు చుండు.

మలిన రహిత చిత్తకవితుండు యెవ్వడో
వాడు కర్మరతిని వీడకున్న
నరునివెంట నంటి నడచు నీడను బోలి
సుఖము వెంబడించు చుండు భువిని.

శ్రావస్తి - థుల్లతియను వృద్ధ భిక్షువుతో

నన్నుకొట్టెతిట్టె నని యెవ్వడెంచునో
వాని వైర మెప్పుడు మానబోదు
నన్ను కొట్టెతిట్టె నని యెవ్వడెంచడో
వానివైర ముడుగు వరలుశాంతి. 3

శ్రావస్తి - కాళీ యనువానితో

ఈజగమ్ము నందు యేకాలముననైన
వైర ముడుగ బోదు వైరమునను
వైర మణగ ప్రేమ వలయు సనాతన
ధర్మ మిద్ది భూత ధాత్రియందు. 4

కోసంబిక - భిక్షువుతో

ఏక్షణమున నైన నీమేను జగతిని
వదలి పోవవలసి వచ్చునెదమ
యెరుగకజ్ఞుడుండు నెరిగిన ప్రాజ్ఞుల
లో. మనోమలంబు లోగి పోవు. 5

శ్రావస్తి - మహాకాలునితో

దృశ్యవిషయలోలు తిండిపోతు ప్రయత్న
హీను శక్తిలేని వాని జేసి
చేవలేని చెట్టు చేజిక్క పెనుగాలి
చదిపినట్లు చేయు మదనుసేన. 6

శ్రావస్తి జేతనము - దేవదత్తునితో

దృశ్య విషయ వాంఛ తెగిచిన శమనేంద్రి
యుండు కార్యతత్పరుండగుటను
గట్లుతేని గాలి కదలింపలేనట్లు
మారుడేమి చేయ నేరడిలను. 7

రాగమాది చిత్తరోగముల్ వీడక
కావికట్టువాడు ఘనుడు కాడు
అంతరంగ మలిన మడుగంట జేసిన
యతడు కావి తాల్ప నర్హుడగును. 8

శ్రావస్తి - నందభిక్షువుతో

వేడ్పుమెరయ కప్పునేయని యింటిలో
వాన కురియునట్లు వాంఛలుడుగ
చేయలేని వాని చిత్తంబులో విష
యేచ్ఛలుదయమంది యెదుగుచుండు. 9

శ్రావస్తిజేతవనము - ఇరువురుమిత్రులతో

చాలగ్రంథములను చదివి ధర్మము నాచ
రించ కుండు వాడు యెంచిచూడ
పరుల గోగణమును పరికించు గొల్లని
గతిని సాధుజనుల నుతికి తగడు. 10

కొలది చదువు చదువు కొన్నను ధర్మాభి
రతిని ముక్తచిత్తు డితరులకు స
దా సహాయ పడుచు దానిచే నిరతిశ
యాంతరంగ శాంతి నంది వెలయు. 11

లోకవర్గము

జేతవనము - అంగుళీమాలునితో

మొదట తప్పుచేసి మదినెంచి కుందుచు
మరల చేయనట్టి మానవుండు
మబ్బు ముసుగు బాసి మసలు చంద్రుని రీతి
వెలయగలడు భువన వీథులందు. 12

రాజగృహ వేణువనము - అభయ రాజకుమారుడు

క్షణములో మారిపోవుచుండిన జగమ్ము
నీటి బుడగ మరీచికా నీరమట్లు
మిథ్యగా నెంచి మెలగెడి మేటి నెపుడు
కాలపురుషుడు దరిజేర జాలకుండు. 13

జేతవనము - ముప్పది భిక్షువులు

ఎవడు తన పాపకర్మలహీన పుణ్య
రాజిచే కప్పివేయునో యీ జగాన
వాడు వెలుగింప జేయు దిగ్వలయమెల్ల
జలద మాలా వినిర్ముక్త చంద్రు రీతి. 14

జేతవనము - ఐదువందల భిక్షువులతో

తామసము వీడి ప్రవిమలో త్సాహగరిమ
సత్యధర్మాభిరతులైన జనులు ఇహప
రములలో కూడ శాంతి సామ్రాజ్య సౌఖ్య
మనుభవించుచు నుండెదరహరహమ్ము. 15

జేతవనము - నమ్ముజ్ఞాని వృద్ధభిక్షువుతో

మూర్ఖుల జ్ఞాను లెయ్యదీ మోజు పడుచు
విడువనేరరా ! దానినే విడచి జ్ఞాను
లడుగు చుందురు సతము చిత్తరువులోని
రాజవీధిని కనినట్లుగా జగాన. 16

జేతవనము - చించనితో

గగన మున నేగు రాయంచ గతిని బుద్ధి
బలముచే యోగి యాకాశ పథము పట్టి
చనెడు రీతిని మదనాను చరుల నణచి
ధీరుడేగును నిర్వాణ తీరమునకు. 17

జేతవనము - అనాధపిండికుని పుత్రమరణసందర్భమున

బుద్ధు డమరలోక లబ్ధుడు కాబోడు
మూర్ఖు డరసి దానమును ప్రశంస
చేయలేడు ధీర చిత్తుడేదాతయై
స్వర్గలోక మరిగి సౌఖ్యవడును 18

భూతలాధి పత్యమున కంటె నాకమ్ము
నేలు కొనుట కంటె చాల రెట్లు
నూటి జన నుతమ్ము * స్రోతాప పత్తి ఫ
లమ్ము సాటిలేదు సుమ్ము భువిని. 19

జేతవనమున - అలవీఅనువానితో

ఈ లోకం బజ్ఞానమయం
బీలోకులలోన సత్యమెరిగిన భక్తుల్

చాలా తక్కువ వలబడి
మూలుగు పక్షుల విధానముగ నెల్లపుడున్.

బుద్ధవర్గము

ఉరువేల - మాగన్దియ బ్రాహ్మణునితో

స్థిరజయమ్ము పొంది ద్వేషాదులను చెండి
మనుజ మేధ తెలుసు కొనగ జాల
నట్టి దివ్య పథము నందప్రమేయుడై
వెలయు బుద్ధు నెరుగగలవె ? నీవు ! 21

విశ్వమును గ్రసిచిం వేయజాలిన తృష్ణ
ఎవని చేరలేక నవసిపోయె
నట్టి విశ్వమయుని ఆద్యంత రహితుడై
వెలయు బుద్ధు నెరుగ గలవె ? నీవు ! 22

కాంస్య నగరమున - దేవమనుజులతో

ధ్యానులు విష్కర్మోన్నత
మానసులు ప్రమత్త రహిత మాన్యులు బౌద్ధుల్
కానబడినంత దివిజు ల
నూనంబగు పిగ్గుచేత నాగిలెద రెదలన్. 23

జేతవనము - ఆనందునితో

మనుజ జన్మ పూర్ణమగు నాయువును ధర్మ
నిరత శ్రవణమనన నిష్ఠ కలిగి
యుండు టయును సురుచిరోత్తమ జ్ఞానులై
ప్రభవమందు టరు దవసుధయందు. 24

పాపలేశమున్న పనిచేయకుండుట
సతతము పుణ్య కార్య రతినెసంగి
యుంట చిత్తశుద్ధి యెప్పారగాంచుట
మూడు విధు లెసంగు బుద్ధులందు. 25

చింతాక్రాంతుడైన భిక్షువుతో

ధనము వర్షించినను కూడ మను జతతికి
శాంతినీయదు, స్వర్లోక సౌఖ్యములను
హేయముగ నెంచి బుద్ధాను యాయులెదల
తృష్ణ క్షపకాశ మీయరు ధీరులగుట. 26

అగ్నిదత్తుడను బ్రాహ్మణునితో

భయము వలన నరుడు పర్వత వనవృక్ష
ములను గొలుచు చుండు చలనమంది
వాని నమ్ముకొనినవాడు శాశ్వతదుః
ఖసముద యమును దాటి శాంతి కనదు. 27

ప్రమాద వర్గము

కౌశాంబిఘోషితారామమున - సామవతిరాణితో

సతతధ్యాన పరాయణ
యుత విజ్ఞుల శేషధర్మ యుతులై శ్రమణ
వ్రతులై నిర్వాణ పథాం
చితులై విహరింప చంద్రు కేవల మూర్తిన్. 28

చిత్తవర్గము

చాలిపర్వతమున - మేఘియునితో

శీఘ్ర చలన చపల చిత్తమున్ మేధావి
అదుము కొన దలంచు నవస రమున
అమ్ముమొనను చేయు కమ్మరి మది వలె
నిశ్చలాంత రంగని హితు డగును. 29
నీటబ్రతుకుచేప నేలపైబడ కొట్టు
కొనిన యట్లు మదను మనకరించు
వారు రాగహీన ధీరమార్గము పట్ట
తల్లడిల్లుచుందు రెల్లవేళ. 30

శ్రావస్తియందు - మేఘియునితో

విశ్వమున చరించు విద్యుల్లతను మించు
శీఘ్రగతిని నరుని చిత్తవృత్తి
నిగ్రహించ బడిననేకాని నిర్వాణ
సౌరభంబు పొంద జాలరెవరు. 31

శ్రావస్తి - ఒక భిక్షువుతో

ఎగిరి పట్టు కొనుట కేరికి సాధ్యము
కాని మదిని ధైర్యమూని నిలుప
బడిన చిత్తమందె ప్రవిమలా మోఘ సౌ
రభము వరలు చుండు భ్రమనశించు. 32

శ్రావస్తి – సంఘరక్షితునితో

హృదయ గుహవసించి యేకాకిగా సర్వ
లోకముల చరించి చీకు పరచు
చిత్త మద్ది వశము చేసిన మారుని
బలము ద్రొల్లు జన్మ బంధములగు. 33

శ్రావస్తి – విశాఖఅను ఉపాసకురాలితో

పూవు వన్నెగలిగి తావిలేని విధాన
మాటలందు నీతి తేటపరచి
చేతలందులేని జీవన్మృతుల వ్యర్థ
భాషణములు నరక భూషణములు. 34

పుష్పరాశినుండి పూలమాలలనేక
ములల్లు జాలి నట్టు అవనియందు
తనువుదాల్చినట్టి మనుజుండశేష స
త్కర్మ రతిని బ్రతుక ధన్యుడగును. 35

రాజగృహవేణువనమున – మహాకాశ్యపునితో

వాయు వేగమునకు వశపడి పూచంద
నాది సౌరభములు మోదమిడును
కాని సుజను సుగుణ ఘన సౌరభంబులు
వివిధ దిశలయందు విస్తరిల్లు. 36

శ్రావస్తియందు - విపక్షక భిక్షువులతో

మేను మట్టికుండగా నెరింగి మనోష
రాంతరమున ప్రజ్ఞనాయుధముగ
బూనిపోరి జయముపొందిన ముక్తుడు 37

స్వీయ రక్షణమ్ము చేసుకొనడు.

కోసల దేశమున - సోరయ్య అను భిక్షువునితో

తాతతల్లి తండ్రి జ్ఞాతులు చేయగా
లేనిమేలునీకు నిత్య సత్య
ధర్మ నిష్ఠయందు తనరు చిత్తమొసంగు
సూరిలోక వినుత సుప్రశాంతి. 38

పుష్పవర్గము

శ్రావస్తి - కోసియ వ్యాపారితో

గాఢనిద్ర నున్న గ్రామవాసుల నెల్ల
వాగువరద ముంచి వైచినట్లు
సతి సుతానురాగ యుతుడైన మనుజుని
మృత్యు వొడిసిపట్టి మ్రింగివేయు. 39
పూవు కందకుండ పుష్పసారముగ్రోలి
మరలి పోవునట్టి మధులిహంబు
పొలుపుతోడ మౌని వెలయుచు గ్రామసీ
మలనుసంచరించు మహితలీల. 40

శ్రావస్తి - పాతికసాధువుతో

పరులు పగవహించు పనిచేయబోకుము
పరుల చేష్టలందు మరులు కొనకు
స్వీయ కార్య నిహిత చిత్తమునే సదా
మనన చేయు మోయి మానసమున. 41

బాలవర్గము

శ్రావస్తి - దరిద్రసేవకునితో

కన్ను మొగడకున్న కడుదీర్ఘమౌ రాత్రి
అలసియున్న మైలు ఆమడగును
సత్యమెరుగ కున్న సంసారమతి భయం
కరముగాదె ? మూఢవరుల కెప్డు. 42

రాజగృహమున - దరిద్రసేవకునితో

తనకు తగిన జ్ఞాని తారసిల్లకయున్న
మనుజుడొంటిగానె మసలుటొప్పు
కాని: తాడినీడ గని విశ్రమించుట
వంటి దగును కుజను నంటి యుంట. 4౩

శ్రావస్తి - ఆనందునితో

నాకు సుతులు కలరు నాకుండెధనమని
తలచువాడు దుఃఖ కలితుడగును
తనువు తనది కాదు ధనధాన్య సంతతి
తనది యెట్టులగును తలచిచూడ. 44

జేతవనమున - గిరిహటక చోరునితో

అజ్ఞుడైనను తన యజ్ఞత్వమెరిగిన
ప్రాజ్ఞుడై ధరిత్రి వరలగలడు
అజ్ఞుడయ్యు కూడ ప్రాజ్ఞుండననియెంచు
మండువాడు మూర్ఖమండనుండె. 45

శ్రావస్తి - జేతవనమున - ఉదాయితో

గరిటె యన్నరసము నెఱుగజాలని రీతి
జీవితంబు విబుధ సేవయందు
వెరసియును వివేకపడుడు కానేరడు
మలినహృదయుడైన మానవుండు. 46

శ్రావస్తి - జేతవనమున - భద్రవర్గీయులతో

నాల్క యన్నరసము నంటిన నేపొంగి
పోవునట్లు సుగుణ భూషణుండు
స్వల్ప కాల జ్ఞాని సంసర్గ బలముచే
ధర్మపథమెరింగి తనిసిపోవు. 47

జేతవనము - ఉప్పలవర్ణాయను భిక్షుణిలతో

పాపకర్మ ఫలము పండి పైబడుదాక
తేనె రీతి పాపి తినుచునుండు
కొనకు పాప ఫలిత మనుభవమైనంత
ఘోర దుఃఖ వనధి కూలి కుములు. 48

రాజగృహమున - జంబుకుడను సాధువుతో

అజ్ఞుడనవరత * కుశాగ్రాన్నమును తిను
చుండియును వివేకి సుఖములోని
షోడశాంశమైన కూడ పొందగలేడు
నమ్మ వివర మెరిగి నెమ్మనమున. 49

రాజగృహవేణువనమున - నవ్వుబుద్ధునితో

విషము ఫలిత మిచ్చి వేచుపాపములనే
దుష్ట బుద్ధిచేయు నిష్ఠతోడ
దాని వలన తుదకు తనకు తానే శత్రు
వై ఖలుండు శోకవనిధి మునుగు. 50

వేణువనమున - సుమనతో

దేనివలన దుఃఖ దీనాశ్రు ధారల
సోన గురియు నట్టి పాపకర్మ
చేయరాదు శాంతి దాయకమౌ దీన
జనవితాన సేవ సలుపుటొప్పు. 51

రాజగృహవేణువనమున - అహిపేరునితో

అప్పుడె పితికి తెచ్చినట్టి క్షీరము రీతి
మలిన కర్మ వేగ మారబోదు
నివురు గప్పియున్న నిప్పుగా లోలోన
పొంచి పాపియెద దహించగలదు. 52

---

* బుద్ధుని కాలమందు భారతదేశమున కర్మకాండ నిరతులనేకు లుండిరి. వారు నెలనెలకు శ్రార్ధతర్పణాదు లొనర్చునపుడు భోజనమును దర్భలచే మంత్రపూర్వకముగ స్పృశించు చుండెడివారు. చిత్తశుద్ధిలేక కేవలము కర్మకాండలయందే యాసక్తి గల్గియుండు కర్మిష్ఠుల గూర్చియే బుద్ధదేవుడిట తెలిపి యుండెనని గ్రహించునది.

రాజగృహవేణువనము - సట్టికూటునితో

కలుషచిత్తు లౌకికజ్ఞాన మాతని
పతనమునకె పోయ పడును కొనకు
వాని ప్రజ్ఞనదియె వదలించి శుద్ధాంశ
మును తొలంగ జేయు పుడమి యందు. 53

జేతవనమున - తిస్సునితో

లోక సుఖయశస్సు లొసగు మార్గము వేరు
పరము నొసగు బౌద్ధ పథము వేరు
గా నెరింగి భిక్షుగణము లౌకిక గౌర
వముల కొఱకు మోజు పడగరాదు 54

పండితవర్గము

జేతవనమున - రాధునితో

ధరణి గర్భనిధుల నెరిగెడు వరురీతి
పరుల దోష మెరుగు భవ్యశీలు
చేరి పరమ భక్తి సేవించు వారికి
శ్రేయమబ్బు కీడు చెందదెపుడు 55

జేతవనమున - అస్సజీ - పునర్వసులతో

సదుపదేశికుండు విదిత ధర్మజ్ఞుండు
కాని పనులుచేయలేనివాడు
మంచివారికెపుడు మాననీయుండయ్యు
నజ్ఞులైన వారి కప్రియుండు 56

జేతవనమున - ధన్నవితో

చెడు వర్తన గల పురుషుల
కడకరిగి చరింపరాదు కడు నేడుపుతో
పుడమిని గల నయ శీలుర
తడవిపట్టి కొలువ మోక్ష ధనమబ్బునుబో 57

జేతవనమున - మహాకప్పినసితో

నిర్మలాత్ము లెపుడు ధర్మామృతముఁద్రావి
ఖేదరహితులై సుఖించు చుందు
రప్రమేయమైన యార్యోపదిష్ట ధ
ర్మమున కన్నదొడ్డ మార్గమేది. 58

జేతవనమున - భద్దియతో

ఘన నగంబు వాయు గతికి లోగనియట్లు
పండితులు వివేక వంతులగుట
నిరత మవని జనుల నిందాస్తుతులు విని
పొంగి విచలితాంత రంగులవరు. 59

జేతవనమున - కాణమాతా

ధర్మ మెరిగినట్టి నిర్మత్స రాత్ములు
కలుష రహిత హృదయ కమలులగుచు
వరసరోవరమున తిరుగు హంసల రీతి
నెపుడు చనిన శాంతి పొందగలరు. 60

జేతవనమున - అయిదువందల భిక్షువులతో

మంచి వారు భువిని సంచరించుచు కూడ
వలుము కొనరు విషయ భోగములను

తల్లిదండ్రులు కష్ట దశవచ్చి పైబడ్డ
మరిచిపోరు సౌఖ్యములు లభింప. 61

ధర్మరహిత కలుష తత్పరత్వమువీడి
పుణ్య కార్యరతిని పూని నెరపి
ఆశ దొల్లిపోవయ నికేతనుండౌచు
తిరుగవలె భిక్షు దేశమందు. 62

భోగ కాంక్ష మదిని పొడమగానీయక
చిత్తమంచిన మలను చెండివైచి
నిత్య శుద్ధితోడ నెగడెడినిర్వాణ
పథికుడెవడొ వాడె పండితుండు. 63

అహరహము పరిగ్రహాసక్తి విడనాడి
పూని బుద్ధ ధర్మమును వరించి
వెలయువాడు దివిజ వినుత నిర్వాణము
పొంది వరలు చుండుపో జగాన. 64

అర్హత వర్గము

రాజగృహమున - జీవకునితో

తొలుత తృష్ణనణచి దుఃఖవార్నిధి దాటి
పరమ మోక్షసుఖము మరిగినట్టి
శ్రమణుల హృదియందు సంశయముండునే
పగటివేళ తిమిర పటలి కలదె ? 65

రాజగృహవేణువనమున - మహాకాశ్యపునితో

హంస నీటిపట్టులందు నిల్వనిరీతి
అర్హతులు గృహాంతరాల యందు

నిలువబోరు కాంక్ష నేమాత్రముంచక
విశ్వనిలయులగుచు వెలయు చుంద్రు. 66

జేతవనమున - వేలట్టిసేనునితో

గగన వీధిపక్షి గమిలక్ష్యమును బోలి
అవనివస్తు సంచయము నెరుపని
శ్రమణకోటి సూక్ష్మ సంకేతశాంతిని
అజ్ఞుడెట్టు లెరుగ సర్హుడగును. 67

శ్రావస్తి - పూర్వాశ్రమమున మహాకాత్యాయనునితో

చిత్తమలినములు నశించి నిర్వాణ తీ
రమ్ము గనినవారి లక్ష్యము లను
ఆకసము వనేగు అండజయూధ సం
గతి నెరింగి తెలియ కష్టమగును. 68

సారధి మదినెరిగి చను గుఱ్ఱముల రీతి
నింద్రియంబు లుండ నెవడు దేహ
మోహ రహితు డగుచు పుడమిపై మసలు నో
వాని దివిజులెదల బ్రస్తుతింత్రు. 69

జేతవనమున - సారిపుత్రునితో

సువ్రతాత్ము డలరు సుస్థిర నగమట్లు
పుడమి రీతిక్షోభ పొంద బోడు
నిండి తేరు కొనిన నిర్మల జల సరో
వరము పగిది నలరు వాంఛలుడిగి. 70

జేతవనమున - రేవతునితో

గ్రామ మైన వనము ఘనశైలమై నను
లోయ నైన నీటి పాయనైన
ఆదరమున చేరి యర్హంతులుండెడ
రో యదే! పవిత్రమోయి భువిని. 71

జేతవనమున - అరణ్యక భిక్షువుతో

నరులు మసల లేని వరకాన నములలో
భోగవాంఛ లేని పూత చరితు
లగుటచే విరాగతాజి చరించును
మోదపడుదు రెదల ఖేదపడక. 72

సహస్ర వర్గము

జేతవనమున - కుండలకేశితో

అర్థరహిత శబ్ద వ్యర్థగాథల కన్న
వినిన చిత్త శాంతి వెలయ జేయు
మాటమేలు గొప్ప పోటరి కన్నను
చిత్తవిజయుడైన సత్తముండు. 73

జేతవనమున - అర్థపుచ్ఛకునితో

అన్యులను జయించు టబ్బురంబదికాదు
తన్నుదా జయించు కొన్న యెడల
తెంపుతోమరుండు దేవగంధర్వుల
కూడి వచ్చిపోర నోడిపోవు. 74

జేతవనము - సారిపుత్రునితో

నేమమున సహస్ర హోమక్రియలవల్ల
గలుగు ఫలము కన్న ఘనతరంబు
సుశుచి రాత్ముడైన శుద్ధాంత రంగుని
క్షణము పూజచేయ జాలుదేని. 75

పుణ్య ఫలముగోరి పుడమిలో యేడాది
హోమ మాచరింప నొందవు ఫలము
శిష్ట ధర్మనిరతు సేవించ నబ్బెడు
ఫలము ముందు పరకభాగమగును. 76

అరణ్యకుటి - దీఘాయువుకుమారునితో

వందనార్హుడయ్యు వాసిగా జ్ఞానుల
సేవచేయు వాని క్షితితలాన
బలసమృద్ధి శాంతి కలిగి పూర్ణాయువు
వెలయునా వచస్సు వినుకుమార 77

జేతవనమున - కోసంగితో

నూరు యేండ్లువనిని నిరతాగ్నిహోత్రివై
జరగుచుంటకంటె పావనాత్ము
డైన ముక్తచిత్తు నరసి ముహూర్త కా
లమ్ము కొలువనబ్బు నతుల ఫలము. 78

జేతవనమున - సప్పదాసునితో

సోమరియు ప్రయత్న సామర్థ్య హీనుడై
వందయేండ్లు బ్రతుకు వానికన్న

ధీరవినుతుడైన పారమార్ధిక జీవి
ఒక్కపూట బ్రతికి యున్నమేలె ? 79

పటాచారయను భిక్షుకురాలితో

అను దినంబు మారి చనుదృశ్య వితతి య
నిత్య తత్వ మెరుగ నేరనట్టి
దీర్ఘ జీవికన్న, తెలిసిన విబుధుడు
ఒక్కపూట బ్రతికి యున్నమేలె. 80

పాపవర్గము

జేతవనమున - ఏకసాటకునితో

పుణ్య ఫలిత కర్మములు నెమ్మదిగ చేయ
హృదిని మలిన చింత వదలబోదు
వేగసుకృత కర్మ వితతినే జేయుము
పాపచింత మదిని దోపకుండ. 81

జేతవనమున - అనాధపిండికునితో

పాపకర్మ పండి ఫలమిచ్చునందాక
పాపి కూడ లాభ పడుచునుండు
కొనకుపాప ఫలిత మనుభవమైనప్పు
డంతులేని దుఃఖమనుభవించు. 82
సుకృత కర్మ పండి చుట్టుముట్టెడుదాక
పుణ్యమూర్తి కష్టములనె పొందు
కాని పుణ్య ఫలము గణనీయమైనంత
సుప్రశాంతి యతని చుట్టియుండు. 83

రాజదేవునితో

ఒక్కమారు పుణ్య మొనరించి విడువక
అనుదినంబు చేయ జనును భువిని
పుణ్యకార్య రతిని పూని జీవించెడు
వానికంటె ఘనుడు వసుధలేడు. 84

మహాధనదమువర్తకునితో

ధనికు డభయమైన దారిని చనురీతి
బ్రతుకుమీద మోజు పడెడివాడు
వెరచి విషముపేరు విననొల్ల నట్లుగా
పాపములకు వెరువ వలెనరుండు. 85

జేతవనమున - విలాపాతుడను వర్తకునితో

అద్దినాకు లభ్యమగువాకో యని యెంచి
చింతపడక మంచి చేయుటొప్పు
సీటిబొట్లురాలి నిలచి కుండను నింప
పూర్ణ ఘటము నిండిపోవ గనమె ? 86

జేతవనమున - కోకుడను కుక్కలవేటగానితో

కరము మీద చిన్న కురుపులేక విషంబు
తగిలి హానిచేయ దగని యట్లు
పాపచింత హృదయ పద్మమం దంటని
వాడు భువిని దుఃఖ వశుడుకాడు. 87
వాయుగతికి యెదురువైచిన దుమ్మెల్ల
విసరి పట్టి వాని మునురు కొనుమ
శుద్ధు నిర్మలాత్మువాని నిందించెడు
వాడు మునుగు పాప వార్ధియందు. 88

తిస్సడను వృద్ధ భిక్షువుతో

కొందరు జీవులు గర్భము
సందుప్రవేశింత్రు కొందరరుగుదురు దివం
బందుండగ నిర్వాణము
పొందుదురిల చిత్తమలినముడిగిన వారల్. 89

కపిలవస్తు న్యగ్రోధారామమున - సుప్పబుద్ధునితో

ఆకసమున కాని యంబుధిలోకాని
కొండబిలము చొచ్చియుండికాని
మృత్యు బారినుండి నిత్యుడు కాలేడు
దేహధారి ధర్మ దీక్ష గొనక. 90

దండవర్గము

జేతవనమున - భిక్షుకులతో

కత్తివాయి మృత్యు గహ్వరమన్నను
భయము చెందనట్టి వాడులేరు
పరుల తనను వోలె పరికించు వారల
చంపరాదు ధిక్క రింపరాదు. 91

జేతవనమున - బాలురతో

శాంతి కోరి బ్రతుకు సాటిజీవుల పట్టి
స్వాంతసుఖము కొఱకు చంపబూన
నెవడు పరుల సుఖమునేప్రొద్దు కోరునో
వాడు చచ్చి మోద వనధిదేలు. 92

చేతి కత్తియనిన భీతిచెందెద రెల్ల
వారు తనువుమీది వాంఛ వలన

కాన సాటివాని గౌరవమ్మున జూచి
మంచి చేసి యాదరించు టొప్పు. 93

జేతవనమున - కుండలధానునితో

విరిగియున్న గంజు తిరిగి యతుకనిరీతి
నీవు మౌన శాంత నిష్ఠనున్న
నిఖిలలోకవినుత నిర్వాణమబ్బును
అపుడు లోకకలహ మంతరించు. 94

సందలాడి యొరుల నిందింప నీనువారు
నిందవేయ శాంతి నీకు రాదు
పరుష సూక్తు లెప్పుడు పలికిన నానినే
వంచనమ్ము చేయు నంచితముగ. 95

జేతవనమున - బహుభిక్షుకునితో

బట్ట కట్టుకున్న భస్మంబు పై బూసు
కొన్న తిండితినక యున్న జడలు
దాల్చియున్న నరుడు తరియించ నేరడు
కోరికలు నశించి పోరుపలకు. 96

జేతవనమున - సంతతితో

శాంతి దాంతి నియమసంపద బ్రహ్మచ
ర్యంబు భూతదయయు దండరహిత
వర్తనుండె ధరణి బ్రాహ్మణుడగుగాని
బాహ్యవేషధారి బ్రాహ్మణుండె. 97

జేతవనమున - పిలోతికునితో

వాలుదెబ్బతినిన వారువమేగు న
ట్లుతుల తీవ్రనిష్ఠ సతత ధర్మ

పథము పట్టి దుఃఖ పరతంత్రుఁడవుగాక
మనుము, జన్మబంధ మణఁగిపోవు. 98

నీటి కాల్వఁద్రవ్వ నేర్పరి తనయిచ్చ
వచ్చినట్లు నీటివాలు చూపు
సుస్థిరేంద్రియుండు నస్థిర వాంఛల
నణచి ముక్తిమార్గ మందునిలచు. 99

జరావర్గము

జేతవనమున - విశాఖమిత్రురాలితో

సంతతాగ్ని రీతి సంసారమదియుండ
నవ్వులేల ? మోద నటన మేల ?
అంధకార బంధురావృత జగతిలో
జ్ఞాన దీప్తి వెదుక వూనవేల ? 100

రాజగృహవేణువనమున – సిరిమాతో (క్షేమ)

వ్రణములెదిగి బాధపరచు దేహము రీతి
నస్థిర ప్రపంచమందు. మేను
క్లేశమయములైన ఆశాలతల జిక్కి
తల్లడిల్లు కొంత డొల్లకున్న. 101

జేతవనమున - ఉత్తరితో

తలప తనువు రోగముల కాలవాలము
అనుదినంబు మార్చి తిమను ముదిమి
కుళ్ళి కుములజేసుకొని మ్రింగు మృత్యువు
అంత దీనిడంబ మంతరించు. 102

జేతవనమున - రూపానందతో

ఎముకలతోనే యొకనగ
రము కట్టంబడియె రక్తమాంసమ్ముల లే
పముతో జరమృత్యువులం
దమితమ్ముగా పోరుచుండు నహరహముధృతిన్. 103

జేతవనమున - మల్లికాదేవితో

మోజు కొలుపుచుండు రాజ రథమ్ములు
కొంత కాలమునకు నంతరించు
కాని సుజను ధర్మ ఘన గుణమ్ములుపోవు
ఆర్యులిట్లు పల్కు రరసితెలసి. 104

జేతవనమున - ఉదాయితో

అజ్ఞుడైన నరుడు ప్రజ్ఞావిహీనుడై
పసర మట్లు అవని నెసగు చుండు
వాని రక్తమాంస వసలు పెంపొందును
కాని జ్ఞానవృద్ధి కావరాదు. 105

పెక్కు జన్మలందు చిక్కి సంసార మా
ర్గమ్ములందు తిరిగి యుమ్మలికను
దేహ పురి చరించు దేవునికొలకునై
మరల మరల జన్మ పరత కంటి. 106

నేడు దేహగృహము నిర్మించువానిని
తెలియ గంటి, వానితెలివి నమ్ము
మరల పుట్ట జేయు వెరవు కానకయుండె
మదిని తృష్ణ నాశమగుట వలన ! 107

వారణాసి - ధనికవర్తకుని పుత్రునితో

మత్స్యవితతి లేని మడుగున నివసించు
బకమురీతి నిరత బ్రహ్మచర్య
నిష్ఠతోడ ధర్మ నియతి పూనకయున్న
స్రుక్కి మృత్యువునకు దక్కునరుడు. 108

బ్రహ్మచర్య నిష్ఠవదలి యౌవనకాల
మందు బోధధనము పొందకున్న
భగ్న బాణసెజ్జపై వడంగిన వాని
గతిని ఖేదపడును గతముతలచి. 109

ఆత్మవర్గము

సుంసుమాగిరి - బోధిరాజకుమారునితో

తన్ను దా నెద ప్రేమించు కొన్నవాడు
తనను లెస్సగ కాపాడు కొనగవలయు
చతుర మతిరేయిలో మూడు జాములందు
ఒక్క జామైన ధ్యాతగా నుండవలయు. 110

జేతవనమున - శాక్యపుత్రుడైన ఉపనందునితో

ముందు జ్ఞాని ధర్మమును నిష్ఠతో జేసి
పరుల కనుభవంబు గరుప వలయు
తాను చేసి చూపి తగవరి యై బోధ
చేయు వాడు తిరిగి చింతపడడు. 111

జేతవనమున - కశ్యపకుమారుని తల్లితో

తనకు దానుప్రభువు ధరణిలో యెట్లగు ?
తన్ను తానణంచు కొన్న (వాడె) యపుడు

తొదృశాత్మనిష్ట తమ్ము పాలించెడు
వాని బడసినట్లె వసుధలోన. 112

జేతవనమున — దేవదత్తునితో

* మాలువా లతలకు కూలు కాలము రీతి
ఎవని దుర్గుణంబు లెదిగియుండు
వాడు శత్రు చింతవలన కృశించిన
వాని రీతి స్వీయహానిపొందు. 113

వేణువనమున - సంఘమున కలతలు వచ్చినపుడు

అనుచితమ్ములు తన కహిత కార్యమ్ములు
చేయుటెల్ల సులభ చేష్టయగును
కాని విహితమైన కార్యంబొనర్చుటే
కష్ట మగుచునుండు శిష్టసదల! 114

జేతవనమున — కాలుడను భిక్షువుతో

అతుల ధర్మనిష్ఠులగు నర్హతుల గాంచి
నీచబుద్ధితోడ నింద చేయు
వాడు వెదురు ఫలము వలె స్వీయ నాశన
మునకు కెరలుచుండు వనయ్యమిలను. 115

జేతవనమున - అర్థదత్తునితో

పరహితంబు కోరి పనిచేయు వేళల
స్వీయ ధర్మహాని చెందరాదు

---

* మాలువా అను తీగ ఏచెట్టుపై పాకునో ఆచెట్టు వర్షాకాలమున నీటిధారముచే నశించిపోవునట.

స్వీయ ధర్మహాని చెందని రీతినే
పరుల శ్రేయమునకు పాటుపడుము. 116

కపిలవస్తు - న్యగ్రోధారామమున శుద్ధోదనునితో

ధృతిమై మెలగుచు మాయా
న్విత మోహము హృదయ వీధి వెలయింపక స
న్మతి సద్ధర్మము నెరపిన
క్షితిపై నిహపరసుఖంబు చేకూరునాగిన్. 117

సుఖవర్గము

శాక్యనగరమున - జాతివైరము పోవుటకు

పరమ శత్రువులను పరికించి మిత్రుల
ఖ్యాతి నెంచు మేము పరమసుఖము
నంది వైరిజనుల యందు అవైరుల
మైచరించు చుండు మనుదినంబు. 118
భీతిగొనిన వారు ప్రీతిచెందగ వారి
చెంత నిలచి వైరమంతరింప
జేసి చింతలెల్ల వాసి మోదమ్ముతో
మసలు మమ్మెరింగి మనుట లెస్స. 119

మగధదేశమున - పంచశాల బ్రాహ్మణాగ్రహారమున

ఎంత చిన్నవస్తు వేనియు లేకడ
లేకయుండి హృదిని చీకుపడక
నిపతులకైన దివిజనాథునకైన
సుఖము పొంది కానంబడమె ? 120

జేతవనమున - పరపసేది కోసలరాజుతో

జయము వైరములను రయమున పుట్టించు
అపజయుండు చాల కృపణుడగును
అంతరంగ విజయ మందజాలినవాడు
జయమపజయముల ప్రసక్తి లేదు. 121

జేతవనమున - ఒకానొక కన్యతో

అగ్నికన్న తీక్ష్ణమైనది రాగము
ద్వేషమలిన మెరుగు భాషలేదు
* పంచశాఖగమిని మించు దుఃఖములేదు
సుప్రశాంతి సాటి సుఖములేదు. 122

అలవి - ఒక ఉపాసకునితో

ఆకలి కడుపెద్ద దన్నిరోగాలలో
పాపచింత దుఃఖభాజనమ్ము
గా నెరింగి నట్టి ఘనులు నిర్వాణమే
పరమ శాంతి యనుచు పలికినారు. 123

వేణుగ్రామమున — దేవతాజుతో

ఆటాటీ నీడ నమ్మ బాటసారివి బోలు
మూర్ఖ చెలిమి దుఃఖమును ఘటించు

---

* పంచస్కంధములు : రూపము. వేదన. సంజ్ఞ. సంస్కారము విజ్ఞానము. వీనిలో వేదన. సంజ్ఞ. సంస్కారము. ఈ మూడును విజ్ఞానావాంతరములు. పృథివ్యాప్తేజోవాయువులు రూపస్కంధములు. స్థూలముగానిదియు అవకాశరహితమునగునది విజ్ఞాన స్కంధము. రూప విజ్ఞానముల సమ్మేళనము చేతనే ప్రపంచము నిర్మాణమైనది.

ధీవరేణ్యుమైత్రి తెప్పయై ఘోర సం
సార వనధిదాట సాయపడును. 124

• ఆర్యకోటి దర్శనానందమేచాల
సుఖకరంబు పో వసుధంర నిజ
ముగను ఖలునిపొందు తెగవాడకున్నచో
శాంతి నందనేర దెంతవాడు. 125

ప్రాజ్ఞు సకల శాస్త్ర పారంగతుని నిత్య
సత్యనిష్ఠు చేరి సఖుని సేవ
తడయ కెల్ల రాత్రి తారాపథమ్మున
చంద్రుడేగుచున్న చందమగును. 126

ప్రియవర్గము

జేతవనమున - ముగ్గురు భిక్షువులతో

భాసురాత్మ నిష్ఠ నాసక్తి హీనుని
నక్తియంతు లవము రక్తిగొనక
స్వార్థ బుద్ధినణచి సద్వస్తువెరిగిన
వాని ననుకరింప వలయుమీరు. 127

వైశాలి - కూటాగార శాల - లిచ్ఛవులతో

విషయ భోగవాంఛ వేలలేని దుఃఖము
నొసగు భీతిదాని నుండి పొడము

• నిర్వాణమార్గమున నిలుకడ పొందియున్న స్రోతాపన్న, సకృదాగామి, అనాగామి, నిర్వాణప్రాప్తుడు, లేక అర్హతుడు, అను ఈనాలుగు తరగతుల వారు ఆర్యులన బడుదురు.

విషయ భోగవాంఛ వెడలిన యార్యుని
చేతమందికెట్లు భీతిపుట్టు ? 128

జేతవనమున - అనిలతిగంధకుమారునితో

కామమున దుఃఖమొదవును
కామముచే భీతి యెదిగి కష్టము లొసగున్
కామ విహీనుండే భువి
క్షేమంకరుడై నితాంత శ్రేయము పొందున్. 129

జేతవనమున - అనాగామితో

నిరుపమాన మైన నిర్వాణసుధ కోరు
వాడు నిశ్చితాత్మ పరతనెగడి
విషయ భోగవాంఛ వెడల నూర్ధ్వస్రోతు
డని వచింతు రవని నార్యులెల్ల. 130

ఋషిపట్టణము - నందిపుత్రునితో

దీర్ఘకాల మన్యదేశాన చరియించి
వచ్చినట్టి వాని బంధు వర్గ
మాదరించి నట్లు మోదాన పరలోక
మందు పుణ్య పురుషు నాదరింత్రు. 131

క్రోధ వర్గము

కపిలవస్తు న్యగ్రోధారామము - రోహిణితో

క్రోధాభిమాన రహితుడు
పొదోలిన నామరూపములు కలవాడై
అదట నపరిగ్రహ మరి
యాదను పాటింప శోకమంటక పోవున్. 132

అటవీ ఒక భిక్షువుతో

కదలురథము నాప గల సారథిని బోలి
యెదజనించు క్రోధ మదిమిపట్టి
నిరత బౌద్ధధర్మ నిష్ఠుడు కాకున్న
పొట్ట కూటి వేష భూషణుండె. 133

జేతవనమున - ఉత్తర యను ఉపాసకురాలితో

క్రోధము నక్రోధముచే
సాధుత్వముచేత దుష్ట సంసర్గమ్మున్
మేదిని లోభము దానము
తో ధరణి నన్నృతము నిజముతో నెట్టవలెన్. 134

రాజగృహ గృధ్రకూటమున - శ్రేష్ఠికుమారునితో

సతత పరతత్వ విషయసంగతిని జాగ
రూకులైయుండు కతన రేణింబవళ్ళు
ప్రముఖ శిష్యులు నిర్వాణ పదవినంది
యుండ నారి మనోమల ముడిగిపోవు. 135

జేతవనమున - అతులునితో

ఏమి చేయకున్న నెక్కువ మాట్లాడు
చున్న మాటలాడ కున్ననైన
తెగడు చుంద్రు మరల పొగడుచు నుందురు
నరుల తీరు లింతె సరకు గొనకు. 136

విజ్ఞులైన వార వేల విచారణ
సలిపి శీలయుతుని సన్నుతింత్రు
తప్తకాంచనముగ తనరు నిర్మలుని, దే
వతలు, బ్రహ్మయును, వినుతి యొనర్తు. 137

వేణువనమున - వజ్జయుడను భిక్షువుతో

దేహ చాంచల్యము నువీడి ధీరవృత్తి
కాయికంబైన మలినము కడిగివేసి
స్పర్శ సౌకర్య వాంఛల జాడదనక
కాయ కంబైన సత్సేవ చేయుటొప్పు. 138

వాచాలత్వము వీడుచు
వాచికసంయము కలిగి వరబుధధరలో
వాచిక మౌ సుచరిత్రము
నాచరించు విభుధ వంతితాత్ముడుకాడే. 139

కాయిక వాచిక మానస
ధీయుతులై సంచరించు ధృతిమంతులనే
పాయక నిర్వాణాంగన
చేయిపట్టి విడువబోదు క్షితినెల్లపుడున్. 130

మలవర్గము

జేతవనము - గోఘాతక పుత్రునితో

ఓయి, పండి రాలి యున్న యాకునుబోలి
యుంటి వెదుట యముని బంటు వచ్చి
నిలచియుండె, వెళ్ళవలయు దారికి చాలు
వస్తువులు గడించ వైతివేమి, 141
నమ్మి స్వీయ రక్షణమ్మున కనువగు
జ్ఞాన శీలయత్న మూని శుద్ధ
చిత్తవృత్తి గనెడ శీఘ్రమే యార్యులు
పొందు దివ్యపదము నందగలవు. 142

రాజగృహవేణువనమున - కులపుత్రినితో

దురిత వర్తనమును మరగిన స్త్రీ చెడు
దాత చెడును బుద్ధు నీతి దలచి
ఎన్న పాపచిత్తు డిహపర దూఢడౌ
టెరిగి ధర్మపథము మరువ కన్న. 143

జేతవనమున - పారిపుత్రునితో

పాప చింతన కెద సిగ్గుపడెడువాడు
తన పవిత్రత కాపాడు కొనెడువాడు
గావ నుండౌట పతిశుద్ధ జీవియగుట
ష్ట తరమయ్యు సౌఖ్య వంగతికి మారు. 144

జేతవనమున - ఉపాసకులతో

ంక్ష కెనయైనఅగ్ని ఎక్కడను లేదు
నదిని ద్వేషాని కెనయైన భూత మేది ?
మోహమును మించు కష్టసమూహమేది ?
తృష్ణ సమమైన నదినిల తెలియ గలవె ? 145

కుసినగరమున - సుభద్రునితో

గనమున కుపమానమై నెగడువస్తు
వని లేనట్లు సన్యాసి యైన వాడు
ందుకొను సమ్య జ్ఞాన యుతుండగుటను
బాహ్య చిహ్నంబులరసి యేర్పరు పరాదు. 145

భద్దియనగరమున - శ్రేష్ఠితో

కపట జూదరి పాచికల్ కప్పిపుచ్చు
గతిని నరుడన్య దోషముల్ వెతికిమురియు

పరుల దొసగులు కనుట నెప్పుడు శ్రమంబు
కాదు, తన దోష మెఱుగుట ఘనతరంబు. 147

ధర్మస్థనికరము

జేతవనమున - వి[illegible]తో

సత్య ధర్మములను జనులకు బలిమిమై
కాక, ప్రేమతోడ కరపివారి
నతుల సత్యధర్మ యుతులగావించిన
ధీవరుండె ధర్మ దీక్షితుండు. 148

జేతవనమున - ఏకద్దానునితో

అధిక భాషలాడు నతడు ధర్మజ్ఞుడు
కాడు పరుల కష్ట గణము నణచి
ద్వేష భయవిహీన ధీయుతుండెవ్వడో
వాడె పోధరిత్రి పండితుండు. 149

జేతవనమున - లకుంటకభద్రియునితో

సత్య ధర్మాను రక్తియు సంయమనము
కలిగి మనువాడు పెద్ద లోకమ్మునందు
కాలగతియందు, తలవెంట్రుకలు నెరయగ
వృద్ధుడైనట్టి మనుజుడు పెద్దయగునె ? 150
వక్తయై చాలసౌందర్య వంతుడయ్యు
యీర్ష్య మాత్సర్య యుత దయా హీనుడైన
నరుడు సాధువు కాడు యెన్నటికి పైగు
ణములు లేనట్టి వాడెన్న శ్రమణుడగును. 151

జేతవనమున – వత్తికునితో

నిష్ఠలేనివాడు నెరికిరో ముండన
మాత్రమునను సాధు సమ్మతుడగునె ?
స్వాంత పాపరహిత సంతతానందుడే
సాధుమూర్తి దివిజ సన్నుతుండు 152

జేతవనమున – తిద్ధికునితో

భిక్షువు ముడిగి పరుల భిక్ష యాచించిన
యంతలోన శ్రమణు డవడెవండు
దురిత కర్మ ఫలము తునుముట్ట జేయక
సాధువెట్టులగును జగతియందు ?
ఎవ్వడీలోకమందు నహీన నిష్ఠ
పాపపుణ్యములను వీడి బ్రహ్మచర్య
వ్రతము నెరపూని జ్ఞానసంగతి చరించు
చుండునో, వాడె తగు భిక్షుకుండనంగ. 154

ఇహపరాల నిత్యమెరిగి మననము చేయు
వాని మౌని యనగ వచ్చుగాని
మలిన మానసుండు మౌనమూనిన యంత
మాత్రమునను కాడు మౌనివరుడు. 155

జేతవనమున – అరియ బాడిసకునితో

పరగొని ప్రాణుల జంపెడు
జనుడిల నార్యుండుకాడు జగతీస్థలిలో
అనయంబు సకలప్రాణుల
తనవలె కన నార్యుడౌను తథ్యము సుమ్మా. 156

మార్గవర్గము

జేతవనమున - 500 భిక్షుకులతో

మార్గముల శ్రేష్ఠ మష్టాంగ మార్గనిష్ఠ
సత్యముల మేలు చతురార్య సత్యములును
ధర్మమున మేలు వైరాగ్య తత్పరతయె
మానవుల యందు * బుద్ధుడే మహితు డగును. 157

మహివిశుద్ధ, జ్ఞాన ప్రాప్తికి మార్గమిదియె
దీని కన్నను మేలైన తెరవులేదు
శ్రమలులీమార్గమున చన క్రమముతోడ
మరుని సైన్యము వెరచు మీదరికి చేర ! 158

ఈగతి నేగిన దుఃఖము
లోగును రాగాదులెల్ల రూపరిపోవున్
బాగుగ నేసీ మార్గము
లో కంటి వితాంత మోక్షరూపము తొలుతన్. 159

కార్య సిద్ధికొలకు కష్టించి బుద్ధుల
వర్తనమును సాటివారి కెఱుగ
పరచి నిరతధర్మ పరులైన వారిని
2 * మరుని సేనకాంచి పరుపులెత్తు. 160

దశ్య వస్తు వితతి స్థిరముగాదని యెవ్వ
డంత రంగ దృష్టి నరయ గలడొ

---

2 * మరుని సేన - రాగద్వేషాదులు

* 1 బుద్ధుడు - జ్ఞాన నేత్రము కలవాడు.

వాడు విషయ భోగ వాంఛకు లొంగడు
చిత్త శుద్ధికిదియె శ్రేష్టపథము. 161

జేతవనమున — తిస్సునితో

తరుణు డారోగ్య సుదృఢ గాత్రమున వరలి
మందమతియై మనోలయ మందుతెకవు
పూని సాధించ కున్నచో పొందలేడు
జ్ఞాన సంపద. నవని నిశ్చయము సుమ్ము. 162

వాఙ్మనోకాయ నిగ్రహవంతు డగుచు
కలుష చింతనకెద, నవకాశమిడక
పూర్ణ విశ్వాసమున • ఋషిప్రోక్త ధర్మ
పథము పట్టిన శాంతసం పదఘటిల్లు. 163

జేతవనమున - భిక్షుకులతో

తృష్ణ నొకదానినే పట్టితెంచి తృప్తి
చెంద బోకుడు భిక్షుకశ్రేష్ఠులార
విషయ కాననమును తల్లి వేళ్ళతోడ
పీకి భస్మంబుకావించి వెలయుడయ్య. 164

పాలుత్రాగు దూడ పదపడి తల్లిని
విడువ లేనియట్లు వెలది పొందు
వీడలేని నరుడు విషయాటవిని చిక్కి
ముక్తినందలేడు ముజ్జగాల. 165

• ఋషిప్రోక్తధర్మము — బుద్ధుడు చెప్పిన ధర్మము.

జేతవనమున - సువర్ణకారునితో

అనుదినంబు మిత్రి తనుమిగ్రింగ దరిజేరు
టరయలేని మూర్ఖు డహరహంబు
ఇపుడుకాదు రేపు యెల్లుండి యని ధర్మ
పథముపట్ట వాడు దాటువైచు. 166

జేతవనమున - పటాచారతో

అనుజు లాలి తండ్రి తనయులాప్తులు మృత్యు
శీలనుండి కావలేరు విన్ము
కాన నిత్య వత్య ఘన శీల సంపద
చేత బట్టి ముక్తి చెందవొప్పు. 167

ప్రకీర్ణ వర్గము

రాజగృహవేణువనమున - గంగావరోహకునితో

అల్ప విషయసుఖము నాసింప కుండుటే
పరమ సుఖము మోక్ష పథము కొఱకు
జ్ఞాని విషయ సుఖము పూనికతో నెట్టి
కొనగలదు ముక్తికాంత వెలవు. 168
పరుల పీడించి వారి సంపదను దోచి
స్వీయ భోగాభి వృద్ధిని చేయువాడు
తరుగెరుంగని వైర నంతసమందు.
చిక్కుకొన వానికిల శాంతి దక్కబోదు. 169

భద్దియనగరమున - భద్దియునితో

దేహమలిన మనిత్యత తెలియు వారు
జాగరూకతతో ప్రాణి సంచయమును

ఆదరింపుము చిత్త సంశోధనమున
జంకి గొంకక ప్రారబ్ధమింక పరము. 170

వేణువనమున - దారుసాకటికపుత్రునితో

ఎవ్వ డహరహమ్ము యీ బుద్ధ ధర్మ సం
ఘముల నిత్యచింత కలిగియుండు
నో, యతండు శ్రమణధీయుత కోటిలో
పేటియై తనరును పాటవమున. 171

ఎవర హింసా మయాత్మలై యెల్లవేళ
తనువు క్షణభంగురంబను తలపు కలిగి
బుద్ధ ధర్మాభిరతి నెదపూని మెలగు
చుందురో వారు శ్రేయము నందగలరు. 172

వైశాలి - వజ్జిపుత్రునితో

జనులు సంసారమును వీడి సన్యసించు
టెంతకష్ట మయోగ్యమౌ యింటనుండు
టంతకష్టము, దుర్వారవృత్తి నంటియుండు
టయ్యె, దుఃఖాంబుధినిదాటి యలతవలయు. 173

జేతవనమున - సుభద్రతో

రేయి విడచిన బాణంబురీతి నీచు
లెడనుండియు కానరాకుండ సాధు
జనులు దవ్వయ్యు నాహిమశైల ధవళ
శిఖరముల రీతినుందురు చేరువగను. 174

నిరయ వర్గము

జేతవనమున - సుందరితో

అనృతవాక్కులాడునట్టి వాడును, చేసి
చేయలేదటంచు చెప్పువాడు.
పరులకష్టపెట్టి మరియు వారును, మర
ణాంతరమున నిరయమును అనుభవింత్రు. 175

వేణువనమున - ఒకనితో

కావి కట్టి నట్టి ఘను లెందరోయిల
సంయమ రహితమగు నడతనున్న
వారు వారిదురిత వర్తన ఫలముగా
నరకమున జనించి నలుగవలెను. 176

వైశాలి - వగ్గుదాతీరవాసితో

సంయమ రహిత మగు చపలచిత్తుడు స్వదే
శాన్నమును భుజించు చున్న మేలు
కాదు, వహ్నియందు కరగెడు లోహఖం
డమును మ్రింగజాలు టమిత శుభము. 177

జేతవనమున - కటుభాషితో

ఒడుపు తెలిసి పట్టుకున్న చేతిని దర్భ
కోయునట్లు ధరణికోవిదుండు
సన్యసించి ధర్మ సరణినేగక యున్న 178
స్వీయహానిచెంది చెడునుకాదె ?
శ్లరవినొనర్పని కర్మయు

పరిపూర్తి యొనర్పబడిన వ్రతనియమంబున్
స్థిరపడని బ్రహ్మచర్యము
కరము పుణ్యఫలిక మీయగాలేవెపుడున్. 179

సన్యసింప కాంక్ష జనియింప నటుచేయ
వచ్చు, ధృఢనియమము హెచ్చకున్న
పట్టు సడలిపోయి పాంపంచికుల గూడి
దోష కర్మములకు దొలియించు. 180

జేతవనమున - పలువుర సాధువులతో

పరిహద్దున గల నగరము
నిరత రక్షణంబుతోడ నెగడుగతి నే
మరక నరుడెల్లవేళల
పరమార్థము నెరపకున్న పతితుడు కాడే ? 181

జేతవనమున - జైనసాధువుతో

సిగ్గు పడరాని పనులందు సిగ్గుపడుచు
సిగ్గుపడదగు పనిచేయ మొగ్గువాడు
కల్లలకు పొంగి సత్యము వొల్లకున్న
వెతల బడుదురు నియమసంగతికి చిక్కి. 182

జేతవనమున - తీర్థికుని శిష్యునితో

మంచియందు చెడ్డనెంచి చెడ్డను మంచి
గా దలంచు కుటిల మతినశించు
మంచి చెడుగు మర్మమెంచి సమ్యగ్ద్రుష్టి
పొందు వారు సుగతి నందగలరు. 183

నాగవర్గము

జేతవనమున - ఆనందునితో

సంగరమున యేనుగు శరహతి కోర్చెడు
రీతి పరులనింద కోర్తునేను
ఈ ప్రపంచమందు యేమూలకేగిన
నింద చేయు వారనేకులుంద్రు. 184

నేర్పు కలుగు గజమునే నృపుడెక్కును
యుద్ధమందు దెబ్బ లోర్పుగాన
ప్రతిదినము నికృష్ట మతుల దూషణముల
నోర్చువాడెపో. మహోన్నతుండు. 185

అశ్వ నాగ గార్దభాదులు మేలైన
శిక్ష నొసగ మనలు శ్రేష్ఠరీతి
కాని; యాత్మదమన మూనిన మానిసి
యెంతకన్న శ్రేష్ఠుడై యెసంగు. 186

జేతవనమున - మహావ్రతునితో

శకటములను లాగు జంతువుల్ నిర్వాణ
తీరమెరిగి చేర నేరలేవు
కాని; యాత్మనిష్ఠ గల మర్త్యులందరు
శిష్టవర్తనమున చేరగలరు. 187

జేతవనమున - బ్రాహ్మణపుత్రునితో

సేన నదరగొట్టి చెండాడు మదకరి
బంధనమున చిక్కి బాధపడుచు

తిండిపోని వనిని తిరిగెడి యేన్గుల
చింతవనమున మునిగి చిక్కిపోవు. 188

జేతవనమున – సామురేఖునితో

తొలుత నాయెప తనకు సంతోషమైన
గతినివిహరించె నేనది గాంచిపొంచి
మదగజమ్మును శిక్షించి మావటీడు
వంచు పట్టుగ మనసునిగ్రహించి యుంటి. 189

పారిలేయ్యకమున – పలువురు భిక్షువులతో

సరుపమాత్మ నిష్ఠ నెగడెడి చెలికాడు
దొరకెనేని విఘ్నపరతతరదాటి
సాగరాతతను ప్రసన్న చిత్తములతో
గానినంటి తిరుగవలయు మీరు. 190

ఒంటరిగ చరించు టొప్పగు మూర్ఖుని
చెలిమి తగదు కాంక్షతొలగి నాగ
రాజు వనులతిరుగు లాగున యేపావ
మంటకుండ మసలు డవనియందు. 191

హిమగిరియందు – మారునితో

ఆర్తియందు మిత్రులబ్బిన మేలగు
పుణ్యకర్మ శుభము పొందజేయు
నిఖిల దుఃఖ నాశి నిర్వాణ మదియబ్బ
ఇహపరాల సుఖము లింపుకావు. 192

మాతాపితృ జనసేవయు
భూతలిలో సన్యసించి పోవుటశుభమా

పాతక రాహిత్యమ్మగు
రీతి; దీనికన్న మేలు; లేదెవ్వేళన్. 193
జీవితమున ధర్మశీలము పోషించు
కొనుట లెస్స. ప్రజ్ఞగనుట మేలు;
పాపవర్తనమున కేప్రొద్దు హృది నవ
కాశమీయకుండు; టమిత శుభము. 194

తృష్ణా వర్గము

జేతవనమున - కపిలమచ్ఛునితో

మందమతిని తృష్ణ మాలువాతీగచే
చిక్కుకొనిన చెట్టు స్థితికి తెచ్చు
వనిచి తిరుగు కోతివలె వాడు కోరిక
లందు చిక్కితిరుగు నహరహంబు. 195
వివిధ గతుల పొడము విషరూపియగు తృష్ణ
యెవని యెదద దోయిలించువాడు
చాపలల్లుతుంగ చందాన దుఃఖ సం
గతిని క్రుక్కి సుగతి వెతకలేడు. 196
నిరతి ముదయ మంది తిరుగు నెరుగని తృష్ణ
కెవడు తావొసంగడవని వాడు
జలజ పత్ర పతిత సలిలబిందువు రీతి
కాంక్షలందు చిక్కి కష్టపడడు. 197
పైకి కోయబడిన వనజమూలము అంకు
రించునట్లు తృష్ణ లేశమైన

హృదిని మిగిలెనేని యెదిగి వెంబడి పల్లి
వించి మానవుని తపించ జేయు. 198

పుడమియందు తృష్ణ ముప్పదియారు ✦ ప్ర
వాహరూపములను పట్టియుంచు
వానియందు చిక్కుపడువాడు జన్మ జ
న్మాంతరాల నరకమనుభవించు. 199

ఈప్రవాహజలము ఎల్లదిక్కుల మోహ
రించి పారుచుండ రేబవళ్ళు
అంతరంగ దృష్టివలరి ప్రాజ్ఞతతోడ
దాని మూలమంట దరుగుటొప్పు. 200

ఈజగాన తృష్ణ యెంతో మనోజ్ఞమై
ప్రాణికోటి చిత్త పంజరముల
దాగియుండ విషయ తత్పరులైనరుత్
పడుట, కనమె జన్మ బంధనమున. 201

తృష్ణ నభిలషించు దీనులు బోనులో
పడిన శశమురీతి పరితపించ
వలయు. స్వేచ్ఛదొరగి. వసుధ మనోబంధ
నముపకంటె పెద్ద నరకమేది. 202

✦ ముప్పదిఆరు ప్రవాహములు :- చర్మము - కన్ను, చెవి, ముక్కు, శబ్దము, స్పర్శ, రూపము, రుచి వాసన, ధర్మము, మనోధర్మము, పంచజ్ఞానేంద్రియ పంచతన్మాత్రల విజ్ఞానములు బాహ్యాంతర భేదమువలన ముప్పదిఆరు ప్రవాహములుగాచెప్పుదురు

వేణువనమున - వినంతకునితో

కాంక్షనుండి తెలివిగాదాటి నిర్వాణ
తత్పరుండు, తృష్ణ దలచునేని
ముక్తినంది, బంధములు గల దిక్కుకే
చనును విచ్చివాని చందమునను. 203

కాష్ఠలోహ రజ్జుగత బంధనంబులు
పండితుడు ధృఢమని పలుకబోడు
ధన మణి యుపరంజి దారాసుతాదులే
మించి బంధమనుచు యెంచుచుండు. 204

ధీవరేణ్యులెల్ల తృష్ణయే పాశక
దముగ నమ్మి కాంక్షలను జయించి
విషయ సుఖములెల్ల వీడి సన్యాసులై
చనెద రఖిల జీవ శాంతికోరి. 205

రాజగృహవేణువనమున - క్షేమ

పట్టుపురుగు తాను పెట్టిన గూటిలో
పడి నశించునట్లు పుడమియందు
కాంక్షలల్లి నరుడు కష్టాల పాలౌను
ధీరు డెరిగి ముక్తి తెరువుగనును. 206

రాజగృహవేణువనమున - ఉగ్రసేనుడను శ్రేష్ఠితో

పుట్టిపెరిగి గిట్టునట్టి వానిత్యజించి
దాటువలయును జగదాటవులను
విముక్త తృష్ణనుండి విడువడు వాడెపో
జనన మరణ చక్రమునను పడడు. 207

రాగయుతుడు రూపరాజినే తలపోయు
వాని మోహదృష్టి వలన మిగుల
తృష్ణ పెరిగి పెరిగి దృఢముగా బంధించి
భవ మహాబ్ధి నడుమ పారవేయు. 208

సంశయములు విడువ సన్నద్ధుడగువాడు
దృశ్యవికృతి మార్పు తెలియువాడు
ఒంటి మాయచేష్ట లెరిగి చేరగనీక
చతురుడై నితాంత శాంతి పొందు 209

జేతవనమున - మూకునితో

పుణ్య పాప చింత పోయిన వాడును
తృష్ణ నణచివైచి తిరుగువాడు
సారహీనమైన సంసార కంటక
ములను కాల్చి జన్మమునకు రాడు. 210

తృష్ణనణచి యపరిగ్రహ జిష్ణువగుచు
కావ్య శబ్దార్థ మర్మవద్గ్రాహుడు నెరుగు
మేటి తుదిజన్మ కలవాడు పాటవమున
వానిలక్ష్యము నెరుగుట పరమశుభము. 211

వారణాసినుండి గయకేగుదారిలో అజీవకునితో

నేను రాగాదులన్నియు నిగ్రహించి
కోర్కెలుడిగిన ముక్తసంగుడ నగుటను
శోకమోహాల కావలి చోటుతెలిసి
తిరుగు చుందును నాకొక గురువు కలడె ? 212

జేతవనమున - శక్ర దేవరాజుతో

దాన సముదయమున* ధర్మదానము గొప్ప
రసములయందు ధర్మరుచియె మేలు
మోదములను ధర్మ మోదమే శ్రేష్ఠము
తెరచు దుఃఖముల తృష్ణహాని. 213

జేతవనమున - అపుత్రకుడగు శ్రేష్ఠితో

ఆత్మబంధమొసగు సంసారమును దాట
గోరకున్న యట్టి కుటిలమతిని
భోగతృష్ణ లెడిగి ఘాతుకుని జేసి
స్వీయశత్రువై నశించు భువిని. 214

దేవలోకమున - అంకురునితో

కలుపు పొలమునందు మొలచిన దోషము
రాగమమరు నరుని రోగమగుచు
కాన వీతరాగి కాదరమున యిచ్చు
దాన మెఘనంబు ధరణియందు. 215

కసవు క్షేత్రమందు కలిగిన దోషము
ద్వేషమరయ నరుని దోషమగును
కాన ద్వేషహీను కని యిచ్చుదానమే
శ్రేష్ఠమై, యొసంగు క్షితిఫలాన. 216

భిక్షు వర్గము

జేతవనమున - అయిదువందల భిక్షువులతో

పంచ జ్ఞానేంద్రియ గుణ

---

* ధర్మము అనగా ముక్తిమార్గమును తెలియజేయుట

సంచయ సంయమము వలన సన్యాసి సదా
మించి సుఖియించు తత్సుఖ
మెంచగ దరమౌనె యామహేంద్రునకైనన్. 217

జేతవనమున - హంసఘాతకునితో

హస్తవాక్పాద సంయమి యైనవాడు
పరమ సంతృప్తి నేకాంత పరతనుండి
నిత్య సత్య సమాధిలో నిలచియున్న
భిక్షువనబడు కాకున్న భిక్షువగునె. 218

జేతవనమున - కోకాలియునితో

నిరహంకారియు నన్యుల
పరిహాసమునకును బెందుపలుకాడని ధ
ర్మరతుని ఋజువాక్యము
లరయగ మధురాతి మధురమండ్రు మహాత్ముల్. 219

రాజగృహవేళువనమున - భిక్షువుతో

తనకు దొరికిన భిక్షమత్యల్పమైన
నింద కన్యుని కబ్బిన గొప్పభిక్ష
వరసి మాత్సర్య మూనకయతుల తృప్తి
చెందు భిక్షువు యేకాగ్ర చిత్తుడగును. 220
అల్ప భిక్షపొంది యానంద పడువాని
శుద్ధ జీవనంబు సురనుతంబు
నామ రూప మమత లేమిని శ్రమణుడు
శోకహీను డగును లోకమందు. 221

శ్రద్ధ కలిగియుండి బుద్ధ సందేశము
స్నేహమదర బోధ చేయువాడు
సుప్రశాంతి పొంది శుభమయ నిర్వాణ
తీరమంటి భువిక తిరిగి రాడు. 222

శ్రావకా జీవనౌకను సకల విషయ
వాసనా భారమును దించివేసి వేయ
నిమ్న గొనిపోవు నిర్వాణ నిలయమునకు
లేవు ద్వేషాగ్నులచ్చట రావు భువికి. 223

• 1 ఐదు పట్టి విరచి 2 యైదింటి విడనాడి
3 ఐదు తలచుచుండు నాత్మ యందు
4 ఐదు దాటి చనిన యా॥ ఓఘతీర్ణుని;
5 యెదవదియు విడచి యణగిపోవు. 224

ప్రజ్ఞ లేక ధ్యాన పరుడు కానేరడు
ధ్యాని కాక ప్రజ్ఞ నూనలేదు

• 1 రూపము, రాగము, అభిమానము, గర్వము, అవిద్య, అను వానిని భేదించి. 2. అహంకారము, సందేహము, శతినవ్రతాను ష్ఠానము, భోగాశక్తి, అనువానిని విడిచిపెట్టి. 3. శ్రద్ధ, వీర్యము, స్మృతి, సమాధి, ప్రజ్ఞలను భావనచేయుచు. 4. రాగము, ద్వేషము, అభిమానము, అసత్యభావనలను అతిక్రమించిన భిక్షువు. 5. కామము సాంసారదృష్టి అవిద్యలను దాటినవాడు, (ఓఘతీర్ణుడు) అని అందురు.

నిష్ఠతోడ రెంటి నెరపిన సాధువే !
పొందగలడు మోక్ష భూతినెల్ల. 225

తనకు దాను ప్రేరణను పొంది తనకు దా
కార్య విరతి నెగడ గలుగు వాడు
తన్ను దారక్షించు కొన్నట్టి భిక్షువై
ప్రజ్ఞవడసి సౌఖ్యపడు జగాన. 226

పడుచు దశము నందె భగవానుడగు బుద్ధ
ధర్మమున నిమగ్నతను వహించు
మేటి జలదపటలి దాటి ప్రకాశించు
చందమామ రీతి జగతినలరు. 227

బ్రాహ్మణ వర్గము

జేతవనమున - శ్రద్ధగల బ్రాహ్మణునితో

పారుడా తృష్ణ నరికట్టి ధీరసాహ
సములనెద బూని విషయసంఘమును దునిమి
కపట సమ్మోహ వస్తుసం ఘంబనిత్య
మని యెరింగిన నిర్వాణ మందగలవు. 228

జేతవనమున – మారునితో

పంచజ్ఞానేంద్రియములు
సంచిత తన్మాత్ర బలమహనమ్మము బావం
బుంచని కోమల హృదయుని
యెంచి పుడమివేల్పటంచు యేనువచింతున్. 229

శుద్ధుడును ధ్యాతయును మౌనసుస్థితుండు
కార్య నిరతిని మత్సర గ్లాని కాక
పరమ సత్యము నెరిగిన భవ్యతనుడు
బ్రాహ్మణోత్తముడని నేను పలుకుచుందు. 230

శ్రావస్తి - ఆనందునితో

పగటివేళ సూర్యుడగణితుడై వెల్గు
రేయి చంద్రకాంతిగ్రాలు కవచ
ధారియై నృపుండు తనరును ధ్యాతయై
భూమిసురుడు వెలయు పుడమియందు. 231

కాని రేబవళ్ళు కననౌ స్వతేజ స
హస్ర గుణితమగుచు నఖిల దిశల
వెలయు బౌద్ధ దీప్తి వెలకట్ట జాలిన
ఘనుడు లేడుపో జగత్త్రయమున. 232

పాప మొనరించకున్నచో పారుడగును
సత్వ సమదృష్టి నెగడిన శ్రమణుడగును
ఆంతరిక మలముడిగిన యట్టి సాధు
ప్రవ్రజితు డనబడునుపో వసుధయందు. 233

జేతవనమున - సారిపుత్రునితో

బాడబుని పట్టి పీడించ పాడిగాదు
అన్యుపీడకు బ్రాహ్మణుడలుగరాదు
అలుగపారుడు నిందార్హుడగును వాని
బాధపరచెడు వాడును పాపమతియె. 234

కౌశికానంద ఉపపుత్త్రమ్మ సునంది
మదిని మరలించు పాడదే మనస్యుఁడగును
చిత్తమందున కరహింప చేయుకలప
పోవదుఃఖమును శమించిపోవుమంతు. 235

జేతవనమున - మహాప్రజాగౌతమితో

హృదయ వాక్కాయములచేత వృద్ధిసేయుఁడు
పాపమొనరింప కుండుటే పావనంబు
త్రికరణంబుల సంయమి నికరమైన
బ్రాహ్మణునిగ తెలంతు వాధావమందు. 236

జేతవనమున - సారిపుత్రునితో

బుద్ధదేవుని ధర్మంబు పుడమినెవని
మనసునందు యుండెనో వాడు, ...
దగ్ధ్వ తెలిగి ఉతి వత్యాదరమున
కాంచి, మోక్షము పొందును ఘన శుభంబు, 237

జేతవనమున - జటాధారియగు బ్రాహ్మణునితో

జడలు దాల్చిన ఘనగోత్ర జన్మవలన
నెవరునుం బ్రాహ్మణుండు కాడవనియందు
సత్య ధర్మాలి నిరతుడౌ సద్గుణుండె
బ్రాహ్మణుండని నేనదా పలుకుచుంటు. 238

బుద్ధపురాణము సంపూర్ణము

నమో భగవతో అరహతో సమ్మాసంబుద్ధస్స

రచన 1960 జూన్ లగాయతు 1961 మే వఱకు.

తప్పొప్పులు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
57	9	తింకంబు	తిలకంబు
59	7	సత్పర్వ	వత్సర్వ
59	9	సకృపా	సత్కృపా
69	12	శుదోదనుడు	శుద్ధోదనుడు
84	19	డుహా	మహా
92	12	శాక్యముని	శాక్యనృప
126	22	మ్యాతృత్వ	మాతృత్వ
133	7	జనయా	తనయా
136	10	నెరుకగ	వెరుంగ
143	11	వెమలి	నెమలి
164	11	గోరప్రక్రియ	ఘోరప్రక్రియ
186	20	కుటుంబము	కుటుంబముల
184	7	వన	నవ
218	1	అసలూడ	అసలూర
253	16	గొక	నొక
260	20	చిపబోన్	దినబోన్
265	17	బండి	బండ
271	17	దుర స్త	దుతవస్త
340	17	పిగ్గు	సిగ్గు
,,	19	నిరత	నిరతి
341	3	శుది	శుద్ధి
342	8	నునకరించు	ననుకరించు
348	7	యసస్సు	యశస్సు
376	1	బడిన	బడని
,,	11	నెగడుగతి	నెగడెడుగతి

రాజేంద్రరాజు కవి రచనలు

ముద్రితములు

బుద్ధపురాణము

సంయుక్త

చిత్రవాణి ఖండకావ్యము 1 భాగము

చిత్రవాణి రెండవభాగము

రామభూపాల శతకము

అముద్రితములు

మోక్షసన్యాసయోగము

ప్రణయ తపస్విని

అమరలోకము

సలీమా

కరుణాంతరంగిణి

ఉద్విగ్న హృదయాలు

శ్రీ వాసుదేవాశ్రమమున

చోడవరము

(వయా టి. పి గూడెం)

ప॥ గో॥ జిల్లా.